ఓమ్

ఆత్మపురాణము

ప్రథమ భాగము

★

ఇది శ్రీ శంకరానంద మునివర విరచితము

శ్రీ వ్యాసాశ్రమము తరఫున ముద్రి పబడినది

రె డ కూర్పు 1000 ప్రతులు

★

చిత్తూరు

శ్రీ వేదవ్యాస ముద్రాక్షరశాలయందు ముద్రితము

దీ వె] 1956 [రు 5 00

యువారు శ్రీ వ్యాసా(మము ఏర్పేడు పోస్టు చిత్తూరు జిల్లా

అ ప్రాసి దయాగరు

294 5925

808 C8

C = 16064

14511

శ్రీమదాత్మపురాణావతారిక

నిరోధో న చోత్పత్తిర్న బద్ధో న చ సాధకః । న ముముక్షుర్న
ఇత్యేషా పరమార్థతా॥ సర్వపురుషులు దుఃఖనివృత్తి
కోరుచున్నారు దానికొరకు నానాప్రయత్నములను చేయు
పెక్కులేల? ఒక ప్రాత కాలమును డి ఇ కొక ప్రాత కాలము
ఇదే ప్రయత్నము ఐనను నేను దుఃఖినైయున్నాను అను
తిదక్క యి కొక దుఃఖములేదు మరియు తన నాభియ దుండు
సకల వనము సుగ ధితమగుచున్నదని యెరుగక సుగ ధము
మృగము వన వనమున పరుగెత్తుచున్నది ఆ ప్రకారముగ తాను
పాత్మ తనచేతనే విషయమ దును సుఖలాభమగుచున్నది ఇట్లుం
సుఖముకొరకు నానాప్రయత్నము చేయుచున్నాడు, ఇదియొక

ఈ ద్వివిధభ్రాంతి నివర్తి చుటకొరకు శ్రీ వేదనారాయణుండు
కట్టి నిలుచుచున్నాడు అధికారుల భేదోపభేదములు కల్పించి
దగిన ఉపదేశముకొరకు కర్మోపాసన జ్ఞానములని త్రివిధ
అనేకోపభేదములును కల్పించి చిత్రవిచిత్రముగ ఉపదేశ
ము నారభి చెను వానిలో సాక్షాత్తుగా గాని పర పరగా గాని
సుఖప్రాప్త్యుపాయములే వర్ణి పబడినవి
వానిలో — జిజ్ఞాసులైన అధికారులకు తగిన ఉపనిషత్తులు గలవు
సాక్షాత్తుగా దుఃఖనివృత్తి సుఖప్రాప్తి రూప మోక్షప్రాప్తి
మన్నది ఆ యుపనిషత్తులమీద సూత్రభాష్యవార్తికాద్యనేక గ్ర థ
ఆ యుపనిషత్తులును ఆ గ్ర థములును గీర్వాణ వాణి
లగుటవలన ఆ వాణియొక్క అభ్యాసము లేనివానికి వాని

యొక్క ఉపయోగమగుట మహోత్సవమని యెరిగి అనేకభాష లెరిగిన వారైన ఆధునిక సాధుజనులు పరోపకారబుద్ధిచే ఆధునిక భాషలలో వానియొక్క భాషాంతరీకరణమును వానిమీద అనేక ప్రకారగ్రంథములును రచించుచున్నారు

వానిలో — శ్రీమదాత్మపురాణము అను నీ గ్రంథమును కావేరీతట నివాస శ్రీశంకరానంద మునీశ్వరుడను మహానుభావుడు రచించెను ఈ గ్రంథము ఐతరేయ కౌషీతకి మొదలగు శ్రేష్ఠములైన యనేక ఉపనిషత్తులకు స్పష్టార్థరూపముగ నున్నది దీనిలో ఉపనిషదర్థము గాక వేరైన మరొక సంగతిలేదు అందువలన నిది అందరికి వందనీయముగ నున్నది

ఇదియునుగాక యీ గ్రంథము ఎట్లున్నదనగా — యెంతవరకు ఈ గ్రంథము సమగ్రము అథవా ఒక అధ్యాయము చదువలేదో వినలేదో అంతవరకు లోభి పురుషునకును లోభము పుట్టించదు గాని ఒక సారి కొంచెము శ్రవణపరమైనపుడు అత్యంత వైరాగ్యశీలి నిర్లోభియైన పరమహంస సన్న్యాసికిని లోభము పుట్టించతగినదిగానున్నది యీ గ్రంథమునకు భాషాంతరీకరణము హిందూస్థానిభాషలో నున్నది అర భాషలోనున్నది ఇప్పుడు ఆంధ్రభాషలో నడుచుచున్నది యింకను ఎప్పుడెప్పుడు ఇతరభాష గలవారు చూచుచున్నారో అప్పుడప్పుడు ఆయాభాషలలో భాషాంతరీకరణమగును సారాంశము — ఈ గ్రంథము స్వానుభూతిద్వారమున యెంత చదివినను తనివితీరనిదిగా నున్నది

శ్రీ వాసుదేవసూను జనార్దనస్వామి చైతన్య

ఆత్మపురాణము

★

అథ ఆత్మపురాణ ప్రథమాధ్యాయమందు ఋగ్వేదాంతరత తరే రైతా ష రూ ము చేయుచు నా థమ దు గురు శ్రీ వా ము ద్వారా అధికా తిణము రూ చెదను

వేదపఠ ము చేయువాడై చార్య చే శిక్షబడి వేదా ధారణ చేయుట యందు మ మైట్టిబు లవాడై పరో కా విషయము దు రణా యుక్తుడైన మూముక్షు వో డు చ భేద జ్ఞా బుచే భయ డి వా లై ను ను చూచి శ్రీగురుని గూర్చి ప్రా చుచున్నాడు భ తుడా హాహా! ఏమి కష్టమి ? అజ్ఞా రూ లోహముచే పుట్టినదై శ్వ త్తమములైన గుణరూ తీక్ష్ణ శ్రా క్రియము దైన ఈ సా శూ మును జూచి నులు హాహాకారము చేయు న్నారు దా ఓ భ తుడా! ఏ యుపాయముచే టు టి ఘూ శూ మును విడ జనులకు వ మా రూ మోక్ష ప్రా త్తయగును? శ్రీగురు హే ష్య! అజ్ఞాన త్త్యాపా యమును మోక్షము కుపాయమును ఒ టి జ్ఞా ముగా ర్మపా లుగావు కావు క్రోధా కాకు కును స్త్రీ మొద గు ప్పా కును ఆ యమై ఈ సా శూ ము మేశ్వరు మాయచే త్ర యు న్న అ దు జ్ఞా ముచే మాయా వ యగుట తత్కార్యమైన సార శూ మును హ ముగానే త్తమగుచున్న ఎట నగా? త తు నాశ బు న వట నాశమగుచు న్న

య — హే గురో! జ్ఞా ముచే జ్ఞా త్తయగు చె ప ఘట న్దు ఘట టా పనా జ్ఞా ము ను కై గా ఎ కి యజ్ఞా వృ కాలేదు శ్రీగురు — హే ష్యోత్తమా! న్నపాతముచే భ్రమిష్టుడై పురుషుడు నాక ఎ త మనోహా ము భేరీ నా ము డుచు న్న నుచున్నాడు అ భ్రమిష్టు జ్ఞా మ వ నీయమా? దా చే దే త్తయగును? అటే నీవును ఘటపటా జ్ఞా మూ

యజ్ఞాన నివృత్తి లేనేలేదనుచున్నావు అయ్యా ఘటపటాజ్ఞానము భమిస్టని జ్ఞానము లె జ్ఞానమునకు రయే కార్యము దాచే జ్ఞా నిట యెటగును? కాదు. నేను చెప్పి జ్ఞానముకు స్వరూపము నను హేశిష్య సదురు పా పితము వేదాశాస్త్రమురయి మననా సాధ ములవలన పుట్టి దైన నేను బ్రహ్మము యనునట్టి మ త్తిరూ జ్ఞానములన అజ్ఞానము రయి యం తత్కార్యమై పా శూలమురయి కయం ని యై బ్రహ్మ భా రూప ము క్తి యగును అమ రూపమం మ దు మ్మ వేదా త ణా సాధ ము గి కారము చేయుమా మఱియు త్రిజా ముక నిభిన్నమై ట్టి దేహరూప ధము చేసి నట్టి యజ్ఞా కామ్య త్రయ ను పరిత్య ప్రుమా

ఇప్పుడు ఆత్మస్వరూప బ్రహ్మ యమందు చ్ఛేదత్రయాభా ము చూపుట కొఱకు, మొదలు ఘటాద్యనా త్మ పదా ముల దు చ్ఛే ము చూపుచున్నాడు (అత్య తాభా ము కు ప్రతియో కి పేరు దేశ చ్ఛే ము టనగా? భూ పున ఒక దేశమందు నిత మైన ఘటమునకు అన్య దేశమందు అత్య తాభావము లదు అ యత్య తాభావమునకు ప్రతి యోగి ఘటము దు గ ను దే చ్ఛే ము 2 ప్రాగభా మువ మఱియు ధ్వ సాభావమునకు ప్రతియోగికి పేరు కాల ప చ్ఛేదము. ఎట గా? ఘటో ప్తి పూర్వము పాలము దు ఘటనము కు ప్రాగ భా ము మఱియు ఘట నాశాన తరమ పా ము దు ఘ ము కు ధ్వ సాభా ము దు అ ద్వ భావము ప్రతియోగిత ఘ మ దు గలదు 3 న్యోన్యాభావము కు ప్రతి యోగియొక్క పేరు వస్తుప చ్ఛేదము టనగా? ప ము ఘటము కాదు ఈ యనుభవ ముచే ఘటము కన్యోన్యాభా ము పటమ దు భాసి చుచున్న ఆ యన్యోన్యాభా ము యొక్క ప్రతి యోగిత ఘటము దు లదు కనుక స్తు చ్ఛేదము ఈ రీ గా నశలానా త్మపదార్థములు మూడు చ్ఛేదములచే యుక్తములై యు న్న

త్మ స్వరూ బ్రహ్మమ దు టికూడ పరిచ్ఛే ము లేదు చూడుము బ్రహ్మము వ్యాపకమగుటవలన దేశ పరిచ్ఛేదము లేదు ఉత్పత్తి నాశరహితమగుటవ న కా పరి చ్ఛేదము లేదు ర్వము కా త్మయగుటవలన స్తుప చ్ఛే ము లేదు ఈ భిప్రాయము వలననే శ్రు చేత జీ బ్రహ్మ భేదము చెప్పబడియె మఱియు త్మ స్వరూ బ్రహ్మ ప్రాప్తి సాధ మగుటవలన జ్ఞా ము సత్యమనియు హ్మమ యు చెప్పబడిరి ఎట్ల నగా? యయ్య కార పై ధ్రు మునకు శాస్త్రమందు ఆయుష్యమ చెప్పుచు న్నారు ఈ రీ గా జా న క్షమ దు జ్ఞా ము సత్య పదమునకును బ్రహ్మ పద మునకును ముఖ్యార్థము గా న్నను గౌణార్థమైయు న్న త్రయో త్య మునకును బ్రహ్మపదము కును ముఖ్యార్థము

ఇపుడు సత్యపదమునకు ర్థము చెప్పుచున్నాడు త్రికాలము దును బాధ వర్జితము లేక త్రికాలముల యందును ఏకరూపమై యుండునట్టి అర్థమునకు శాస్త్రము దు సత్యమనుచున్నారు మఱియు ఏ స్తువు అస్తిజ్ఞానమునకును అస్తిపదమునకును విషయమగునో దాని లోకము దు సత్యమనుచున్నారు వంధ్యాపుత్రు యందు వంధ్యాపుత్రోఽస్తి జ్ఞానమునకు యోగ్యత లేదు అందుకే వంధ్యాపుత్రు లోకము దును శాస్త్రము దును యెవ్వడైనను సత్యమనడు

శిష్య — ఓ భగవంతుడా! ఘటోఽస్తి పటోఽస్తి ఈ రీతి అస్తిపదమునకును అస్తిజ్ఞానమునకును విషయమైనట్టి ఘటపటాదును సత్యము సిద్ధాంతమందో బ్రహ్మ భిన్నమైన మఱొక సత్యపదార్థము లేదు శ్రీగురు — హే శిష్య! సచ్చిదానంద బ్రహ్మము నేను నాయందే నానా త్రయే లాకా పదార్థములందు అవివేకముగ ప్రతీతమగుచున్న విచారము చేసినపుడు ఆత్మ భిన్నమైనట్టి వేఱొక సత్యపదారము లేదు ఈ యభిప్రాయముచే ఆ సత్యస్వరూపమైన యాత్మను విషయము చేయునట్టి జ్ఞానమునకును శ్రుతిచే సత్యము చెప్పబడియున్న దెట్లనగా తత్త్వార్థ బోధన చేయువాడైవిచార తుడైన పురుషుని సత్యమనుచున్నారు అథవా శత్రు రహితుడై హిరణ్యగర్భు శ్రుతిచే సత్యము చెప్పబడియె. అట్లే అజ్ఞానమునకును తత్కార్య ప్రపంచరూప శత్రువునకును నాశము గలుగచేయునట్టిది ఆత్మజ్ఞానమును శ్రుతిచే సత్యమనబడియె (హిరణ్యగర్భుడును ఆత్మజ్ఞానము దును శత్రురాహిత్యము మానము.

శిష్య — హే భగవన్! జ్ఞాన శత్రువైన యజ్ఞానమును తత్కార్యమైన ప్రపంచమును నీవు అసత్యమని చెప్పుచున్నావు అవి ఘటిల్లుదు ఎందుక గాని? త్రికాలము దభావమైన అసత్యమనబడును అజ్ఞానమునకును తత్కార్యమునకును త్రికాలము దభావము లేదు జ్ఞానకాలము దు కార్యజ్ఞాన నాశమైనను వర్తమాన కాలము దును భూత కాలము దును విద్యమానముగ దు శ్రీగురు — హే శిష్య! ఒక కాలము దుండగా ఇతరకాలము దు లేని స్తువుకూడ అసత్యమనబడును త్రికాలాభావ నియమము లేదు అజ్ఞానమునకు భవిష్యత్కాలము దభావము మఱియు ప్రపంచమునకును భూత భవిష్యత్కాలము దును అభావము అవి రెండును అసత్యములే ఎట్లు వంధ్యాపుత్రుండు భూత భవిష్యత్కాలము దు లేకుండుట వర్తమాన కాలము దును వాని సత్యము రానో ఎట్లు వంధ్యాపుత్రునికి అపరోక్షజ్ఞానము కాలేదో అట్లు కార్యసహితాజ్ఞానమునకును జ్ఞానము కాలేదు అందువలన అది వంధ్యాపుత్రునితో సమానమే

శిష్య — ఓ భగవంతుడా ఆత్మ ప్రకాశమును తీసికొని కార్యసహితాజ్ఞానము భాసిల్లును వంధ్యాపుత్రుడు భాసిల్లడు. అందువలన విలక్షణత గలదుగదా? శ్రీగురు — హే శిష్య! మూఢుని వు కు విలక్షణ ప్రతీతమైనను జ్ఞానికి రెండును సమానములే

ఆత్మ సత్తా ప్రకాశము పొంది కార్యసహితా జ్ఞానమును సత్యమని నపుడు వంధ్యాపుత్రును సత్యము గావలసినది లోకమునందు పర ధనమును అప్పు తీసుకొన్న వానిని ధనికు డనరు ఒకానొకప్పుడు ముముక్షు దృష్టిని అంగీకరించి ఆత్మయందు కార్య హితా జ్ఞానము రజ్జు సర్పమువలె కల్పితమైనను, కల్పిత వస్తువునకు అధిష్ఠానముతో భేదము లేదు అనేక జన్మ సుకృత బలముచే నేను బ్రహ్మమని బోధ యెవనికైనదో వాడు ఇతరమై యేదొక అనాత్మవస్తువు నెఱుగుట యోగ్యము గాదు ఎందుకనగా? జీవబ్రహ్మాభేద జ్ఞానమే పరమానందరూప మోక్ష మిచ్చును అందువలన ఆ జ్ఞానముకన్న భిన్నములైన కర్మాదులను ముముక్షువు చేయగూడదు సర్వాంతర్యామి అద్వితీయాత్మను వి॰చేవారు తామసులైన పశ్వాది యోనులను పొందుచున్నారు పరమేశ్వరునిచే జెప్పబడిన వేదము యొక్క అనాదరమే పరమేశ్వరుని త్యాగమగును హే శిష్య! ఈ విషయమై యొక పురాతనేతిహాసము చెప్పెదను వినుము

సృష్టికి ఆదికాలమందు బ్రహ్మదేవుడు సనకాదులను బుట్టించెను ఎటువంటివారా సనకాదులనగా — తర్కమునకవిషయమైనట్టి వేదార్థము నెఱిగినవారై, బాహ్యాంతరేంద్రియములను జయించినవారై యథా లాభ సంతోష వృత్తిగలవారై, శీతోష్ణాది ద్వంద్వములను సహించినవారై బ్రహ్మాత్మజ్ఞాన ప్రవీణులై లోకకల్యాణార్థమే శరీర ధారణము చేయువారై, ఆ సనకాది మునీశ్వరులు జనులను ఆత్మజ్ఞాన రహితులైన, విషయాసక్తికలవారుగ చూచుచు, కృపావిష్టులై పలుకుచున్నారు — ఓ జనులారా! మీకు ఆత్మజ్ఞానమే సుఖమునకు సాధనమగును ఆత్మజ్ఞాన భిన్నమైన సకలమును దుఃఖ సాధనములే ఈ ప్రకారము అమృతతుల్యమైనట్టి సనకాదుల భాషణము వినియు, పూర్వ కృత దుష్కృత సంస్కారముచే మోహితులైన యా దుర్భాగ్యజనులు అటువంటి అమృతభాషణమునుకూడ అనాదరము చేయుచున్నారు

ఆ ప్రజా జనులందు అధమ, మధ్యమ, ఉత్తమములని మూడు ప్రకారములు వానిలో తామసి జనులు వేదాజ్ఞను బొత్తిగ అవమానించి, శబ్దస్పర్శాది విషయముల సుఖ సాధనమని యెఱిగి మనః పూర్తిక్రియల నాచరించుచున్నారు దానివలన క్రూర సంభాషణాది, అసత్య భాషణాది వాగ్దోషములను, పరధనేచ్ఛాది మానసదోషములను, చౌర్య ఘాతాది శరీరదోషములను పొంది, వానివలన పశు, పక్షి, సర్ప, వృక్షాది నానాదుష్ట యోనులను పొందుచున్నారు తామసి జనులు అంతఃకరణ శుద్ధి ద్వారమున ఆత్మ జ్ఞానాధికారమునకు వేదముచే ప్రతిపాదితమైన యజ్ఞాది కర్మములు, అగ్ని సూర్యాది దేవతోపాసనలు, అవి ఐహికాముష్మిక సుఖసాధనమని యెఱిగి వాని నాచరించుచున్నారు. దానివలన ఉత్తమాధమములైన నానా జన్మములను పొందుచున్నారు సాత్త్విక ప్రజాజనులు పూర్వము సనకాది మునీశ్వరులచే చేయబడిన ఉపదేశము నాదరము చేయలేదని స్మరణము చేసి పశ్చాత్తాపము పొందుచున్నారు మేమిదివరకు

యేమియు ఆత్మజ్ఞానము సంపాదనము చేయలేదు జ్ఞాన సాధనమును అవలంబించలేదు కవషమునియొక్క కుమారులు వాక్ప్రాణాది వ్యాపార విషయ లయ చింత రూప అంతరాగ్ని హోత్రము నెఱిగి బాహ్యాగ్నిహోత్ర విషయిక వైరాగ్యము పొందుచున్నారు, అటు మేము యజ్ఞాది కర్మ విషయిక వైరాగ్యము పొందలేదు దానివలన మాకు శ్రీగురు నెదుట పోవుట కధికారమును లేదు ఇప్పుడు మేము పరమాత్మ నెఱుంగక, స్వర్గాది ప్రాప్తికొఱకు కర్మాచరణము చేసినప్పుడు మా జన్మము నిష్ఫలమగును ఈ ప్రకారముగ మహావ్యాకులురై, పలువిధముల విచారము చేసిచేసి కడపట నిట్లు నిర్ధారణ మొనర్చిరి ఇప్పుడు మేము వివేకాది సాధనాధికారము కొఱకు నిష్కామ కర్మోపాసనలు చేయవలయును, అని నిశ్చయము చేసి, అట్లే కర్మోపాసనలు గావించి, శుద్ధ మనస్సు కలవారై శమదమాది సాధన యుక్తులై మఱల సనకాది మునీశ్వరుల సన్నిధికి జని శాస్త్రానుసారముగ శరణాగతులై ఆత్మజ్ఞానప్రాప్తి విషయమందు తమ యభిప్రాయమును నివేదించుచున్నారు

ఆ శరణాగతులైన సాత్త్విక జనులను జూచి సనకాది మునీశ్వరులు — ఓ జిజ్ఞాసులారా! ఆత్మ, వాణియొక్కయు, మనస్సుయొక్కయు, విషయముగాదు ఎలాగు ననగా, జాతి గుణ, క్రియలు గలిగిన వస్తువుయొక్కయే శబ్దము బోధన చేయుచున్నది ఘటమను శబ్దము నీల గుణము కలిగిన ఘటమును బోధన చేయుచున్నది పాచకుడను శబ్దము పాక క్రియ కలిగిన పురుషుని బోధన చేయుచున్నది ఈ రీతిగా ధర్మ గ్రహణము చేసి, శబ్దము తన అర్థమును బోధన చేయుచున్నది ఆత్మ జాత్యాది ధర్మములచే రహితు డగుటవలన ఆత్మయందు శబ్ద ప్రవృత్తి ఘటిల్లదు అట్లే ఆత్మ సుఖ దుఃఖ కామ క్రోధాది మనోధర్మములచే రహితుడగుటవలన ఆత్మయందు మాన ప్రవృత్తియు ఘటిలదు ఈ రీతిగా మనోవాణుల కవిషయమైన సచ్చిదానంద రూపాత్మను చెప్పుటయందు మేము సమర్థులము కాము మఱియు యెఱుంగుటయందు మీరును సమర్థులు కారు అటయినను నిర్గుణ పరమాత్మయందు ప్రపంచారోపణము చేసి ఆ ప్రపంచము యొక్క నిషేధరూపాపవాదము చేసి, దానివలన సిద్ధమైన ఏ భాగ త్యాగ లక్షణ గలదో ఆ లక్షణాద్వారమున మేము మీకు పరమాత్మ నుపదేశించెదము ఎటు సుప్తమైన రాజును వందిజనులు జాగరూకునిగ జేయుచున్నారో అటు వాస్తవముగ శుద్ధమై, అజ్ఞాన రూప నిద్రచే ప్రసుప్తుడైన పరమాత్మను వేదాంత శాస్త్రము భాగ త్యాగ లక్షణచే ప్రబోధన చేయుచున్నది

ప్రజ — ఓ భగవంతులారా! శుద్ధాత్మను వేదాంతము బోధన చేయుదని మీరను చున్నారు ఆ సంగతి ఘటిలదు ఎందుకనగా — ఆత్మ అహంకారాదులచే విశిష్టుడై యుండుటవలన ప్రత్యక్షాది ప్రమాణములచే నెఱుగబడును సనకాదులు — ఓ జిజ్ఞాసులారా! ఆత్మయందు అహంకార మేది ప్రతీతమగుచున్నదో అది మాయచే కల్పితమగుట

వలన మిథ్య, సకల కల్పితాధిష్ఠాన వస్తువే ఆత్మ శబ్దమున కర్థము, హే బుద్ధి మత్ప్రజా జనులారా! శాస్త్రరహిత లౌకిక పురుషుల చేతను, శాస్త్రజ్ఞులైన వాది పురుషుల చేతను, వ్యవహారమందు ద్వివిధ శబ్దము, మఱియు ద్వివిధ జ్ఞానము నిశ్చయింపబడినది మఱియు ఆ శబ్దమునకును, జ్ఞానమునకును విషయ రూపార్థమున్ను ద్వివిధముగ నిశ్చయింపబడినది అచ్చట అహం శబ్దమునకును, అహం జ్ఞానమునకును విషయము అంతరాత్మ గలదు మఱియు నాహం శబ్దమునకును, నాహం జ్ఞానమునకును అర్థము బాహ్యమైన అనాత్మ గలదు. అచ్చట అహం శబ్దము నుండియు, అహం జ్ఞానము నుండియు ఆత్మ రూపార్థము వేఱుగా నున్నది ఈ రీతిగా పరస్పర భిన్నములైన శబ్ద జ్ఞానార్థములను ఒకే రూపముగ నెఱిగి భ్రాంతిష్ట జనులు ఆత్మను అహం శబ్దమునకు, అహం జ్ఞానము నకు విషయమని యెంచుచున్నారు మఱియు అనాత్మను నాహం శబ్దమునకు, నాహం జ్ఞానమునకు విషయమని యెంచుచున్నారు ఈ సకల వ్యవహారము భ్రమ రూపముగా నున్నది. ఎలాగుననగా —

లౌకిక పురుషుని యెవడైన యడుగుచున్నాడు— ఏ పదార్థ మిది? వానికి లౌకిక పురుషుడు ఘటమని ఉత్తరమిచ్చుచున్నాడు మఱియు ఏ శబ్దము నీవు వినుచున్నావని యడిగిన, ఘటమని ఉత్తరమిచ్చుచున్నాడు ఈ రీతిగా సకల లోక వ్యవహారము భ్రమ రూపముగ నున్నది ఈ వ్యవహారము యుక్తిని సహించదు చూడుము వాగింద్రియ మందు శబ్దము గలదు. హృదయమందు జ్ఞానము గలదు భూమిమీద అర్థము గలదు. అటువంటి శబ్ద జ్ఞానార్థత్రయము నొకటిగా నెఱుగుట కేవల భ్రాంతిగాక ఘటిల్లదు దానియందు వ్యాఘాత దోషమున్ను జనించును ఎందుకనగా ఎప్పుడు శబ్దము, మఱియు జ్ఞానము ప్రకాశకము, అర్థము ప్రకాశ్యము అగునో అప్పుడు శబ్దము, జ్ఞానము మఱియు అర్థము వీనికి పరస్పర భేదమే సిద్ధమగును లోకమందు ప్రకాశ ప్రకాశ్యము లకు భేదమే కనబడుచున్నది ఎటు ఒక పురుషుడు పిత పుత్రుని ఒక చోట చూచు చున్నాడు, అచ్చట పిత ప్రకాశకుడు, పుత్రుడు ప్రకాశ్యుడు తరువాత రెండవ దేశమందు పుత్రుని మాత్రము జూచి వానికి పితయొక్క స్మరణమగుచున్నది ఈ స్థాన మందు పుత్రుడు ప్రకాశకుడు గాదు, పిత ప్రకాశ్యముగాను నున్నాడు వారిద్దరికి భేదము లోకప్రసిద్ధము, అట్లు ప్రకాశములైన శబ్ద జ్ఞానములు ప్రకాశ్య రూపార్థముతో అభేదమనిన పక్షమందు తనతో తనకు భేదరూపమగు వ్యాఘాత దోషము ప్రాప్తమగును

పై చెప్పిన ప్రకారముగ వ్యవహారమందు అహం శబ్దమునకు, అహం జ్ఞానమునకు లోకులచే విషయము ఆత్మయని యెఱుగబడుచున్నది మఱియు నాహం శబ్దమునకు నాహం జ్ఞానమునకు విషయము అనాత్మయని యెఱుగబడుచున్నది. అచ్చట అహం శబ్దమునకును, అహం జ్ఞానమునకును, పరిత్యాగము జేసి, దానికి భేదరహితమైనట్టి

ఏయర్థము మిగిలినదో ఆ భేదరహితార్థరూప శుద్ధ పరమాత్మ దేవుడు, ప్రపంచోత్పత్తికి పూర్వము డెను మఱియు అపుడు లోకప్రసిద్ధమైన శబ్దము జ్ఞానము, మఱియు విషయము లేకుండెను దృష్టాంతము — అంధకారమునకు విరోధి సూర్యభగవానుడు అతడు దినమందు అంధకార నివృత్తిచేసి, అంధకారము నుండియు, అందు వర్తించువారైన పిశాచాదుల నుండియు రహితుడై ప్రకాశకుడై యున్నాడు అట్లు పరమాత్మ ప్రళయరూప తన దినమందు అజ్ఞానమును తత్కార్యమైన ప్రపంచమును తనయందు లయముచేసి స్వప్రకాశరూపముగ నుండెను మఱియు రాత్రియందు అంధకారము పుట్టి సూర్యుని నాచ్ఛాదించునటు రాత్రిరూప సృష్టికాలమందు అసజ్జడ దుఃఖరూపములైన అనాత్మ పదార్థములు బుట్టి సచ్చిదానందాత్మను ఆచ్ఛాదించును అన్యదృష్టాంతము — సర్పోత్పత్తికి పూర్వము కేవలము రజ్జువే యుండును సర్పము తన యుత్పత్తికి పూర్వ ముండదు అటు అనాత్మ జగదుత్పత్తికి పూర్వము కేవల మాత్మయే యుండును. జగత్తు తన యుత్పత్తికి పూర్వ ముండదు

ప్రజ — ఓ భగవంతులారా! సృష్టికి పూర్వము కేవల పరమాత్మయనుచున్నారు అది ఘటిలదు పూర్వము కార్యరూప ప్రపంచము లేకుండినను తత్కారణరూప మాయ యుండును సనకాదులు — ఓ జనులారా! మాయ ఆత్మకన్న భిన్నమై ప్రతీతమగుట వలన సత్యమనుచున్నారా? లేక ప్రమాణముచే సిద్ధమగుటవలన సత్యమనుచున్నారా? ప్రథమ పక్షము ఘటిలదు సుప్తపురుషుడు జాగ్రత్స్వప్న సంస్కార గర్భితమగు అవిద్యను జూచియుండినను, తనకన్న భిన్నముగా జూడడు అట్లే ప్రజలయందు సంపూర్ణ ప్రపంచ సంస్కార గర్భిత మాయను జూచియు, చిదానందాత్మ ఆ మాయను తనకంటే భిన్నముగా జూడదు దృష్టాంతము — వర్షాకాలము పోయిన తరువాత, కప్పలయొక్క సూక్ష్మావస్థానరూప సంస్కారము భూమియందుండును మరల వర్షాకాలము రాగానే కప్పలయొక్క ప్రాదుర్భావమగును ఇపుడు మాయ ప్రమాణముచే సిద్ధమను రెండవ పక్షమున్ను సిద్ధము కాదు ఎందుకనగా? మాయయొక్క సిద్ధి వివేక పురుషులచే మాయచేతనే యంగీకరింపబడినది ప్రమాణముచే మాయాసిద్ధి అంగీకరింపబడదు. దృష్టాంతము — సుప్తపురుషుని సుషుప్తి సుషుప్తచేతనే సిద్ధమగునుగాని ప్రమాణముచేత సిద్ధము గాదు

ఎవడైన ప్రమాణముచే సుషుప్తి సిద్ధియగుననిన వాని నిట్లడుగవలయును — ప్రత్యక్షముచేతవా? అనుమానముచేతనా? అథవా ఇంకొక ప్రమాణముచేతనా? ప్రత్యక్ష ప్రమాణముచేతననిన, సుప్తపురుషుని ప్రత్యక్షముచేతనా? అన్య పురుషుని ప్రత్యక్షము చేతనా? రెండు పక్షములును ఘటిల్లవు ఎందుకనగా ఇంద్రియ జన్య జ్ఞానమును నైయాయికుడు ప్రత్యక్షమనుచున్నాడు సుషుప్తియందు ఇంద్రియములు లయమగు

చున్నవి అందువలన సుప్తపురుషుని ప్రత్యక్షజ్ఞానముచే సుషుప్తి జ్ఞానము గాదు అట్లే
జాగరూకుడైన యన్యపురుషునకు, రెండవ వాని సుషుప్తి ప్రత్యక్ష ప్రమాణముచే నెఱుగ
బడదు ఎటులననగా? ఒక పురుషుని సుషుప్తియొక్క జ్ఞానము రెండవ పురుషునకు
ప్రత్యక్ష ప్రమాణముచే సిద్ధము గాదు ప్రత్యక్ష ప్రమాణముచే సుషుప్తి జ్ఞానము రాదు
అయినను ఇంద్రియ క్రియారహిత పురుషునిజూచి ఇతడు సుషుప్తిగలవాడని, అనుమా
ప్రమాణముచే సుషుప్తి జ్ఞానమగుననిన అదికూడ సంభవింపదు ఎటులననగా
ఇంద్రియ క్రియాభావరూప హేతువు సుషుప్తిరూప సాధ్యముయొక్క అభావరూపమ
లైన స్వప్నసమాధులందును యుండుటవలన నది వ్యభిచారిగా నున్నది అందువలన నది
సుషుప్తికి సాధకము కాదు ఇపుడు శబ్దప్రమాణముచే సుషుప్తి జ్ఞానమగుననిన, శాస్త్ర
శబ్దముచేతనా? వేదశబ్దముచేతనా? శాస్త్రప్రమాణముచేతనో ఘటిల్లదు ఎటులననగా
శాస్త్రము పురుష రచితము, అది ప్రత్యక్షాది ప్రమాణములచే సిద్ధపదార్థములను ప్రతి
పాదనము చేయుచున్నది ప్రత్యక్షాది ప్రమాణములో సుషుప్తికి సాధకముగావని పూర్వ
మసిద్ధమే ఇపుడా యపౌరుషేయమైన వేదప్రమాణముచేననిన కూడ సంభవింపదు
ఎటులననగా — ఫలముగల పదార్థ విషయమందే వేద ప్రమాణము సాధకము, ఫల
నామము సుఖప్రాప్తికిని దుఃఖ నివృత్తికిని గలదు అవి రెండును జీవబ్రహ్మైక్యజ్ఞానమ
చేతనే నగును, అవిద్యాజ్ఞానముచేత గావు ఈలాగే అవిద్యా విషయమందు వేద ప్రమా
ణము సాధకము కాదు వేదమందు మాయయొక్కయు, అవిద్యయొక్కయు బోధ
వాక్యములు, మరియు అవిద్యచే జగదుత్పత్తి బోధక వాక్యములు, అనేకములు చూ
బడియున్నవి, దానియందభిప్రాయ మేమని యాక్షేపణ చేసినపక్షమందు ఫల
భావ ముండుటవలన అవిద్యా బోధన కొరకే వేదముయొక్క తాత్పర్యము గాదు
అనగా అద్వితీయానంద రూపాత్మ నెరింగించుటకొరకు అవిద్యయొక్కయు తత్కార్య
మైన ప్రపంచోత్పత్తియొక్కయు, వేదమునందు కథనముకలదు

అది ఎటువున్నదనగా — ఎటు దీపముచే అంధకారముయొక్క జ్ఞానముగాదో
అటు ప్రమాణముచేత అవిద్యయొక్క జ్ఞానముకాదు అవిద్యచేతనే అవిద్యయొక్క
సిద్ధిగలదు అందువలననే ప్రళయకాలమందు కార్యరూప ప్రపంచముయొక్క లయ
మైన తరువాత కేవల కారణరూప మాయతో పరమాత్మవిశిష్టుడుగానుండినను, ఆ విశి
పరమాత్మ మాయా రహితమనియు శుద్ధమనియు చెప్పబడెను ఎట్లనగా — సూర్య
భగవంతుడు అంధకారకారణమైన యజ్ఞానముచే విశిష్టుడైయుండగా, దినమందు కా
రూపాంధకారముచే రహితుడగుటవలన సూర్యభగవంతుడు అంధకార రహితుడనబడె

ఈ ప్రకారముగ ప్రళయకాలమందు స్థితుడై పరమాత్మ, పూర్వకల్పమం
సృష్టికి విషయముచేయునట్టిదైన, మాయావృత్తిరూపజ్ఞానజనిత సంస్కారము

గలవాడై యుండగా జీవులయొక్క పుణ్యపాపరూపాదృష్టముచే ప్రకటమైన సంస్కారముగలవాడైయుండగా ఆ పరమాత్మదృష్టికి ఆదికాలమందు విచారము చేయుచున్నాడు మాయోపహితుడైన పరమాత్మ యగు నాయందు భూతకార్యసహితమగు సకల బ్రహ్మాండము సూక్ష్మమైయున్నది దానిలో ఇపుడు స్వర్గము, ఆకాశము భూమి, ఈ మూడింటిని సృజింపవలయును (ఇచ్చట స్వర్గశబ్దముచే పైని ఏడులోకముల గ్రహణము మరియు భూమి శబ్దముచే క్రింది ఏడులోకముల గ్రహణము) అట్లే సత్య సంకల్పుడైన పరమాత్మ బ్రహ్మాండమును సృజించుచున్నాడు ఆ బ్రహ్మాండము విరాడ్భగవంతుని శరీరముగాను, హిరణ్యగర్భ భగవంతుని అంతఃకరణములైన సూక్ష్మము లగు పంచభూతముల నివాసస్థానముగాను చతుర్దశలోక యుక్తముగాను, చేతన సత్తతో అభిన్నసత్తగలదిగాను, నామరూపక్రియాత్మకముగానున్నది (ఇచ్చట నామ శబ్దముచే శబ్దరూప ప్రపంచమునకు రూపశబ్దముచే అర్థరూప ప్రపంచమునను క్రియా శబ్దముచే నామరూపములకు కారణమైన కర్మమునకు గ్రహణము) ఎట్లు అసుర బాలుడు రాగద్వేషముచే రహితమై స్వమాయా బలముచే పదార్థములను రచించుచున్నాడో అట్లే పరమేశ్వరుడు జగత్తును సృజించుచున్నాడు

పరమేశ్వరుడు ఇంకను విచారము చేయుచున్నాడు ఈ బ్రహ్మాండము జల ప్రధానమైన పంచభూతములందుగలదు ఆ బ్రహ్మాండమందు చతుర్దశలోకములుగలవు అవన్నియు అచేతములగుటవలన స్వామి రహితగృహమువలెనే ప్రాణరహిత శరీరము వలెనే క్షణమందే నాశముపొందదగినవి ఇట్టి విచారము చేసి పరమేశ్వరుడు పూర్వము లేమితమ సత్త్వగుణ రూపకారణముచే పుట్టినవైన సంపూర్ణ ఇంద్రియాదులకును, దేవత లకును ప్రకటనముచేయనారంభించెను అచ్చట ముఖఛిద్రగోళకమునందు వాగింద్రి యము, అగ్నిదేవత నాసిక ఛిద్రగోళకమునందు ఘ్రాణేంద్రియము అశ్వినీదేవత అక్షి ఛిద్రగోళకమునందు చక్షురింద్రియము, సూర్యదేవత కర్ణఛిద్రగోళకమందు శ్రోత్రేం ద్రియము, దిగ్దేవత అతిసూక్ష్మములైన అనంత ఛిద్రరూపత్వచగోళకములందు లోమ కేశ సహితత్వగింద్రియము, వాయుదేవత ప్రకటమగుచున్నది మరియును పంచఛిద్ర ములుగల మాంస మలరూపహృదయ గోళకమందు మనస్సు, చంద్రదేవత నాభి ఛిద్రరూపగోళకమందు అపానవాయువు ప్రకటమగుచున్నది (ఆ యపానవాయువు దుఃఖముచే సహనమైనది ఇందువలననే ప్రణయముగామి అతికష్టతరమని శాస్త్రమందు చెప్పబడినది) ఆ యపానవాయువు ముఖద్వారమున ప్రాప్తమైన అన్నజలములను క్రిందిదేశమునకు తీసుకొనిపోవుచున్నది అందువలన దానిని అపానమందురు ఆ యపానవాయువుచే సకలప్రాణి మాత్రులకు భయంకరమైన మహామృత్యుప్రకట మగుటవలన అపానము మృత్యుకారణమని లోకమందును ప్రసిద్ధమే (అన్నదోషము లేక సేవడును చనిపోడు) మరియును ఉపస్థఛిద్రగోళకమందు వీర్యసహితముగ

ఉపస్థేంద్రియము ప్రజాపతి దేవత వీర్యము జరాయుజ అండజ దేహములకు విస్తారకర్తయని లోకమందున ప్రసిద్ధము పంచమాహుతికిని సాధనము (ఈ సంగతి ముందు పంచాగ్ని విద్యయందు చెప్పబడును) షట్కోశముగల శరీరమునకు కారణము (త్వచ, రుధిర, మాంసములు మూడుకోశములు మాతాసంబంధములు మరియు నాడి, అస్థి మజ్జ ఈ మూడు కోశములు పితాసంబంధములు) ఈ ప్రకారముగ ఐతరేయోపనిషత్తునందు ఇంద్రియములయొక్కయు దేవతలయొక్కయు ఉత్పత్తి చెప్పబడియున్నది

ఇప్పుడు పై శ్రుతియందు చెప్పబడిన సంగతిమీద అధికము యెరుగుట సంగతి వాగింద్రియము అగ్ని దేవతను చెప్పుటచే విషయమైన శబ్దమునకును గ్రహణము మృత్యువునకు హేతువైన అపానము దానికి ఇంద్రియ మపాయువు దేవత మృత్యువని గ్రహణము మరియు ఘ్రాణేంద్రియము అశ్వినీ దేవతను చెప్పుటవలన ఎత్తాంతరమునే విషయమైన గంధము పృథ్వీ దేవతయొక్కయు గ్రహణము, త్వగింద్రియమనుటచే విషయమైన స్పర్శముయొక్కయు, వాయుదేవతయొక్కయు గ్రహణము మనశ్శబ్దముచే బుద్ధికిని అహంకారమునకును చిత్తమునకును గ్రహణము మరియు మనో దేవత చంద్రుడని చెప్పుటచే బుద్ధి అహంకారచిత్తములకు బ్రహ్మ రుద్ర మహేశ దేవతలకును గ్రహణము పూర్వము అపానమని చెప్పబడినది అచ్చట ఆ యపాన శబ్దముచే క్రియాశక్తిగలదైన సకలప్రాణులయొక్కయు గ్రహణము మరియును ముఖగోళకమందు వాగింద్రియము చెప్పి, తద్దేవత యగ్నియని చెప్పబడినది అచ్చట ముఖగోళకమందు రసనేంద్రియమునకును తద్దేవత వరుణునకును గ్రహణము ఈ రీతిగా బ్రహ్మాండమందు అనేక ఛిద్రములు రచించి రెండు హస్తములును, రెండు పాదములును సృజించి, తద్దేవతల నింద్రోపేంద్రుల సృజించుచున్నాడు అనేక కర్మోపాసనలచే ప్రాప్తమైన దేవ శరీరమును దుఃఖగ్రసితము అచ్చట అన్యశరీరము దుఃఖగ్రసితమని చెప్పుటయేమి! ఈకైముతిక న్యాయముగ విరాడ్భగవంతుని శరీరమును సముద్రరూపముగ వర్ణించుచున్నారు — అనంతకోటి యోజనవిస్తీర్ణమగు విరాడ్భగవంతుని శరీరరూపసముద్రముగలదు, యద్యపి సముద్రపరిమాణము వ్రాయబడియున్నది తథాపి ప్రళయకాలమందు నియమములేదు ఎందుకనగా ప్రళయమునందు గణనచేయువాడెవ్వడును లేడు, ఈశ్వరుడుండినను వానికి గణనతో ప్రయోజనములేదు మఱియును సముద్రమునుజూచి యెట్లు ప్రాకృతులకు భయమగుచున్నదో అట్లే నేను సర్వాత్మ విరాడ్భగవంతుడను" అను అహంగ్రహ జ్ఞానములేక అహంగ్రహ ధ్యానములేనివాడై పరిచ్ఛిన్న దృష్టిగలవాడై అజ్ఞాని పురుషునకు విరాట్సముద్రము వినుటచే భయోత్పత్తియగును మరియును సముద్రమందు పంచమహాభూతరూపమగు గంభీరజలమును, చతుర్దశలోకరూప తరంగములను గలవు మరియు యెట్లు సముద్రము శుక్తిశంఖాదులచే విరాజమానమౌచున్నదో, అట్లే యీ సముద్రమందును జరాయుజాండజస్వేదజ ఉద్భిజ్జములనెడి చతుర్వి

శరీరరూప శుక్తిశంఖాదులుగలవు మరియు కామక్రోధాది మకరములుగలవు సంచిత క్రియ మాత్రాప్రారబ్ధరూప గ్రాహములుగలవు హనుమంతునివలె కనబడునట్టి యెందరో రాక్షసులుగలరు యెన్నియో ఆవర్తములునుగలవు

ఇటువంటి సముద్రప్రాయమైన విరాట్ శరీరమందు ప్రాప్తములైన వాగాది దేవతలు క్షుధాతృషలచే వ్యాకులములై సమిష్టి విరాట్ఛరీరముకన్న భిన్నమైన అన్నమును జలమును లేదనిజూచి తమ జనకుడైన పరమేశ్వరుని ప్రార్థించుచున్నవి — ఓ భగవంతుడా! సంపూర్ణ జగత్తు సమిష్టిరూప విరాడ్భగవంతుని శరీరము నీవు సృజించుచున్నావు ఈ శరీరముకన్న భిన్నమైన అన్న, జలము యెక్కడను కనబడదు మేము పస్తుపడి యున్నాము, నాయనా! మానిర్వాహముకొరకు కొంచెము కొంచెము అన్నము జలముచే తృప్తిపొందునట్టి యేదో యొకశరీరమును సృజింపుమా!

ఈ ప్రకారముగ దేవతల ప్రార్థన విని వారికొరకు జనకుడైన పరమేశ్వరుడు గోశరీరమును సృజించెను, ఆ గోశరీరమున దేవతలకు తృప్తికాలేదు ఎందుకనగా — గోశరీరమందు పూర్వకృతకర్మ ఫలోపభోగము మాత్రమగునుకాని, ఈ గోశరీరమందు బుద్ధియును లేదు, క్రొత్త కర్మసంపాదమును లేదు తరువాత భగవంతుడు అశ్వశరీరమును సృజించెను ఆ యశ్వశరీరమందును బిడలకు ప్రీతిలేదనజూచి, జనకుడైన పరమేశ్వరుడు ఎనుబదినాల్గులక్షల ప్రకారములుగ శరీరములను సృజించెను ఐనను దానిలో యే శరీరమందును బిడ్డలకు ప్రేమగాలేదు కడపట భగవంతుడు మనుష్యశరీరమును సృజించెను దానినిజూచి సకల దేవతలు హర్ష నిర్భరులై ఆ మనుష్య శరీరమును పరమప్రేమతో నంగీకరించి భగవంతుని స్తోత్రము చేయనారంభించిరి

ఆహా! నాయనా! ఈ మనుష్యశరీరమును సాక్షాన్నీవే సృజించినావు, ఎవని చేతను సృజిపలేదు ఒక శిల్పకారుడు ఒకనిచే చేయించినపని, తాను స్వతఃచేసిన పనితో సమానమగునా? ఆహాహా! ఎంత సుందర మనుష్యశరీరమిది! ఎవనిచేత నగును? నీవే సాక్షాత్తుగ సృజించుచున్నావు ఈ మనుష్యుడు జ్ఞానేంద్రియ కర్మేంద్రియ యుక్తుడగుటవలన, సకల పదార్థముల నెరిగి కథనము చేయుచున్నాడు యద్యపి వానరాది శరీరములందును చక్షుశ్శ్రోత్రాదింద్రియములుగలవు తథాపి వానరాదుల ఇంద్రియములకు విషయములతో సంబంధమైనను, సర్వదా అజ్ఞాన నివృత్తికాదు మనుష్యుని ఇంద్రియములకు ఘటాది విషయములతో సంబంధమగుట సంపూర్ణజ్ఞాననివృత్తి యగుచున్నది తస్మాత్ వానరాదులకన్న మనుష్యుడు శ్రేష్ఠుడు, ఈ మనుష్యుడెట్లున్నాడు — ఇహలోకసంబంధ స్వర్గాదిలోక సంబంధ సుఖమును, తత్సాధనములైన యజ్ఞాదికర్మములను, శాస్త్రముచే నెరుగుచున్నాడు భూత భవిష్యత్కార్యములను యెరుగుచున్నాడు మరియును సుఖప్రాప్తి దుఃఖనివృత్తి సాధనముల నెరుగుటకొరకు

మహాజనుల సమాగమ ప్రకారము నెరుగుచున్నాడు మరియు నీ మనుష్యుడు వేద వాక్య ద్వారమున, ఆత్మసాక్షాత్కారమును పొందుచున్నాడు ఆహాహా! ఆ హర్ష యుక్తులైన దేవతలును జనకుడైన భగవంతుడు ఆజ్ఞ చేయుచున్నాడు ఓయి దేవతలార! మీరీ మనుష్యశరీరములో తమతమ గోళకస్థానమందు ప్రవేశింపుడు అప్పుడు దేవతలు విన్నవించుచున్నారు — ఓ భగవంతుడా! ఇంద్రియములు నివసించుస్థానమందు మా ప్రవేశముగాదు ఎందుకనగా మేము వ్యాపకులము వీనియొక్క స్థానము అల్పము ఇదియునుగాక ఇంద్రియములచేతనే అర్థసిద్ధియగును మా ప్రవేశమునకు ప్రయోజనము లేదు. భగవంతుడనుచున్నాడు — ఓ దేవతలార! మీ సంబంధముగలవి ఇంద్రియములుగలవు, వాని విషయమందు భేదభావమును విడచి ఏకతాభిమానముచే ప్రవేశము చేయుడు ఎటనగా ప్రజ్వలిత మూసయందనేక ధాతువులు వేసినప్పుడు ఏకరూపమగును, భేదముండదు అభిప్రాయము — ఒకటి రెండవదానిని యపేక్ష చేయక తమతమకార్యము చేయునట్టి రెంటికి ఒకే యధికరణమందు వర్తనముగాదు ఇంద్రియములకు దేవతలతో పరస్పరాపేక్షగలదు ఎటులనగా — చక్షువులేని ప్రకాశరూప సూర్యుడు సిద్ధముకాదు మరియు సూర్యుని వినా చక్షురింద్రియము సిద్ధము గాదు అందువలననే అంధకారమునందు చక్షువునకు రూపజ్ఞానముగాదు మరియు రూపాది వస్తుసంబంధ జ్ఞానరూపకార్యముచేతనే, చక్షురింద్రియమునకు అనుమితి జ్ఞానమైనది ఇంద్రియముయొక్క ఇంద్రియముచే ప్రత్యక్షజ్ఞానముకాదు. దీనివలన నేమిసిద్ధమైనదనగా — సూర్యుడు విద్యమానపక్షమందే చక్షువునకు రూపాదివస్తువుయొక్క జ్ఞానమగును పరమేశ్వరుడట్లు విచారము చెప్పగా, సంపూర్ణ దేవతలట్టే ప్రవేశము చేయుచున్నారు దానివలన అధి దైవ అధ్యాత్మ అధిభూత ఈత్రిపుటి సిద్ధమగుచున్నది అచ్చట సూర్యాది అధిదైవము, చక్షురింద్రియాది అధ్యాత్మము, రూపాదివిషయములని చూడుము

ఈ ప్రకారము పరమేశ్వర జనకునిచే సకల దేవతలకు యథాయోగ్యస్థానము ఇవ్వబడినదిజూచి అశనా మరియు పిపాస ఈ రెండు దేవతలు నాయనా! అందరికి స్థానము యిచ్చుచున్నావే? మాకు? అప్పుడు బిడ్డలు తంటాలు చేస్తారు? వేరే స్థానమెక్కడను లేదు ఏమిచేయుటయని యాలోచించి నాయనయనుచున్నాడు ఓ అశనా పిపాసలైన ప్రియబిడ్డలారా! అధ్యాత్మాధిదైవతల స్థానమందే చేరుడు, అనగా ఆ దేవతల తృప్తిచేతనే అనాయాసముగ మీతృప్తియగును ఈలాగే నాయన బిడ్డలసమాధానము చేయుచున్నాడు (ఇపుడనుభవమందును అట్లే వచ్చుచున్నది సూర్యాది దేవతలకు ఘృతాద హవి ఇచ్చుటచే అశనాపిపాస దేవతలయొక్క సహజశాంతి యగుచున్నది.)

తరువాత లోకమందెట్లు బిడ్డలు ప్రార్థనచేయక గూడ తండ్రివానికొరకు అన్నవస్త్రాది యేర్పాటు చేయుచున్నాడో అట్లు పరమేశ్వరజనకుడు 'నా బిడ్డలు క్షుధి

తులుగనున్నారు, వారికొరకు అన్నయోజన చేయవలయు అని విచారముచేసి, నానా ఉపాయములుచేసి, పంచభూతములనుండి అనేక ప్రకారములైన అన్నములను పుట్టించుచున్నాడు, వానిలో మనుష్య పశ్వాదులకొరకు వ్రీహితృణాదుల అన్నము, వ్యాఘ్ర సింహాదులకొరకు మృగాది యన్నము, సర్పాదులకొరకు వాయు మూషకాది యన్నము, ఈ ప్రకారముగ నానావిధ అన్నములు సృజించియు అపాన వాయువు వినా బిడ్డలు అన్నగ్రహణమందు అసమర్థులేయని (అందువలననే అపానవాయువునకు శ్రుతియందు "అన్నాధ యనబడినది) అందువలన దేవతలు అపాన వాయువుయొక్క యాశ్రయము చేయుచున్నారు అటయినను ఎటు చైతన్యరూప పురుషుడు లేక కుఠారము ఛేదనకార్యమందు సమర్థముకాదో అటు వ్యవహారసాధకమైన సర్వాంతర్యామి ఆత్మవినా, అపానవాయువు అన్నగ్రహణమందు సమర్థముగాకపోయెను అధిదైవాది జగత్తు ప్రాణవాయువుచే ప్రకటమైనను, పరమాత్మవినా ఈ జడ జగత్తు ఏ రీతిగానైనను సిద్ధముగాదు ఎందుకనగా ఏదేది జడవస్తువుగలదో అది యది ప్రకాశమున కపేక్ష చేయుచున్నది ఈ యన్నము భోజనముచేయుట యోగ్యమా ? ఈ శబ్దము ఉచ్చారణ చేయుట యోగ్యమా? ఈ రూపము జూచుట యోగ్యమా? ఈ ప్రకార జ్ఞానము భోక్త వక్త, ద్రష్టృరూప ప్రకాశాత్మ వినా సిద్ధముకాదు ఆత్మయే ప్రాణ విశిష్టుడై భోక్త, వాచా విశిష్టుడై వ్యక్త, చక్షువిశిష్టుడై ద్రష్ట యనబడును లోకమందును సూర్యదీపాది ప్రకాశములేనపుడు అంధకారమందు రూపవద్ఘటాది పదార్థములు యెరుగబడవు

ప్రజ — హే భగవన్ ! జడవస్తువు తనసిద్ధియందు ప్రకాశాపేక్షచేయుచున్నదని నియమము చెప్పుచున్నావు, అది ఘటిలదు, ఎటులనగా — ఆ నియమము ఘటాదులందు ఘటిల్లినను, అంధకారమందు వానికి వ్యభిచారముగలదు ఎందుకనగా — అంధకారము జడమైనను తనసిద్ధియందు ప్రకాశాపేక్షచేయదు వ్యత్యాసముగ ప్రకాశముచే తాను నివృత్తమగును సనకాదులు — ఓ జనులారా ! అంధకారము యద్యపి సూర్యదేవాది ప్రకాశమును అపేక్షచేయదు తదాపి చక్షురూప ప్రకాశమునపేక్షించును అందువలననే చక్షురహిత పురుషుడు అంధకారమునుచూడడు ఎటు ఘటాదిపదార్థ జ్ఞానమందు, ఘటాదులతో భిన్నమైన సూర్యాది ప్రకాశము హేతువో, అటంధకారముకన్న భిన్నమైన చక్షుప్రకాశము అంధకారజ్ఞానమందు హేతువు, అటే చక్షురాదులును జడములే వానికి ప్రకాశకుడు ఆత్మ ప్రజ — చక్షుప్రకాశకము ఆత్మయన్ని చెప్పినది ఘటిలదు సూర్యునిచేతనే చక్షుప్రకాశకమగుచున్నది సనకాదులు — జనులారా ! విషయమైన ఘటము సూర్యుని ప్రకాశముచేయదు అటు విషయమైన సూర్యుడు చక్షుప్రకాశముచేయడు దీనివలన అనుమానము — చక్షు సూర్యాది ప్రకాశములు తమసిద్ధియందు ఇతర ప్రకాశాపేక్షచేయుచున్నవి జడములగుటవలన ఏదేది ఇతరుని యపేక్షచేయదో అది జడమునుకాదు ఎట్లనగా, చైతన్యమైన స్వయం

ప్రకాశాత్మ ప్రజ — హే భగవన్! చక్షురాదులు రెండవ ప్రకాశాపేక్ష చేయ దనిన — చక్షురాది తమసిద్ధియందు ఇతర ప్రకాశాపేక్షచేయదు ప్రకాశరూపమగుట వలన దీపన్యాయమున ఈ యనుమానముతో విరోధమగును? సనకాదులు — ఎట్లు దీపము సజాతీయమైన ఇతర ప్రకాశాపేక్షచేయదో అట్లు సకల ప్రకాశములుచేయవని నియమములేదు చూడుము — వజ్రమణ్యాదులందు ప్రకాశతయుండినను వానిలో ఇతర ప్రకాశాపేక్షాభావములేదు

ప్రజ — ఓ భగవంతులారా! ప్రకాశత మణ్యాదులందును చక్షురాదులందును సమానముగ యుండగా ఒకచోట ఇతర ప్రకాశాపేక్ష ఒకచోట ఇతర ప్రకాశాపేక్ష లేకుండుట యందు హేతువేమి? సనకాదులు — ఓ శిష్యులారా! ప్రకాశ పదార్థములందు ఏదేది పరిచ్ఛిన్నమో అది యది ప్రకాశ్యము, ఏదేది వ్యాపకమో అది యది ప్రకాశము మణి ప్రకాశముకన్న దీప ప్రకాశము వ్యాపకము, అందువలన అచ్చట మణి ప్రకాశ్యము, దీపము ప్రకాశకము వ్యాపకమైన ప్రకాశ లక్షణము గలవాడు కూటస్థుడేయగును అందు వలన నేను కూటస్థుడనే సర్వమునకును ప్రకాశకుడను ఇటు చెప్పుటచేత నాకన్న భిన్నమైన బుద్ధ్యాదులు నాకన్న పరిచ్ఛిన్నములగుటవలన నా ప్రకాశముచే ప్రకాశ్యము లుగ నున్నవి బుద్ధ్యపేక్షచే సూర్యాదులును ఘటపటాది జగత్తును ప్రకాశ్యముగాను బుద్ధి సత్త్వగుణ కార్యమగుటవలన హిరణ్యగర్భుని యుపాధియగుటవలనను, వ్యాపకము నుండినను, ఆత్మబుద్ధికన్నను అధిక వ్యాపకమగుటవలన ఆత్మాపేక్షచే బుద్ధి ప్రకాశ్యమే ఇపుడు అద్వితీయాత్మ సిద్ధికొరకు ప్రపంచ మిథ్యాత్వ నిరూపణము గావింపబడుచున్నది రజ్జువందు సర్పమువలె పరమాత్మయైన నాయందు దేశకాల నామరూపక్రియలచే యుక్తమైన ఈ సంపూర్ణ జగత్తు కల్పితముగాను పరమాత్మయగు నేనే సర్వత్ర వ్యాపకముగాను యున్నాను నాకన్న వేఱైన ఏ యొక వస్తువును లేదు

ప్రజ — ఓ మునీశ్వరులారా! జగత్తు ఆత్మ, వీని యొక్క పరస్పర భేదము లేదన్న లేదుగాని, యెటు ఘటమందు వర్తించినవైన రూపాది గుణములు ఘటముకన్న భిన్నములైయున్నవో అటు సచ్చిదానంద ధర్మములచే ఆత్మ వేఱని యెందుకు చెప్పగూడదు అట్లనినపుడు ఆత్మయందు వస్తుపరిచ్ఛేదము సిద్ధమేగదా సనకాదులు — సచ్చిదానంద ధర్మములు ఆత్మయైన నాకంటె భిన్నములైన పక్షమందు ఆ ధర్మములు తమ స్వరూపముతోనే రహితములగును ఎందుకనగా, నేను వ్యాపకుడను, నాకన్న భిన్నమైన పక్షమందు ఆనందము వస్తుపరిచ్ఛేదము కలదగును శ్రుతియందు వ్యాపకమునకే ఆనందరూపమని చెప్పుటవలన పరిచ్ఛిన్న పదార్థము ఆనందరూపముకాదు అట్లే సత్తుకన్న వేఱైన అసద్రూపమగును అట్లు చిత్తుకన్న వేఱైనది అచిత్, అనగా జడరూపమగును అందు వలన సత్తు, చిత్తు, ఆనందములు ఆత్మస్వరూపములేకాని వేఱుకావు ప్రజ — ఓ భగవంతులారా! సచ్చిదానంద ధర్మములతో యభిన్నమనిన పక్షమందు ఆ సచ్చిదానందము

ఆత్మ ధర్మములను ప్రయోగమున్ను ఘటిలదు పరస్పర భిన్నవస్తువులకే ధర్మ ధర్మిభావము లోకమందు ప్రసిద్ధము

సనకాదులు — ఓ శిష్యులారా! అత్యంత భిన్నములకును, అత్యంతాభిన్నములకును, ధర్మ ధర్మిభావము ఘటిల్లదు చూడుడు అత్యంతాభిన్నమునకు ఘటించిన పక్షమందు అత్యంతభిన్నమైన గోవునకు అశ్వధర్మము కావలయును అట్లగుటలేదు అట్లే అత్యంతాభిన్నమున కగుననిన, అత్యంతాభేదముగల ఘటమునకు కలశ ధర్మము కావలయును అటగుట లేదు పరస్పర భిన్నమై పరస్పరాభిన్న స్థలమందు ధర్మ ధర్మి వ్యవహారమగును

ప్రజ — ఓ భగవంతులారా! ఒకే అధికరణమందు ఒకే వస్తువుయొక్క భేదము మఱియు అభేదము విరుద్ధము, సనకాదులు ఏక సత్తగల భేదమునకును, అభేదమునకును విరోధమగును గాని భిన్న సత్తగల భేదాభేదములకు విరోధము కాదు అట్లే ఇచ్చట సచ్చిదానంద ధర్మములకు ఆత్మతో అభేదము పరమార్థ సత్త కలదిగానున్నది అందువలన వానికి పరస్పర విరోధము లేదు దృష్టాంతము — ఒక రాజుచే పెద్ద చక్రవర్తియైన ఇంకొక రాజు పరాభవమై, వాడు బందిశాలయందు యుంచబడెను తరువాత కృపగల్గి బంధ విముక్తునిగజేసి ఖర్చుకొఱకొక గ్రామమిచ్చెను ఆ పెద్ద దేశాధికారియగు రాజు ఆ యొకే గ్రామముచేతనే మిగుల సంతోషపడుచున్నాడు అటు కల్పితభేద మంగీకరించి ధర్మ ధర్మిభావ వ్యవహారము సిద్ధించును అది సత్యభేదాపేక్ష చేయదు, కల్పితభేదముచే ద్వైతమున్ను కాదు కల్పిత భేదముచే సచ్చిదానంద ధర్మములును, రజ్జు సర్పన్యాయమున సత్యభేదమును పుట్టించవు పరమార్థముచేతనో, నా స్వరూపము సచ్చిదానందమని సిద్ధించును ఆ వ్యాపక ప్రకాశరూపమైన ఆత్మయగు నేను శరీరమందు ప్రవేశించుచున్నాను

శరీరమందు పరమేశ్వరుడు ప్రవేశించుటయందు రెండు ప్రయోజనములు గలవు ఒకటి కర్మ ఫల భోగమునకు సిద్ధి రెండవది తన స్వరూపముయొక్క జ్ఞానము వానిలో ప్రథమ ప్రయోజన విచారము పూర్వమే చేయబడియున్నది ఇప్పుడు రెండవ ప్రయోజనమునకు నిరూపణము — పరమేశ్వరుడిటాలోచించెను ఈ సంఘాతమందు ప్రవేశించుటకు నాకు ద్వారమెద్ది? పాద నఖాగ్రభాగ రూపమార్గముచేసి జ్ఞానశక్తిరహితమై క్రియాశక్తిగలదైన నీచప్రాణము ఈ నీచ మార్గముచే ప్రవేశము చేయుచున్నది నేను జ్ఞానశక్తిగలవాడై సర్వోత్కృష్టుడైన పరమాత్మను నేవక సంబంధ నీచమార్గముచే ప్రవేశము చేయుటయా! సరికాదని తన స్వరూపముయొక్కయు, శరీరముయొక్కయు విచారము నారంభించెను

ప్రజ — ఓ భగవంతులారా! అనాత్మరూపముచే దేహము ప్రసిద్ధమైయున్నది దానియందు విచారమేమి? సనకాదులు — ఓ శిష్యులారా! శాస్త్ర తాత్పర్యమెఱి

గిన వారైన విద్వజ్జనుల దృష్టిచే దేహము అనాత్మ ప్రసిద్ధమైనను మంద బుద్ధిగల పురుషుల యుపకారముకొఱకు దేహమున కనాత్మత దృశ్యత్వాది హేతువులచేత ఆత్మజ్ఞానులు అజ్ఞానికి నేర్పవలయునుకదా! ఈలాగే విచారము స్థలము ఈ దేహమో అనాత్మగా నున్నది దృశ్యమగుటవలన, పరిచ్ఛిన్నమగుటవలన, జడమగుటవలన ఏదేది యనాత్మ కాదో, అది యది దృశ్యము పరిచ్ఛిన్నము, జడమును కాదు ఎట్లనగా ఆత్మ ఇదియును గాక అనిర్వచనీయమగుటవలనను, దేహమనాత్మ ఇపుడిదే యర్థమునకు విస్తారమగు నిరూపణము అనుభవము చేయబడిన వస్తువులందు దేహమేది? ప్రజ హే భగవన్! సంఘాతమునకు పేరు దేహము ఈ సంగతి లోకప్రసిద్ధమే సనకాదులు — ఓ జనులారా మేము లోక ప్రసిద్ధమైన దానినే గ్రహణముచేసిన పక్షమందు దేహమాత్మ కావలయును ఎందుకనగా విచారహీనమైన పురుషులు నేను రామారావు, నేను శ్యామారావు, ఈ ప్రకారముగ దేహమే యాత్మయని యెఱుగుచున్నారు విచారముచేసిన పక్షమున సంఘాతము దేహము కానేరదు ఏలాగుననగా సమాన ధర్మముగలవానికి పరస్పర సంబంధము సంఘాతమనబడినది ఆ సంఘాతము లనేకములు — (1) శ్రోత్రాది పంచజ్ఞానేంద్రియ సంఘాతము, (2) వాగాది పంచ కర్మేంద్రియ సంఘాతము, (3) పంచప్రాణ సంఘాతము, (4) త్వచాది సప్తధాతు సంఘాతము, (5) కఫాది త్రిదోష సంఘాతము, (6) విణ్మూత్ర సంఘాతము, (7) స్వేదపూయ సంఘాతము, (8) కేశలోమాది సంఘాతము ఈ యెనిమిదిలోనే సంఘాతమునకు దేహమని పేరు అష్ట సంఘాతములు చేరిన యొక సంఘాతమునకా? ఒక్కొక్క సంఘాతమునకా? ఎనిమిదిచేరిన యొకటి మహాసంఘాతము (మహసముదాయము) లేక వేఱే ఒక్కొక్కటి యవాంతర సముదాయము ఈ ద్వివిధ సముదాయమునకు మొదలు నిర్వచనము కాదు నిర్వచనమగుననిన వానినిట్లడుగవలయును — ద్వివిధ సముదాయము సముదాయితో భిన్నమా? అభిన్నమా? ప్రథమ పక్షము ఘటిల్లదు ఎందుకనగా? ఈ పక్షమందు ఎపుడు మహాసముదాయితో అవాంతరములైన అష్ట సముదాయములు అభిన్నమగునో అపుడు ఒక్కొక్క అవాంతర సముదాయమందును మహసముదాయ వ్యవహారము కావలయును అట్లగుట లేదు అథవా అవాంతర సముదాయములో నొక్కొక్క సముదాయము దేహమైనపుడు ఆ యవాంతర సముదాయాంతర్గతమగు నొక్కొక్క ఇంద్రియమునకును, అవాంతర సముదాయముతో నభిన్నమగుటవల ఆ యొక్కొక్క ఇంద్రియమందును సముదాయ వ్యవహారము, మఱియు దేహవ్యవహారము కావలయును అటగుటలేదు సముదాయము ఘటించినదానికి పేరు సముదాయి అగును అందువలన మహాసముదాయమునకు సముదాయి అవాంతర సముదయములు మఱియు అవాంతర సముదాయమునకు సముదాయి ఇంద్రియములు ప్రజ హే భగవన్! సముదాయ సముదాయులయొక్క భిన్నాభిన్నతలందు మీరు దోషము చూపుచున్నారు అది మేమంగీకరింపము ఎందుకనగా? పూర్వము చెప్పిన ఇంద్రియాదులు అభిన్నములై సము

దాయములైనవి అందువలన యీ పక్షమందు దోషము లేదు సనకాదులు — ఈ పక్షమందుకూడ పునరుక్తిదోషముకలదు ఏలాగుననగా? సకల సమూదాయములకు ఒకే బుద్ధిచే విషయీకరణరూపమేళనమే సమూదాయము ఇది సకలశాస్త్ర సిద్ధాంతము సంపూర్ణము చేరి సముదాయమైనదనుటచే మేళనరూప సముదాయముచే విశిష్టమైనది సముదాయమని యర్థమగుచున్నది ధనికుడైన దేవదత్తుడు పుట్టుచున్నాడు ఈ స్థానమందు విశేష్యమైన దేవదత్తునియందు పుట్టుటకు అన్వయముకాదు విశేషణమైన ధనమందే పుట్టుట అన్వయము అట్లు మేళనరూప సముదాయమనుటయందును మేళనరూప సముదాయము విశేషణ రూపము దానియందు సముదాయమునకు అన్వయముచేసినపక్షమందు, ఘటము, ఘటము అను పునరుక్తివలె సముదాయము, సముదాయము అను పునరుక్తి స్పష్టమగును

ప్రజ — ఓ భగవంతులారా! మీరు మేళన విశిష్టమునకు పేరు సమూదాయమనిచెప్పి, ఆ పక్షమందు దోషమును చూపుచున్నారు ఆ పక్షము అంగీకారార్హము కాదు. ఎందుకనగా? ఇంద్రియములయొక్క పరస్పర మేళనమునకే సముదాయమని పేరు సన

కాదులు — ఓ శిష్యులారా! మేళనమను నామము సంబంధమునకు గలదు ఆ సంబంధము తాదాత్మ్యమా? సంయోగమా? సమవాయమా? తాదాత్మ్య సంబంధమనిన, ఘటిల్లదు. ఎందుకనగా? భేదమును సహించిన అభేదము తాదాత్మ్య సంబంధము అచ్చట నిరపేక్ష యభేదము సత్యము మఱియు ధర్మి ప్రతియోగియొక్క అపేక్ష చేసినదైన భేదము కల్పితము అందువలన సత్యముతో నభిన్నములైన వస్తువులయొక్క మేళనము, 'నా ముఖమందు జిహ్వ లేద'ను వాక్యముతో సమానము ఈ రీతిగా తాదాత్మ్యపక్షము ఘటిల్లదు సంయోగ సంబంధమను ద్వితీయ పక్షమును ఘటిల్లదు ఏలాగుననగా! రెండు ద్రవ్యములకే సంయోగ సంబంధము ఘటిలును అందువలన ప్రభాకరునిచే సంయోగము వికల్పమాత్రమని చెప్పబడిరి మఱియును, సమవాయ సంబంధమను తృతీయ పక్షమును ఘటిలదు ఎందుకనగా? గుణము గుణికి సైయాయికుడు సమవాయ సంబంధమనుచున్నాడు ఆ సమవాయము తన సంబంధి ద్రవ్యాది గుణములందు సంయోగ సంబంధముచే నుండునా? అథవా సమవాయముచే నుండునా? ప్రథమపక్షము ఘటిల్లదు ఎందుకనగా? రెండు ద్రవ్యములకు సంయోగమగును సమవాయ ద్రవ్యముకాదు మఱియు సమవాయముచే నుండినను ద్వితీయ పక్షమును ఘటిలదు ఏలననగా! ఏ సమవాయ సంబంధముచే సమవాయముగునో ఆ సమవాయము ప్రథమ సమవాయముకన్న అభిన్నమా? భిన్నమా? అని యడుగవలయును అభిన్నమను ప్రథమ పక్షమనిన, తన స్థితియందు తాను అపేక్ష చేయుట ఆత్మాశ్రయ దోషమగును భిన్నమను ద్వితీయ పక్షమనిన, ప్రథమ సమవాయమునకు ద్వితీయము, మఱియు ద్వితీయమునకు ప్రథమమనిన, అన్యోన్యాశ్రయ దోషము ద్వితీయ సిద్ధికొఱకు, తృతీయము మఱియు తృతీయ సిద్ధికొఱకు ప్రథమమనిన చక్రికా దోషము, తృతీయ సిద్ధికొఱకు చతుర్థము, చతుర్థ సిద్ధికొఱకు పంచమము, ఈ రీతిగా

క్రమమున నడచిన పక్షమందు అనవస్థాదోషమున్న యగును అందువలన సమవాయ సంబంధరూప మేళనమునకు పేరు సముదాయమనుట సిద్ధింపదు

అథవా! సంయోగము మఱియు సమవాయముచేరి సముదాయ మేళనమునకు పేరనిన పక్షమందు, వృక్షసముదాయము వన మనబడినది అచ్చట వృక్షములయొక్క పరస్పర సంబంధము లేదు సమవాయమును లేదు అందువలన సముదాయ వ్యవహారము గాకుండవలసియుండె. సముదాయ వ్యవహారమగుచున్నది అథవా! సంబంధమును సముదాయమనిన, వాని నిట్లడుగవలయును — సంబంధ పదమందు 'సం' మఱియు 'బంధ' అను నీ రెండవయవములు గలవు వానికేమి యర్థమగును? ప్రజ — హే భగవన్! 'సం' అవయవమునకు సమ్యక్ అని యర్థము 'బంధ' అవయవమునకు బంధమని యర్థము. సనకాదులు — ఓ శిష్యులారా! ఈ యర్థము మీ వచనమందే కనబడుచున్నదిగాని ప్రపంచమందింకెక్కడను కనబడుటలేదు అయ్యా! శ్రుతియందు సంపూర్ణ జగత్తు మిథ్యయనియు, ఆత్మ సమ్యక్కనియు చెప్పబడియున్నది అట్లే బంధ శబ్దమునకు బంధనమను పేరు ఘటిల్లదు ఎందుకనగా? లోకమందు బంధింపబడు వస్తువుకన్న బంధనము భిన్నముగా జూడబడెను ఎటనగా? బంధింపబడిన రెండు ఆవులకన్న రజ్జ్వాది బంధనము వేఱుగానున్నది అథవా! మూర్తవస్తువుచేతనే బంధనము సంభవించును అమూర్తవస్తువుచే బంధనముకాదు అందువలననే అమూర్తమైన ఆకాశముచే ఘటపటాది పదార్థములు బంధింపబడవు ఆలాగుననే దేహమందు ఇంద్రియాదులను బంధించునట్టి రజ్జ్వాదికమువలె అమూర్త పదార్థమేదియు కనబడదు అందువలన 'సంబంధ' పదమునకు ఏ ప్రసిద్ధార్థమున్న లేదు ఈ ప్రకారముగ సంఘాతమందే దేహమను పక్షమును ఖండించి ఇప్పుడు సంఘాతమునకు ఘటించు ఇంద్రియాదులను అనాత్మయని నిరూపించుచున్నాము

విజ్ఞుల యనుభవమున ప్రత్యక్ష ప్రమాణమున ఇంద్రియములందు ఆత్మత యెప్పటికిని లేదు ఎందుకనగా? సర్వమునకు అంతరమైనది ఆత్మ ఇంద్రియములు బాహ్యములు అందువలన నవి ఘటాదులవలె అనాత్మరూపములు ఇపుడు ఉపమాన ప్రమాణముచేతను ఇంద్రియానాత్మత చెప్పుచున్నాను — ఏది దృశ్య పరిచ్ఛిన్నవస్తువో అది అనాత్మ అట్లు వాగాదీంద్రియములును, దృశ్య, పరిచ్ఛిన్నములగుటవలన అనాత్మయే ప్రజ — హే భగవంతులారా! కర్తకు ఆత్మయని శాస్త్రప్రసిద్ధము స్వతంత్రునకు కర్తయని పేరు తమ తమ వ్యాపారమందు ఇంద్రియములకు స్వాతంత్ర్యము గలదు కనుక ఇంద్రియములే యాత్మ సనకాదులు — ఓ ప్రజలారా! ఏదేది స్వతంత్రమగునో, అది యది చైతన్యమగును చైతన్యముగానిచో స్వాతంత్ర్యము గలిగియుండదు. ఎట్లనగా? అగ్ని లేక ధూమముండదు ఆలాగే చైతన్యరూప పరమాత్మ లేక సంపూర్ణ ఇంద్రియములందు చైతన్యభావము కలుగదు ఎట్లనగా? అచేతనములగు రథాదులు చైతన్యములైన అశ్వాదులు లేక గమనము చేయవు జ్ఞానేంద్రియములకు, అంతఃకరణమునకు జ్ఞానరూప వ్యాపారము

కర్మేంద్రియ ప్రాణములకు క్రియారూప వ్యాపారము, సంపూర్ణ వ్యాపారములు పరమాత్మ రైన నా సాన్నిధ్యముచేతనే సిద్ధించుచున్నవి అథవా! వాగాదీంద్రియములకు శబ్దోచ్చారణాది వ్యాపారమందు స్వాతంత్ర్యము కనబడినను అన్యవ్యాపారమందు స్వాతంత్ర్యము లేదు ఎటు రాజు తమ తమ కార్యములందు సేవకులను నియమించుచున్నాడో, అట్లు ఇంద్రియములకు వ్యాపార నియమము పరమాత్మరైన నేను చేయుచున్నాను ప్రజ — ఓ భగవంతులారా! ఇంద్రియాదులందు స్వాతంత్ర్యము లేదుగాని జ్ఞానశక్తి గలదగుటవలన సర్వజ్ఞాత్మయొక్క ఉపాధియైన బుద్ధి స్వతంత్రమైయున్నది ఆ బుద్ధి ఆత్మయేందుకు కాగూడదు? సనకాదులు ఓ ప్రజలారా! బుద్ధి సర్వజ్ఞుడగు పరమేశ్వరుని యుపాధిగా నుండెను బుద్ధి యాత్మగాదు బుద్ధియందు సకల పదార్థ విషయత యను సామర్థ్య మేదికలదో, అదంతయు ఆత్మసాన్నిధ్యముచేతనే గలుగుచున్నది గాని స్వయముగ బుద్ధియందు స్వాతంత్ర్యము లేదు ఎట్లు జలదర్పణాదులు సూర్యుని ప్రకాశమును తీసికొని ఘటభిత్త్యాదులు ప్రకాశించుచున్నవో, అట్లే చైతన్యప్రకాశము తీసికొని బుద్ధి సకల పదార్థములను ప్రకాశింపుచున్నది శ్రీకృష్ణభగవానుని సాన్నిధ్యముచే అర్జునునియందు యుద్ధ సామర్థ్యము గలిగినదిగాని శ్రీకృష్ణుని వినా, అర్జునునియందు యుద్ధ సామర్థ్యము లేదు. అథవా! చైతన్యము పరిణామము పొందదు బుద్ధి విషయాకార పరిణామము పొందును మృత్తికవలె జడమైన బుద్ధి ఆత్మ యెటగును? కాదు ఎటు గృహమున్న, గృహనిష్ఠమైన మృత్తికా కాష్ఠాది పదార్థములును గృహికొఱకు గలవో, అట్లు వాగాది సంపూర్ణ సమదాయము ఆత్మకొఱకే గలవు ప్రజ ఓ భగవంతులారా! రాజభయముచే సేవక జనులవలె, వాగాది సంపూర్ణములు మీకు భయపడి తమ తమ కార్యములందు ప్రవృత్తమగుచున్నవి ఇట్లుండగా సంఘాతమందు మీ ప్రవేశమునకు ప్రయోజనమేమి? సనకాదులు ఓ ప్రజలారా! ఈ వాగాదులు నా భయముచే వర్తించినను పరమాత్మయగు నన్ను త్వం పదార్థమని యెఱుగవు మఱియు సకల జగత్కారణమైన పరమేశ్వరుడనగు నన్ను తత్పదార్థమనియు నెఱుగవు ఎపుడు మూఢములైన ఈ వాగాదులు త్వం పదార్థమును, తత్పదార్థము నెఱుంగవో, అపుడివి త్వం పద తత్పదార్థైక్యము నెట్లెఱుంగును? ఎఱుఁగవు అందువలన పరమాత్మయగు నేను సంఘాతమందు ప్రవేశించి 'నేనెవఁడను?' అని విచారము చేయవలసినది (ఇచ్చట వాగాదీంద్రియములతో తాదాత్మ్య సంబంధముచేసి 'నేను మాటాడుచున్నాను', 'నేను చూచుచున్నాను', ఇటువంటి యభిమాన మేదిగలదో అదే పరమేశ్వరుని ప్రవేశము ఈ విషయమందే ప్రతిబింబవాదము, అవచ్ఛేదవాదము మొదలగు వాదములు శాస్త్రమందు చెప్పబడియున్నవి) ప్రజ — ఓ భగవంతులారా! మీకు మీ స్వరూపమును విచారము చేయదలంచిన పక్షమందు ఆ విచారము శరీరమందు ప్రవేశము చేయక యే చేయరాదా? ఎందుకు ఈ దుఃఖరూప శరీరమందు ప్రవేశించెదరు? సనకాదులు — నా స్వరూపము అజ్ఞేయముగాక! ఇతరేయముగాక

గానివిగూర్చిన విశేష చింత నాకు లేదు. ఈ వాగాదులకు సుఖప్రాప్తిచేసి, స్వస్వరూపముయొక్క విచారము చేసెదను. ఈ ద్వివిధ ప్రయోజనమును బట్టి సంఘాతమందు ప్రవేశము చేయవలసినది.

ఈ ప్రకారముగ పరమాత్మ చింతనముజేసి, ఏ ద్వారమున శరీరమందు ప్రవేశము చేయవలయునని విచారము చేయుచున్నాడు — నా సేవకులైన దేవతలు ముఖ ద్వారమున ప్రవేశము చేయుచున్నారు; అదే ద్వారమున నేను ప్రవేశము చేయుట సరికాదని ఆలోచించి మూర్ధసీమను భేదించి శరీరమందు ప్రవేశించెను. శిరస్సునందు వామ, దక్షిణ, మధ్యములను మూడు కపాలములు గలవు. వానిలో మధ్యభాగమునకు మూర్ధసీమ యని పేరు. అది కేశరహితకృశ పురుషుని శరీరమందు కనబడుచున్నది. అథవా! స్త్రీలు కేశవిభాగము చేయుటచే యేరేఖ కనబడుచున్నదో, ఆ రేఖ సమాప్తమయ్యే స్థానమునకు మూర్ధసీమ యను పేరు లోకప్రసిద్ధము. ప్రవర్షణ యను పర్వతమునుండి భూమికి ఆకాశమార్గముగుండా శ్రీకృష్ణపరమాత్మ ద్వారకాపురియందు ప్రవేశించినట్లు, ఈ మనుష్య శరీరమను ద్వారకాపురియందు పరమాత్మరూపుడగు కృష్ణుడు ఊర్ధ్వమార్గముచే ప్రవేశించుచున్నాడు. మనుష్య శరీరమునకే ఇతర శరీరములు ఉపలక్షణములు. (మనుష్యశరీరమందే ఆత్మసాక్షాత్కార యోగ్యత వర్తించుటవలన మనుష్య శరీరము పుణ్యక్షేత్రమగు ద్వారకాపురి యనబడుచున్నది.) ప్రశ్న:— ఓ భగవంతులారా! శ్రుతిస్మృతులందు నవద్వారములు ప్రసిద్ధములై యున్నవి. దశమద్వారము అప్రసిద్ధము. అట్టి దశమమైన మూర్ధద్వారముచే మనుష్యశరీరమును ద్వారకాపురియని యెట్లనుచున్నావు? సనకాదులు:— ఈ మూర్ధమను దశమ ద్వారమునకు ఈ ఉపాసన జనులు 'విదృతి' యనుచున్నారు. మస్తకమున కట్టుతైలమర్దనము చేసినపుడు బుద్ధిమత్పురుషునిచే ఈ ద్వారముగుండానే కనుకొనుభవము గావింపబడును. మూఢజనులద్దాని నెఱుంగుట అశక్యమే దానివలన యీ ద్వారము ప్రసిద్ధముగునా? పరమేశ్వరుడు ప్రవేశించు ద్వారము భృత్యజన ప్రవేశమునకు యోగ్యమైన స్థూలద్వారమువంటిదికాదు. అందువలన ఆ నవద్వారములో నీ ద్వారమునకు శ్రుతిస్మృతులందు గణన చేయలేదు. యోగులు ఏ యూర్ధ్వ ద్వారముచే బయలుదేరి బ్రహ్మలోకప్రాప్తికి హేతువైన దేవయానమార్గమును బొందుచున్నారో, అది ఈ యూర్ధ్వద్వారమే. ఇది 'నందన' మనబడెను. (దేనివలన ఆనందప్రాప్తియగునో అది నందనము ఇంద్రుని తోటకును నందనమను పేరు గలదుగాని, అది పతనభయముచే గ్రాహ్యము గాకుండుటవలన దానియందు సుఖహేతుత సంశయాస్పదమే యైయున్నది. ఈ యూర్ధ్వద్వారము మాత్రము బ్రహ్మానందమునకు హేతువగుటవలన నిజమైన నందనమగును.) ఈ ప్రకారముగా జీవరూపముచే పరమాత్మయొక్క ప్రవేశము చెప్పబడినది, ఇప్పుడు ఉపాధియొక్క అభిమానముచే జీవాత్మకు సంసారప్రాప్తి చెప్పుచున్నాము.

శరీరమందు ప్రవిష్టులైన అగ్న్యాది దేవతల ప్రభువైన ఇంద్రుడు స్వనివాసము

కొఱకు గృహత్రయమును నియమించుచున్నాడు — చక్షుర్గోళక మొకటి, హృదయకమల మొకటి, హృదయకమలాంతరాకాశ మొకటి. ఈ గృహములందు అహంకారమను మంచముపై తన ప్రతిబింబరూప గర్భమును ధరించినట్టి జ్ఞానశక్తియను ఇంద్రాణి పత్నితో శయనముచేసి, ఆ యింద్రరూప జీవాత్మ జాగ్రత్స్వప్న సుషుప్తిరూప స్వప్నత్రయమును జూచుచున్నాడు. ప్రజ: — ఓ భగవంతులారా! స్వప్నమనగా స్వప్నమేగాని, జాగ్రత్స్వప్న సుషుప్తులుగూడ స్వప్న మెట్లనుచున్నారు? సనకాదులు: — ఓ ప్రజలారా! ఈ ఇంద్రరూప జీవాత్మ స్వస్వరూప జ్ఞానరహితుడు. అందువలన జాగ్రదాది మూడును వీనికి స్వప్నరూపములే యైయున్నవి. ఎందుకనగా, ఏ వస్తువున కేది స్వరూపమో ఆ స్వరూపముగ వస్తువును యథార్థముగ నెఱుగుటను జాగ్రదనవలసినది. ఈ జీవాత్మయో, తాను అద్వయానంద రూపుడుగనుండగా, విభ్రమించి, 'నేను దుఃఖిని, కర్తను, భోక్తను' యని తన్నెఱుగుచున్నాడు. ఈలాగే అజ్ఞానరూప నిద్రచే యేయే వస్తువును చూచుచున్నాడో, అదంతయు స్వప్నమే యగును. ఆ త్రివిధ స్వప్నములలో — జాగ్రత్స్వప్నము — వాస్తవముగ శుద్ధమైన పరమాత్మ శబ్దస్పర్శాది స్థూలభోగ భోగప్రాప్తి కొఱకు అనాది యజ్ఞానముచే భోగకారణములైన ధర్మాధర్మములను, యే కాలమందు అంగీకరించుచున్నారో, ఆ కాలమును జాగ్రదనుచున్నారు. (అదే జాగ్రత్స్వప్నము.) ఆ జాగ్రత్కాలములో వామ దక్షిణములను రెండు నేత్రములందు భగవంతుడు స్త్రీ పురుష రూపములచే ప్రకటితమగుచున్నాడు. దక్షిణ నేత్రమం దధిక ప్రకాశరూప భోక్త పురుషుడుగాను, వామనేత్రమం దల్ప బలముగల భోగ్య స్త్రీరూపముగాను యైనాడు. ఈ రీతిగ భోక్తృ భోగ్యరూపముచే పరమేశ్వరుని ఉపాసన శ్రుతియందు చెప్పబడియె.

ఈ ప్రకారముగా భగవంతుడు వ్యష్టి శరీరమున కభిమానియై, తన్ను పరిచ్ఛిన్నమని యెఱిగి వాగాదీంద్రియముల నంగీకరించి కృతకర్మమునకు ఫలరూపమైన భోగములను పొందినాడు. చైతన్యపదార్థములందు — ఇతడు నా పిత, ఈమె నా మాతయనియు అట్లే భ్రాతృభగినీ బాంధవ స్త్రీ పుత్ర మిత్ర శత్రు గురు రాజాదులందరిని నాది, నాది యనియు ననుచున్నాడు. అట్లే జడపదార్థములందు, గృహ, భూమి, అన్న, వస్త్ర, భూషణాదులను నాది నాది యనుచున్నాడు. అట్లే ఇది సుందరము, ఇది అసుందరమనియు నెఱుగుచున్నాడు. అధిక న్యూన దూర సమీప శబ్ద స్పర్శ రూప రస గంధముల నెఱుగుచున్నాడు. ఇది చెప్పుటకు యోగ్యము, ఇది హస్తగ్రహణయోగ్యము, ఇది చరణములచే చలనయోగ్యము, ఇది బంధనకారకము, ఇది సుఖకారకము, ఇది దుఃఖకారకము ఈ మొదలుగ నెఱుగుచున్నాడు. అట్లే నేను పురుషుడను, నేను స్త్రీని, నేను నపుంసకుడను, నేను మనుష్యుడను, అట్లే నేను బాలకుడను, నేను తరుణుడను, నేను వృద్ధుడను, నేను రూపవంతుడను, నేను కురూపిని; ఈ ప్రకారముగను అజ్ఞానరూపనిద్రచే నిద్రితుడైన యాత్మ యెఱుంగుచున్నాడు. అట్లే బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర,

బ్రహ్మచారి, గృహస్థ వానప్రస్థ సన్న్యాసి నేననుచున్నాడు. అట్లు వర్ణాశ్రమములందు అవాంతర భేదములు జూచి, ఆ యవాంతర భేదములను తనయందే ఆరోపించుకొనుచున్నాడు. ఒక వస్తువాచక శబ్దమునకు అన్యవస్తువందు కథనము అధ్యాసము వినా ఘటిల్లదు. ఎట్లు రజతార్థవాచకమైన రజత శబ్దమునకు శుక్తియందు కథనము అధ్యాసము వినా గాదో, అట్లే ఈ పురుషుడు ఆత్మవాచకమగు అహం శబ్దమునకు 'అహం గౌరః', 'అహం మందః', 'అహం తృషితః' ఈ ప్రకారముగ శరీరమందు, ఇంద్రియములందు, ప్రాణములందు కథనము చేయుచున్నాడు. ఇది యధ్యాసమే. పూర్వము చెప్పబడిన జ్ఞానేంద్రియ కర్మేంద్రియ వ్యాపారమును ఆకాశాది భూతముల వ్యాపారమును, భౌతిక ప్రపంచ వ్యాపారమును, ఆ యన్ని వ్యాపారములును అజ్ఞానముచే ఆత్మయైన తనయందే యెంచుకొనుచున్నాడు. ఆ జాగ్రదవస్థా జ్ఞానము సంపూర్ణము అధ్యాసముచే వ్యాప్తమైయున్నది అందువలన యీ జాగ్రత్తు సచ్చిదానందాత్మయొక్క స్వప్నమని శ్రుతియందు చెప్పబడియె. ప్రబోధమున కభావమైన మిథ్యావస్తు దర్శనమునకు స్వప్నమని పేరు. ఘటాది పదార్థముల నెఱుగనివాడైన భ్రాంతి పురుషుని లోకమందు నిద్రితుడనుచున్నారు. ఈ ప్రకారముగ లోకవ్యవహారమందును విపరీత దర్శనమునకు స్వప్ననామము ప్రసిద్ధము. ఈ స్వప్న లక్షణము పైజెప్పబడిన జాగ్రత్తయందు ఘటించుచున్నది స్వప్నమందు ఇంద్రియములకు విరామము గల్గి జాగ్రత్తునందు లేకున్నను మిథ్యాదర్శనమను ధర్మము జాగ్రత్స్వప్నములందు సమానమగుటవలన జాగ్రత్తయున్న స్వప్నమే.

స్వప్న స్వప్న నిరూపణము — ఈ స్వప్నావస్థయందు జీవాత్మయను ఇంద్రుడు తన బుద్ధియను ఇంద్రాణీ సహితముగ హృదయకమలదళమైన ద్వితీయగృహమును చేరును ఆస్థానమందు ఇంద్ర ఇంద్రాణీ సమ్ముఖముగ మనోరూప నటి పూర్వ పూర్వ కర్మానుసారముగ అనంత వేషములు వేసికొని నాట్యమాడును. తాత్పర్యమేమన? అనంతజన్మములందనుభూతమైన పదార్థముల సంస్కారములచే యుక్తమైన మనస్సు రథాది విషయాకారముగను జ్ఞానాకారముగను పరిణామము పొందును. మఱియు మనస్సునందుగల వాసనా విశిష్టమగు అజ్ఞానమే స్వప్నమందు రథాది విషయాకార జ్ఞానాకార పరిణామము పొందుచున్నది. ఇది యొక పక్షము.

ఇపుడు జాగ్రత్స్వప్నములతో, ఈ స్వప్న స్వప్నమున కింకను విలక్షణత చూపుచున్నాము — ఈ స్వప్న స్వప్నమందు స్వరూప నియమము, దేశనియమము, కాలనియమము, హేతు నియమము ఈ చతుర్విధ నియమముల యభావము గలదు. ఇప్పుడు చెప్పబడిన హస్తి క్షణమందు వృక్షరూపముగను, క్షణమందు పర్వతరూపముగను, ప్రతీతమగుచున్నది. అట్లే స్వప్నద్రష్టయు క్షణమందు బ్రాహ్మణుడుగను, క్షణమందు శూద్రుడుగను, క్షణమందు పశువుగను ప్రతీతుడగుచున్నాడు. అట్లు స్వప్నమందు సూక్ష్మమైన స్వప్నవాహక నాడియందుండిన ద్రష్ట ఆ సూక్ష్మనాడియందే పెద్ద పెద్ద సముద్రముల

పర్వతములను, సప్తద్వీప పృథ్వియున్ను చూచుచున్నాడు. అట్లే రాత్రి మంచముపై పరుండిన పురుషుడు సూర్యసహితమగు దివసము చూచుచున్నాడు. అట్లే భరతఖండము నందు వసించు అల్ప శరీరముగల పురుషుడు సూర్యచంద్రులనుగూడ భక్షించుచున్నాడు. అట్లే స్వప్నమందు శిల్పకారుడు కాష్ఠాది సామగ్రి లేకుండినను, సంకల్ప మాత్రముచేతనే రథమును సృష్టించుచున్నాడు. ఈ రీతిగా స్వప్నమందు ఏ యొక నియమమున్ను చెప్పశక్యము లేదు. అందువలననే శ్రుత్యర్థ నిష్ణాతులైన వ్యాస భగవంతునిచే, స్వప్నము మాయా మాత్రమని చెప్పబడియె.

ఇపుడు సుషుప్తి స్వప్న నిరూపణము గావింపబడుచున్నది — ఈ ప్రకారముగ స్వప్నముజూచి ఇంద్రరూప జీవాత్మ ఇంద్రాణి ప్రియతోగూడి హృదయాకాశమను తృతీయ గృహమును చేరును ఆ హృదయ గృహమందు ఇంద్రాణి ప్రియను దృఢాలింగన మొనర్చి ఆ ప్రియతో నభేదమును పొందుచున్నాడు. అచ్చట భోక్తృ భోగ్యము వేఱు వేఱుగా ప్రతీతముగావు. స్వప్నమైన తరువాత సుషుప్తి యగునా? అథవా జాగ్రత్తు తరువాత యగునా? అను నియమములేదు. ఒకసారి ఆ విధముగను, ఒకసారి ఈ విధముగను జరుగును.

ప్రజ:— ఓ భగవంతులారా! సుషుప్తియందు అజ్ఞాన కార్యరూప భోగ్యము లేకున్నను కారణాజ్ఞాన రూపభోగ్యముకలదు. దానివలన భోక్తృ భోగ్యాభేదము ఘటిల్లదా? సనకాదులు:— ఓ శిష్యులారా! అంధకారముయొక్క జ్ఞానము దీపముచే నెట్లు కాదో, అట్లే యే ప్రమాణముచేతను అజ్ఞానము సిద్ధింపదు. సాక్షి చైతన్యముచేతనే సిద్ధించును. ఆ సాక్షియైన ద్రష్ట సుషుప్తియందు అజ్ఞానమును చూచుచున్నాడు. (సుషుప్తినుండి జాగ్రతుడైనవాడు 'నేనేమియు నెఱుగనైతి'నని స్మరణము చేయుచున్నాడు. పూర్వానుభూతమునకే స్మరణమగునని నియమము.) ఈ రీతిగా సుషుప్తియందు ద్రష్ట అజ్ఞానమును జూచినను, సామాన్యముగనే జూచుచున్నాడు గాని విశేషముగ జూడడు, కనుక మేము సుషుప్తియందు భోక్తృ భోగ్యముల కభేదమును చెప్పుచున్నాము.

ప్రజ:— ఓ భగవంతులారా! ఎపుడు అజ్ఞానరూపావరణము సుషుప్తియందులేదో అపుడా ప్రతిబంధకాభావమువలన, జీవులకు మోక్షము గావలసినది గదా? సనకాదులు:— ఓ శిష్యులారా! సుషుప్త్యవస్థయందు ద్రష్ట అద్వితీయానందరూపమగు తన స్వరూపమును నెఱుంగడు. అందువలన అచ్చట విశేషజ్ఞానమున కభావముగలదు. దీని యభిప్రాయమేమన— సుషుప్తియందు ప్రతిబంధకాభావముండినను గురుశాస్త్రాది జ్ఞానసామగ్రి లేకుండుటవలన మోక్షసాధనమైన ఆత్మజ్ఞాన మచ్చట కలుగనేరదు. మఱియు అచ్చట స్వరూపాజ్ఞాన ముండుటవలన ఆత్మ సాక్షాత్కారమున కభావము గలదు. మఱియు, మిథ్యావిద్య యుండుటవలన సుషుప్తి స్వప్న రూపముగానే యున్నది. ఈ ప్రకారముగ జాగ్రత్స్వప్న సుషుప్తులు మూడును స్వప్నములే. హృదయాది మూడు గృహములు గలవాడును

శరీరమను ద్వారవతియందున్నవాడును, దేహాదులందు అహం మమాభిమానము గలవాడును నైన పరమాత్మదేవుడు గురుకృపచే అజ్ఞానరూప నిద్రనుంచి జాగరూకుడై ఈ విచారము చేయుచున్నాడు — వాస్తవముగ ఉత్పత్తిరహితుడగు పరమాత్మయగు నేను ఏ పంచభూతములయొక్క విశేషరూపముచే ప్రకటితమగుచున్నానో, ఆ యాకాశాది భూతములు నాకు ఉపాధికొరకు పుట్టుచున్నవి ఈ భూతములు శరీరాది భేదముచే అనేక ప్రకారములు గలవిగాని, సంక్షేపముగ జూచినపుడు ద్వివిధము — జడరూపము, అజడరూపమని అచ్చట భోగ్యరూపముచే జడముగాను, భోక్తరూపముచే అజడముగాను నుండును బాహ్యాకాశాది పంచభూత స్థావరజంగమముచేరి కేవలము భోగ్యము, మఱియు వృక్షాది స్థావరమునకును మనుష్యాది జంగమమునకును పరస్పర భోక్తృ భోగ్యత నియమములేదు ఒకపుడు స్థావరము, భోక్త, జంగమము భోగ్యమగును మఱియొకప్పుడు జంగమము భోక్త స్థావరము భోగ్యమగును ఇచ్చట ఉపకారము చేయునది భోగ్యమనబడినది ఉపకారము గైకొనునది భోక్తయనబడినది మనుష్యాదులు జల సించనాది ఉపకారములు వృక్షాదులకు చేయుచున్నారు అపుడు మనుష్యాదులు జంగమములై భోగ్యమైనవి వృక్షాదులు స్థావరములై భోక్తయైనవి మఱియు వృక్షాదులు మనుష్యాదులకు ఛాయాశాఖా ప్రధానరూప ఉపకారము చేయుచున్నవి అపుడు మనుష్యాదులు జంగమములై భోక్తలైనవి వృక్షాదులు స్థావరములై భోగ్యమైనవి ఈ సంగతి లోకప్రసిద్ధము

ఓ బాలా ఉత్తమవర్ణుడును ధర్మాత్ముడునునగు బ్రాహ్మణుడు బ్రహ్మోపదేశమునకు క్షత్రియునిదగ్గరకు పోవుట నేను విపరీతముగా నెఱుగుచున్నాను ఏలాగుననగా తాను యజ్ఞము చేయుట ఇతరుచే చేయించుట తాను విద్యాధ్యయనము చేయుట వ్యానిచే చేయించుట తాను దానమిచ్చుట తాను దానము తీసుకొనుట యీ షట్కర్మములు బ్రాహ్మణునకు శాస్త్రముచే విధింపబడినవి తాను యజ్ఞము చేయుట తాను దానమిచ్చుట తాను విద్యాధ్యయనము చేయుట యీ మూడు కర్మములు క్షత్రియులకు విధింపబడినవి తక్కిన మూడు కర్మములు క్షత్రియుల గురించి విధింపబడలేదు అట్లైనను నాకొక నియమము గలదు ఎవడైన ధర్మాత్ముడగు బ్రాహ్మణుడు ధనము మొదలుకొని ప్రాణపర్యంతము ఏ పదార్థమైనను యాచన చేసిన పక్షమందు వానికాపదార్థమును నేను దానము చేసెదను కాబట్టి ఓ బాలా నీవు బ్రాహ్మణుడవుగాన నాకు గురురూపుడవైనను పున్ను బ్రహ్మవిద్యయొక్క యాచన చేయుచున్నావు కనుక నాకు ప్రాణముకన్నను అధిక ప్రియమైన బ్రహ్మవిద్య నేనివ్వని పక్షమందు, నా నియమము భంగమగును, నా నియమరక్షణకొఱకు యాచకుడవైన

నీకు నేను బ్రహ్మవిద్యాదానము చేసెదను. ఓ బాలా! యీ తీరుగా నీకు నాకు గురుశిష్యభావ సంబంధము లేదు. దాతృయాచకభావ సంబంధము గలదు. ఈ ప్రకారముగ చెప్పి ప్రణామము జేసి వానిని పీఠముపై కూర్చుండబెట్టి రాజు తాను భూమిమీద కూర్చొని బాలా! బ్రహ్మోపదేశము చేయ నారంభించెను —

రాజు — ఓ బాలా! ప్రాణాది జడపదార్థముల కన్న భిన్నమై దేశకాలవస్తుపరిచ్ఛేదరహితమై స్వప్రకాశానంద స్వరూపమై ఏ యాత్మ గలదో వానిని నీవు బ్రహ్మరూపముగ నెఱుగుము. ఈ ప్రకారమైన రాజవచనము వినిన నా బ్రాహ్మణునకు విశ్వాసము గల్గెను. అట్టి బాలాకి బ్రాహ్మణుని గుఱించి అన్వయవ్యతిరేకముచే జడప్రాణాదులకు అనాత్మత బోధ చేయుటకొఱకు రాజు తాను ఆసనమును విడిచి బాలాకియొక్క హస్తమును పట్టుకొని రహస్యార్థము భయదుపదేశము గాకూడదను అభిప్రాయముచే నంతఃపురమును ప్రవేశించెను. అచ్చట నొకశయ్యాదేశమందు ఒక పురుషుడు శయనము చేయుచుండెను. సకలేంద్రియములు చేష్టారహితములై కేవలము ప్రాణమాత్రము వానియందు చలించుచుండెను. ఆ సుప్తపురుషుని సమీపమున నా యిద్దరును స్థితులై బాలాకిమతమైన ప్రాణాత్మవాద నివృత్తి యొనర్చుటకై రాజు ప్రాణనామములచే ఉచ్చస్వరమున నా సుప్తపురుషుని మేల్కొలుప నారంభించెను — హే ఆదిత్య! హే చంద్రమా! హే బృహత్! హే పాండురగ! శుక్లవర్ణజలమును ఆశ్రయించునది, హే రసంవృత! వస్త్రముచే దనపైను ఆవరింపబడినదానివలె జలముచే దనపైనను ఆవరింపబడినది, హే ప్రియదర్శన! హే సోమపథ! హే బ్రాహ్మణరాజా! హే దీప్తసహస్రభాక్! అసంఖ్యాత దేవతారూప గణములచే యుక్తమై యీ ప్రకారముగ ప్రాణముయొక్క సమష్టిరూప ప్రతిపాదితములై నామములను ఉచ్చస్వరముచే నుచ్చారణము జేసి రాజు ప్రాణమును పిలచెను. అయినను ప్రాణము మేల్కొనలేదు. ఎందుకనగా — ప్రాణము అచేతనము. దృష్టాంతము — జడమైన ఘటమును ఓ ఘటమా! ఓ కంబువా! ఓ జలధారీ! ఇత్యాది నామములచే పిలచినను ఆ ఘటము తన్ను ఎఱుంగదు, పిలుచువానిని ఎఱుగదు. అందువలన ఘటము అచేతనము. అట్లే ప్రాణమున్ను అచేతనము. ఇట్లు రాజు చెప్పుటచే బాలాకి ఘటన్యాయముగ ప్రాణము అచేతనమని నిశ్చయించుకొనెను.

శ్రుతియును మనోవాక్కులకవిషయమై శుద్ధాత్మను ఘటాదుల న్యాయముగ ఇదంతారూపముచే బోధన చేయుటయందు ఎవడును సమర్థుడు గాడు. ఎఱుగుటకును ఎవడును సమర్థుడు గాడు. కావున స్థూలారుంధతీ న్యాయముగ శుద్ధాత్మను బోధనచేయుటయందు మొదట భోక్తృరూపవిశిష్టాత్మను ఎఱిగించుటకు రాజు ఈ యుపాయమును బన్నెను — అంత పురద్వారమువద్దనున్న సుప్తపురుషుని హస్తమును స్వహస్త

మంచే కదలించి రెండవ పురుషునిచే వానివీపుమీద కఱ్ఱచే కొట్టించెను ఆ పీడచే ఆ పురుషుడు జాగ్రతుడాయెను ట్లు భస్మముచే నావృతమైన యగ్నిపైగల భస్మమును తొలగించి పుడు అ ప్రజ్వ తమగునో అట్లా పురుషుడున్ను క్రోధావిష్టుడయ్యెను. అట్టి యా పురుషు జూచి ఆ బాలా నేత్రాదీ క్రియములచే యుక్తమైన భోక్త్రాత్మను ప్రాణముకన్న వేఱుగ శ్చయించెను అయినను భోక్తక న్న భి న్నమై బుద్ధ్యాదుల సాక్షియై శుద్ధాత్మను బాలా యెఱుగలేదు

ఇపుడు శుద్ధాత్మయే భోక్త ఎందుకు కాగూడదను నీ శంకను ని వృత్తిచేయుటకొఱకు భోక్త శబ్దము వి ష్టాత్మయందు ప్రవ ర్తకమగుటకు నిమిత్తము చూపుచున్నాడు - భోజనాదిక్రియ భోక్తృశబ్ద ప్ర వృత్తి మిత్తమగుట స భవి పదు ఎందుకనగా - ఏదేది క్రియ యగునో అది యది దుఃఖరూపమేయగున యమము అపుడు భోజనరూప య గలవానియ దే భోక్తృ బ్ద ప్రవృత్తియై పుడు దుఃఖము ల పురుషునియందుకూడ భోక్తృ శబ్దము కు ప్రవృత్తియగును సుఖియగు పురుషుని లోకమున భోక్త యనుచున్నారు లేక భోజనరూప క్రియను భోక్తృశబ్ద ప్రవృత్తి నిమిత్తముగ క చిన పక్షమందున్ను భోక్తృత్వరహితమై సుఖద ఈ జిహ్వాదు దును భోజనరూప క్రియ గలుగుటవలన వా కూడ భోక్తయనవలసియుండె అట్లు ముఖాదులను భోక్తయని యెవడును అందు లేక భోజ రూప క్రియకు ఫ రూపము తృప్తి ఆ తృప్తి రూప నిమిత్తమును గహణముచే భోక్త శబ్దమునకు ప్రవృత్తియైనపుడు ఆ తృప్తియు పుష్టితుష్టి భేదములచే ద్వివిధము అచ్చట పుష్టిరూప తృప్తి లవా పేరు భోక్తయన భిత్త్యాది జడపదార్థము లున్ను భోక్తగా లసి వే ఎందుకనగా మృత్తికాదుల వేప ముచే భిత్త్యాదులకు పుష్టి యగుచున్నది. ఆ భిత్త్యాదు ను భోక్తయని యె దును అందు ప శేషముగ సుఖదుఃఖ తుష్టిరూప తృప్తియే భోక్తృశబ్ద ప్రవృత్తి నిమిత్తమగును ఆ సుఖదుఃఖ ములందును సుఖమే భోగశబ్దమునకు ముఖ్యార్థమగును దుఃఖము గౌణార్థమగును ఎందు కనగా — లోకమందు వనితా విషయజన్య సుఖముగల పురుషునే భో యను చున్నారు శూ ముమీద నెక్కిన పురుషుని యెవడును భో యనడు ష్యుడు — హే భగవన్ దుఃఖము దు సుఖరూపతచే భోగశబ్దమున కర్థతగాకపోని డు అయినను సుఖజ క రూపమగు దుఃఖమునందు భోగశబ్దార్థత ఎందుకు కాగూడదు గురువు — హే వ్య ఈ లోకమం దె ని దుఃఖము ప్రతిని ఉత్పత్తిచేయదు అందు లన నా దుఃఖముచే సుఖరూపతృప్తి స భవి పదు అభిప్రాయము — ఏ పదార్థమ దు ప్రీతి యగునో ఆ పదార్థమే సుఖరూపతృప్తి జనకమగును దుఃఖమందు ఎ ప్రాణి ప్రీతి కాదు కనుక దుఃఖము సుఖరూపతృప్తి జ కముకాదు అథవా — అనుకూలమైన వనితాది విషయమే గలదో దానిని పలుమారు ఉపభోగము చేయుటచే పురుషునకు సుఖమైంది పుట్టుచున్నదో దానినే లోకమందు తృప్తియనుచున్నారు ఆ తృప్తి యను

కూల పదార్థముచే పుట్టుచున్నది ప్రతికూలమైన దుఃఖాదులచే ఎప్పటికిని పుట్టదు కనుక దుఃఖము భోగశబ్దమునకు ముఖ్యార్థముకాదు అనగా 'సింహో దేవదత్తః' అను న్యాయముగ గౌణార్థమైయున్నది. అట్లైనను సుఖియగు పురుషునకు భోగముచే నేను సుఖి యను అభిమానాతిశయత ఎట్లు పుట్టుచున్నదో అట్లే దుఃఖియగు పురుషునకు భోగముచే నేను దుఃఖియను అభిమానాతిశయత పుట్టుచున్నది అభిమానోత్పత్తి కారణతయా సుఖదుఃఖములందు సమానముగనేయున్నది ఈప్రకారముగ సుఖదుఃఖరూప భోగమున కాశ్రయమై ఏ విశిష్టాత్మరూపమగు భోక్తగలడో వాని గూర్చి యుపదేశమును బాలాకి రాజు చేయుచున్నాడు ఆ భోక్తాత్మయొక్క జ్ఞానముచే మోక్షప్రాప్తి కాదు శుద్ధాత్మయొక్క జ్ఞానముచేతనే యగును కాబట్టి శుద్ధాత్మబోధకొఱకు రాజు బాలాకిని గుఱించి పలుకుచున్నాడు

ఓ బాలాకి సుఖదుఃఖభోగకాలమందు భోక్తృరూపవిశిష్టాత్మయందు నేను సుఖిని నేను దుఃఖిని యీప్రకారమనుభవముచే సిద్ధమైన భోక్తృత శుద్ధాసంగ ఆత్మయందు వాస్తవముగ సంభవింపదు మఱియెట్లనగా — ఎట్లు సర్పభావరహిత రజ్జువునందు అధ్యాసముచే సర్పము ప్రతీతమగుచున్నదో అట్లే సుఖదుఃఖభోగరహిత శుద్ధాత్మయందు అధ్యాసముచేత భోక్తృత్వము ప్రతీతమగుచున్నది. అథవా — సజాతీయాది భేదత్రయరహిత శుద్ధాత్మయందు అజ్ఞానరూపమగు మాయలేక భోక్తృత్వాద్యధ్యాసము సంభవింపదు అందులననే వేదాంతతాత్పర్యమెఱిఁగినవారైన మహాత్ములగు పురుషులచే అద్వితీయాత్మయందు మాయాకల్పన చేయబడియున్నది అభిప్రాయము ఏ పదార్థము ఏ పదార్థము లేక సిద్ధముగాదో ఆ పదార్థము ఆ పదార్థముయొక్క కల్పన చేయించుచున్నది ఎట్లు దినమందు అభోజియగు పురుషుని స్థూలత రాత్రిభోజనముగాక సంభవింపమిని ఆ స్థూలత రాత్రిభోజనకల్పన చేయించుచున్నదో అట్లే అకర్త అభోక్తయైన శుద్ధాత్మయందు నేను సుఖి నేను దుఃఖి యను భోక్తృత్వాధ్యాసమున్ను మాయలేక సంభవింపదు కాబట్టి ఆ యధ్యాసమున్ను శుద్ధాత్మయందు మాయయొక్క కల్పనచేయించుచున్నది

ఈప్రకారముగ అర్థాపత్తి ప్రమాణముచే సిద్ధమైన మాయకు రెండు స్వభావములు గలవు — మొదటిది ఆవరణశక్తిరూపము రెండవది విక్షేపశక్తిరూపము అచ్చట ఆవరణశక్తి స్వభావము జాగ్రత్స్వప్నసుషుప్తులను ఈ మూడవస్థలందును విద్యమానమైయున్న ఎంతవఱకాత్మసాక్షాత్కారముగాదో అంతవఱకు తన్నివృత్తిగాదు ఆత్మజ్ఞానముచేతనే యగును మఱియు రెండవదైన విక్షేపశక్తిస్వభావము జాగ్రత్స్వప్నములను భేదములచే ద్వివిధము — అచ్చట ఏ యవస్థయందు నేత్రాదీంద్రియములచే బాహ్యములైన ఘటపటాది పదార్థముల జ్ఞానమగునో ఆ యవస్థ జాగ్రత్తనబడినది

మఱియు ఏ యవస్థయందు పూర్వసంస్కార సహితమనస్సుచేతనే జ్ఞానము పుట్టుచున్నదో ఆయవస్థ స్వప్నమనబడినది ఓ బాలా ఎట్లు జాగత్తుదు సుఖదుఃఖప్రాప్తివలన నేను సుఖిని దుఃఖిని నీప్రకారభోగ రూపాతిశయత పురుషునియందు పుట్టుచున్నదో అట్లే స్వప్నమందును సుఖదుఃఖప్రాప్తివలన నేను సుఖిని నేను దుఃఖినని భోగరూపాతిశయత పుట్టుచున్నది మఱియును స్వప్నమందు భోగరూపాతిశయతకు ఏది అధారమైయున్నదో అదే యాధారము జాగ్రత్తునందును గలదు. అప్పుడు స్వప్నమందు మనస్సే ఆధారము మనస్సుకన్న భిన్నమైన యాధారము లేదు ఏందుకనగా శ్రోత్రాదీంద్రియములయొక్కటయూ స్వప్నమందు లయముగలదు ప్రాణము శుద్ధాత్మ స్వప్నమందున్నను వానియందు భోగమునకాధారత సంభవించదు ఎందుకనగా — ప్రాణము జడము శుద్ధాత్మయో అసంగము పరిశేషముగా మనస్సునందే భోగాధారత సిద్ధమగును ఎట్లు స్వప్నమందు మనస్సు భోగాధారమో అట్లు జాగ్రత్తునందును మనస్సే భోగాధారము అథవా జాగద్భోగమునకాధారము వేఱేయని కల్పించిన పక్షమందు స్వప్నానంతరము జాగ్రత్తునందు పురుషునకు ప్రత్యభిజ్ఞ యగుచున్నది — స్వప్నమందు రాజసుఖోపభోగము చేసిన నేనే ఇపుడు జాగ్రత్తునందు దరిద్రతననుభవించుచున్నానను నీ ప్రత్యభిజ్ఞానము స్వప్నభోక్తకును జాగద్భోక్తకును అభేదము చూపుచున్నది ఇవ్విధముగ స్వప్న జాగద్భోక్తలు వేఱని సిద్ధించదు

బాలా — హే భగవన్ ఎట్లు సూక్ష్మభూతములచే పుట్టుటవలన ప్రాణము జడమో అట్లే సూక్ష్మభూతములచే పుట్టినదైన మనస్సును జడమే జడమైన ప్రాణమునకు భోగాధారత ఖండనము చేయుచున్నావు జడమైన మనస్సునకు మాత్రము భోగాధారత ఎట్లు చెప్పుదువు రాజు ఓ బాలా ప్రాణన్యాయముగ మనస్సును అచేతనమే అయినను ప్రాణముకన్న మనస్సునందు కొంత విశేషము గలదు ఏలాగనగా ఆకాశాది పంచభూతముల మిశ్రసత్త్వగుణముచే అంతఃకరణోత్పత్తియైనది కనుక మనస్సు ప్రకాశము మఱియు భూతముల మిశ్ర రజోగుణముచే ప్రాణోత్పత్తియగుటవలన ప్రాణము ప్రకాశముగాదు దృష్టాంతము — దీపము ఘటము రెంటియందును జడత్వధర్మము సమానమైనను దీపముచే ఘటము ప్రకాశితమైనది ఘటముచే దీపము ప్రకాశితము కాదు బాలా — హే భగవన్ జడమైన మనస్సును ప్రకాశమని యంగీకరించిన పక్షమందు దీపాదుల న్యాయముగ మనస్సందు బాహ్యాత సిద్ధమగునుగదా? రాజు — బాలా మనస్సుయొక్క వృత్తిరూప ప్రకాశమేదిగలదో అది స్వతంత్రముగ రూపాదిని ప్రకాశము చేయదు అది చైతన్యాత్మయొక్క అపేక్షచేతనే పదార్థములను ప్రకాశము చేయును ఆ చైతన్యాత్మయొక్క ఆభాసమును గ్రహణముచేసి ఆ మనోవృత్తిరూప ప్రకాశము తన జడభావమును పరిత్యాగము చేయుచున్నది. అథవా నానాప్రకారజ్ఞానము గలది అంతఃకరణమని శాస్త్రమందు చెప్పబడి

వది అయ్యును చైతన్యాపేక్షచేతనే సంభవించినది. స్వయముగ అంతఃకరణము చైతన్యమైన పక్షమందుదా ఒకేప్రకారజ్ఞానము సర్వదా గావలసినది అట్లగుటలేదు. చైతన్యాపేక్ష అంగీకరించు పక్షమందు ఆ దోషము రాదు ఎట్లనగా ఏ కాలమందు ఇచ్ఛాదులకు విలక్షణమైనట్టి చైతన్యముయొక్క ప్రతిబింబగ్రహణయోగ్యత పుట్టునో ఆ కాలమందే జ్ఞానముండును అన్యకాలమందుండదు ఈ ప్రకారముగ నానాజ్ఞానము అంతఃకరణమందు సంభవించును ఇటువంటి అంతఃకరణమందు అవిద్యాజన్య తాదాత్మ్యాధ్యాస సంబంధముచే స్థితుడైన ఈ పరమాత్మ విజ్ఞానమందు సంజ్ఞను పొందుచున్నాడు మఱియు ఆయంతఃకరణమందు స్థితుడైన ఆనందరూపాత్మ సమస్తదేహాదులను ప్రకాశము చేయుటవలన పురుష సంజ్ఞను పొందుచున్నాడు. ఇట్టి ఆనందస్వరూపాత్మయందు అంతఃకరణపరిణామరూప సుఖదుఃఖములు వాస్తవముగ లేవు

ఇట్లు చెప్పుటచే ఈ అనుమానము సిద్ధించుచున్నది జడమగుటవలన పరిచ్ఛిన్నమగుటవలన దృశ్యమగుటవలన జన్యమైన సుఖదుఃఖములు ఆత్మయందు వస్తువవు ఏదేది జడమో పరిచ్ఛిన్నమో దృశ్యమో అదియును తత్సాధనమును వాస్తవముగా ఆత్మయందు వస్తువవు ఈలాగున కార్యకారణభావరహితమైన స్వయంప్రకాశాత్మయే విజ్ఞానమయభోక్తకు వాస్తవస్వరూపము ఈ యథార్థము బాలా బోధ చేయుటకు రాజు తన మనస్సులో యిట్లు విచారము చేయుచున్నాడు — ఈ బాలా పూర్వపు నా యుపదేశమువలన విజ్ఞానమయభోక్తాత్మను ప్రాణముకన్న భిన్నముచే యెఱుగుచున్నను విజ్ఞానమయభోక్త మిథ్యాగా తజ్జ్ఞానములు మోక్షము గానేరదు శుద్ధాత్మయొక్క జ్ఞానముచేతనే యగును కనుక బాలా విజ్ఞానమయ భోక్తయొక్క వాస్తవస్వరూపోపదేశము చేయవలసినది — ఆ తరువాత రాజు ఓ బాలా యీ సుప్తపురుషుని ఉత్థానరూపవ్యాపారముజూచి నీవు విజ్ఞానమయపురుషు ప్రాణముకన్న భిన్నముచేసి భోక్తరూపముగ నెఱుగుచున్నావు అయినను నేనట్లడుగుచున్న — ఈ విజ్ఞానమయభోక్త ఏదేశమందు స్థితుడై శయనము చేయుచున్నాడు విజ్ఞానమయభోక్తకు శయనము కాధారమేది విజ్ఞానమయభోక్త ఏదేశమునుంచి లేచి జాగ్రదవస్థకు వచ్చుచున్నాడు

ఇపుడు లోకవ్యవహారమంగీకరించి ఈ మూడుప్రశ్నలందు పరస్పరభేదము చూపుచున్నాడు — ఒకానొకప్పుడు శయనకర్తయగు పురుషుడు దేనిని నాశ్రయించక తనయందే తానుండి శయనము చేయుచున్నాడు ఒకానొకప్పుడు పరుపు నాశ్రయించి పరుపుమీద శయనము చేయుచున్నాడు వాని ఆధారనియమములేదు ఆక్షేపము — శయనకర్తయగు పురుషునకు ఆధారమేదియను నీ ప్రథమప్రశ్న సంభవించినను శయనము కాధారమేది యనునీ ద్వితీయప్రశ్న సంభవింపదు ఎందుకనగా [illegible] భేది శయన

కర్తృత్వాధారమా అదే శయనమునకును ఆధారముగదా సమాధానము — శయనకర్తృత్వాధారము మంచము శయనమున కాధారము పరుపు ఈ రీతిగా శయ కర్తకును, శయనమునకును ఆధారము లోకమందు భిన్నభిన్నముగా తెలియగబడుచున్నది అందువలన రెండుప్రశ్నలును సఫలములు ఆక్షేపము — తృతీయ ప్రశ్నకు ద్వితీయ ప్రశ్నకన్న విలక్షణత సిద్ధింపదు ఎందుకనగా ఏది శయనమున కాధారమో అదే శయనకర్తయాగమనమునకు అవధి అచ్చటనుండియే గదా వచ్చుట కావలయును సమాధానము — లోకమందు శయనాధారముకన్న భిన్నమై ఆగమనమున కవధి కనబడుచున్నది — సుప్తపురుషుడు మంచమునుండి లేచి బయటకు వచ్చుచున్నాడనరు గృహాస్థితుడైనపురుషుడు మంచమునుండి లేచి బయటకు వచ్చుచున్నాడనుచున్నారు ఈ ప్రకారముగ లోకవ్యవహారమందు శయనమున కాధారము మంచముగాను ఆగమనమున కవధిగృహముగాను ఇట్లే భిన్నభిన్నముగా ప్రతీతమగుటవలన తృతీయ ప్రశ్నకూడ సఫలమేయగును.

ఈ ప్రకారముగ రాజు మూడుప్రశ్నలను చేసి తరువాత ఆ ప్రశ్నల కుత్తరమిచ్చుటకొరకు బాలాకి విచారముచేయుచుండెను కాని ఉత్తరము బాలాకి కేమియు తోచలేదు అపుడు రాజే కృపగల్గి ఆ ప్రశ్నల కుత్తరము చెప్పుట కారంభించెను — అచ్చట స్వప్నావస్థయందు విజ్ఞానమయ భోక్తయొక్క స్వరూపస్పష్టీకరణము కొరకు మొదట స్వప్నసుషుప్తిరూప ద్వివిధస్వప్నములను చూపుచున్నాడు — ఓ బాలాకీ ఈ భోక్తపురుషుని శయనము రెండు ప్రకారములచే నగుచున్నది మొదటిది స్వప్నరూపశయనము రెండవది సుషుప్తిరూపశయనము అచ్చట ప్రథమశయనము — జాగ్రత్తునందు ఆత్మ అంతఃకరణస్థ ఆభాసరూపవిజ్ఞానముచే నేత్రాదీంద్రియములకు రూపాది విషయగ్రహణసామర్థ్యమిచ్చును కనుక జాగ్రత్తునందు ఈ యాత్మ చక్షుష్మంతుడు శ్రోతమయు ఇత్యాది సంజ్ఞలను పొందుచున్నాడు కాబట్టి జాగ్రదవస్థయందు విజ్ఞానమయభోక్తాత్మ స్పష్టముగా భానముగాదు మఱియును స్వప్నశయనమునకు సమ్ముఖమై ఆ భోక్తాత్మ నేత్రాదు సామర్థ్యమును హరించి చక్షుశ్రోత్రాది సంజ్ఞలను పరిత్యజించి కేవలవిజ్ఞానమయ సంజ్ఞను పొందుచున్నాడు ఈ ప్రకారముగ శయకర్తయొక్క స్వరూపము చెప్పి తదాధారమును చూపుచున్నాడు — ఓ బాలాకీ ఈ భోక్తాత్మ స్వప్నమందు కంఠస్థిత హితానాడియందు శయనము చేయుచున్నాడు సకల ప్రాణులయొక్క ఉదరము ఉరస్థానము ఛిద్రము చేయయుక్తమైయున్నది. రెంటి మధ్యమందు అధోముఖముచేయుంచిత్తమునకు వాసస్థానమైనట్టి మాంసమయ కమలము గలదు దానిపేరు హృదయము ఆ హృదయమును అన్ని ప్రక్కలను వేష్టనము చేసినట్టి సర్వాకారచర్మమును లోకమందు హృదయమనుచున్నారు దానికే పురీతత్ అని పేరు. స్వహృదయపురీతత్ జ్ఞానము స్వనేత్రముచే నెవ్వనికిని గాదు ఇతరు హృదయవిదారణము చేసినపుడగును

ఒక కేశాగ్రమును సహస్రవిభాగములు చేసిన వానిలో ఒక విభాగమంత ప్రమాణము గలది ఒకనాడి అట్టి అసంఖ్యనాడులు హృదయదేశమందు గలవు దృష్టాంతము — సూత్రముచే రచితమైన జాలముయొక్క ప్రథమగ్రంథినుంచి అసంఖ్యా సూత్రములయొక్క నిర్గమ మగునట్లే హృదయదేశమునుంచి అసంఖ్య నాడులయొక్క నిర్గమనమగును ప్రశ్నోపనిషత్తునందు చెప్పబడిన నాడులయొక్క సంఖ్య — ఒక వృక్షమునుంచి మొదట స్థూలస్కంధములు పిదప ఆ స్కంధములనుంచి చిన్నచిన్న స్కంధములు వానినుండి వానికన్నను సూక్ష్మమగు స్కంధములు వానినుండి అత్యంత సూక్ష్మములైన శాఖలు బయటకు వచ్చుచున్నవి అట్లే హృదయరూప వృక్షమునుండి నూరుస్కంధసమానములగు నూటయొక్క నాడులున్నవి ఆ యొక్కొక్క నాడినుండి చిన్నవైన స్కంధసమానములైనవి నూఱునూఱు నాడులున్నవి ఆ యొక్కొక్క నాడినుండి అత్యంతసూక్ష్మశాఖాసమానములగు డెబ్బదిరెండువేల నాడులున్ను బయటకు వచ్చుచున్నవి ఆ సకలనాడులయొక్క మొత్తము సంఖ్య డెబ్బదిరెండుకోట్ల డెబ్బదిరెండులక్షల పదివేల రెండునూర్ల ఒకటి ఇన్ని నాడులు హృదయవృక్షమునుంచి ప్రసరించుచున్నవి మఱియు అవి అన్నముయొక్క పరిణామమైన రసముచే నిండుకొనియున్నవి వానిలో కొన్ని నాడులు పింగళరసముచే కొన్ని శుక్లరసముచే కొన్ని కృష్ణరసముచే కొన్ని ఎఱ్ఱ లోహితాదిరసముచే నిండబడియున్నవి ఇట్టి సూక్ష్మనాడులందు ప్రవేశము చేయబడిన రసముయొక్క సూక్ష్మత యేమని చెప్పవచ్చును దీనిని వర్ణించుటకు ఏ దృష్టాంతమున్ను దొఱుకదు

ఈ ప్రకారముగ హృదయదేశమునుంచి ప్రసరించిన ఆ సూక్ష్మనాడులు ఆపాదమస్తకపర్యంతము సకలశరీరమును వ్యాపించియున్నవి ఆ సూక్ష్మనాడులందు సకలేంద్రియములు ఉపసంహారముజేసి మనస్సు ప్రవేశించుచున్నది ఆ మనస్సు ఎట్లున్నదనగా — ధర్మాధర్మరూపపాశములచే బంధింపబడినది నానాప్రకార సంస్కారములచే యుక్తమైనది స్వప్నమందు ద్రష్టృదర్శనదృశ్యరూప త్రిపుటిచే స్థితమైనది సాక్షిచైతన్యముచే ప్రకాశ్యమైనది ఇట్టి మనస్సు ఎప్పుడు నాడులందు ప్రవేశము చేయుచున్నదో అప్పుడు విజ్ఞానమయభోక్త స్వమాయాబలముచే అట్లే పూర్వాపూర్వ సంస్కారముల సహాయముచే అనంతప్రకారపదార్థములను అచ్చట చూచుచున్నాడు — స్వప్నమందొకానొకప్పుడు భిక్షుకుడు మహారాజగుచున్నాడు మహారాజు భిక్షుకుడగుచున్నాడు చండాలుడు బ్రాహ్మణుడగుచున్నాడు బ్రాహ్మణుడు చండాలుడగుచున్నాడు. ఒకానొకప్పుడు హిరణ్యగర్భుడున్ను గ్రామసూకరమగుచున్నాడు గ్రామసూకరమున్ను ప్రజాపతి యగుచున్నది — ఈ ప్రకారముగ మాయామోహితులైన దేహధారిజీవులు పుణ్యపాపకర్మానుసారముగ ఉచ్చనీచశరీరములను పొందుచున్నారు

ఇపుడు జాగత్స్వప్నములకు సమానత చూపుచున్నాడు—ఓ బాలా మాయా బలముచే స్వప్నమందు రథాది పదార్థములు ప్రతీతమగుచున్నవి వాస్తవముగ నచ్చట రథాది పదార్థములులేవు స్వప్నమందు పదార్థములు వాస్తవముగయుండిన పక్షమందు జాగత్తునందును ప్రతీతములు గావలయును గదా అట్లు ప్రతీతమగుటలేదు అందువలన స్వప్న పదార్థములు మిథ్య అట్లే జాగత్పదార్థములును మాయాబలముచే ప్రతీతమయినవిగాని వాస్తవముగా లేవు వాస్తవముగనుండిన పక్షమందు సమాధికాలమందు తత్త్వవేత్తలకును ప్రతీతములు గావలసియుండెను అట్లు ప్రతీతమగుటలేదు అందువల స్వప్నమువలెనే జాగ్రత్పదార్థములును మిథ్య అథవా స్వప్నమందు ఆత్మయొక్క అజ్ఞానము జీవులకు గలదు జాగత్తునందు అట్టి అజ్ఞానముగలదు అథవా స్వప్నమందు పదార్థములయొక్క విపరీతభావమగును జాగత్తునందును అట్లేయగును ఈరీతిగా జాగత్స్వప్నములు రెండును సమానములే — బాలా — ఓ భగవన్ జాగ్రత్స్వప్నములకు సమానత గాదు ఎందుకనగా — స్వప్నపదార్థములు అల్పకాలస్థాయులై జాగత్పదార్థములు దీర్ఘకాలస్థాయులైయుండుటలేదా రాజు — బాలా జాగ్రత్తునందు వస్త్రశస్త్రాది సకలము జడస్వరూపముచే ప్రతీతమగునట్లు స్వప్నపదార్థములున్ను స్థూలరూపముచే ప్రతీతమగుచున్నవి జాగత్తునందు కల పదార్థములు అస్థిరరూపముచే ప్రతీతమగునట్లు స్వప్నమందును అస్థిరరూపముచే ప్రతీతమగుచున్నవి ఇట్లు జాగ్రత్స్వప్నములు రెండును సమానములే ఇప్పుడు జాగ్రత్తునందలి చిరకాలస్థాయిత్వము స్వప్నమందలి యల్పకాలస్థాయిత్వము ఇవి రెండు విశేషధర్మములును అజ్ఞానముచే కల్పితములు ఆ కల్పితధర్మములచే జాగత్స్వప్న పదార్థములందు విలక్షణత సిద్ధింపదు

అథవా — స్వప్నావస్థయందు ఒకే ద్రష్ట అజ్ఞానచిత్రమైన నానా పదార్థములను చూచుచున్నాడు జాగ్రత్తునందును ఒకే ద్రష్ట అట్లే నానాపదార్థములను చూచుచున్నాడు యీ ప్రకారముగ జాగ్రత్స్వప్నముల యభేదమును జూపి రాజు ఇట్లనియె — ఓ బాలా స్వప్నావస్థయందు ఉండు కర్తయొక్క విజ్ఞానమయ భోక్తృస్వరూపము నీకు చూపుచున్నాను ఆ విజ్ఞానమయ భోక్త ప్రాణముకంటె భిన్నుడు ఎలాగుననగా ఎట్లు రాజనగరమును రక్షణము చేయువాడైన సేవకుడు రాజుకన్న భిన్నుడో అట్లే యీ ప్రాణమున్ను తత్సేవక న్యాయముగ స్థూలశరీరరూప నగరమునకు రక్షకము మరియును విజ్ఞానమయ భోక్తాత్మయగు మహారాజు సకల జడపదార్థములను తమ తమ కార్యమందు ప్రవర్తింపచేయువాడు అథవా మహారాజు స్వనగర రక్షణమున మంత్రిని స్థాపనముచేసి తాను సైన్యము తీసికొని స్వదేశమందెట్లు సంచరించునో అట్లు యీ విజ్ఞానమయ భోక్తయును శరీరపు రక్షణమున ప్రాణరూపమంత్రిని స్థాపనముచేసి మనస్సహితేంద్రియములను గైకొని స్వేచ్ఛానుసారముగ స్వనగరమందు భ్రమణము చేయుచున్నాడు

ఈ ప్రకారము స్వప్నరూప ప్రథమ కళయ ము రూపణము గావి బడి ఇపుడు సుషుప్తిరూప ద్వితీయ కళయనము నిరూపి బడుచు న్నది ఓ బాలా యీ ప్రకార ముగ నాడుల దు స చారముచే మనస్సెప్పుడు స్వకారణరూపాజ్ఞానమ దు లయభా ము పొందుచున్నదో అపుడీ యాత్మదేవుడు వ పూర్ణమై సుషుప్తిరూప కళ యమను పొ దుచున్నాడు అభి ాయము — చై న్యమ దో పరిచ్ఛిన్నత వా స్తవముగ లేదు స ధముచేతనే అది ప్రతీ మగుచు న్నది ఇట అ త రణ వి ష్టచైతన్యము కు పేరు విజ్ఞానమయభో క్త ఆ య త క ణము జా గత్తున దును స్వప్నమందును యు దును గనుక జాగ్రత్స్వప్నము దు భో క్తకు పరిచ్ఛిన్నత ృత్తము గాలేదు సుషుప్తియందో ఆ త క ణ మజ్ఞానమ దు లయమగుచు లన ఆ విజ్ఞానమయ భోక్తాత్మ వ చ్ఛి న్నభా ము పరిత్యాగముజేసి సత్యపరమాత్మతో అభేదరూప పూర్ణ ను పొందుచున్నాడు అప్పుడా విజ్ఞా రూపభో క్త నాడీద్వారములచే హృదయకమలస్థిత మహాకాశరూప మాయావి ష్ట పరమాత్మతో అభేదము పొ దుచున్నాడు మఱియు కారణమందు కార్య యమను నియ మముచే నేత్రాది సకలే ద్రియ హిత మనోలయమున్న ఆ పరమాత్మయ దే అయి ది ఎట్ల గా — సముద్రజలము ను భూతమై ల ణభా ము పొందుచు న్నది పిమ్మట ఆ లవణపి డము సముద్రజలమ దే లయభా మును పొ దుచు న్నది

బాలా — హే భగ ్ సుషుప్తియందు కార్య పప చము లయమై ను కారణరూపమగు మాయ విద్యమా మగుటవలన అచ్చట పరమాత్మకు అద్వితీయత స భ వి పదు రాజు — ఓ బాలా సుషుప్త్య స్థయ దు అజ్ఞా మున్నను ఆ యజ్ఞానము అచ్చట స్వరూపముచే భా ము గాదు దాని ది లేనిదా లెనే యు న్న దృష్టా ంతము — దేశా తరమును చి యా నా స్థగ వాడై నొక పురుషుడు చిరకాలము కు తన యి టి వచె ను అత్య తరూప యు అత్య పియయు రుణయు నగు తన స్త్రీ హేమ త ఋతువు దు దృఢా గ మొనర్చుకొని ర గమహాలున దు శయ నము చేసెను అపుడు ఆన దముచే వ ర్ణుడై ఆ కామిపురుషుడు బాహ్యాపదార్థమును ఆ త పదార్థమును చిన్మాత్రమై యెఱుగడు వెయ్యేల ఆ కాలమ దాతడు తన్నును యెఱుగడు పియపత్నిని యెఱుగడు అట్లే ఈ విజ్ఞా మయాత్మ సుషుప్తియందు తాదాత్మ్యభావముపొ తనయ దు న్న మాయ నెఱుగడు అనగా కేవలము తన స్వరూపాన దమే యనుభవి చుచున్నాడు కాబట్టి ఒుతియ దాతడు ఆన దభుక్ అని చెప్పబడియె

ఇపుడు వాని దుఃఖ వృత్తి సుఖ ప్రాప్తి మూడు దృష్టా తములచే చెప్పెదను

బాలకుని మాత బాలుని క ఠపర్య ము స్తన్యపా ముచేయి చి మెత్తనిపరుపుమీద శయ ము చేయి చుచున్నది ఆ బాలుడు పరుపుమీద పను డి పరమానందముచే పొన్నె

మొనర్చుచున్నాడు అపుడాతడు తన సమీపవర్తులగు మాతాపితరులనుకూడ చూడడు, అట్లే సుషుప్తియందు విజ్ఞానమయభోక్త సకలదుఃఖహీనుడై పరమానందము పొందినపుడు రాజు తనయు స్వాశ్రితమాయను చూడడు — నానా ప్రకారధనములచే పూర్ణుడై శత్రుహీనుడై, యువావస్థగలవాడై ఆరోగ్యశరీరము గలవాడై రూపలావణ్యము గలవాడై, సత్కీర్తిగలవాడై ధర్మసంపన్నుడై వేదవేదాంగము నెఱిగినవాడై మనోహరులైన అనేకభార్యలుగలవాడై, మధుర తములను సేవించువాడై బ్రాహ్మణులచేతను, చారణ వందిజనులచేతను జయజయాకారాది ఆశీర్వాదముల సేవించువాడై మాతాపితృలయెడ భక్తిగల సుపుత్రులచే సేవింపబడువాడై సకలగుణసంపన్నుడైన సార్వభౌముడైన నృపతి సకలభోగము ప్రాప్తించే పరమానందమును పొందించినమాత్రమును దుఃఖమెఱుంగడో అట్లే ఈ విజ్ఞానమయ భోక్తయు సుషుప్తియందు పరమానందమును పొంది, ంచినమాత్రమై దుఃఖము నెఱుగడు స్వాశ్రితమాయనుగూడ నెఱుగడు — శ్రీ మహాబ్రాహ్మణుని స్వరూపము — శ్రోత్రాది బాహ్యేంద్రియములను, మనాద్యంతఃకరణములను వశము నొనర్చుకొనినవాడు, సకలేచ్ఛాపరిత్యాగము గావించువాడు, యదృచ్ఛాలాభసంతుష్టిగలవాడు, దుర్జనునిచే చేయబడిన అపకారము నెఱిగియు నెఱుంగని వానివలె నుండువాడు వానిని ద్వేషించక పైగా ఉపకారము చేయువాడు సకల వేదార్థము నెఱిగినవాడు పరనిందాహీనుడై స్వదోషమును సర్వదా విచారము చేయువాడు దుష్టప్రాణుల సహవాసము లేనివాడు నిత్యానిత్య వివేకముగలవాడు పూర్వపక్ష తర్కాదుల జేరయుటయందు కుశలబుద్ధి గలవాడు స్త్రీ యన్నపానాది విచిత్రభోగములను వాంఛ చేయబడిన అన్నమువలె చూచువాడు ఆత్మజ్ఞాన ప్రాప్తికొఱకు గురుసన్నిధికే పోవువాడు గురుముఖారవిందముచే ఉచ్చరింపబడిన వేదవచనమునకు అద్వితీయ బ్రహ్మమందు తాత్పర్య నిశ్చయముచే అట్లు శ్రవణమొనర్చి దానిని మననిదిధ్యాసనముల గావించి స్వబ్రహ్మరూపమును సాక్షాత్కరించుకొనినవాడు — ఇటువంటి సకల శుభగుణసంపన్నుని మహాబ్రాహ్మణుడనబడును ఇట్టి మహాబ్రాహ్మణుడు రాగద్వేషరహితుడై పరమానందమును పొందును ఆ మహాబ్రాహ్మణునివలెనే సుషుప్తిలో విజ్ఞానమయ భోక్తయందు అర్థకారణమై రాగద్వేషములుండవు ఏలాగునగా — ఏదో పదార్థమందు సుఖదుఃఖ సాధకతయను జ్ఞానము పుట్టునో ఆయా పదార్థమందు రాగద్వేషములున్ను పుట్టును ఆ జ్ఞానము లేనిచోట పుట్టవు బ్రహ్మభిన్న సకల ప్రపంచము శశశృంగన్యాయముగ అసత్యమని యెఱుంగుటవలన మహాబ్రాహ్మణునియందు రాగద్వేషములు సంభవింపవు అట్లే సుషుప్తియందు అంతఃకరణము లయమగుటవలన సుఖదుఃఖ సాధనతారూపజ్ఞానము సుషుప్తిపురుషునకు లేకుండుటవలన అచ్చట రాగద్వేషాభావము సంభవించినది

ఈ ప్రకారముగ సుషుప్తిరూప ద్వితీయశయనము చెప్పి రాజిట్లనుచున్నాడు —
ఓ బాలాకీ పరమాత్మరూపాకాశమే శయకర్తకును శయమునకును ఆధారమై యున్నది తద్భిన్న మేదియు నాధారము కాదు విజ్ఞానమయభోక్తకు పరమాత్మునితో అభేదము మఱియు అంతఃకరణాదులకు వాని యందు లయము ఇదే శయనమునకు స్వరూపము మఱియును ఎట్లు ఘటాకాశము మహాకాశముకన్న భిన్నము కాదో అట్లే విజ్ఞానమయభోక్త పరమాత్మకన్న భిన్నుడు కాదు ఆ పరమాత్మయే సకలప్రాణులందును వ్యాపకమై ప్రకాశము చేయుచున్నాడు అందువలన శ్రుతియందు ఆ పరమాత్మ ఆకాశమని చెప్పబడియె మఱియును ఓ బాలాకీ ఎట్లు ఘటమఠాద్యనేక ఉపాధులందు స్థితమైనను అన్నిచోట్ల ఆకాశరూపముచే ప్రతీతమగుటవలన ఆకాశము ఒకటేయగును అట్లనే నాయాత్మ నీయాత్మ మఱియు నితరప్రాణియొక్క ఆత్మ నేను నన్ను ఎఱుగను ఇతరునిగూడ ఎఱుగను ఈ ప్రకారముగ ఒకే ఆత్మ అజ్ఞానమున కాశ్రయమై ప్రతీతమగును మఱియును నేను సుఖముగా శయనము చేయుచున్నానని ఈ ప్రకారముగ సాక్షిరూపముచే ప్రతీతమగును కాబట్టి సకలప్రాణులయందు అనుగతమై ఒకే యాత్మ యున్నాడు మఱియును ఓ బాలా జాగ్రత్స్వప్నములందు ఆత్మకు వాస్తవముగ ఏకతయుండినను ఆ యవస్థలయందు అంతఃకరణముచే విశిష్టమై యాత్మ విజ్ఞానమయభావము పొందుటవలన ఆ విజ్ఞానమయభావమే జాగ్రత్స్వప్నములందు ఆత్మభేదమునకు కారణమగుచున్నది సుషుప్తియందు కార్యసహితాంతఃకరణము అజ్ఞానమందు లయమగుటవలన ఆత్మభేదము కాదు ఎట్లనగా — ఘటమఠాద్యుపాధులు విద్యమానమై యుండువఱకు ఆకాశభేదము ప్రతీతమగును ఆ యుపాధులు నాశమైన ఆకాశభేదము ప్రతీతము కాదు

బాలా — హే భగవన్ సుషుప్తియందు అంతఃకరణాది కార్యము లేకుండినను కారణరూపాజ్ఞానము విద్యమానమగుటవలన ఆ యజ్ఞానరూపోపాధివశముచే ఆత్మభేదము సంభవించునుగదా రాజు — బాలా ఆవరణవిక్షేపభేదముచే అజ్ఞానము ద్వివిధము — అచ్చట ఆవరణస్వరూపాజ్ఞానమందు భేదజనకతయా అథవా విక్షేపస్వరూపాజ్ఞానమందు భేదజనకతయా? ప్రథమపక్షము సంభవింపదు ఎందుకనగా — సుషుప్తియందజ్ఞానముండినను ఆ యజ్ఞానమచ్చట భేదము పుట్టించదు మఱియు ద్వితీయపక్షమున్ను సంభవింపదు ఎందుకనగా జాగ్రత్స్వప్నభేదముచే విక్షేపము ద్వివిధము — ఈ ద్వివిధమైన కార్యరూప విక్షేపము సుషుప్తియందు యభావమును పొందుటవలన విక్షేపాజ్ఞానమును భేదము పుట్టించదు దృష్టాంతము వర్షాకాలపు బహుమేఘములు అంధకార రాత్రియందు సంపూర్ణమేఘాదులు ఆ ప్రకారమందు లయభావమును పొందుచున్నవి. మరల సూర్యోదయము కాగానే అంధకారమునుండి ఆ మేఘాదులు ప్రకటితమగు

చున్నవి అట్లే మాయావిష్ట పరమాత్మునిచే కర్మవశముగ భోగము ప్రవర్తన పుణ్య పాపకర్మరూపనిమిత్తముగ జాగ్రత్ప్రపంచమును స్వప్నప్రపంచమును పుట్టుచున్నవి ఓ బాలా ఈ మూడవస్థలు పుట్టుటయందు పూర్వోత్తర నియమములేదు అనగా— ఒకానొకపుడు మొదట స్వప్నము తరువాత జాగ్రత్తు తరువాత సుషుప్తి ఇట్లుగాని, ఒకానొకప్పుడు మొదటజాగ్రత్తు తరువాత స్వప్నము తరువాత సుషుప్తి అట్లుగాని వకటికమగుచున్నవి

ఈప్రకారముగ కర్మాధీనుడై ఈ జీవాత్మ సర్వశరీరములయందును జాగదాది మూడవస్థలను పొందుచున్నాడు ఎట్లు శాలుదండముచే ప్రేరితమైన చెండు ఆకాశమందు నాలుదిక్కుల భ్రమణముచేయుచున్నదో అట్లే పరమాత్మదేవుడును కర్మవశముచే అవస్థాత్రయమందు భ్రమణముచేయుచున్నాడు మఱియును వాయువుచే ప్రేరితమైన కార్పాసము దూది) ఎప్పటి ని స్థిరమెట్లుకాదో అట్లు కర్మరూపవాయువుచే ప్రేరితమై అవస్థాత్రయప్రవాహ మెప్పటి ని స్థిరముకాదు మఱియును ఎట్లు జలప్రవాహము కాష్ఠమును ఒకప్పు డుచ్చస్థానమునకును ఒకప్పుడు నీచస్థానమునకును నెట్టుచుండునో అట్లే కర్మవశముచే జీవాత్మ ఒకప్పుడు దేవశరీరమును ఒకప్పుడు మనుష్యశరీరమును ఒకప్పుడు క్రిమిశరీరమును ఒకప్పుడు వృక్షశరీరమును పొందుచున్నాడు ఆ సకలశరీరములందును జాగదాద్యవస్థాపరవశుడై ఏయొక ప్రాణియున్ను లేదు బాలా — హే భగవన్ మనుష్యాదులయందు మూడవస్థలు సంభవించినను దేవతలయందు స్వప్నావస్థ సంభవింపదు ఎందుకనగా దేవతలు శాస్త్రమందు అస్వప్నులనబడిరి రాజు — ఓ బాలా దేవతలందు సత్త్వగుణప్రధానత గలుగుటవలన మనుష్యులవలె క్షణక్షణమందు స్వప్నము దేవతలకులేదు ఈ రీతిగా దేవతలు అస్వప్నులనబడిరిగాని స్వప్నావస్థాభావమువలన చెప్పబడలేదు అనగా అల్పస్వప్నముండుటవలన అస్వప్నులని చెప్పబడిరి. సర్వథా స్వప్నాభావము కలిగిన పక్షమందు సకలదేవతలయందును శేషుడై విష్ణుభగవంతుడు శేషనాగముమీద శయనము చేయుచున్నాడను సంగతి అసంగతమగును

బాలా — హే భగవన్ అన్యోపనిషత్తునందు సుషుప్త్యవస్థలో అంతఃకరణాదులకు లయము మాయావిష్టపరమాత్మయందు చెప్పియుండగా ఈ కౌషీతకి ఉపనిషత్తునందు ప్రాణమందే లయమని ఎట్లు చెప్పబడినది రాజు — ఓ బాలా సుషుప్తినుండి ఉత్థానమైనపుడు జాగ్రత్తునందు పురుషుడు నేను ఏమియు నెఱుగనైతి నని స్మరణము చేయుచున్నాడు అస్మరణాభిప్రాయముచే మాయావిష్టపరమాత్మయందే లయము సిద్ధించుచున్నది మఱియును సుషుప్త్యవస్థలో ప్రాణమునకు లయము లోకులచే గ్రహింపబడలేదు మఱియు నప్రాణమును విడిచి ఇంద్రియాంతఃకరణములకు లయము తెలియగుదురు కావున ఆ లోకాభిప్రాయమును గ్రహించి ఈ కౌషీతకి ఉపనిషత్తు నందు

ప్రాణమందు లయము చెప్పబడియె ప్రాణశబ్దము కు లక్షణావృత్తిచే మాయావిష్ట పరమాత్మయే గహణము చేయ లని ది ఓ బాలా ఎట్లు భూతలమందు పాత్రమైన ఘటము కు భూతల మాధారముగాను ఘటమాధేయముగా నున్నదో అట్లు సుషుప్తి యందు విజ్ఞానమయభోక్తకు పరమాత్మతో ఆధారాధేయసంబంధములేదు ఆధారాధేయ సంబంధరహితుడై కేవలమభేదముచే విజ్ఞానమయభోక్త పరమాత్మని పొందుచున్నాడు. దృష్టాంతము — ఘటనాశమగుటచే ఘటాకాశము మహాకాశముతో ఏకతారూప సంబంధమును పొందును అట్లేసుషుప్తియందు విజ్ఞానరూపభోక్త అంతఃకరణాద్యుపాధి రహితుడై పరమాత్మతో ఏకతారూప సంబంధమును పొందుచున్నాడు. ఓ బాలా మహాకాశము కు గమనాగమము సంభవింపదు ఘటాకాశము కు సంభవించును అట్లే హృదయదేశస్థిత పరమాత్మకు గమనాగమము సంభవింపదు ఘటాకాశ సమానమైన విజ్ఞానమయభోక్తకే కేవలముగ సుషుప్తియందు గమనాగమము సంభవించుచున్నది మఱియును ఓ బాలా వాస్తవముగా విచారము చేసినచో ఘటాకాశము కును గమనాగమము సంభవింపదు అయినగా — ఘటముకే గమనాగమనము సంభవించును ఘటోపాధిగమనాగమముచే ఘటాకాశమందు గమనాగమము ప్రతీతమగుచున్నది అట్లే విజ్ఞానమయభోక్తయొక్క స్వరూపమందును గమనాగమనము సంభవింపదు అంతఃకరణోపాధి గమనాగమముచే విజ్ఞానమయభోక్తయందు గమనాగమనము ప్రతీతమగుచున్నది

మఱియును ఓ బాలా ఈ పరమాత్మదేవుడు ఆకాశన్యాయముగ అంతరము బాహ్యము సర్వత వ్యాపకముగాను ఉన్నను హృదయదేశమందే పరమాత్మకు అంతర్యామి సిద్ధమగుట అన్యత్ర సిద్ధముకాదు అందులననే హృదయస్థో జనార్దన అని హృదయదేశము నే పరమాత్మనకు స్థితిచెప్పబడియె. ఇటువంటి అంతర్యామియగు పరమాత్మచే సాక్షాత్తుగ మనస్సు ప్రకాశమగుచున్నది ఆ మనస్సు నందు సంపూర్ణవాగాదీంద్రియములకన్న విశేషత — సుఖదుఃఖోపభోగముగలదు సకల శరములు ఎన్నియున్నను ఇవి లేక సుఖదుఃఖోపభోగముకాదు మఱియును పిమ్మటప్రియశబ్దాది విషయము ప్రకాశము సుఖదుఃఖభోగమ బడి ఆ శబ్దాది సుఖముల ప్రకాశము శ్రోత్రాదీంద్రియములు లేక గాదు సమస్తేంద్రియములకు నియామకమైనమనస్సు ఈలాగు సమస్తేంద్రియములు మనస్సుకధీనములు దృష్టాంతము — కాష్ఠముచే చితమైన దశాశ్వములు ఒకదీర్ఘకాష్ఠమునకు సంబంధముచేసి ఆకాష్ఠమధ్యమున ఛిద్రమందు దిగ్ముఖముగల ఒకనాకనుయేర్పఱచి ఆయశ్వము యొక్క కాళ్ళకు కట్టినొక సూత్రమును ఆనాళికకు కట్టి ఒకచిత్రకారుడు బాలకుని యంత్రముమీద కూర్చుండబెట్టి వానిచేతి కాసూత్రమిచ్చి బాలకునిచే శ్వములను యిష్టము వచ్చినట్లు నర్తనము చేయించును అట్లే శరీరమను దీర్ఘకాష్ఠమందు వాగాది ఇంద్రియములను దశాశ్వములుగలవు అవి

ప్రాణరూపసూత్రముచే కట్టివేయబడియున్నవి నాడీరూపఛిద్రద్వారమున ఆప్రాణరూప సూత్రము హృదయరూప నాళికయందు కట్టబడియున్నది. పరమేశ్వరుఁడను కిరాతుఁడు తనవాఁకిని తన హృదయకమలమను యంత్రముమీద కూర్చుండబెట్టి ప్రాణరూప సూత్రమును వాఁచేఁ ద్రిప్పుచున్నాఁడు సూత్రగ్రహణముజేసి ఆమనోరూపబాలకుఁడు యింద్రియరూపాశ్వములను ప్రాణరూపసూత్రమును తమతమ వ్యాపారములందు ప్రవర్తి పజేయుచున్నాఁడు ఈలాగు వాగాదీ క్రియలకన్న మనోరూపబుద్ధి ఉత్కృష్టము సకల పదార్థములందు ఆత్మ సమానముగ నుండినను బుద్ధియందే యానంద రూపాత్మ భోక్తృత్వజను పొందుచున్నాఁడు అత్యంత స్వచ్ఛ రాద్యుపాధులందు స్థితుఁడైన యాత్మ భోక్తృత్వజను పొందదు. మణియందెట్లు సూర్యభగవానుఁడు సూర్యకాంత మణియందు స్థితుఁడై దాహాదికార్యము చేయుచున్నాఁడో అట్లే ఆనందరూపాత్మ అంతఃకరణమందు స్థితుఁడై కర్తృత్వభోక్తృత్వరూప సంసారమును లోకాంతర గమనాగమనమును పొందుచున్నాఁడు

అల్పాంతఃకరణమందు వ్యాపకాత్మకు స్థితి సంభవింపకున్నను స్వచ్ఛమైన అల్ప దర్పణము మహాపర్వతముయొక్క ప్రతిబింబగ్రహణము చేయునట్లు అల్పాంతఃకరణము స్వచ్ఛమగుటవలన వ్యాపకాత్మయొక్క ప్రతిబింబగ్రహణము చేయుచున్నది. అదియే అంతఃకరణమందు ఆత్మయొక్క స్థితియనుట అథవా — ఏయంతఃకరణముయొక్క గమనాగమనముచే ఆత్మయందు గమనాగమన మగునో ఆయంతఃకరణము జాగ్రదవస్థ యందు నేత్రాది స్థానమందుండును అపుడు విజ్ఞానమయభోక్తయు నచ్చటనుండును సుషుప్తికాలమందు అంతఃకరణము నేత్రాదిస్థానమును విడిచి హృదయకమల రూప స్వగృహమునకు వచ్చుచున్నది అందులను విజ్ఞానమయభోక్తయు హృదయకమలమును పొందుచున్నాఁడు. ప్రాణిమాత్రులు స్వగృహమును వదలి దేశాంతరమునకు పోయి మరల నింటికి వచ్చిన తరువాత పరదేశమందైన హానిలాభములయొక్క విచారముజేసి హర్షశోక ములను పొందుచున్నారు అట్లే అంతఃకరణమున్ను హృదయదేశమను స్వగృహమును వదలి నేత్రాది ప్రదేశమునకుపోయి మరల హృదయరూపగృహమునకు వచ్చినపుడు నేత్రాదిదేశమందైన హానిలాభముల విచారముచేసి సుఖదుఃఖానుభవము చేయుచున్నది హృదయకమలమునందొకదాని విడిచి నఖశిఖాంత శరీరమున్ను సమస్త ఇంద్రియ గోళకములును విషయములును ఈస్థానములన్నియు అంతఃకరణమునకు పరదేశములై యున్నవి హృదయకమల మొకటియే స్వదేశము

అథవా — జాగ్రత్స్వప్న బంధభోగమియ్యగల కర్మముల క్షయమెప్పు డగునో అపుడు హృదయమందు మధ్యవర్తియగు దహరాకాశరూప పరమాత్మయందు ప్రాప్తమైన బుద్ధి తనకారణమై అజ్ఞానమందు కూర్చుండి పొందుచున్నది ఆ కూర్చుండు

లయనామముచే వేదము కథనము చేయుచున్నది కాబట్టి ఓ బాలా ఆవిజ్ఞానమయ భోక్త సుషుప్తియందు అంతఃకరణోపాధి లయమగుటచే పరమాత్మతో భేదరూప లయమును ననుభవముచే మరల జాగ్రత్సంబంధభోగమిచ్చు కర్మోదయమగుటచే జాగ్రదవస్థను పొందుచున్నాడు మఱియు ఎట్లు ఊర్ణనాభి అన్యసాధనాపేక్షలేకయే అనంతములైన తంతువులను పుట్టించుచున్నదో అట్లే శయనమునుండి ఉత్థానమైన యీ పరమాత్మదేవుడు అనంతసృష్టిని కలిగించుచున్నాడు ఎట్లు ప్రజ్వలితమైనయగ్ని అనంతములైన యల్పకణములను పుట్టించుచున్నదో అట్లే శయనమునుండి ఉత్థానమైన నీయాత్మదేవుడు ప్రాణమును అంతఃకరణమును ఇంద్రియములను దేవతలను విషయములను సమస్తలోకములను పుట్టించుచున్నాడు ఈ ప్రకారము జాగ్రదవస్థలో ఇంద్రియాదులకు నిత్యాల ఉత్పత్తియై సుషుప్త్యవస్థలో నిత్యాల లయమగుచున్నది. బాలాకి —ఓ భగవన్ జాగ్రత్తునందు నిత్యాల ఇంద్రియాదుల యుత్పత్తి సుషుప్తియందు నిత్యాల ఇంద్రియాదుల లయమును చెప్పుచున్నావు దానియందు నాకు నిశ్చయముగా నేరదు.

రాజు — బాలాకీ వేదభగవానునిచే చెప్పబడిన యర్థమందు బుద్ధిమంతుండు ఎన్నటిని యవిశ్వాసము చేయగూడదు అదే యర్థము కేవలమది ఎందుకనగా — స్వర్గాదిపదార్థములు ఇంద్రియజన్యజ్ఞానమునకు విషయములుకావు ఆ యతీంద్రియ పదార్థముల జ్ఞానము శాస్త్రప్రమాణము చేతనే నగునుగాని ప్రత్యక్షప్రమాణములచే గాదు

అభిప్రాయము — ఏ యర్థమందు పరస్పరవిరోధములగు రెండు ప్రమాణములకు ప్రవృత్తియగునో ఆ యర్థమందు సంశయమగును ఎందుకనగా — వేదప్రతిపాదితార్థమందు ప్రత్యక్షాది ఏయొక ప్రమాణమునకు ప్రవృత్తి గాకుండుటవలన వేదార్థమందు సంశయము చేయుట బుద్ధిమంతునకు యోగ్యముకాదు చూడుము — శాస్త్రప్రతిపాదితమైన స్వర్గాదిలోకములు ఇంద్రాదిదేవతలు ధర్మాధర్మరూప అదృష్టము వీనియొక్క జ్ఞానము ప్రత్యక్షప్రమాణముచే నైనప్పుడు స్వర్గనరకాదులందు మూఢజనులకు పరస్పరవివాదము గాకుండ వలసియుండె ఏలాగనగా — ప్రత్యక్షప్రమాణమునకు విషయములైన ఘటపటాది పదార్థమందు ఎవడును వివాదముచేయడు స్వర్గనరకాదులందు మూఢజనులకు వివాదము అనేకప్రకారమ్ముగ కనబడుచున్నది — కొందఱు స్వర్గనరకములులేవ కొందఱు యీ లోకమందే స్వర్గనరకములుగలవని ధనాదిసంపన్నపురుషులు స్వర్గసుఖమనుభవించెదరని దరిద్రపురుషులు నరకదుఃఖమనుభవించెదరని యీ ప్రకారముగ స్వర్గనరకాదులందు మూఢజనవివాదము నడుచుచున్నది ప్రత్యక్షప్రమాణముచేత జ్ఞానమైన పక్షమందిట్టి వివాదము కాదు

యోగికి శాస్త్రప్రతిపాదిత స్వర్గాదులయొక్క ప్రత్యక్షజ్ఞానమగుచున్నను యోగియొక్క ప్రత్యక్షప్రమాణము శాస్త్రప్రమాణమునకు విరోధికాదు ఎందుకనగా —

శాస్త్రానుకూలాచరణముచేనేయో ప్రత్యక్షప్రమాణము పుట్టుచున్నది అథవా
ఎట్లు శాస్త్రప్రతిపాదితార్థమందు ప్రత్యక్షప్రమాణమునకు ప్రవృత్తిగాదో అట్లు అను
మానప్రమాణములకును ప్రవృత్తిగాదు ఎందుకనగా ప్రత్యక్షప్రమాణాపేక్షచేతనే
వెనుక అనుమానప్రమాణమునకు ప్రవృత్తియగును అభిప్రాయము — ఏ పురుషునకు
పూర్వము మహానసాదులందు పెక్కుమారులు ధూమవహ్నుల సాహచార్యతను దర్శించుట
ధూమము వహ్నియొక్క వ్యాప్యము ప్రత్యక్షప్రమాణముచే వ్యాప్తిజ్ఞానమైనదో ఆ
పర్వతమందు ధూమమును జూచినప్పుడు పూర్వవ్యాప్తిస్మరణముజేసి పర్వతమందలి
వహ్నియొక్క అనుమానము చేయుచున్నాడు ఈరీతిగా ప్రత్యక్షప్రమాణము అనుమాన
ప్రమాణమునకు హేతువగును ఆ ప్రత్యక్షప్రమాణము పూర్వోక్తప్రకారముగ నెప్
పుడు స్వర్గాదిపదార్థమునందు ప్రవృత్తి చేయదో అందువలన అనుమానప్రమాణమును
స్వర్గాదిపదార్థములను బోధ చేయుటకు శక్యముగాదు అథవా ప్రత్యక్షప్రమాణాపేక్షను
విడిచి అనుమానప్రమాణము నర్థమును బోధ చేసిన పక్షమందు అది అనుమా
నసంజ్ఞచే హీనమగును ఏలాగనగా — అనుమానశబ్దమందు అను మాన
అను రెండవయవములు గనుపడుచుండెను అను అవయవమునకు వెనుకయను యర్థము
మాన అవయవమునకు ప్రమాణమని యర్థము రెండవయవములనుజేర్చి వెనుక ప్రమాణ
మని అనుమానశబ్దము నర్థము సిద్ధించును

అథవా — ప్రత్యక్షప్రమాణజన్య ప్రత్యక్షజ్ఞానమునకు అల్పవిషయమున
ప్రవృత్తియగును హేతువునను శాస్త్రప్రతిపాద్య స్వర్గాదులందు ప్రత్యక్షప్రమా
ణమునకు ప్రవృత్తిగాదు ఏలాగనగా — ఇంద్రియమునందు పుట్టిన జ్ఞానము ప్రత్య
క్షమనబడును ఆ ప్రత్యక్షజ్ఞానము ఒకే ప్రకారముకాదు ఇంద్రియభేదముచే భిన్నభిన్నము
యగుచుండును జ్ఞానేంద్రియములు అయిదుండుట ఒకే ప్రత్యక్షజ్ఞానమందు అయిదు
భాగములుండును అటనే నేత్రేంద్రియముచే రూపజ్ఞానమున్ను రసనేంద్రియముచే
జ్ఞానమున్ను యగును నేత్రముచే రసజ్ఞానముకాదు రసనేంద్రియముచే రూపజ్ఞానము
కాదు ప్రతి జ్ఞానేంద్రియమున్ను వ్యవహారమిట్లేయున్నది కాబట్టి ప్రత్యక్షజ్ఞానమున్ను పరిమిత
విషయమున్ను అల్పమని చెప్పబడియె ఈప్రకారము అల్పార్థవిషయకమైనట్టి అల్ప
మైన ప్రత్యక్షజ్ఞానము శాస్త్రప్రతిపాద్యార్థమును విషయము చేయుటకు శక్యముకాదు
అథవా — దేవదత్తునేత్రముయొక్క సంబంధము ఘటముతోనైనప్పుడు ఆ దేవదత్తు
నకే ఆ ఘటముయొక్క ప్రత్యక్షజ్ఞానమగును యజ్ఞదత్తునకు ఘటసంబంధము గాకను ఘటము
ఘటమున్ను వానికి ప్రత్యక్షముకాదు ఈలాగే ప్రత్యక్షజ్ఞానయోగ్యమైన ఘట
విషయముల మనస్సు స్వతంత్రముగా ప్రత్యక్షజ్ఞానమునకు ప్రవృత్తిగానేరదు మనస్సున
విషయముతో నింద్రియసంబంధాపేక్షచేతనే ప్రవృత్తియగుచున్నది దీనివలన ఏమి
సిద్ధించుచున్నదనగా — ఎప్పుడు ప్రత్యక్షజ్ఞానయోగ్యమైన ఘటాదిపదార్థముల

పరోక్షజ్ఞానమునకు స్వతంత్రప్రవృత్తి గానేరదో అపుడు వేదప్రతిపాదితమైన అతీంద్రియ పదార్థములందు ప్రత్యక్షజ్ఞానమునకు ప్రవృత్తి యెట్లగును

అథవా — వేదప్రమాణాపేక్షారహితముగనే ప్రత్యక్ష ప్రమాణము స్వతంత్ర మందు ఆ దోషరహితముగాను దందు దోషసహితమైయేయుండును ఎలాగు గా నేత్రాదియములకు ప్రత్యక్షప్రమాణమను పేరు ఆ నేత్రాదీంద్రియములందు అంధత్వ బధిరత్వములు లోకప్రసిద్ధమే ఆ దోషయుక్త ప్రత్యక్షప్రమాణము వేదార్థబోధ చేయుటకు శక్యముగాదు వేదబోధిత స్వర్గాద్యర్థమందు ఉక్తరీతిచే ప్రత్యక్షానుమానముల ప్రవృత్తి గాదు ఈ సంగతియే చెప్పుచూ వచ్చుచున్నాము బాలా — హేతుభగవానుడా ప్రత్యక్షాను మానప్రమాణములకు అప్రవృత్తియైనను అర్థాపత్తి మొదలగు ప్రమాణములకు ప్రవృత్తి యగునుగదా రాజా — ఓ బాలా అర్థాపత్తి అనుమాన ప్రమాణములు పరస్పరభిన్నములా అభిన్నములా అచ్చట ప్రథమపక్షము ఒప్పదు ఎందుకంటే — అభిన్నముల పక్షమందు అనుమానమందు చెప్పడిన దోషములన్నియు దానియందు ప్రాప్తమగును ద్వితీయపక్షమున్నూ ఒప్పదు ఎందుకనగా అర్థాపత్త్యాదులను అనుమానము కంటె భిన్నములను అవి స్వతంత్రముగా ఏ ప్రమాణజ్ఞానమును యుత్పత్తి చేయవు దృష్టాంతములేక అర్థాపత్త్యాది ప్రమాణములు ఎచ్చటను జ్ఞానమును పుట్టింపవు ఆ దృష్టాంతమైనను ప్రత్యక్షము కన్న భిన్నముకాదు ప్రత్యక్షమునకు స్వాతంత్ర్యము పూర్వమునందే చెప్పుచునే వచ్చుచున్నాను ఈ రీతిగా అనుమానేతర ప్రమాణములకును వేదప్రతిపాదితార్థమందు ప్రవృత్తిగాదు

ఓ బాలా సర్వదోషరహితుడైన ఈ వేదభగవానుడు ఏయే యర్థమును బోధన చేయుచున్నాడో ఆయా యర్థమును ముముక్షువులవశ్యము గ్రహణము చేయవలసినది చేయుచున్నారో అట్లే ధర్మాత్ముడగు రాజునాజ్ఞను ప్రజలవశ్యముగా నిర్వర్తించుచున్నారో అట్లే వేదభగవానునిచే జెప్పబడిన యర్థమును బుద్ధిమంతుడవశ్యముగా గ్రహించవలయును విచారమందు తోచకపోయినను అసంభావన చేయగూడదు ఆ వేదభగవంతుడు నిత్యశుద్ధాదివిశేషణములుగా జాగదవస్థయందు వాగాదీంద్రియములకును అగ్న్యాదిదేవతలకును శబ్దాదివిషయములకును ఉత్పత్తి చెప్పి ఆ సకలములకు సుషుప్తియందు లయమును చెప్పుచున్నాడు అందువలన ఓ బాలా ఈ ప్రకారమైన వేదార్థమందు పూర్ణశ్రద్ధగలిగియుండుము బాలా — ఒకే పూర్ణాకాశము ఎట్లు ఘటమఠాదుపాధులందు స్థితమైయున్నదో అట్లే దేహపూర్ణాత్మ వాగాద్యుపాధులందు స్థితుడైయున్నాడు ఆ వాగాదుల విశిష్టత్వము మూఢపురుషులు వక్తృశ్రోతృద్రష్టృరూపములచే పరిచ్ఛిన్నముగ తెలియుచున్నారు అట్లు నీవున్న ఆత్మను పరిచ్ఛిన్నముగా సెరుకుము ఆగా నీవు ఉపాధిత్యాగముచేసి పూర్ణాత్మను తెలియుము

బాలా — హే భగవన్ ఆత్మ సర్వత్ర పరిపూర్ణముగనుండిన పక్షమందు హృదయమందాత్మస్థితి నీవెట్లు చెప్పుచున్నావు రాజు — ఓ బాలా ఎట్లు మం వా కత్తి అడవమను నేకదేశమందుండునో అట్లే ఆనందరూపాత్మ కేవల హృదయదేశమందుండదు ఆగాక ప్రాణిమాత్రుకు అంతర్బహిర్వ్యాపకమై యుండును ఆటే నను అ ణమందు ఇంద్రియములందు శరీరమందు ఆత్మయొక్క ఉపలబ్ధి విశేషముగా గును దృష్టాంతము — అగ్ని సామాన్యరూపము సర్వత్రయుండినను ఆరణి కాష్ఠములందు విశేషరూపముగా నుపలబ్ధమగును అందు కాష్ఠమందు అగ్ని యున్నదని లోకులనుచున్నారు ఓ బాలా ఎట్లు అడవమందు కత్తియొక్క ఉపలబ్ధి విశేషముగ గునో అట్లే హృదయమందాత్మయొక్క ఉపలబ్ధి ముఖ్యముగ గును ఈ యభిప్రాయముచే హృదయమందాత్మస్థితి నేను చెప్పుచున్నాను ఈ యానందరూపాత్మ చైతన్యరూపముచే వ్యాపకముగనుండినను ఘటాదుల యపేక్షచే శరీరమందు చైతన్యమునకు విశేష అభివ్యక్తి జూచి శరీరమందాత్మస్థితి కథనమున్న సంభవించునది కనుక సర్వశరీరమందు పాదాగ్ర భాగ పర్యంతము ఆత్మయొక్క ప్రవేశము శ్రుతిచే చెప్పబడియె. ఓ బాలా ఎట్లు మృత్తిక ఘటాకారమైన జ్ఞానమును పొందుటవలన మృత్తికయందు ముఖ్యప్రజ్ఞ గౌణప్రజ్ఞ రెండు నవో అట్లే ఇంద్రియమందేహాభిమానమున్న నానాప్రకార జ్ఞానము పొందుటవలన ఆ సంఘాతమందును ముఖ్యప్రజ్ఞ గౌణప్రజ్ఞ సంభవించును మరియు నిన ప్రజ్ఞాస్వరూపాత్మయొక్క తాదాత్మ్య ధ్యాసబలముచే అవిచారకాలమందు శరీరాదులందు చైతన్యస్వరూప ప్రజ్ఞ ప్రతీతమగుచున్నది విచారము చేసినపుడు శరీరాదులందు ప్రజ్ఞ సంభవింపదు

బాలా — హే భగవన్ మనోబుద్ధియు శరీరమందు ప్రజ్ఞయొక్క అభావమును చెప్పుచున్నావు అది ఘటిల్లదు ఎందుకనగా బుద్ధిరూప ప్రజ్ఞ మనాదులందును సంభవించుచున్నది రాజు — ఓ బాలాక్షీ చైతన్యాత్మకన్న భిన్నమైన మనోబుద్ధి శరీరాదు న్నియు జడములు వికారము గలవి అందువలన మనఆదులందు స్థితమై బుద్ధిరూప ప్రజ్ఞయును జడమేయగును ఎందుకనగా శరీరాదులెట్లు జ్ఞానము పొందుచున్నవో అట్లు బుద్ధియును జ్ఞానమును పొందుచున్నది అది చైతన్యరూపము కాదు ఓ బాలాక్షీ ఆనందరూపాత్మకన్న భిన్నమైన ఏ వస్తువందును జ్ఞానము లేదు కేవల ఆత్మయే జ్ఞానస్వరూపము మరియును ఎట్లు ఆత్మభిన్నమై యే వస్తువందును జ్ఞానము లేదో అట్లు ఆత్మభిన్నమైన యే వస్తువందును సుఖమున్నది లేదు ఒక ఆత్మయే సుఖరూపుడు ఇటువంటి సుఖరూప జ్ఞానరూపాత్మ సుఖజ్ఞానరహితులైన మనయింద్రియాదులను తాదాత్మ్య సంబంధముచే సుఖయుక్తము గాను జ్ఞానయుక్తము గాను చేయుచున్నాడు ఎట్లనగా ధనికుడు తన సేవకులను ధనవంతులుగా జేయుచున్నాడో యగడ

మఱియును ఓ బాలా! ఇట్టి సుఖరూప జ్ఞానరూపాత్మను ఆశ్రయము చేసియే సమస్త వాగాదియధ్యాత్మలు అగ్న్యాద్యధిదైవములు తమ తమ శబ్దాది విషయములను నిశ్చయము చేయుచున్నవి ఆత్మసంబంధము లేక స్వతంత్రముగ వాగాదులు ఏ కృత్యమున్ను చేయజాలవు ఎట్లనగా — పైజెప్పిన ధనికుడు యథార్థజ్ఞానముగలవాడుగాని విపరీతజ్ఞానము గలవాడుగాని యైనను వాని యిచ్ఛానుసారమే వాని సేవకజనులు ఏకార్యమైనను నిశ్చయము చేయుదురు ధనికుని నిశ్చయము వినా సేవకజనులే స్వతంత్ర నిశ్చయమును చేయరు

బాలా — హే భగవన్ బాహ్యకార్యమందు సేవకులకు పరాధీనతగలదుగాని, జ్ఞానరూపమైన అంతర నిశ్చయమందు సేవకులకు ధనికుని యొక్క అపేక్ష లేదు

రాజు — ఓ బాలా! జ్ఞానరూపమైన అంతరనిశ్చయోత్పత్తియందు సేవకులకు ధనికుని యొక్క అపేక్ష లేకున్నను ధనికుని నిశ్చయము వినా సేవకుల కృత్యము నిష్ఫలము, ధనికుని స్మృతిచేతనే సేవకులకు ఏ కార్యమందైనను ప్రవృత్తియగును అట్లే జ్ఞానరూపాత్మయొక్క ఆశ్రయముచేతనే సంపూర్ణ వాగాదులును, దేవతలును ఈ కార్యము చేయుట యోగ్యమా అయోగ్యమా ఈ వచనము యోగ్యమా అయోగ్యమా ఇది చూచుట యోగ్యమా అయోగ్యమా — ఈ ప్రకారము విచారముచే పదార్థములను నిశ్చయము చేయుచున్నవి ఇచ్చట దృష్టాంతముకన్న సిద్ధాంతమందు విశేషత గలదు — దృష్టాంతమందు ధనికుని జ్ఞానముకన్న భిన్నజ్ఞానము సేవకులకు గలదు, సిద్ధాంతమందో ఆత్మస్వరూపజ్ఞానముకన్న భిన్నముగ ఏ జ్ఞానమున్ను వాగాదులకు లేదు మఱియును ఓ బాలా! భోగసాధనములైన ధనాది పదార్థములచే యుక్తుడైన ఒకవైశ్యుడు తన పుత్రసేవకసహితముగ సేవకసహితముగ పదార్థములనుపభోగము చేయుచున్నాడు ఒక్కడే యుపభోగము చేయడు అట్లే ఈ యానందస్వరూపాత్మయు ఇంద్రియముల సహితముగ దేవతల సహితముగ సుఖదుఃఖోపభోగము చేయుచున్నాడు ఒక్కడే చేయడు మఱియును ఎట్లు ధనికుడగు వైశ్యుని పుత్రసేవకాదులు ఆ ధనికుడగు వైశ్యుని విడచి స్వతంత్రముగా పదార్థోపభోగము చేయలేరో అట్లే ఇంద్రియములును దేవతలును ఆత్మను విడచి స్వతంత్రముగా ఏ పదార్థోపభోగమున్ను చేయవు అభిప్రాయము — ఇచ్చట సుఖదుఃఖానుభవము తన్నిష్ఠ భోగము ఆ భోగము ఉపాధిరహితమగు శుద్ధాత్మయందు సంభవింపదు వాగాది జడపదార్థములందున్ను సంభవింపదు అనగా — అంతఃకరణాద్యుపాధియుక్తాత్మయే భోగమునకాశ్రయమగును శుద్ధాత్మ ఏ భోగమునకున్ను ఆశ్రయము కాదు అందువలన భోగము మిథ్యయైయున్నది.

ఓ బాలా! హృదయాకాశస్థుడై ఏ శుద్ధాత్మస్వరూపము సేవకుల కథను చేయుచున్నాడో ఆ పరమాత్మయే ఈ సకల సంఘాతమునకును అధిపతిగానున్నాడు ఆ పరమాత్మ ఈ సంఘాతముతో తాదాత్మ్యాధ్యాసమును పొంది బుద్ధిమంతుచే తెలి

గుటకవశ్యమైయున్నాడు ఓ బాలా ఆత్మ దుర్విజ్ఞేయుండు గానిపక్షమందు సకల
శాస్త్రప్రజ్ఞుడైనను ఆత్మయొక్క యథార్థస్వరూపమందు భ్రాంతి గాకుండ లసియుండె.
పూర్వము నీవు ప్రాణమే ఆత్మయని నాకుపదేశముచేసితివి ఈ ప్రకారమైన
నీ భ్రాంతియును ఆత్మయొక్క దుర్విజ్ఞేయతను బోధనచేయుచున్నది బాలా —
హే భగవాన్ ఆత్మ సూక్ష్మమందు దుర్విజ్ఞేయముగా నుండినపక్షమందు సంఘాతమున
కన్న వేరైన ఏ స్థానమందైన ఆత్మోపదేశము నాకు చేయుము రాజు — ఓ బాలా
సంఘాతమునకన్న వేరైన స్థానమందు ఆత్మ నెఱుంగుటకు చిన్మాత్రమైన సాధనము.
ఈ సంఘాతమందే ఆత్మ నెఱుంగుటకు ప్రయత్నము చేయుము దృష్టాంతము అగ్నియొక్క
ఉపలబ్ధిస్థానము కాష్ఠము అట్టి కాష్ఠమును పరిత్యాగము జేసి ఇతరస్థానమందగ్నిని
పొందదలచు బుద్ధిమంతుడున్ను యెచ్చటనుండడు అట్లే ఆత్మోపలబ్ధిస్థానము సంఘాతము
దాని పరిత్యాగము జేసి అన్యదేశమందాత్మయొక్క అన్వేషణము చేయుట వ్యర్థము
కాబట్టి ఓ బాలా యీ శరీరమందే అంతఃకరణాది సకలోపాధులచే రహితముగ
నీవు కూటస్థాత్మను బ్రహ్మరూపముగ నిశ్చయము చేయుము

ఈ ప్రకారముగ అజాతశత్రురాజు పూర్వోక్తములగు మూడుప్రశ్నల యర్థము
విస్తారముగ నిరూపణము చేసెను ఇప్పుడు సంక్షేపముగ మూడుప్రశ్నలయర్థము నిరూ
పింపబడుచున్నది — హృదయమందు చిదాకాశరూపాత్మయే యీ కర్తయగు పురు
షునకును శయనమునకును ఆధారమైయున్నాడు ఆ యాత్మయే శయనకర్తయొక్క
ఆగమనమునకు అవధిరూపమగును మఱియును ఓ బాలా వాగాది కరణములకు లయ
రూపశయనము ద్వివిధమైయున్నది — మొదటిది స్వప్నరూపశయనము రెండవది
సుషుప్తిరూపశయనము అచ్చట ప్రథమశయనమునకు కర్త వాగాదులుగాను ద్వితీయ
శయనమునకు కర్త బుద్ధిగానున్నది మఱియును ద్వివిధశయనముచే ఆగమనకర్తయు
బుద్ధిసహిత వాగాదీంద్రియ సమూహమైయున్నది పూర్వము విజ్ఞానమయభోక్త శయన
కర్తయనియు ఆగమనకర్తయనియు చెప్పబడినది ఇచ్చటనో బుద్ధిసహిత వాగాదులు
శయనకర్త గమనకర్తయని చెప్పబడినవి అవి విరోధముగా కనబడినను విచారముచేసిన
విరోధములేదు ఏలాగుననగా — బుద్ధిసహిత చైతన్యమునకే విజ్ఞానమయుడని పేరు.
అట చైతన్యాంశమందో కర్తృత్వము సంభవింపదు విశేషమైన బుద్ధియందే సంభవిం
చును ఈ యభిప్రాయముచేతనే ఇచ్చట బుద్ధి శయనకర్త గమనకర్తయని చెప్పబడినది.

మఱియును ఓ బాలా ప్రాణరూపోపాధియందు ప్రజ్ఞారూపోపాధియందు ఏ
చిదాకాశరూపాత్మను కథనము చేయుచున్నానో ఆ ప్రాణప్రజ్ఞారూపోపాధియుక్తా
త్మను పూర్వము దేవరాజేంద్రుడు ప్రతర్దనరాజునకు కథనము చేసియుండెను మఱియును
ఆ యాత్మసాక్షాత్కార ప్రభావముచేతనే ఆ దేవరాజేంద్రుడు బలాఢ్యులైన దుష్ట
అను జనులను విశ్వరూప బ్రాహ్మణుని అసంఖ్యాకులగు సన్న్యాసులను హననము

చేసెను అయినను ఆత్మజ్ఞాన ప్రభావముచే ఇంద్రునియొక్క ఒక్క రోమమైనను ఛే పబడలేదు మఱియును ఆత్మజ్ఞాన ప్రభావముచేత ఆయింద్రుడు సకల దేవతల మధ్యమందును మిగుల శ్రేష్ఠతను పొందుచున్నాడు ఇకను ఆ దేవ రాజేంద్రుడు స్వతేజముచే విరాజమానుడై స్వారాట్ సంజ్ఞను పొందుచున్నాడు ఓ బాలా ఎట్లు అద్వితీయాత్మయొక్క జ్ఞాన ప్రభావముచే దేవరాజేంద్రుడు సర్వమునకు స్వామియైనాడో అట్లు ఈకాలమందును ఏ మానవుడు యీ యానందరూపాత్మయొక్క జ్ఞానము సంపాదనము చేయునో అతడున్ను ఆత్మజ్ఞాన ప్రభావముచే సర్వజీవులయొక్క స్వామి యగును బాలా — హే భగవన్ దేవరాజేంద్రుడు ఆత్మజ్ఞాన ప్రభావముచే సకలాసురులను పరాజితుల చేసెనని వ్వు చెప్పి దిస ధవి చదు ందు నగా అసురులచే ఇంద్రుడు పరాజయము నేకమార్లు అయి ద పురాణము దు వినుచున్నాను రాజు — ఓ బాలా ఎంతవఱకు ఇంద్రుడు ఆత్మజ్ఞాన హీనుడైయుండెనో అంతవఱకు యసురులే త్రైలోక్యాధిపతులైనారు కాని ప్రజాపతియొక్క ఉపదేశముచే ఆత్మజ్ఞానము పొందిన తరువాత సకలాసురులను పరాజయముచేసి ఆ దేవరాజేంద్రుడు త్రైలోక్యాధిపతియైనాడు అట్లే ఓ బాలా ఈ యానందరూపాత్మయొక్క జ్ఞానమే ర మునకన్న నధికమైయున్నది ఆ యాత్మజ్ఞానమే మనుజునిచే ప్రయత్నపూర్వకముగ సంపాదింపబడవలసినది

శ్రీ గురువు ఓ షడా ఈ ప్రకారముగ కాశీత ఋషి తన శిష్యునిగూర్చి బ్రహ్మవిద్యోపదేశముజేసి తన్మాహాత్మ్యమును పాడెను బ్రహ్మనిరూపణమున తరమును అవశ్యముగా చెప్పుటకు యోగ్యమై సర్వస ర్వ గుహ్యమైన బ్రహ్మజ్ఞానమును మాత్రము అర్థసహితముగా కాశీత ఋషి తన శిష్యునకు కథనము చేయలేదు. తపస్సుచే సంతోషమును పొంది శ్రీ సూర్యభగవానుడు యాజ్ఞవల్క్యుడను తన శిష్యునిగూర్చి "సర్వవ్యాప్య సర్వ" అను నీ బ్రహ్మజ్ఞానమును అర్థసహితముగా కథనము చేసెను కాశీత ఋషియో దేవరాజేంద్ర భయముచే సంపూర్ణ బ్రహ్మవిద్యను స్వశిష్యునకుపదేశము చేయకపోయెను అనగా — నాలుగు అధ్యాయములుగల కాశీత యుపనిషత్తునందు — ప్రథమాధ్యాయమున ప్రాణపర్యంకస్థిత బ్రహ్మదేవుని యుపాసనా కథనము చేయబడిన ద్వితీయాధ్యాయమందు అంగసహిత ప్రాణవిద్యాకథనము చేయబడెను తృతీయాధ్యాయమందు ఇంద్రప్రతర్దన సంవాదరూపము నిర్గుణ బ్రహ్మవిద్యా కథనము చేయబడెను చతుర్థాధ్యాయమందు బాలాకి అజాతశత్రు సంవాదముచే ఆ నిర్గుణ బ్రహ్మవిద్యాకథనమే చేయబడెను ఇట్టి విద్య కాశీత ఋషి శిష్యునకుపదేశముజేసి ఇంద్రభయముచే నిర్గుణ బ్రహ్మవిద్యోపదేశమును ఉపరామము నొందెను ఈ వార్తలన్నియు చతుర్థాధ్యాయమందు కథనము చేసెదను ఇతి

ఇతి శ్రీమదాత్మపురాణే తృతీయోధ్యాయ

చతుర్థాధ్యాయము

ఓం శ్రీగణేశాయ మ శ్రీకా విశ్వేశ్వరాభ్యా నమ శ్రీ గురుభ్యోనమ

అథ చతుర్థాధ్యాయార భ — పూర్వము తృతీయాధ్యాయా తమ దు దేవ రాజే ద్రుని భయముచే కాషీ ఋషి ష్య ప్రతి స పూర్ణబ్రహ్మవిద్య నుపదేశము చేయడాయెను. కాని సూర్యభగవానుని యనుగహము బో ది యాజ్ఞవల్క్యముని ష్యుల ప్రతి స పూర్ణ బ్రహ్మ విద్యోపదేశము చేసెను ఈ విచిత్ర విషయమును శ్రీ గురు ముఖముచే శ్ర ణముచేసి విస్మయావిష్టుడై ష్యుడు గురువు నిట్లడుగుచున్నాడు — హే భగ ౯ కాషీ ఋషి భయపడు ంత కూరకర్మము దే రాజే ద్రు దేదిచేసెను? ఆ విచి తాఖ్యానము శ్రవణముచేయ నాకు చాల కుతూహలత జని చుచున్నది దయచేసి నా యీ కోర్కెను తాము పూర్ణమొ ర్పవలెను ఈ ప్రకారము శ్రద్ధావ తుడైన నా ష్యుని ప్రార్థన విని శ్రీ గురువు ఆ విషయమునే ష్య కు జెప్ప మ న్నన దలంచి మెందట మంగళాచరణముకొఱకై బ్రహ్మవిద్యాచార్యుల శా నిచెప్ప నార భి చెను

వివేకాది సాధ ములు అసంభా నాది దోష వృత్తిద్వారా బ్రహ్మజ్ఞా మునకెట్లు సాధ ములో అట్లే బ్రహ్మవిద్యా ప్రవ ర్తకులైన గురువులయొక్క స్మరణమున్ను పాప రూప ప్రతిబ ధ వృత్తిద్వారా బ్రహ్మవిద్యా ప్రాప్తి సాధనమైయున్నది అ దువలన బ్రహ్మవిద్యాధ్యయ కాలమ దు బ్రహ్మవిద్యాచార్యుల శ్ర ణము ముముక్షువు లవశ్యము చేయద నది ఆ బ్రహ్మవిద్యాచార్యు శము ఖి కా డము దును మధుకా డము దును యాజ్ఞ ల్క్యకా డము దును విస్తారముగ చెప్పబడియు న్నది

మధుకా డముయొక్క చివఱను యాజ్ఞవల్క్యకా డముయొక్క చివఱను పురుష నామముచే ఘటితములగు ఋషు పేర్లు చెప్పబడినవి కనుక నా రె డు వంశము లను పురుషవ శముల ఖి కా డముయొక్క చి అ స్త్రీ నామముచే ఘటితములగు ఋషుల పేర్లు గలవు కాన నా వ శమును స్త్రీ శమ మధుకా డమునను యాజ్ఞ వల్క్యకా డమునను గల పురుషవ శము రె టియ దును ఖిలకాండమున గల స్త్రీ వ శముల దును గల ఋషులలో భేదము గలదని కొ దఱు శాస్త్రకారులును భేదము లేదని మఱికొ దఱు శాస్త్రకారులును త చుచున్నారు ఈ భేదాభేద పక్షముల రె టిలో అభేదపక్షమే శ్రేష్ఠమై ది ఏలన నొక అద్వితీయమగు బ్రహ్మమే గురురూప మును ధరించి షు ల కుపదే చుననుఎ వేదా తశాస్త్ర సిద్ధా తమైయు న్నది కాన అభేదపక్షము న చి మెందట స్త్రీ శమునను న్న ఋషుల వ పరను నిరూ పి చెదను

శ్రీగురువు – హే ష్య ఈ జగత్తున పౌతిమాషీయను స్త్రీ బ్రహ్మవిద్యాధి కారులగు మనయ దఱియొక్క మాతయై యు న్నది ఏ యన ఆ పౌతిమాషియొక్క

పు త్రుడే ఈ వంశ మున సర్వబ్రాహ్మణులకున్ను దుర్విజ్ఞేయమగు బ్రహ్మవిద్య నొసంగెను ఆ పౌతిమాషీ పుత్రుడు శ్రీ వంశమున పౌతిమాషీ పుత్రుడనియు పురుష వంశముల రెంటియందును పౌతిమాష్యుడనియు చెప్పబడుచుండెను హే శిష్య ఈ పౌతిమాషీ పుత్రుని మొదలుకొని హిరణ్యగర్భ పర్యంతముగల బ్రహ్మవిద్యా ప్రవర్తకులగు గురువుల పరంపరను నీకు చెప్పుచున్నాను ఆ బ్రహ్మవేత్తలగు ఋషుల నామశ్రవణము చేతను నామ స్మరణము చేతను బ్రహ్మవిద్యా ప్రతిబంధకములగు సమస్త పాప కర్మలు నశించును ఆ పిదప వేదాంతార్థమున తయారై నెఱుగుటయందు నీవు సమర్థుడ వగుదువు ఈ విషయము సాక్షాత్ శ్రుతియందును చెప్పబడినది —

యస్య దేవే పరాభక్తి యథా దేవే తథా గురౌ

తస్యైతే కథితాహ్యర్థాః ప్రకాశన్తే మహాత్మనః.

అర్థము — విష్ణువు మొదలుగు దేవతయందు పరమభక్తి గలదో దేవత వలె పరమభక్తి గలదో అట్లనే బ్రహ్మవిద్యా ప్రదాతయగు గురువునందును పరమ భక్తి గలదో అట్టి మహాత్ముని బుద్ధియందే వేదాంతప్రతిపాదితమగు అర్థము యథార్థముగను అట్టిభక్తి లేనిచో కానేరదు కాన ముముక్షువు గురుభక్తి తప్పక గలిగియుండవలెను

ఇప్పుడు వంశావళీ వర్ణనము గావింపబడుచున్నది — హే శిష్య ఆ పౌతిమాషీ పుత్రుడను ఋషి కాత్యాయనీపుత్రుడను ఋషినుండి బ్రహ్మవిద్యను బడసెను ఆ కాత్యాయనీపుత్రుడే పురుషవంశము గౌపవనుడని యుండెను ఆ కాత్యాయనీపుత్రుడైన గౌపవనుడను ఋషి భారద్వాజీపుత్రుడగు పౌతిమాష్యునుండియు ఈ పౌతిమాష్యుడు పూర్వపు పౌతిమాష్యునికంటె వేఱు గ్రహింపవలెను మఱియు యిటనుండి వచింపబడు ఆయా సయగు ఋషుల నామములు పురుషవంశము గల వెఱుగవలెను ఒకే తీరు రెండుమారులు వచ్చినచో వారలను ఒకే నామముగల యిరువురు ఋషులని యెఱుగవలెను ఆ పౌతిమాష్యుడు పారాశ పుత్రుడగు గౌపవన ఋషినుండియు గౌపవనుడు జౌపస్తీపుత్రుడగు కౌశికునుండియు కౌశికుడు పారా పుత్రుడగు కౌండిన్యుని నుండియు కౌండిన్యుడు కౌ పుత్రుడగు శాండిల్యునుండియు శాండిల్యుడు ఆలంబీ పుత్రుడగు కౌకుని నుండి మఱియు వైయాఘ్రీ పుత్రుడగు గౌతముని నుండి యిట్లిరు పురనుండియు బ్రహ్మవిద్య బడసి ఆ యిరువురిలో కౌకుడు సాక్షాత్ బ్రహ్మదేవుని నుండి బ్రహ్మవిద్యను ప్రాప్తినొందెను గౌతముడు కాపీ పుత్రుడగు అగ్నివేశ్యుని నుండి కాణ్వీపుత్రుని నుండియు కూడ బ్రహ్మవిద్యను పొందెను వారిరువురలో కాణ్వీపుత్రుడు సాక్షాత్ బ్రహ్మదేవుని నుండి బ్రహ్మవిద్యను గ్రహించెను రెండవవాడగు అగ్నివేశ్యుడు ఆత్రేయీ పుత్రుడగు శాండిల్యుని నుండి మఱియు ఆనభి మ్లాతుని నుండియు బ్రహ్మవిద్య బడసెను వారిద్దఱిలో శాండిల్య ఋషి సాక్షాత్ బ్రహ్మ

దేవు నుండి బ్రహ్మవిద్యను పొందెను. ఆ భిమ్లాతుడు గౌతమీపుత్రుడగు ఆనభిమ్లాతునినుండియు ఆ భిమ్లాతుడు భారద్వాజీపుత్రుడగు గౌతమునినుండియు గౌతముడు పారశరపుత్రులగు సైత ప్రాచీనయోగ్యులనుండియు సైత ప్రాచీనయోగ్యులిరువురు వాత్సీపుత్రునుండియు ఈ వాత్సీపుత్రుడు మధుకాండమందలి పురుష శమున పారాశర్యుడనియు యాజ్ఞవల్క్యకాండమందలి పురుష శమున పారాశర్యాయణుడనియు చెప్పబడెను. ఆ వాత్సీపుత్రుడగు పారాశర్యాయణఋషి పారాశరీపుత్రునుండియు యీతడు మధుకాండము భారద్వాజుడనియు యాజ్ఞవల్క్యకాండము గార్గ్యాయణుడనియు పేర్కొనబడెను. పారాశరీపుత్రుడగు భారద్వాజుడు వార్కారుణీపుత్రునుండియు గౌతమునుండియు వార్కారుణీపుత్రుడు యాజ్ఞవల్క్యకాండము ఉద్దాలకాయనుడనియు మధుకాండము భారద్వాజుడనియు యనంబడెను) ఆ యిరువురిలో వార్కారుణీపుత్రుడగు భారద్వాజుడు సాక్షాత్ బ్రహ్మదేవునుండి బ్రహ్మవిద్యను బడసెను. రెండవవాడగు గౌతముడు ద్వితీయ వార్కారుణీపుత్రునినుండి బ్రహ్మవిద్యను పొందెను. ఈ వార్కారుణీపుత్రుడే యాజ్ఞవల్క్యకాండమున జాబాలాయనుడనియు మధుకాండమున భారద్వాజుడనియు పేర్కొనబడెను). ఆ వార్కారుణీపుత్రుడగు భారద్వాజుడు ఆర్తభాగపుత్రునినుండియు ఈతడు యాజ్ఞవల్క్యకాండమున మాధ్యందినాయనుడనియు మధుకాండమున పారాశర్యుడనియు చెప్పబడెను) ఆర్తభాగపుత్రుడగు మాధ్యందినాయఋషి శౌంగీపుత్రునినుండియు (యీతడు యాజ్ఞవల్క్యకాండమున సౌకరాయణుడనబడియె) శౌంగీపుత్రుడగు సౌకరాయణఋషి సాంకృతీపుత్రుడగు కాషాయణునినుండియు ఆ కాషాయణుడు ఆలంబాయనీపుత్రునినుండియు (యీతడు యాజ్ఞవల్క్యకాండమున సాయకాయనుడనియు మధుకాండమున వైజవాపాయనుడనియు పేర్కొనబడెను) ఆ బీపుత్రుడగు వైజవాపాయనఋషి ఆలంబీపుత్రుడగు కాశకాయనినుండియు కాశకాయని జాయంతీపుత్రుడగు ఘృతకౌశికునినుండియు ఘృతకౌశికుడు మాండూకాయపుత్రుడగు పారాశర్యాయణునినుండియు పారాశర్యాయణుడు మాండూపుత్రుడగు పారాశర్యునినుండియు పారాశర్యుడు శాండిలీపుత్రుడగు జాతూకర్ణ్యునినుండియు జాతూకర్ణ్యుడు రాథీతపుత్రుడగు ఆసురాయణఋషినుండి మరియు యాస్కఋషినుండి యిట్లిరువురు గురువుల యొద్దనుండియు బ్రహ్మవిద్యను నేర్చెను. ఆ దు యాస్కఋషి సాక్షాత్ బ్రహ్మదేవుని వద్దనుండి బ్రహ్మవిద్యాగ్రహణ మొనర్చెను. ఆసురాయణుడు భాల్లపుత్రుడగు త్రైవణినుండియు త్రైవణి క్రౌంచకీపుత్రులను యిరువురు ఋషులనుండియు క్రౌంచకీపుత్రులిరువురును వైదభృతీపుత్రునినుండియు వైదభృతీపుత్రుడు కార్షకేయీపుత్రునినుండియు కార్షకేయీపుత్రుడు ప్రాచీనయోగీపుత్రునినుండియు ప్రాచీనయోగీపుత్రుడు సాంజీవీపుత్రునినుండియు సాంజీవీపుత్రఋషి ప్రాశ్నీపుత్రఋషినుండియు (అను మనుదేశ

హే దేవరాజేంద్ర ఈ బ్రహ్మవిద్యయే సకల దేహధారి జీవులకు మాతయైయున్నది ఈ విద్యకన్న శ్రేష్ఠమైన మాత లేదు ఏలాగుననగా — లోక ప్రసిద్ధమగు మాత తన గర్భమున బుట్టిన బిడ్డలకు అల్పసుఖప్రాప్తి చేయునుగాని ఈ బ్రహ్మవిద్యారూప మాత తన బిడ్డలకు యీ లోకమందును పరలోకమందును మహాసుఖప్రాప్తి చేయుచున్నది మఱియును హే దేవరాజేంద్ర ఈ బ్రహ్మవిద్యయే సకల దేహధారి జీవులకు ధనమైయున్నది ఈ విద్యకు సమానమైన యితర ధనము లేదు ఎందుకనగా — లోకమందు సువర్ణాదిధనము దానము చేసినపుడు న్యూనమగుచున్నది ఈ విద్యారూపధనము దానము చేసినపుడు వృద్ధియగుచున్నది మఱియును హే దేవరాజేంద్ర కామక్రోధ లోభ

మోహా క్షుధాది శత్రువులచే బాధపడి పురుషుడు బ్రహ్మవిద్యా శస్త్రముచేతనే ఆ కామాది శత్రువులను హననము చేయుచున్నాడు ఈ బ్రహ్మవిద్యారూప శస్త్రముచే గాక మఱి యే యుపాయముచేతను ఈ కామాదుల నివృత్తి కాజాలదు కాన నో దేవ కాశేదా ఈ విద్యా సమానమగు హితకారక పదార్థ మేదియును లేదు ఇక్కారణముననే ఆ విద్య హిరణ్యగర్భ హృదయమందు ప్రకటమై వానితో నిట్లనుచున్నది —

హే హిరణ్యగర్భ పుత్రు భక్షణము చేయుట ఉచితముకాదు ఎందుకనగా లోకులయందలి ధర్మమర్యాదయందు స్థాపించుటకొఱకు నీ ప్రాదుర్భావమైయున్నది సకల లోకులకు నీవు గురువు నీవే మర్యాదాభేదము చేసినపుడు యిక ఏ జీవుడున్ను మర్యాదాపాలనము చేయడు హే హిరణ్యగర్భ సకల జీవులను తమ తమ ధర్మములందు స్థాపనము చేయువాడవు నీవు నిన్ను ధర్మమందు స్థాపనము చేయువాడెవ్వడు బ్రహ్మవిద్యయను నేనే నిన్ను ధర్మమర్యాదయందు స్థాపనము చేసెదను హే హిరణ్యగర్భ నీవు పుత్రు భక్షణము చేసిన పక్షమందు త్రైలోక్యమందు యశము నష్టమగును మఱియును పుత్రుడు చేయిడు ఆనందమున్ను నష్టమగును హే హిరణ్యగర్భ క్షుధాతురులై చండాలుడును పశువునుకూడ స్వపుత్ర భక్షణము చేయరే హే హిరణ్యగర్భ ఏ శ్వానాది పశువులు కామాసక్తమైనపుడు స్వమాతతోడను భగినితోడనుగూడ మైథునము చేయుచున్నవో అట్టి పశువులున్ను స్వపుత్రుని భక్షణము చేయవు ఈ ప్రకారము బ్రహ్మవిద్య యెపుడు హిరణ్యగర్భునకు ఉపదేశము చేసెనో అపుడా హిరణ్యగర్భ భగవంతుడా బ్రహ్మవిద్యా వచనమును విచారించి పుత్ర భక్షణమును నివృత్తుడాయెను తరువాత ఆ హిరణ్యగర్భ భగవంతుడు విరాట్పుత్రునకు బ్రహ్మవిద్యోపదేశముచే ఆత్మజ్ఞానము ప్రాప్తి పఱచెను సకల వేదార్థములను కథనము చేసెను అచ్చటనే అంతర్ధానమాయెను

అనంతరము ఆ విరాడ్భగవంతుడు ఒకడే యుండెను అపుడెట్లు నిర్జనప్రదేశమందున్న బాలకుడు భయభీతుడగుచున్నాడో అట్లు ఆ విరాట్ భగవంతుడున్ను హిరణ్యగర్భ పితను చూడనందుచే కొంతసేపు భయభీతుడయ్యెను తరువాత యిట్లు విచారము చేసెను — శ్రుతియందు ద్వితీయపదార్థముచే భయము చెప్పబడెను నా స్వరూపముకన్న భిన్నమగు ఇతరొక పదార్థములేదు నా స్వరూపముకన్న బ్రహ్మము భిన్నమైన పక్షమందు బ్రహ్మము అద్వితీయత్వము కాదు శాస్త్రమందో బ్రహ్మ మద్వితీయమని చెప్పబడెను నా స్వరూపముకన్న ఆత్మ భిన్నమైన పక్షమందు అది నాకన్న భిన్నమగు ఘటపటాదులవలె అనాత్మయై యుండెను ఆత్మను అనాత్మయనుట సంభవించదు ఈ ప్రకారముగ బ్రహ్మ స్వరూపముయొక్కయు ఆత్మ స్వరూపముయొక్కయు విచారముచేసి ఆ విరాట్ భగవంతుడు భేదదృష్టిని పరిత్యాగము చేసెను భేదదృష్టి రూప కారణము నివృత్తియగుటచే భయరూప కార్యమునుండి రహితుడాయెను ఇపుడు భేద

దృష్టియందు భయకారణత చూచుడు — లోకమందు దుఃఖసాధనములైన సింహ సర్పాదుల నెప్పుడు పురుషుడు తనకు భిన్నముగ నెఱుగునో అపుడా సింహసర్పాదులచే భయమును పొందును భేదదృష్టిని పరిత్యాగము జేసి నప్పుడు భయమును పొందడు ఈరీతిగా అన్వయ వ్యతిరేకముచే భేదదృష్టియే జీవులకు భయకారణమైయున్నది హే దేవరాజేంద్ర ఆ విరాడ్భగవంతుడు విచారజ్ఞానముచే భయరహితమైనను కామదోషము గలవాడైన తన భార్యలేమిచే నెమ్మైనను సుఖమును పొందకుండెను ఎట్లనగా లోకమందు స్త్రీకామికి వామభాగము శూన్యముగాను పుత్రకామికి అంకము శూన్యముగాను పశుకామికి అంగణము శూన్యముగాను ధనకామికి కోశము శూన్యముగాను ప్రతీతమగుచున్నది సారాంశము — ఏ పదార్థముయొక్క కామ యగునో ఆ పదార్థ సౌభాగ్యమగు అధికరణమున్ను శూన్యరూపముగ ప్రతీతమగుచున్నది ఆ కామ సర్పముచే కఱుబడి విరాట్ భగవంతుడు తన మనంబున నిట్లు విచారణ గావించుకొనెను — సర్వత్ర వ్యాపించిన నా శరీరమో ఏ భోగము నుపభోగించుటకును సమర్థముకాదు కనుక భోగముకొఱకొక యల్ప శరీరము కావలెను — ఇట్లాలోచించి సత్యసంకల్పుడైన ఆ విరాడ్భగవంతుడొక యల్పశరీరమును సృజించెను అ దెట్లుండెనగా — రెండు శక్తులయొక్క సంపుటము కాబోలు అర్ధశరము స్త్రీరూపము అర్ధశరీరము పురుషరూపము. హే దేవరాజేంద్ర ఆ ... ము కారణాజ్ఞానముచే ఘటితమగుటవలన మాయావిశిష్ట ఈశ్వరరూపముగాను అంతఃకరణాది సూక్ష్మపదార్థములచే ఘటితమగుటవలన హిరణ్యగర్భరూపముగాను స్థూలభౌతిక పదార్థములచే ఘటితమగుటవలన విరాడ్రూపము గాను గలదు హే దేవరాజేంద్ర ఈ స్త్రీపురుషాత్మక శరీరమెట్లు ఈశ్వర హిరణ్యగర్భ విరాడ్రూపమైయున్నదో అట్లనే లోకమందుగల స్త్రీపురుష నపుంసకములైన శరీరములన్నియు ఈశ్వర హిరణ్యగర్భ విరాడ్రూపములైయున్నవని నీవెఱుంగుము ఆ స్త్రీపురుషాత్మక శరీరమువలననే ఈ మనుష్య పశ్వాది సంపూర్ణసృష్టి యుత్పన్నమగుచున్నది కాని నానా శరీరములకు వ్యష్టికోటియందు గణనలేదు సమష్టికోటియందే గణన యగును హే దేవరాజేంద్ర శక్తిద్వయ సంపుటముగ నుండిన ఆ స్త్రీపురుషాత్మక శరీరమును జూచి విరాడ్భగవంతుడు దానిని రెండు విభాగములుగా జేసెను అప్పుడొక విభాగము స్త్రీరూపముగాను మఱొక విభాగము పురుషరూపముగాను నైనది శాస్త్రమందా స్త్రీ విభాగము శతరూపయనియు పురుషవిభాగము స్వాయంభువ మనువనియు చెప్పబడియె హే దేవరాజేంద్ర అట్లు స్త్రీపురుషులిరువురు సిద్ధించిన తరువాత ఆ శతరూపయను స్త్రీ మనువను పురుషుని కామాతురునిగ జూచి భావిజీవుల కర్మానుసారముగ తన మనంబున నిట్లు విచారము గావించుకొనుచున్నది —

ఈ మనువు విరాడ్భగవంతుని స్వరూపము కనుక నీతడు నాజనకుడు అథవా విరాడ్భగవంతునిచే మనువుయొక్కయు నాయొక్కయు ఉత్పత్తియైనది గనుక యీతడు

నా భ్రాత కాబట్టి యీ మనువుతో వ్యభిచారిణి స్త్రీవలె నేనెట్లు విషయసంబంధము చేయుట నాకుచితముకాదు కామముచే మోహితుడై యీ మనువు స్వర్గ నరకహేతువులైన ధర్మాధర్మము తెలియకున్నను నేను బాగుగా తెలిసికొనుచున్నాను కావున నిట్టి నింద్యకర్మమునందు నేను ప్రవృత్తమగాను స్త్రీలందు పురుషులయందుకంటె కామమధికమైనను లోకమందు కామాతుర పురుషుడే విశేషముగా ధర్మమర్యాద నుల్లంఘించుచున్నాడు కామాతురయై స్త్రీ విశేషముగా ధర్మమర్యాదోల్లంఘనము చేయదు ఏలాగనగా స్త్రీలందు పురుషులయందుకంటె ధైర్యమధికముగ గలదు కాని యిపుడు నా హితోపాయము చింతన నేను చేయవలసియున్నది హే దేవరాజేంద్ర ఆ శతరూప యను స్త్రీ మనువును పురుషుడు దూరీకృతగ నొర్చుటకొరకై యిట్టి కను ఉపాయాన్వేషణము గావించుచున్నది ఈ మనువు కామాతురుడై యున్నాడు కాని యిపుడు వీని ధర్మోపదేశము వ్యర్థము కామాతు పురుషుని సాక్షాద్గురువు అథవా ఈశ్వరుడు వచ్చి నివారణము చేసినను వాని వశ్యము కవడు ఇక స్త్రీనైయైన నాచే నెట్లు కలుగును కాని ధర్మోపదేశముచే మనువుయొక్క నివారణము కాదు దానికుపాయమేమనగా — ఈ స్వరూపమును వదలి విజాతీయ స్వరూపమును ధారణ చేయవలయును లోకమందు సమానజాతిగల స్త్రీయందే పురుషునకు కామభావన యగుచున్నది విజాతీయ స్త్రీయందు కాదు పశుజాతి స్త్రీయందు మనుష్యపురుషునకు, మనుష్య స్త్రీయందు పశుజాతి పురుషునకును కామభావనకాదు

హే దేవరాజేంద్ర ఇట్లు విచారముచే ఆ శతరూప గోరూపిణియాయెను ఆ గోరూపమునుజూచి మనువు తాను వృషభరూపుడాయెను ఆ గోవృషభముల సంబంధముచే సంపూర్ణ గోసృష్టియాయెను తరువాత శతరూప అశ్వినీ ఆడుగుఱ్ఱపు శరీరము ధరించెను మనువు అశ్వరూపము దాల్చెను ఆ రెంటి సంబంధముచే సంపూర్ణ అశ్వసృష్టియాయెను ఈ ప్రకారముగ ఆ శతరూప ఏయే జాతి స్త్రీశరీరము ధరించుచుండెనో మనువును తత్సజాతీయ పురుషశరీరము ధరించుచుండెను హే దేవరాజేంద్ర ఇవ్విధము శతరూప మనువుల యిరువుచే స్థావరజంగమ రూపులగు సమస్తప్రాణులు పుట్టివి ఇవ్విధమున మాయావిశిష్ట పరమాత్మవలన సంపూర్ణ జగదుత్పత్తి చెప్పబడినది ఇపుడా జగత్తునందు పరమాత్మయొక్క ప్రవేశమును వినుము —

ఆ పరమాత్మదేవుడు సమష్ట్యజ్ఞాన రూపోపాధియందు ప్రవిష్టుడై ఈశ్వరసంజ్ఞను సమష్టి సూక్ష్మోపాధియందు ప్రవిష్టుడై హిరణ్యగర్భసంజ్ఞను సమష్టి స్థూలోపాధియందు ప్రవిష్టుడై విరాట్ సంజ్ఞను వ్యష్టి స్థూలోపాధియందు ప్రవిష్టుడై జీవసంజ్ఞను పొందుచున్నాడు ఎట్లనగా మహాకాశము పురమందు ప్రవిష్టమై మహాకాశము యను మరాతరమై అల్పరూపమందు ప్రవిష్టమై అప గృహాకాశము యను ఆ యపర గృహస్థిత ఘట

మందు ప్రవిష్టమై ఘటాకాశమయిన జలము పొందుచున్నది అభిప్రాయము అన్నాది పదార్థములకు గృహమందు ప్రవేశమైనపుడు ఆయన్నాది పదార్థము గృహముతోటి సంయోగసంబంధమే గలదో అదే యన్నాదులకు గృహమందలి ప్రవేశమైయున్నది అట్టి ప్రవేశము పరమాత్మకు సంభవింపదు అనగా అజ్ఞానాద్యుపాధుల యందు స్థితుడై ఆత్మయొక్క స్ఫురణమే గలదో అదే ఆత్మయొక్క ప్రవేశమగుచున్నది ఆ ప్రవేశమే శాస్త్రమందు ఆభాసాచ్ఛేదాద వాదములచే కథనము చేయబడియె

హే దేవరాజేంద్ర సర్వత్ర వ్యాపకమైన ఆకాశమును భ్రాంతపురుషుడు ఘటమందున్నదనుచున్నాడు వాస్తవముగ ఆకాశము ఘటమందుండదు పైగా ఘటాది సర్వపదార్థములున్ను ఆకాశమందున్నవి అట్లే సకల జగదధిష్ఠానమైన పరమాత్మను విచారహీన పురుషులు శరీరమందున్నదనుచున్నారు కాని ఆ పరమాత్మదేవుడు వాస్తవముగ శరీరమందుండడు పైగా శరీరాది సకలపదార్థములును ఆత్మయందే కల్పితములైయుండును హే దేవరాజేంద్ర ఎట్లు ఘటోత్పత్తికంటె పూర్వమున్ను ఆకాశము సర్వత్ర విద్యమానమైయున్నను ఘటోత్పత్త్యనంతరము ఘటమందు ప్రవిష్టమగుచున్నదను లౌకిక కథనముగలదో అట్లే శరీరోత్పత్తి పూర్వమందును పరమాత్మ సర్వత్ర విద్యమానమైయుండగా శరీరోత్పత్త్యనంతరము శరీరమందు ప్రవిష్టుడగుచున్నాడను వ్యవహారము గలదు హే దేవరాజేంద్ర ఎట్లు సూర్యభగవానుని ప్రకాశము సర్వత్ర సమముగనుండినను సూర్యకాంతమణియందు ప్రవిష్టమై దాహాది కార్యములను జేయుచున్నదో అట్లే ఆనందస్వరూపాత్మయు సర్వత్ర సమముగనుండినను హృదయదేశమందుపలబ్ధమగుట హృదయమందాత్మస్థితి శాస్త్రమందు చెప్పబడియె. ఎట్లు వాస్తవముగ అగ్నియందు న్యూనాధికత లేకుండినను కాష్ఠరూపోపాధియొక్క న్యూనాధిక్యవశముచే అగ్నియందును న్యూనాధికత ప్రతీతమగుచున్నదో అట్లే ఆనందస్వరూపాత్మయందును వాస్తవముగ న్యూనాధికత లేకుండినను శరీరాద్యుపాధుల న్యూనాధికతచే ఆయాత్మయందును న్యూనాధికత ప్రతీతమగుచున్నది

ఇంద్రుడు — హే భగవన్ ఆత్మ సకల శరీరమందు విద్యమానముగ నుండినపక్షమందు సర్వజీవులకు ఆత్మసాక్షాత్కారము గావలసియుండెగదా దధ్యంగుడు — హే దేవరాజేంద్ర అగ్ని సర్వకాష్ఠమందు విద్యమానముగనుండినను మథనముచేసినచో ఒకానొక కాష్ఠమందు ప్రకటమైనట్లు ఈ యానందరూపాత్మ సర్వశరీరములందును విద్యమానముగనుండినను శ్రవణాది సాధనములచే ఒకానొక శరీరమందు మాత్రమే ఆత్మసాక్షాత్కారమగుచున్నది అభిప్రాయము — వేదాంత శ్రవణములేక అంతర్యామి రూపముచే సర్వజీవులకు ఆత్మయొక్క జ్ఞానము గల్గియున్నను సంపూర్ణ ఆనంద అద్వితీయ రూపముచే ఆత్మయొక్క జ్ఞానము శ్రవణాది సాధనములులేక కాదు హే దేవ

రాజేంద్ర రాత్రియందు సూక్ష్మరూపముచే సూర్యప్రకాశము విద్యమానముగ నుండినను అంధకారముచే మూయబడిన ఆ ప్రకాశము ఏ యొక పదార్థమును ప్రకాశము చేయదు అట్లే ఆనందరూపాత్మ సర్వత్ర విద్యమానముగ నుండినను అజ్ఞానముచే ఆవృతుడైనచో ప్రకాశము చేయదు ఇందుడు — హే భగవాన్ ప్రకాశస్వరూపాత్మయందు అజ్ఞానకృతావరణము సంభవింపదు దృష్టాంతము — హే దేవరాజేంద్ర ఎట్లు రాహువు సూర్యునాశ్రయించి ఆ సూర్యునే ఆచ్ఛాదించుచున్నదో అట్లే అజ్ఞానము ఆత్మను ఆశ్రయించి ఆ యాత్మనే ఆచ్ఛాదించుచున్నది అందులనే శాస్త్రమందజ్ఞానము స్వాశ్రయ స్వవిషయమని చెప్పబడియె ఎట్లనగా — అంధకారము గృహాశ్రితమై గృహమును ఆచ్ఛాదించుచున్నది. ఇపుడు పూర్వము చెప్పబడిన జగదధ్యారోపమునకు అపవాదము చెప్పుచున్నాను —

హే దేవరాజేంద్ర సూర్యుని రశ్మియందును సూర్యునియందును ప్రకాశము సమానముగ నుండినను సూర్యభగవానుడే పూర్ణప్రకాశస్వరూపుడుగాని రశ్మి కాదు. రశ్మి పరిచ్ఛిన్న ప్రకాశముగ నున్నది అట్లే వాగాదీంద్రియముల యందు ఆత్మప్రకాశము పరిచ్ఛిన్నముగాను ఆత్మయే పూర్ణప్రకాశరూపముగాను నుండును ప్రకాశానందరూపాత్మ సకలేంద్రియములందు విద్యమానుడై పరిపూర్ణమైయున్నను దర్శన వాక్య శ్రవణము ఇత్యాది విషయజ్ఞానమునకు విషయుడై పరిచ్ఛిన్నవస్తువవలె ప్రతీతమగుచున్నాడు పరిపూర్ణాత్మయందు పరిచ్ఛిన్నదృష్టి జన్మమరణరూప సంసారమునకు హేతువైయున్నది కనుక జ్ఞానులు ఆత్మను పరిచ్ఛిన్నముగా చూడరు సర్వత్ర పరిపూర్ణముగానే చూచుచున్నారు హే దేవరాజేంద్ర ఒకడేయైన దేవదత్తుడు అన్నాదుల పక్వము చేసినపుడు పాచకుడనియు వేదాదుల పాఠము చేసినపుడు పాఠకుడనియు అనబడుచున్నాడు ఆయా యుపాధిహీనుడైన దేవదత్త స్వరూపమందు పాచక పాఠక నామములు లేవు పాచకనామముచే పాకక్రియా విశిష్ట దేవదత్తునియొక్కయు పాఠకనామముచే పాఠక్రియా విశిష్ట దేవదత్తునియొక్కయు బోధయగుచున్నది అట్లు వాగాది నామములున్ను ఒక్కొక్క నిమిత్తమును బట్టి ఆత్మయందు ప్రవృత్తమగుచున్నవి స్వరూపముగ శుద్ధాత్మయందు ఏ నామమునకును ప్రవృత్తి గానేరదు

హే దేవరాజేంద్ర ఈ యానందరూపాత్మ శబ్దోచ్చారణ వ్యాపారముచే వాక్సంజ్ఞను పదార్థగ్రహణ వ్యాపారముచే హస్తసంజ్ఞను గమనరూప వ్యాపారముచే పాదసంజ్ఞను పొందుచున్నాడు అట్లే శరీరరూపమయ్యయందు అతిశయముగ చలాయమానమగుటవలన ప్రాణసంజ్ఞను సంకల్ప వికల్ప వ్యాపారమువలన మనస్సంజ్ఞను పొందుచున్నాడు మఱియును స్త్రీ యెట్లు గర్భధారణము చేయుచున్నదో అట్లే ఈ యానందస్వరూపాత్మ తన స్వరూపమందు సంపూర్ణజగత్తును వాసనారూపముచే ధారణము చేయుచున్నాడు అందువలన ధీసంజ్ఞను అనుసంధానవృత్తియందు స్ఫురద్రూపమగుట

వన చిత్తస జ్ఞానము పొందుచున్నాడు మఱియును అహమ్" అను నీ వకార నామ సకల ప్రాణిమాత్రుల ఆత్మబోధకమగుటవలన ఎనిన్నైన నీవె డవు అని అడి నపుడు పురుషుడు అహ దేవదత్త అని యుత్తమిచ్చుచున్నాడు ఆ యుత్తరమందు అహ శబ్దమును ప్రథమము నుచ్చారణజేసి దేవదత్త శబ్దమును తదుప యుచ్చారణ చేయు చున్నాడు ఈ రీతిగా అహ శబ్దము సకల ప్రాణిమాత్రుల ఆత్మకు వాచకమైయున్నది అందు లన పూర్వము చెప్పబడి అన్న నామములును తదితరములైన దేవ మనుష్యాది అనేకనామములును ఆ సమస్తనామములున్ను పరిచ్ఛిన్నరూపముచే ఆత్మను బోధన చేయుచున్నవి కాబట్టి వాగాది నామముల కర్థమై యేపచ్ఛిన్నాత్మ గలదో ఆ యాత్మ విద్వానులచే నెఱుంగుటకు యోగ్యము కాదు అగా — పూర్ణాత్మయే యెఱుంగుటకు యోగ్యము

హే దేవరాజేంద్ర ఎట్లు ఒకే మహాకాశము ఘటాకాశాది విశేషరూపములందు అనుగతమైయున్నదో అట్లే ఒకడేయై అనందరూపాత్మ వాగాది సకల రూపములందు అనుగతమైయున్నాడు మఱియు సజాతీయాది భేదత్రయ హితుడైయున్నాడు ఏలాగు ననగా — కల జీవులందు యీ యానందరూపాత్మ అహ శబ్దముకును అహం జ్ఞానము కును విషయరూపుడై ప్రతీతుడగుచున్నాడు ప పూర్ణార్థ బోధకమైన యేయాత్మ శబ్దము గలదో మఱియు లక్షణావృత్తిచే ప పూర్ణార్థ బోధకమైన యే అహ శబ్దము గలదో ఆ రెండు శబ్దములచేతనే బుద్ధిమతులు పరిపూర్ణాత్మ నెఱుగుచున్నారు. ఇంద్రుడు — హే భగవన్ సకల పురుషులు స్వ మందు అహ శాహ్మణ అహం స్థూలః ఈ ప్రకారముగ అహ శబ్దప్రయోగము చేయుచున్నారు అచ్చట వక్త యొక్క భేదముచే మఱియు అహ శబ్దముయొక్క ఆత్మశబ్దముయొక్క భేదముచే అహ శబ్దమునకును ఆత్మ శబ్దము కును అర్థరూపమై ఆత్మయొక్కయు భేదమే యగునుగదా దధ్యఙ్ఙుడు — హే దేరాజేంద్ర వక్తయొక్క భేదముచే మఱియు శబ్దప్రయోగ భేదముచే పదార్థము కు భేదమే యగు ను నియమము లేదు చూడుమటి ఒకే ఘట శ్రీయందు అనేక పురుషులు — ఘటము గలదు కలము గలదు — ఈ ప్రకారముగ భిన్నభిన్నములైన శబ్దోచ్చారణము చేయుచున్నారు అచ్చట వక్తల యొక్కయు బ్దము యొక్కయు పరస్పర భేదముగదు ఐను ఘటశ్రీయందు భేదము కాదు అట్లే సకల పురుషులు ఆత్మను అహ రూపముచేతను మఱియు ఆత్మ రూపముచేతను కథము చేయుచున్నారు అచ్చట వక్తలకు పస్పర భేదమున్నను మఱియు అహ శబ్ద ఆత్మ బ్దము కును పస్పర భేదమున్నను ఆ శబ్దములకు లక్ష్యార్థమై ఆత్మకు భేదము సంభవింపదు అగా ఒకడే ఆ దరూపాత్మ సకల ప్రాణిమాత్రు దు వ్యాపకుడై యున్నాడని భావము ఎట్లు ఘటాకాశ మఠాకాశములకు ఉపాధి భేదముచే భేదముగ పడినను ఆకాశశబ్దము కర్థమై మహాకాశమునకు భేదము నశ

వి వనో అట్లే పూర్వోక్త వాగాది నామముల శర్థమై వి ష్టాత్మయందును పరస్పర
భేదము స భవి చి ను అహ శబ్ద ఆత్మశబ్దముల శర్థమైన శుద్ధాత్మయందు భేదము
సంభవి పదు

హే దేవరాజే ద ఇది అహం శబ్దము కును ఆత్మ శబ్దమునకును అర్థము ఈ
యర్థమే శుద్ధాత్మ సాక్షాత్కారము కు వుపాయము ఈ యుపాయమే ముముక్షు జను
లచే గావి పబడవలసి దని చెప్పబడినది — ఏ పదార్థప్రాప్తి క త ము సుఖ పా ప్తి
యగునో ఆ పదార్థప్రాప్తి కైయే ప్రయత్నము చేయ లని ది. ఏ పదార్థ పా ప్తి ఉత్త
రము దు ఖ పా ప్తి యగునో ఆ పదా ము కై బుద్ధిమ తులు ప్రయత్న మెప్పటి చేయ
గూడదు శబ్దాది విషయప్రాప్తి క ంత ము అ త దు ఖప్రాప్తియు ఆత్మ పా ప్తి
కన తరము నిరతిశయ సుఖప్రాప్తియు గును ఆ దువలన ఆ రూపాత్మ పా ప్తి
కొఱకే ప్రయత్న ముచి ము హే దేవరాజే ద్ర శబ్దా విషయములను డి కా ణశ
వ్య తము యె త పప చము గలదో దా ంతయు వ త్యాగముజేసి ఈ ంఘాత
మందు స్థితుడైన సచ్చిదా ద రూపాత్మను పురుష డెఱు గ యును దృష్టా తము —
ఒకని ఆవు గృహమును వదలి బయటకు పోయి ది అపుడాపురుషుడు ఆ యావుయొక్క
పాదచిహ్న యు భూమి జూ చి ఈ క్కయందు నా యావు పోయినద నిశ యము
చేయుచున్నాడు వానికి ఆవు భి చును ది అట్లే ఘా మందు స్థితుడైన ఆన ద
రూపాత్మను ఎ పురుషుడు నిశ్చయి చుచున్నాడో ఆ పురుషుడు సర్వభూత స్థితుడైన
సచ్చిదానందాత్మను సాక్షాత్కరించుచున్నాడు అభిప్రాయము — ఆ కిక ణరూప
మార్గమ దు గో పాదచిహ్న న్యాయముగ విద్యమానుడై సాక్షిరూపాత్మను ఎవ్వ డధి
కా నిశ్చయము చేయుచున్నాడో అపుడు స్థావర జ గమరూప స పూర్ణ జగత్తును
సచ్చిదాన ద స్వరూపముగా నెఱు గుచున్నాడు

హే దేవరాజే ద్ర ఆత్మలా ముకన్న శ్రేష్ఠమైన యి కొక లాభము లేదు
ఒక్క ఆత్మలాభమగుటచే లోకమ దుగల యశను శ్రీ మొద గు అల్పపదార్థము
ల న్నియు ఆత్మజ్ఞాని సహజముగ పా ప్తమగుచు న్నవి. ఇపుడాత్మయ దు ముఖ్య ప్రీతి
చూపుచున్నాను హే దేవరాజే ద పు తునియ దును స్త్రీయ దును ధనమ దును
మిత్రాదుల దును జనులకు ప్రతి యే గలదో ఆ ప్రీతి తన యాత్మకొఱకే యగును
పుత్రాదుల కొఱకుగాదు పు త్రాదు కొఱకేయ శత్రువుయొక్క పు తు యందుకూడ
ప్రీతి గలుగవలసినది అట్లు గలుగుటలేదు స్వపుత్రు య దే గలుగు కూడ పుత్రుడు
దుష్టుడు దుర్వ్యస నై పక్షమ దు అపుడప్రియుడే యగుచున్నాడు కా ఆ ప్రీ
య తయు ఆత్మకొఱకేగాని పు త్రాదుల కొఱకుగాదు తన యాత్మయ దు ప్రీతి ఏది
గలదో అది ఇ కొకని సుఖము కొఱకుగాదు ఈలాగు ఆత్మయ దు నిరుపాధిక ని
పేక్ష ప్రీతియునియు పుత్రాదు ను సోపాధిక సాపేక్షప్రీతియ యు శుతియ దు

చెప్పబడియున్నది. ఆత్మకంటె బాహ్యమగుటవలన సోపాధిక మనబడును. అటువంటి ప్రాణమును ఇంద్రియాదులును అంతఃకరణమును ఆత్మకంటె బాహ్యమగుటవలన సోపాధికములు. హే దేవరాజేంద్ర! శబ్దాది విషయములకంటె స్థూలశరీరము, స్థూలశరీరముకన్న ఇంద్రియములు, ఇంద్రియములకంటె మనస్సు, మనస్సుకన్న బుద్ధి, బుద్ధికన్న అహంకార విశిష్టజీవుడు, జీవుకన్న అవ్యాకృతాజ్ఞానము, ఆ యజ్ఞానముకంటె శుద్ధాత్మయంతరము, ఆ శుద్ధాత్మకన్న అంతరమగు ఏయొక్క పదార్థమున్ను లేదు.

చూడుమటి — ఈ ద్రష్టయైన యాత్మ ఇంద్రియములచే విషయములను మనస్సుచే ఇంద్రియములను బుద్ధిచే మనస్సును అంతఃకరణ విశిష్టజీవునిచే బుద్ధిని అజ్ఞానోపహిత సాక్షిచే జీవు అజ్ఞానమును ప్రకాశింపజేయుచున్నాడు. ఈ రీతిగా జూచినపుడు ఇంద్రియములు మనస్సు బుద్ధి అహంకారము అజ్ఞానము ఇన్నియు ఆత్మయొక్క విశేషణములై ఒకదానికంటె నొకటి అంతరముగా నుండును. కడపట అజ్ఞానము. ఆ యజ్ఞానమునున్ను ప్రకాశింపజేయునట్టి స్వప్రకాశాత్మ విశేష్యుడై అజ్ఞానముకంటెను అంతరముగా నున్నాడు. వానికంటె అంతరము మరేమియును లేదు. ఈ హేతువువలన పుత్రుని మొదలుకొని అజ్ఞానపర్యంతముగల సకలపదార్థములకన్నను ఆత్మ అతిశయ ప్రియుడుగా నున్నాడు. కావున ఆత్మేతరమేదియు ప్రియమే యనబడదు. ఇందుకు హే భగవన్! విచారముచేసినపుడు ఆత్మయే ప్రియుడని నీవుచెప్పిన నియమము సంభవింపదు. ఆత్మయందు ముఖ్యప్రియతయుండిను ఆత్మేతరమైన పుత్రాదులందు గౌణప్రియతయుండును. కాబట్టి పుత్రాదులును ప్రియములె దధ్యంగుడు — హే దేవరాజేంద్ర! శ్రుతి ఆత్మేతర సకలపదార్థములను నాశవంతములని చెప్పుటవలన పుత్రాదులందు గౌణప్రియతయు సంభవింపదు. చూడుమటి ఏపురుషుడు ఆత్మభిన్నములైన స్త్రీ పుత్రధనాదిపదార్థములను ప్రియమనుచున్నాడో ఆపదార్థములు ఒకానొకపుడు ఆ పురుషుని జీవితకాలమందుతాను నాశమగును. ఒకానొకపుడు పదార్థములు విద్యమానమైయుండగా ఆపురుషుడు మృతుడగును. ఈ ద్వివిధప్రకారములచేతను పదార్థముల కును పురుషునకును వియోగమగుట నిశ్చయము. ప్రియమని యే యేపదార్థములతో నెపుడు వియోగమగుచున్నదో అపుడా వియోగకాలమందు గల దుఃఖముయొక్క వర్ణన చేయుట కెవడును సమర్థుడు కాడు. ఈ రీతిగా అత్యంతానర్థకారణమగు పుత్రాద్యనాత్మపదార్థములందు మూఢునకు గలిగిన ప్రీతిని గౌణప్రీతియనుటయు విచారము చేసిన నది గౌణప్రీతియు కాదు. అందుబలబుద్ధిమంతులు పుత్రాదులందు కించమైనను ప్రీతి గలిగియుండుట సరికాదు. అనగా — నాశరహితుడై ఆనందస్వరూపుడైన ఆత్మయందే ప్రీతిగల్గియుండుట యుచితము.

హే దేవరాజేంద్ర! ఏపురుషుడు ఆత్మయే ప్రియుడని యెఱుగునో అట్టివిద్వాంసుని (జ్ఞాని) నెరుగుటకుపోయి ఎందును ఆత్మేతరములైన పుత్రాదిపదార్థములు ప్రియ

షని య గూడదు అట్లనిన పక్షమందు అమూఢుని యా మిథ్యా చనము సహిం కక ఆ జ్ఞాని నీపుత్రాదులు నాశ తులే యున నిట్టివచ ము ఒకానొకప్పుడైన యునను అప్పుడా మహాత్ముని చ ముచే ఘమే వాని పు త్రాదు నాశమగును ఇంద్రుడు—హే భగవ జ్ఞాని రాగద్వేషరహితుడును దయాళువును గును గాన నీపు త్రాదులు నాశవ తులేయును కఠోర వచనము నెట్లు ఉచ్చా ణము చేయును దధ గుడు — హే దేవరాజ ఆత్మేతర ల లపదార్థములును విద్వా సులకు నా వ తములుగనే క బడుచు న్నా. కనుక ఏనిమిత్తముచేతనై ఏపదార్థమై యెదుటకు వచ్చినపుడు అథవా వి బడినప్పుడు ఆపదార్థము నాశ మనుట వానిమనస్సు కును వాని ని స్వాజముగా నేయు న్నది ఇది కఠోరభాషణమని వా మ ను కుతోచి అట్టి ఉచ్చా ణము చేయడు ఒకానొకపు డాత డట్లు ఉచ్చారణము చేయుచు న్నను అట్టిజ్ఞానియెదుట పుత్రాదుల ఎతివివ ణము చేయ గూడదు ఎ దుకనగా శ్రుతియ దు బహ్మజ్ఞా బహ్మరూపమని చెప్పబడియె. పర మేశ్వరుడు వచి పకరయే యెట్లు జీవులకు పుణ్య పాప కర్మము ఫలమిచ్చుచున్నాడో అట్లే ఆత్మజ్ఞానియు వచి వ రయే జీవు కు సుఖదుఃఖ మిచ్చును ఎట్లు గ గాతీ మందు చేయబడి పుణ్యపాప కర్మము సుఖదు ఖప్రాప్తి చేయునో అట్లే ఆత్మజ్ఞానియగు విద్వా సుని సమీపము సత్యాస త్య వచ రూప శుభాశుభకర్మములు సుఖదుఃఖప్రాప్తి చేయును

ఇ దుడు — హే భగ వ ఆత్మజ్ఞానియెదుట పుత్రాదుల ప్రీతి థ మాచే పుత్రాదులనాశము త్వరగా యగు నుట సంభవి పదు ఎ దుకనగా—ఈజన్మమందు చేయబ పుణ్యపా కర్మము కు ఫలము జన్మా రమ దగునని శాస్త్రమందు చెప్పబడి యున్నదిగదా దధ్య గుడు— హే దే రాజే ద్ర బహుస్థానము ందు జన్మాంతర ముందే ఫల పా ప్తియగుచున్నదిగాని అ త్యంతఉగ్రమైన పుణ్యపాపములకు ఈజన్మము దే సుఖదుఃఖప్రాప్తియగుచు న్నది జ్ఞా యెదుట మిథ్యాశబ్దోచ్చారణయు ఉ గపాపమై యు న్నది కాబట్టి శత్రుల మీజన్మమ దేయగును చూడుమతి ఆశ్వత్థము తులసి పతిమ మొదలుగాగల అల్పదేవతలయెదుట మిథ్యావచనోచ్చారణము చేయువాని ఆదేవతలు ఈజన్మమ దే ఫ మిచ్చుచున్నవి అపుడు స ల దేవతలయొక్క ఆత్మయై ట్టి జ్ఞాని ఈ జన్మమ దే ఫలము లే దు వ్వడు హే దేవరాజే ద ఆ త్మజ్ఞాని యెదుటకుపోయి యెవడైన ఆత్మరయే ప్రియపదార్థము నపేక్షిమ దు వానిపు త్రాది పదార్థములకు అయు వృద్ధియగును హే దేవరాజే ద్ర వైరాగ్యాది సాధనారహితుడైన పురుషుడు య రూపాత్మ నెఱుగుటకు సమర్థుడుకాడు ఆపురుషుడు ప్రియరూపముచే ఆత్మోపా న చేయ లపినదే అయుపాసనబలముచే వానిపు త్రాది పియపదార్థములు చిరకాలము చును ఇ దుడు హేభగవ యథార్థానుభవజ్ఞానము మఱియు ఉపాస వీ య దు భేదమేమి దధ్య గుడు— హే దేవరాజే ద్ర యథార్థానుభవరూప ప్రథమజ్ఞా మై నో

ప్రత్యక్షాది ప్రమాణములకును తద్విషయములకును అధీనముగును కా ఉపాసన పే.. విషయముల కధీనముగాదు అనగా — గురు శాస్త్రవచనమందలి విశ్వాసము కధీనమగును జ్ఞానోపా ల ఠ టియందు ని తభేదము లదు పూర్వము ప్రియరూపముచే ఆత్మోపాసనకు ఫలము ఫ త్రాది ప్రియపదార్థములకు చరజీవి మని చెప్పబడియె ఇపుడు ప్రియరూపముచే ఆత్మానుభ జ్ఞానమునకు ఫలము చెప్పుచున్నాను హే దే రాజేంద్ర ఏపురుషుడు ఆ దరూపాత్మను ప్రియరూపముగ నెఱుగుచున్నాడో ఆపురుషుడు సర్వదేవతా స్వరూపుడగుచున్నాడు ఈవిషయమందు వు చిన్మాత్రమును సంశయము జేయకుము ఇది నేను కే ము మనోయుక్తిచే చెప్పలేదు మంత్రమని ఈయర్థమందు ఒకపురాత ఇతిహాసముగలదు అది శ్రవణముచేయుము —

హే దేవరాజేంద్ర ఒకకాలమందు యేదోయొక మిత్రమునుబట్టి ఒకదేశమందు వేదవేదాంగ సకల శాస్త్రజ్ఞులగు అనేక బ్రాహ్మణులు ఒకచోట జే ఆబ్రాహ్మణ సమాజమందు నానా పకా ములగు లౌ కవిషయములు నానాప్రకారములగు వైదిక విషయములు నడచుచు డెను ఆ మాజమందొక బ్రాహ్మణుడు సర్వ బ్రాహ్మణులను గుఱించి యిట్లు ప్రశ్న చేసెను ఓ బ్రాహ్మణులారా అధికా పురుషులకు బ్రహ్మ జ్ఞా ముచే సర్వా త్మభా ప్రాప్తి శాస్త్రమందు చప్పబడియున్నది దానియందు నా సంశయము గలదు — ఏబ్రహ్మజ్ఞానముచే ధికా పురుష కు సర్వాత్మభావ ప్రాప్తియగునో ఆ బ్రహ్మము కు ఏదోయొక పదార్థముయొక్క జ్ఞా ముచే సర్వాత్మభావము ప్రాప్తి మైనదా అథవా — ఏ పదార్థముయొ క్క జ్ఞా ములేకయే సర్వాత్మభా ము గలిగి యు న్నదా ఈ రె డు పక్షము దును ప్రథమపక్షమా భవి పదు సంభవిం చు ఏ పదార్థముయొక్క జ్ఞానముచే బ్రహ్మము సర్వాత్మభా ము పొ దుచు న్నది చెప్పుము? మఱియు ద్వితీయ పక్షమున్న వి పదు ఏలాగు గా — ఏ పదార్థముయొక్క జ్ఞా ములేకయే బ్రహ్మము సర్వాత్మభా ము పొ దుచు న్నదనిన ఎట్లు బ్రహ్మము కు ఇ జ్ఞా ములేకయే సర్వా త్మభావ ప్రా ప్తియగుచు న్నదో అట్లే అధికారు కును బ్రహ్మ జ్ఞానము లేకయే సర్వా త్మభా ప్రా ప్తియగును దా వ బ్రహ్మజ్ఞా ము నిష్ఫలమగును మఱియును ఓ బ్రాహ్మణులారా ప్రథమ పక్షమ కను యిట్లు విచారము చేయవలసినది —

ఆ బ్రహ్మము త న్న ఇ రమై ఏదోయొక పదార్థజ్ఞానముచే సర్వభా మును పొ దుచున్నదా అథవా స్వజ్ఞా ముచే ర్వాత్మభా ము పొ దుచు న్నదా ఈ రెండు పక్షము దు ప్రథమపక్షము భవి పదు ఏలాగు నగా బ్రహ్మేతరమై ఏ పదా ర్థముయొక్క జ్ఞానముచే బ్రహ్మము సర్వాత్మభా ము పొందుచున్నదో ఆ పదార్థము యొక్క జ్ఞా ముచే నే అ కా యును సర్వాత్మభా ము పొ దును అ ట్లైన క బ్రహ్మ జ్ఞా మె దు కు మఱియును ద్వితీయపక్ష మ క ది ను ఎట్లు బ్రహ్మమునకు

స్వజ్ఞానముచే సర్వాత్మభావము ప్రాప్తమగుచున్నదో అట్లు అధికారి నిస్వజ్ఞానముచే సర్వాత్మభావము ప్రాప్తమగును ఇక బ్రహ్మజ్ఞానమెందులకు హే దేవ రాజేంద్ర ఈ ప్రకారముగ బ్రహ్మము కును ఆత్మకును పరస్పరభేదమంగీకరించి ఆ బ్రాహ్మణ సమాజమందు వివాదము చేయుచుండెను అది విని వారిలో ఒక వేదవేత్తయగు బ్రాహ్మణుడు పుస్తరుడై ప్రథమపక్షమును ద్వితీయపక్షమును పరిత్యాగముజేసి ఆత్మయొక్క జ్ఞానముచే సర్వాత్మభావము ప్రాప్తమగుచున్నదను తృతీయపక్షము ఆత్మ బ్రహ్మభేదమునంగీకరించి ఉత్తము చెప్పనారంభించెను — ఓ యధికారి బ్రాహ్మణులారా జ్ఞానాభావముచే గాని ఇతర పదార్థజ్ఞానముచేత గాని బ్రహ్మము సర్వాత్మభావము పొందలేదు మరేమనిన — బ్రహ్మశబ్దమునకును ఆత్మశబ్దమునకును అర్థరూపమై యేది తన స్వరూపముగలదో దానియొక్క జ్ఞానముచే బ్రహ్మము సర్వాత్మభావమును పొందుచున్నది అందువలన నో బ్రాహ్మణులారా ఎట్లు ఆత్మజ్ఞానముచే బ్రహ్మము సర్వాత్మభావము పొందుచున్నదో అట్లే అధికారిజనులకును ఆత్మయొక్క జ్ఞానము సంపాదన చేయవలసినది బ్రాహ్మణులు — ఓ వేదాంతీ బ్రహ్మజ్ఞానములేక కేవలాత్మజ్ఞానముచే సర్వాత్మభావప్రాప్తి సంభవింపదు వేదాంతి — ఓ బ్రాహ్మణులారా బ్రహ్మము కల ప్రాణు ఆత్మస్వరూపముగానే యున్నది అందువలన ఆత్మయొక్కజ్ఞానమే బ్రహ్మజ్ఞానమైయున్నది బ్రహ్మయొక్క జ్ఞానమే ఆత్మజ్ఞానమైయున్నది

ఇపుడు వ్యాకరణశాస్త్రరీతిగ బ్రహ్మశబ్దమునకును ఆత్మశబ్దమునకును అర్థము చూపబడుచున్నది — పరిచ్ఛేదత్రయరహితముగాను సర్వము కధికముగాను ఏ యర్థము కలదో దానినే బ్రహ్మశబ్దము బోధచేయుచున్నది అట్లు పరిచ్ఛేద రహితముగాను సర్వాంతర వ్యాపకముగాను ఏ యర్థము గలదో దానినే ఆత్మశబ్దము బోధన చేయుచున్నది అచ్చట బ్రహ్మమందు సర్వాధిక్యమున్న యధికత యేదిగలదో అది సర్వముతో అభేదరూపమైయున్న అభేదముకన్న భిన్నమైన ఇతరమైనట్టిదేదియు బ్రహ్మమందధికత లేదు అట్లే ఆత్మయందు సర్వాంతర్వ్యాపకత యేదిగలదో అదియును సర్వముతోటి అభేదరూపమైయున్నది. అట్లుగాక ఇతరమైన వ్యాపకత లేదు బ్రహ్మముకును ఆత్మకును ఏదోయొక దేశకాలముతో అథవా స్థూలసూక్ష్మపదార్థముతో భేదమంగీకారము చేసినపుడు బ్రహ్మమందును ఆత్మయందును పూర్వోక్తార్థము ఘటింపదు ఎట్లు హస్తశబ్దము కరశబ్దము యేకార్థవాచకములో అట్లే బ్రహ్మశబ్దము మఱియు ఆత్మశబ్దము ఏకార్థవాచకములే

బ్రాహ్మణులు — ఓ వేదాంతీ అద్వితీయ చైతన్యమైన బ్రహ్మముకును ఆత్మకును భేదములేదని నీవు చెప్పుచున్న యర్థము సంభవింపదు ఎందుకనగా — లోకమందు బ్రహ్మముకును ఆత్మకును భేదమే ప్రతీతమగుచున్నది వేదాంతి ఓ బ్రాహ్మణులారా బ్రహ్మమందు భేదమేది ప్రతీతమగుచున్నదో అది వాస్తవముగ లేదు ఉపాధిసంబంధము

వలన ప్రతీతమగుచున్నది కనుక అభేదము మిథ్య దృష్టాంతము — ఆకాశమందు కల్పితమైన గంధర్వనగరము ప్రతీతమై దానియందు గృహములు వానియందుపగృహములు వానియందు ఘటపటాది పదార్థములు ప్రతీతములై ఆ యుపాధి సంబంధముచే భేదరహితాకాశమందు నానావిధ భేదములు ప్రతీతమగుచున్నవి అట్లే భేద రహితానందరూపాత్మయందు ఆకాశాది పంచమహాభూతములు వానియందు స్థూలసూక్ష్మ దేహములు వానియందు ప్రాణబుద్ధీంద్రియాదులు ప్రతీతములై యిట్లాత్మయందు భేదము ప్రతీతమగుచున్నది అటువంటి నానాప్రకార కల్పిత భేదముచే ఆత్మయొక్క వాస్తవమైన ఏకత్వ విచ్ఛిత్తము కాదు కాబట్టి ఓ బ్రాహ్మణులారా ఆత్మకు బ్రహ్మమునకు పరస్పర భేదము లేదు అభేదమే గలదు మఱియు బ్రహ్మవేత్తలగు మహాత్ములు బ్రహ్మజ్ఞానముచే సర్వాత్మభావ ప్రాప్తి యిది చెప్పుచున్నారో ఆ వచనము మిథ్యకాదు యథార్థమేయగును ఏలాగునన — సమష్టి వ్యష్ట్యుపాధిగల బ్రహ్మము పూర్వపూర్వ బ్రహ్మజ్ఞానముచేతనే సర్వాత్మభావమును పొందుచున్నది

బ్రాహ్మణులు — ఓ వేదాంతీ బ్రహ్మము సర్వవ్యాపకమనప్పుడు అది తన వ్యాపక స్వరూపమును సర్వదా ఏల తెలియగదు వేదాంతి — ఓ బ్రాహ్మణులారా దీనదశగు మహారాజు తన్ను దరిద్రుడనుకొనుచున్నాడు అట్లే అజ్ఞానరూపమాయచే ఆవృతమై బ్రహ్మము తన్ను పరిచ్ఛిన్నముగా నెఱుగుచున్నది ఎట్లు భేదరహిత శుద్ధాకాశమందు మేఘ ధూమ రజ ఆది ఉపాధులు నానాప్రకార భేదములను పుట్టించుచున్నవో అట్లే భేదరహిత శుద్ధాత్మయందును అజ్ఞానరూపమాయ భేదమును పుట్టించుచున్నది మఱియు ఎట్లు రాత్రికాలమందు అంధకారము సూర్యుని ఆచ్ఛాదనము చేయుచున్నదో అట్లే సర్వకాలమందు అజ్ఞానరూపమాయ స్వప్రకాశ స్వరూపాత్మను ఆచ్ఛాదనము చేయుచున్నది ఓ బ్రాహ్మణులారా ఈ యాత్మరూప బ్రహ్మమందు అనాదికాలమునుండి అజ్ఞానముగలదు ఎంతవఱకు అధిష్ఠానాత్మయొక్క సాక్షాత్కారము గాలేదో అంతవఱకు ఏయుపాయముచేతను అజ్ఞాన నివృత్తిగానేరదు అధిష్ఠానాత్మజ్ఞానముచే ఒకసారి నాశమైన తరువాత ఆ యజ్ఞానము మఱల ఎప్పటికిని పుట్టదు బ్రాహ్మణులు — ఓ వేదాంతీ అధిష్ఠానాత్మజ్ఞానముచే అజ్ఞాననివృత్తి నీవు చెప్పుచున్నావు అది సంభవింపదు ఏలాగునన — అజ్ఞానము ఘటాదిపదార్థ న్యాయముగ భావరూపమైన పక్షమందు తన్నివృత్తి జ్ఞానముచే సంభవించును ఆ యజ్ఞానము భావరూపము గాదు అభావరూపముగదా వేదాంతి — ఓ బ్రాహ్మణులారా జ్ఞానమువలె భావరూపమగు పట్టిది అజ్ఞానముకాదు ఏలాగునన — స్వప్రకాశాత్మయే జ్ఞానస్వరూపుడు ఆత్మభిన్నములైన బుద్ధ్యాదులు జ్ఞానరూపములుకావు జ్ఞానరూపాత్మ జీవుడు కాబట్టి తదభావమనుట సంభవింపదు

బ్రాహ్మణులు — ఓ వేదాంతీ ఆత్మ యొకడే జ్ఞానరూపుడైన పక్షమందు

సర్వలోకులకును అంతఃకరణవృత్తియందు నాకు ఘటజ్ఞానమైనది నాకు ఘటజ్ఞానము కలిగెను అను వ్యవహారము గాకుండవలసినది కదా? వేదాంతి — ఓ బ్రాహ్మణులారా ఎట్లు లోహపిండము దుదాహక ప్రకాశక శక్తి లేకుండినను అగ్నితో తాదాత్మ్యసంబంధమైనపుడు లోహపిండము దహనము చేయుచున్నదనియు ప్రకాశము చేయుచున్నదనియు లోకులెట్లు భ్రమ చేయుచున్నారో అట్లే జడమైన అంతఃకరణము దునుతద్వృత్తియు దును వాస్తవముగ ప్రకాశము లేకుండినను ప్రకాశస్వరూపాత్మతో తాదాత్మ్యసంబంధమైన పుడు అంతఃకరణము దును తద్వృత్తియందును ప్రకాశత ప్రతీతి యగుచున్నది ఆ ప్రకాశ ఆత్మ యొక్కదే ఈలాగు అంతఃకరణవృత్తియందు జ్ఞానవ్యవహారము గౌణమైయున్నది ముఖ్యముకాదు ఆత్మయే ముఖ్యజ్ఞానరూపము బ్రాహ్మణులు — ఓ వేదాంతీ అంతఃకరణాది జడపదార్థము దు ప్రకాశధర్మము గానీ గాకపో ఆత్మ యొక్క ధర్మమైన ఏ ప్రకాశముగలదో దాని యొక్క అభావము కు పేరు అజ్ఞానము వేదాంతి — ఓ బ్రాహ్మణులారా ఆత్మకన్న భిన్నముగా జ్ఞానరూప ప్రకాశముగ దని పుడు ఆత్మయందును ప్రకాశము దును జడభావ ప్రాప్తియగును ఎట్లనగా — ఏదేది భేదము గల పదార్థమో అదియు వికారరూపమగును మఱియు ఏదేది వికారరూపమో అదియు జడరూపమగును ఘటాది పదార్థమువలె మఱియును ఏదేది జడమో అదియు అనాత్మయగును ఎట్లు ఘటమున్ను ఘటాకాశమైన శుక్లరూపమున్ను రెండును జడములగుట వలన అనాత్మయైయున్నవో అట్లే ఆత్మయు ప్రకాశమున్ను జడములగుట వలన అనాత్మయగును రెంటియొక్క యనాత్మత మీకును యిష్టము లేదు కనుక ఆత్మకన్న ప్రకాశము భిన్నము కాదు మఱియును ఎట్లు ఆత్మప్రకాశములు భిన్నములు కావో అట్లే అభేదమును భిన్నము కాదు ఆత్మప్రకాశముకన్న అనుమాన భిన్నమని పుడు పూర్వోక్తప్రకారముగ అనాత్మభావప్రాప్తియగును

ప్రష్టాంతము — పురుష ముఖ్య సగోత్రా ధర్మము వాటిని ప్రకాశము చేయు ట్టి దీపము ఈ మూడిటి పరస్పర భేదముగలదు అందువలన ఈ మూడిటి యొక్క అనాత్మత అనుభవసిద్ధమై యున్నది అట్లు ఆత్మ ప్రకాశము అభావము ఈ మూడింటి భేదము కల్పించినపుడు మీయందును అనాత్మత్వము సంభవించును అథవా — ప్రకాశరూపాత్మయందు ప్రకాశధర్మము కల్పించినవారైనను నేనట్లు అడుగు దును — ప్రకాశరూపాత్మయందు ప్రకాశధర్మమేది దో అంతఃకరణాది జడపదార్థముల భావమునకా ఆత్మభావమునకా? అందు ప్రథమపక్షము సంభవించదు ఏలాగుననగా — ఆత్మరూప ప్రకాశముచే నే అంతఃకరణాది జడపదార్థముల యొక్క భావము సంభవించినది ఆయంతఃకరణాదుల భావమునకును ఆత్మయందు ప్రకాశధర్మము కల్పించుట వ్యర్థము. రెండవపక్షమున్ను సంభవించదు ఏలాగుననగా — ప్రకాశరూపాత్మయందు అన్య ప్రకాశముచే ప్రకాశత అంగీకరించినపుడు ఆత్మయందు జడ

భావము ప్రాప్తించును ఏలాగునగా — ఏదే అన్య ప్రకాశముచే ప్రకాశ్యమగునో అదియది జడమగును ఎట్లనగా చేతజన్య అంతకరణవృత్తిచే ప్రకాశితమైన ఘటాదికము జడము ఆత్మయొక్క జడత మీకును అంగీకారము లేదు

అథవా ప్రకాశరూపాత్మ ఏయన్య ప్రకాశముచే ప్రకాశ్యమైయున్నదో ఆ ప్రకాశమున్ను ఇంకొక ప్రకాశముచే ప్రకాశ్యమైయున్నదా లేదా అది అన్య ప్రకాశముచే ప్రకాశ్యముకాదు అది స్వప్రకాశమే ఇట్ల పక్షమందు ప్రథమ ఆత్మ ప్రకాశమును స్వప్రకాశమనుటయందు అపరాధమేమి ఏయపరాధమునుజూచి ఆత్మరూపప్రకాశమును విడిచి ద్వితీయ ప్రకాశమును స్వప్రకాశమనుచున్నావు నీ ప్రయాసము వ్యర్థమైయున్నది మఱియు ఆ ద్వితీయ ప్రకాశము తృతీయ ప్రకాశముచే తృతీయ ప్రకాశము చతుర్థప్రకాశముచే ప్రకాశ్యమగునప్పుడు అనవస్థాదోషము ప్రాప్తమగును ఇవ్విధమున ఆత్మయే జ్ఞానస్వరూపము మఱియు సత్యము ఇట్టి సత్యమైన జ్ఞానస్వరూపాత్మయొక్క అభావము యే ప్రకారముచేతను సంభవింపదు కనుక జ్ఞానాభావము కు పేరు అజ్ఞానమను యీ మీ వచనము అత్యంత విరుద్ధము బ్రాహ్మణులు — ఓ వేదాంతీ ఆత్మ సత్యరూపముకాదు ప్రకాశరూపమున్నుకాదు శూన్యరూపమైయున్నది. వేదాంతి ఓ బ్రాహ్మణులారా ఆత్మను శూన్యరూపమనినపుడు ఎట్లు శూన్యమై శశశృంగమందు ఆత్మత లేదో అట్లే శూన్యమైన ఆత్మయందును ఆత్మతయుండదు ఆత్మయందు ఆత్మతాభావము మీకును ఇష్టము లేదు ఈ రీతిగా ఆత్మ శూన్యరూపముకాదు అథవా — ఆత్మను శూన్యరూపమని యంగీకరించినదాయందు ప్రకాశధర్మమంగీకరించుటయు అత్యంత విరుద్ధము ఏలాగుననగా — అసత్యవస్తు వేఱొక పదార్థముకు అధిష్ఠానము గానేరదు అయినపుడు వంధ్యాపుత్రుడును రూపాది గుణముల కధిష్ఠానము కావలసియుండెను వంధ్యాపుత్రునియందు గుణాధిష్ఠానత యెవడును అంగీకరింపడు అథవా — ఆత్మ శశశృంగన్యాయముగ అసత్యమనినపుడు ఎట్లు శశశృంగమందు అస్తిరూపముచే ప్రతీతి రాదనిగానేరదో అట్లు ఆత్మయందును అస్తిరూపముచే ప్రతీతి గాకుండవలసియుండెను సర్వప్రాణులకు అహమస్మి ఈ ప్రకారముగ అస్తిరూపముచే ఆత్మ ప్రతీతి యగుచున్నది ఈ రీతిగా ఆత్మ శశశృంగమువలె అసత్యముకాదు అంతేగాక సర్వదా సత్యరూపముగానున్నది ఆ సత్యరూపాత్మయొక్క అభావమెప్పటికి సంభవింపదు ఇవ్విధమున అజ్ఞానము జ్ఞానాభావరూపముకాదు అనగా భావరూపమైయున్నది ఆ భావరూప అజ్ఞానముకు నివృత్తి బ్రహ్మవిద్యచే సంభవించినది

ఇపుడు బ్రహ్మవిద్యాస్వరూపము నిరూపింపబడుచున్నది — ఓ బ్రాహ్మణులారా సకల భేదరహితమై స్వప్రకాశమై సత్యస్వరూపమై ఆనందస్వరూపమైన ఆత్మ గలదు వానిని విషయము చేయునట్టిదై మహావాక్యముచే పుట్టినదైన చైతన్యాభా-

యుక్తమై అంతఃకరణవృత్తి బ్రహ్మవిద్యయనిపించు. ఆ బ్రహ్మవిద్య యెంతవఱకు పుట్టలేదో ఆ తవఱకు అజ్ఞానముయొక్క నివృత్తిగాలేదు మఱియును యెంతవఱకజ్ఞాననివృత్తి గాలేదో ఆ తవఱకు జన్మమరణరూపసంసారనివృత్తి గానేదు కావున సంసారనివృత్తి కొఱకును పరమానందప్రాప్తి కొఱకును బ్రహ్మవిద్య నవశ్యముగా సంపాదింపవలసినదే మఱియును ఓ బ్రాహ్మణులారా సచ్చిదానందస్వరూపమైన బ్రహ్మము సకలజీవులకు ఆత్మగానున్నను బ్రహ్మవిద్య లేనిచో అజ్ఞానముచే నావృతమైన యా బ్రహ్మము జన్మమరణరూపసంసారమునుండి జీవులను రక్షింపదు. అనావరణమైనపుడే రక్షించును ఎట్లనగా — గృహమందు క్షిప్తమైన ధనము గృహస్థునకు అజ్ఞాతముగనుండువఱకు ఆ గృహస్థుని దారిద్ర్యనివృత్తి చేయదు జ్ఞాతమైనపుడే చేయును ఓ బ్రాహ్మణులారా ఏయాత్మరూపబ్రహ్మము అపరోక్షజ్ఞానమునకు విషయమైన సంసారమునుండి జీవులరక్షణము చేయుచున్నదో ఆ బ్రహ్మమే, సమష్టికారణాజ్ఞానోపాధిచే యుక్తమై ఈశ్వరభావమును సమష్టిసూక్ష్మోపాధిచే యుక్తమై హిరణ్యగర్భభావమును ప్రాప్తమగుచున్నది. ఆ ఈశ్వరుడును హిరణ్యగర్భుడును జీవులవలె గురూపదేశముచే బ్రహ్మజ్ఞానము పొందలేదు మఱియు తామే స్వతస్సిద్ధముగ బ్రహ్మజ్ఞానయుక్తులై యున్నారు కాని అజ్ఞానము అహం అజ్ఞ — ఈ ప్రకారముగ అహంకారారూఢమగుటచేనే ఆవరణరూపవ్యామోహమును పుట్టించుచున్నది అహంకారారూఢము గానిచో కేవలాజ్ఞానము ఆవరణరూపవ్యామోహమును పుట్టింపదు. ఆ యహంకారము పరమేశ్వరునియందులేదు అందువలన సర్వజ్ఞుడగు పరమేశ్వరునకు ఆవరణరహితముగ సర్వదా వేదార్థముయొక్క అనుసంధానము కలదు మఱియును హిరణ్యగర్భునియందు అహంకారము కలదు గనుక హిరణ్యగర్భుడు చిదావరణమును అసమర్థము చేసియే వేదార్థానుసంధానము చేయును ఈశ్వర హిరణ్యగర్భులయందు ఇంత విలక్షణత యుండినను గురూపదేశాపేక్ష యిద్దఱికి లేదు.

దృష్టాంతము — అన్నవాయువు జలము వృక్షము అండజాది చతుర్విధప్రాణులు — ఇవి దిక్కుడైన పురుషుని శబ్దాదులద్వారా జాగ్రత్తునిగ చేయుచున్నవి ఆయన్నజలాదులుండు ప్రదేశముకంటె వేరైన ఏకాంతప్రదేశమందు శయనము చేయువాడైన పురుషుడు నానాప్రకార స్వప్నములను జాంది సుషుప్త్యనుభవమును జేసి సర్వజ్ఞానముచే రహితుడైనను వచే బాధలేకయు తానే జాగ్రత్తుడగుచున్నాడు అట్లే సమష్టికారణోపాధియందు స్థితమై బ్రహ్మము మఱియును సమష్టిసూక్ష్మోపాధియందు స్థితమైన బ్రహ్మమును గురూపదేశములేకయు తామే వేదార్థవిచారముజేసి అద్వితీయస్వరూపమును పొందుచున్నవి. బ్రాహ్మణులు — ఓ వేదాంతీ పరమేశ్వరునకును హిరణ్యగర్భునకును గురూపదేశములేకయు బ్రహ్మజ్ఞానము సంప్రాప్తిచె చెప్పుచున్నావు అది సంభవించినను ఈశ్వరునియందును హిరణ్యగర్భునియందును జగదుత్పత్తి

స్థితిలయములకు కారణత సంభవించదు ఏలాగునవగా — పరమేశ్వరుని యందు జగదుత్పత్త్యాదులకు అనుకూలమైన ఏయొక వ్యాపారమున్ను లేదు లోకమందు వ్యాపారము గలవారైన కులాలాదులను ఘటాదులకు కారణమనుచున్నారు వ్యాపారరహితమును కారణమును యెవరును చూడలేదు వేదాంతి — ఓ బ్రాహ్మణులారా శుద్ధబ్రహ్మమును జగత్కారణమని పుడు మీ ఆక్షేపము మేము మాయావిశిష్ట బ్రహ్మమును హిరణ్యగర్భుని జగత్కారణమనుచున్నాము ఇద్దఱియందును జగదుత్పత్త్యనుకూలమగు వ్యాపారము సంభవించినది కారణ సూక్ష్మములను ఆ యిద్దఱియొక్క యుపాధులను వేఱుగ జేసినప్పుడు వారియొక్క నిర్గుణస్వరూపమందు చిన్మాత్ర కర్మమును సంభవించదు. అటువంటి నిర్గుణపరమాత్మ బ్రహ్మవిద్యాధారణ యేది చేయుచున్నాడో అదియును జీవుల హితముకొఱకేగాని దానియందుకూడ పరమేశ్వరునకు స్వార్థము లేదు

బ్రాహ్మణులు — ఓ వేదాంతీ పరమేశ్వరునకు స్వప్రయోజనము లేకుండినప్పుడు జగదుత్పత్త్యాదులందు ప్రవృత్తి గాకుండవలసియుండె ఏలాగునగా — పురుషుని కేయే ప్రవృత్తియగుచున్నదో అదియది స్వార్థముకొఱకే యగుచున్నదిగాని నిస్స్వార్థప్రవృత్తిగాలేదు వేదాంతి — బ్రాహ్మణులారా ఎట్లు లోకమందు బ్రహ్మవేత్తయగు గురువు శాస్త్రాత్మసాక్షాత్కారము పొంది సకల కామనారహితుడై స్వార్థరహితుడై లేక ముముక్షుజనుల హితముకొఱకు ఉపదేశరూపకార్యమందు ప్రవృత్తుడగుచున్నాడో అట్లే పరమాత్మదేవుడును స్వార్థరహితుడై జీవుల యనుభవముకొఱకు జగదుత్పత్త్యాది కార్యములందు ప్రవృత్తుడగుచున్నాడు బ్రాహ్మణులు — ఓ వేదాంతీ సకల జీవుల సుఖముకొఱకే పరమేశ్వరునకు ప్రవృత్తియైనప్పుడు దేహరూపబంధమందు పరమేశ్వరుడు జీవుల నెందులకు వైచుచున్నాడు వేదాంతి — ఓ బ్రాహ్మణులారా లోకమందు బ్రహ్మవేత్తయగు గురువు శిష్యునకు నానాప్రకార క్లేశయుతమైనట్టి బ్రహ్మచర్యాది ధర్మముల నుపదేశము చేయుచున్నాడు ఆ బ్రహ్మవేత్తయగు గురువుయొక్క ఉపదేశము ప్రసిద్ధముగ దుఃఖకారణమని ప్రతీతమైనను విచారించి చూచినప్పుడు దుఃఖకారణముకాదు. మఱేమని ముముక్షుజనులకు చిత్తశుద్ధిద్వారా మోక్షరూపసుఖమునకు సాధనమైయున్నది అట్లే పరమేశ్వరుడున్ను అవశ్యము అనుభవింపదగిన కర్మల యనుభవముకొఱకును సాధనసంపత్తిద్వారా మోక్షరూప సుఖప్రాప్తికొఱకును జీవులకు శరీరాదుల ప్రాప్తి చేయుచున్నాడు. ఓ బ్రాహ్మణులారా లోకమందు గురూపదేశమును పాలనము చేయువాడైన శిష్యుడు ఉత్తరకాలమందు పరమానందమును పొందుచున్నాడు అట్లే పరమేశ్వరునిచే కథనము చేయబడిన ఏ వేదముగలదో దానిని శ్రద్ధాపూర్వకముగ అనుష్ఠించినవారైన జీవులున్ను పరమానందమును పొందుచున్నారు. అందువలన పరమేశ్వరాజ్ఞారూపమైన వేదమును అవశ్యముగా నంగీకరింపవలయును

బ్రాహ్మణులు — ఓ వేదా ! ద్వైతభావమునకు విరోధియైన ఏ బ్రహ్మవిద్య కలదో అట్టి విద్యచే నిత్యయుక్తుడైన పరమేశ్వరుడు ద్వైత జగత్తు నేరీతిగా పుట్టించును? వేదా ! — ఓ బ్రాహ్మణులారా ఎట్లు బ్రహ్మసాక్షాత్కారయుక్తుడైన బ్రహ్మవేత్త నిద్రయందు ప్రారబ్ధకర్మముచే అద్భుత నానాప్రకారమగు జగత్తును సృజించు చున్నాడో అట్లే పరమాత్మదేవుడు తన స్వరూపమెరిగియు మాయవలన సంపూర్ణ భూత భౌతిక ప్రపంచమును సృజించుచున్నాడు కాని యిట యింత విశేషత మాత్రము గలదు — బ్రహ్మ సాక్షాత్కారయుక్తుడై నిష్కామపురుషుడు స్వకర్మానుసారముగ స్వప్నపదార్థములను సృజించుచున్నాడు పరమాత్మునియందో స్వీయ పుణ్య పాప రూపకర్మములేదు అందువలన స్వకర్మానుసారముగ సృజింపడు మరేమని జీవుని కర్మానుసారముగ పరమేశ్వరుడు జగత్తును సృజించుచున్నాడు

బ్రాహ్మణులు — ఓ వేదా ! శుక్తిరూపాధిష్ఠాన జ్ఞానమైన తరువాత కల్పిత రజతమునకు నివృత్తియైనది అట్లే పరమేశ్వరునకును అధిష్ఠాన బ్రహ్మ సాక్షాత్కారమైన తరువాత కల్పిత ప్రపంచ నివృత్తి ఎందులకుగాదు వేదా ! — ఓ బ్రాహ్మణులారా స్వప్నావస్థయందు విద్వత్పురుషుడు స్వప్నపదార్థములను జూచియు ఆ పదార్థమును తనకంటె భిన్నమని యెఱుగడు అట్లైనను ప్రారబ్ధకర్మవశముచే ఆ పదార్థములయొక్క భావము విద్వత్ పురుషునకగుచున్నది. అట్లే ఆత్మసాక్షాత్కారము గలవాడైన పరమాత్మ దేవుడు సంపూర్ణ ద్వైత ప్రపంచమును జూచియు తన స్వరూపముకంటె భిన్నముగా చూడడు అట్లైనను జీవుని కర్మము కారణమగుటవలన జగన్నివృత్తి కానేరదు మరేమని మిథ్యారూపముచే భావమగుచున్నది అభిప్రాయము — లోకమందు నిరుపాధిక సోపాధిక భేదముచే భ్రమ ద్వివిధము అందు అధిష్ఠానజ్ఞానముచే దేని స్వరూపముగ నివృత్తియగునో అది నిరుపాధికభ్రమ — శుక్తి జ్ఞానాది అధిష్ఠానజ్ఞానముచే కల్పితరజత సర్పాదులకు స్వరూపముగ నివృత్తియగుచున్నట్లు మరియును అధిష్ఠాన జ్ఞానమైనను దేని స్వరూపముచే నివృత్తిగాదో అది సోపాధికభ్రమ ఎట్లనగా జపాకుసుమ సమీపవర్తియగు స్ఫటికయందలి రక్తత్వ ప్రతీతి యధిష్ఠాన జ్ఞానమైనప్పటికి స్వరూపముచే నివృత్తము కాదు. మరేమనగ దానియందుగల సత్యత్వబుద్ధి మాత్రము నివృత్తియగుచున్నది బ్రహ్మవేత్తకు అధిష్ఠాన బ్రహ్మ సాక్షాత్కారమైనను ప్రారబ్ధకర్మోపాధి నివృత్తియగువరకు మిథ్యారూపముచే ప్రపంచభావము సంభవించినది

బ్రాహ్మణులు — ఓ వేదా ! పరమాత్మ ఏకమైనపుడును, అద్వితీయమైనపుడును సంసారమందెందులో జీవులు బద్ధులుగాను ఎందులో జీవులు ముక్తులుగాను యుండుటయను నీ ప్రకారమగు బంధమోక్ష వ్యవహారము గానుండవలసియుండె. వేదా ! — ఓ బ్రాహ్మణులారా ఆత్మసాక్షాత్కారయుక్తుడే విద్వాంసుడు స్వప్నమందజ్ఞానముచే

కల్పితములైన అనేక జీవులను చూచుచున్నాడు మఱియు నా స్వప్నావస్థయందు ఆ స్వప్నద్రష్టయగు విద్వాంసు కన్నను వేఱై స్వప్నకల్పిత జీవులందు ఎందఱో జీవులు శ్రవణాది సాధనములుజేసి ముక్తు గుదురు ఎందఱో జీవులు బద్ధులుగనే యుందురు అట్లే మాయావిశిష్టపరమాత్మ ఒకడేయైయుండగా ఈ లోకమందు ఎందఱో ముముక్షుజనులు శ్రవణాది సాధనములుజేసి ముక్తు గుదురు ఎందఱో యజ్ఞానిజీవులు సంసారబంధమును పొందుదురు ఈ ప్రకారముగ ఒకే అద్వితీయాత్మ చిను కల్పితమై బంధమోక్ష వ్యవస్థ సంభవించుచున్నది మఱియును ఓ బ్రాహ్మణులారా ఆత్మజ్ఞానముచే యుక్తుడైన విద్వాంసుడు స్వప్నమందు అనేక పకారములగు చైతన్యజీవులను అనేక ప్రకారములై ఘటపటాది జడపదార్థములను చూచుచున్నాడు మఱియు నా స్వప్నజీవులందు ఈ విద్వజ్జీవుడు అభేదదర్శిగానుండుటవలన ముక్తుడైయున్నాడు ఇంక ఇతర జీవులు భేదదర్శులై బద్ధులుగానున్నారు ఈలాగునే స్వప్నద్రష్టయగు విద్వాంసుడు స్వప్నజీవులయొక్క బంధమోక్షకల్పన చేయుచున్నాడు అయినను ఆ బంధమోక్షములును వాస్తవవిచారముచే జూచినపుడు స్వప్నద్రష్టయగు విద్వాంసునయందు లేవు స్వప్నకల్పిత జీవులందును లేవు కేవల భ్రాంతిదోషముచే బంధమోక్షములు ప్రతీతమైనవి అట్లే వాస్తవ విచారముచే జూచినపక్షమందు పరమేశ్వరునియందును జీవులయందును బంధమోక్షములు లేవు కేవలాజ్ఞానముచే బంధమోక్షములు ప్రతీతమగుచున్నవి బ్రాహ్మణులు — వేదశ్రుతి వాస్తవముగ బంధమోక్షములు లేనిపక్షమందు బంధనివృత్తిరూపమోక్ష ప్రాప్తిగొఱకు సాధనములను ప్రతిపాదించుచుండెడి శాస్త్రము వ్యర్థమగునుగదా వేదశ్రుతి — ఓ బ్రాహ్మణులారా ఎట్లు స్వప్నమందు ఎందఱో యజ్ఞానిజీవులు శాస్త్రోపదేశముచే స్వర్గమును మోక్షమును ప్రాప్తినొందినను స్వప్నమందు కల్పితులై ఆ యజ్ఞానిజీవుల కారణము శాస్త్రమునకు వ్యర్థతయేలేదో అట్లే జాగ్రదవస్థయందును శాస్త్రోపదేశముచే అజ్ఞానిజీవులు స్వర్గమోక్షమును ప్రాప్తినొందినను వారల శాస్త్రమునకు వ్యర్థత లేదు సార్థకతయేగలదు ఈ ప్రకారముగ అజ్ఞానిగొఱకు సార్థకతచెప్పి యిప్పుడు బ్రహ్మవేత్తయగు పురుషునిగొఱకు శాస్త్ర నిరర్థకత చెప్పుచున్నాడు —

ఓ బ్రాహ్మణులారా శాస్త్రోపదేశ జన్యస్థానము జీవుల యజ్ఞానమును నివృత్తి చేయుట అజ్ఞానిజీవుల యపేక్షచే శాస్త్రమునకు వ్యర్థతలేదు ఆ యజ్ఞానము విద్వాంసులందు లేదు గనుక వారిగొఱకు శాస్త్రమునకు వ్యర్థతయేగలదు అట్లే జాగ్రదవస్థయందు ఆత్మసాక్షాత్కారము పొం పురుషునకును పరమేశ్వరునకును శాస్త్రవ్యర్థతయే య చుచున్నాము ఓ బ్రాహ్మణులారా శాస్త్రమునకు సర్వజీవు సాధారణ ప్రవృత్తిలేదుకదా అనధికారి పురుషుల పరిత్యాగముజేసి అధికారి పురుషులుపదేశించుటయందు మాత్రము శాస్త్రమునకు ప్రవృత్తిగలదు చూడుమటి — వైశ్యస్తోమ యజ్ఞమునకధికారులు వైశ్యులగుచుండుగాని బ్రాహ్మణాదులుకారు వైశ్య

లైనను ఆ దఱు వైశ్యులుకారు ఫలకామన గలవారైనట్టియు స్త్రీ ధనాది పదార్థములచే యుక్తులైనట్టియు పాపాది దోషరహితులైనట్టియు వైశ్యుల అపేక్షచేతనే ఆ వైశ్యస్తోమ యజ్ఞము సఫలమగును ఇతరులకు నిష్ఫలమేయగును బృహస్పతిసవ యజ్ఞమందు బ్రాహ్మణులకే యధికారముగలదు క్షత్రియాదులకులేదు. ఆ బ్రాహ్మణులందును అందఱు బ్రాహ్మణులకులేదు ఫలకామనాసహితులైనట్టియు స్త్రీ ధనాది పదార్థములచే యుక్తులైనట్టియు పాపాదిదోష రహితులైనట్టియు బ్రాహ్మణుల యపేక్షచేతనే బృహస్పతి సవనయజ్ఞము సఫలమగును ఇతరులకు నిష్ఫలమగును రాజసూయ యజ్ఞమందు క్షత్రియులకే యధికారము బ్రాహ్మణాదులకులేదు క్షత్రియులందును అందఱు క్షత్రియులకులేదు ఫలకామన గలవారైనట్టియు స్త్రీ ధనాది పదార్థములచే యుక్తులైనట్టియు పాపాదోష రహితులైనట్టియు క్షత్రియుల యపేక్షచేతనే రాజసూయ యజ్ఞము సఫలమగును ఇతరులకు నిష్ఫలమగును అట్లే ఇతర యజ్ఞములున్ను ఆలాగునే ము ప్రతిపాదక శాస్త్రమున్ను సకల జీవులకు సార్థకము కాదు మఱియుని — ఆత్మజ్ఞానరహితులైన వివేకాది సాధన సంపన్నులైన ముముక్షుజనులకే సార్థకమగును ఆత్మజ్ఞానులయెడ నిరర్థకమే కాబట్టి ఓ బ్రాహ్మణులారా ఎట్లు సమష్టి కారణోపాధి గలవాడైన పరమేశ్వరుడు మఱియు సమష్టి సూక్ష్మోపాధి గలవాడైన హిరణ్యగర్భుడు బ్రహ్మవిద్యచే సర్వాత్మభావమును పొందుచున్నారో అట్లే సమష్టి స్థూలోపాధి గలవాడైన విరాడ్భగవంతుడును స్వాయంభువ మన్వాదులును ఈ కాలమందు దత్తో మహాత్ములును బ్రహ్మవిద్యచేనే సర్వాత్మభావము పొందుచున్నారు. అట్లే భవిష్యత్కాలమందును ఏ దత్తో మహాత్ములు బ్రహ్మవిద్యచేనే సర్వాత్మభావమును పొందుదురు ఈ ప్రకారముగ బ్రహ్మవిద్యకు సర్వాత్మభావరూప ఫలసమానత చెప్పి ఇపుడా బ్రహ్మవిద్యయొక్క ఉత్పత్తియందు చిద్విలక్షణ చూపుచున్నాడు —

ఓ బ్రాహ్మణులారా పక్షులకు ఆకాశగమన చాతుర్యత మత్స్యములందు జలక్రీడాచాతుర్యత ఏ యొక్క ప్రయత్నముచేతను సాధ్యమైయుండవు మఱియు నవానియొక్క జన్మమును గూడియే స్వభావసిద్ధమైయున్నవి అట్లే విరాడ్భగవంతునియందును కపిలమునియందును సనత్కుమారాదులందును అదృష్టాది ఆగంతుక కారణములు లేకయు బ్రహ్మవిద్య ఉత్పన్నమైనది వాల్మీకి వామదేవాదులందైనో ఫలమిచ్చుటకు సమ్ముఖమైనవైన అనంతజన్మముల పుణ్యకర్మాది ఆగంతుక నిమిత్తముచే బ్రహ్మవిద్య యుత్పన్నమైనది మఱియును ఓ బ్రాహ్మణులారా నేత్రములచే రూపజ్ఞానమైనట్లే గురూపదిష్ట శాస్త్రముచేతనే సంపూర్ణాధికారులకు బ్రహ్మవిద్య ప్రాప్తమగుచున్నది బ్రాహ్మణులు ఓ వేదాంతీ పూర్వము నీవు విరాడాదులందు స్వభావముగానే బ్రహ్మవిద్య గలదని చెప్పితివి ఇపుడు పూర్ణ బ్రహ్మవిద్యకు శాస్త్రకారణత చెప్పుచున్నావు ఇది పూర్వోక్త విరుద్ధముగదా వేదాంతి — ఓ బ్రాహ్మణులారా ఎట్లు అస్మదాది జీవులకు

బ్రహ్మచర్యాది సాధన పూర్వకముగ గురుసమీప నివాసముచే బ్రహ్మవిద్యయొ
ప్రాప్తియైనదో అట్లు విరాట్ కపిలాదులకు బ్రహ్మవిద్యయొక్క ప్రాప్తి గాకున్నను
బ్రహ్మవిద్యోత్పత్తికి పూర్వము విరాడాదుల యందును వామదేవాదుల యందును శ్రుతిస్మృతి
రూప శాస్త్రాపేక్ష గలిగెను శాస్త్రచింతలేక విరాడాదుల యందును బ్రహ్మవిద్యోత్పత్తి
గాలేదు పక్షి యెట్లు ఆకాశగమనమందు ఇతరమైన ఏ సాధనాపేక్ష చేయకుండినను
పక్షముల యపేక్ష చేయుచున్నదో అట్లే విరాడాది మహాపురుషులున్ను బ్రహ్మవిద్య
కొఱకు అధ్యయనాదుల యపేక్ష చేయకుండినను శ్రుతిశాస్త్రము నపేక్ష చేయుచున్నారు
కనుక పూర్వోత్తర విరోధములేదు మఱియును ఓ బ్రాహ్మణులారా విరాడ్భగవంతుడు
కపిలాదిమునిజనులు స్వభావముగనే బ్రహ్మవిద్యను పొందుచున్నారు వామదేవ వాల్మీ
కాదులు పూర్వపుణ్యప్రభావముచే పొందుచున్నారు గురూపదిష్ట శాస్త్రముచే సర్వ
అధికారిజనులు బ్రహ్మవిద్య పొందుచున్నారు ఈ మూడు పక్షములయందును ఎట్లు శాస్త్ర
మునకు బ్రహ్మవిద్యయందు కారణతగలదో అట్లే అద్వితీయ బ్రహ్మమందును శాస్త్రము
యొక్క తాత్పర్య నిర్ణయరూప శ్రవణమునకును బ్రహ్మవిద్యయందు కారణతగలదు
ఎట్లు క్షుధిత పురుషునకు తృప్తి భోజనము గాక కాదో అట్లే శ్రవణము గాక ఎవనికిని బ్రహ్మ
విద్య ప్రాప్తము గాదు.

ఇప్పుడు బ్రహ్మవిద్యయొక్క స్వరూపము చూపుచున్నాను — ఓ బ్రాహ్మణు
లారా బ్రహ్మశబ్దముచే ఆత్మశబ్దముచే అథవా బ్రహ్మశబ్ద ఆత్మశబ్ద జన్యవృత్తిజ్ఞాన
ముచే హీనమైన బ్రహ్మ బ్రహ్మశబ్దమునకును ఆత్మశబ్దమునకును సర్వముకన్న నధి
కము మఱియు సర్వాంతర వ్యాపకమను అర్థమేదిగలదో ఆ యర్థము నేను గానున్నాను
ఈ ప్రకారముగల అభేదజ్ఞానమును బుద్ధిమంతులు బ్రహ్మవిద్య యనుచున్నారు మఱి
యును ఓ బ్రాహ్మణులారా ఈ ప్రకారముగల బ్రహ్మవిద్య ఎప్పుడు పుట్టునో అప్పుడే
సర్వాత్మభావరూప ఫలప్రాప్తియగును ఈ బ్రహ్మవిద్య బ్రాహ్మణాది ఉత్తమ జాతి
యొక్క యపేక్ష చేయదు మఱియును ఈ బ్రహ్మవిద్యచే ఎట్లు బ్రహ్మము సర్వాత్మ
భావమును పొందుచున్నదో అట్లే ఏ యొక మనుష్యుడుగాని మునిగాని దేవతగాని
దానవుడుగాని ఎవడు శ్రవణాది సాధనములచే బ్రహ్మవిద్య సంపాదనము చేయునో
ఆతడు నిశ్చయముగా సర్వాత్మభావమును పొందును ఓ బ్రాహ్మణులారా నేను
బ్రహ్మమనను యభేదజ్ఞానముచే అనేక బ్రాహ్మణ మనుష్య అసుర జనులు సర్వాత్మ
రూప బ్రహ్మమును పొందుచున్నారు ఈ బ్రహ్మవిద్యయొక్క ఫలము బ్రహ్మవేత్తలకు
మాత్రము దటి పరోక్షము కాదు మఱియు బ్రహ్మవిద్య ప్రాప్తి ఉత్తరక్షణమందే
అనుభవమగును మఱియును ఓ బ్రాహ్మణులారా అధికారులైన మాయందు వామదేవ
ముని యొకడైయున్నాడు. ఆ వామదేవముని మాతృగర్భమునందుండగనే పూర్వోక్త

గల్గి బ్రహ్మవిద్యయొక్క ఫలవిషయకమైన వచనము పలికియుండెను — గర్భస్థితుడైన వామదేవమునియొక్క వచనము (ప్రథమాధ్యాయమందు విస్తారముగా వ్రాయబడియున్నది)

దధ్యఙ్ఙుడు — హే దేవేంద్ర ఈ ప్రకారముగ సమస్త విద్వాంసులైన బ్రాహ్మణులు బ్రహ్మాత్మయొక్క అభేదజ్ఞానముచే సర్వాత్మభావఫలము పొందుచున్నారు కాబట్టి ఈ కాలమందును ఎవరైన దేవ దానవ మనుష్యులు బ్రహ్మవిద్యాసాధనము చేసినప్పుడు వారు నిశ్చయముగ సర్వాత్మభావప్రాప్తులయ్యెదరు హే దేవరాజేంద్ర నేనద్వైతబ్రహ్మమను నీ ప్రకారముగల బ్రహ్మవిద్య ఎవనికి ప్రాప్తమైనదో వాని వశము ఒనర్చుటయందు దేవతలగు మీరున్ను సమర్థులు కారు మీరు ఆత్మవిముఖుని వశము చేయువారై యుందురు ఎట్లనగా — అగ్ని తనకన్న భిన్నమైన కాష్ఠాదిపదార్థములను దహించును గాని తన్ను దహింపదు ఇంద్రుడు — హే భగవన్ దేవతలమగు మేము స్వాత్మను వశము చేయుటయందు అసమర్థులమైయుండినను మాకన్న భిన్నుడైన విద్వత్పురుషుని యెందుకు వశము చేయలేము దధ్యఙ్ఙుడు — హే దేవేంద్ర బ్రహ్మవిద్యచే విద్వాంసుడు సర్వాత్మభావము పొందుచున్నాడు అతడు మీ దేవతలకన్న భిన్నుడు కాడు మరియును మీ అందరికి ఆత్మయైయున్నాడు కాబట్టి స్వాత్మరూప విద్వాంసుని వశము చేయుట మీచేత గాదు ఇంద్రుడు — హే భగవన్ ఆత్మ సర్వముకన్న అంతరము విద్వాంసుడో స్థూలశరీరయుక్తుడై బాహ్యము ప్రతీతమగుచున్నాడుగదా దధ్యఙ్ఙుడు — హే దేవరాజేంద్ర బ్రహ్మవిద్యచే దేహాభిమానము నివృత్తియైన విద్వాంసుడు సకల దేవతలయొక్క ఆత్మయైయున్నాడు కనుక ఆ సర్వాత్మరూప విద్వాంసునకు దేవతలగు మీరు చిన్మాత్ర ప్రతికూలము చేసినప్పుడును అనుకూలము చేసినప్పుడును ఆ ప్రతికూలతయు అనుకూలతయు మీకే ప్రాప్తమగును ఆ యసంగ విద్వాంసుని స్పర్శమున్ను చేయవు ఎట్లనగా — ఇతరుని మస్తమని యెంచి స్వమస్తకమును తాడనము చేయువాడై మూఢపురుషుడు తన మస్తకమునే నొప్పి కలిగించుకొనుచున్నాడు

హే దేవరాజేంద్ర సకల ప్రాణిమాత్రులకు రెండు రూపములు గలవు — మొదటిది అసంగరూపము రెండవది ససంగరూపము అందు సాక్ష్యాత్మ అసంగరూపము కర్తృభోక్తయైన ప్రమాత ససంగరూపము అసంగరూపుడైన విద్వాంసుడు, ఎవడైన మూఢపురుషుడు చిన్మాత్రునకై ప్రతికూలము చేసినప్పుడు ఆ ప్రతికూలత ఆ విద్వాంసుని స్పర్శమైనను చేయదు మరియు ఆ మూఢపురుషునికే యది ప్రాప్తమగును దృష్టాంతము — ఒక బాలకుడు మదపూర్వయుక్త స్వముఖము సమ్ముఖదర్పణమందు గలదని యెంచుచున్నాడు అప్పుడు మొదట ప్రతిముఖమునకు ప్రతికూలత చేసినప్పుడు ఆ తరువాతనే దర్పణస్థిత ముఖమునకు ప్రతికూలత చూచుచున్నాడు ప్రతి

కూలతా సంబంధదుఃఖమైననో స్వసుఖమునకే అట్లే అ గుడగు విద్వాంసునకు మీరు ంచిన్నా తప్రతికూలత చేసిన ఆ ప్రతికూలత ఆ విద్వాంసును జ్ఞానిని స్పృశించక మైగా మీకే బాధకమగును ఇంద్రుడు — హే భగవన్ విద్వాంసునకు దుఃఖప్రాప్తి గాదనుచున్నావు మీకే యగు నను చున్నావు దీ య దు హేతువేమి దధ్యంగుడు — హే దేవరాజేంద్ర బింబరూప శరీరమునకు అలంకారము చేయుటచే ప్రతిబింబము సాల కృతమగుచున్నది బింబరూప శరీరమును తిరస్కారము చేయుటచే ప్రతిబింబ శరీరము తిరస్కారము పొందుచున్నది అట్లే బ్రహ్మరూప విద్వత్పురుషుడు మీరందరికిని బింబరూపుడు మీరందఱు వాని ప్రతిబింబరూపులే కనుక ఆ విద్వాంసునకు ంచి న్నాతమైన సుఖదుఃఖము చేసినపుడు అది మీకే ప్రాప్తమగును హే దేవరాజేంద్ర ఏ పురుషుడైన శ్రద్ధాపూర్వకముగా అట్టి విద్వాంసును పూజము చేసిన ఆ పూజన మా పురుషునకే సఫలమగునుగాని విద్వాంసునకు పూజన సంబంధము సంభవింపదు ఈ ప్రకారముగ ఫలసహిత బ్రహ్మవిద్యను కథనముజేసి ఇపుడవిద్యను కథన మొనర్చుచున్నాడు

హే దేవరాజేంద్ర ఏ పురుషులు దేవతలను తమకంటె వేఱని యెఱిగి దేవతో పాసనము చేయుచున్నారో అట్టి భేదదర్శులగు జీవరూప పశువులకు దేవతలగు మీరు స్వాములుగా నున్నారు. హే దేవరాజేంద్ర లోకమందు గోవుయొక్క శాల కాష్ఠముల చేతను మృత్తికచేతను రచింపబడుచున్నది అట్లే అజ్ఞానరూప మృత్తికా కాష్ఠముచే ఈ సంసారరూపశాల బ్రహ్మదేవుచే నిర్మింపబడియె ఇది భేదదర్శులగు జీవరూపగోవులకు నివాసస్థానమైయున్నది ఆ జీవరూప పశువులు మీ దేవతలకు హవ్య కవ్యాది పదార్థముల నిచ్చుచున్నారు కావున వారు మీకు ఆశ్రయరూపులుగా నున్నారు ఎట్లనగా లోకమందు దుగ్ధాదుల నొసంగు గోవును జనులు తమ కాశ్రయ మనుచున్నారు హే దేవరాజేంద్ర లోకము గోశాలయందు అనేక స్తంభములుండును. ఆ స్తంభమునందు ఒక దీర్ఘమైన త్రాడు కట్టబడియుండును ఆ దీర్ఘరజ్జువునందు అల్పా ల్పములైన అనేక దామములు కట్టబడియుండును ఆ యొక్కొక్క దామమున కొక్కొక్క ఆవు కట్టబడియుండును అట్లే ఈ సంసారరూప గోశాలయందు కామక్రోధాదులను స్తంభములుగను మఱియును వాయందు విధినిషేధరూపమగు ద్వివిధ వచరూప వేదవాక్యమను దీర్ఘరజ్జువుగలదు వర్ణాశ్రమ సంబంధ బ్రాహ్మణాది నామము లను దామములున్నవి అందు పెక్కుగ వు ఆ యొక్కొక్క దామమునకు ఒక్కొక్క జీవరూపపశువు కట్టబడియున్నది హే దేవరాజేంద్ర ఆ బ్రాహ్మణాది నామరూప దామములకు అనేక జీవపశువులు కట్టబడియున్నను యజ్ఞదానాది కర్మములను చేయువాడైన అజ్ఞానగృహస్థుడే దేవతలగు మీకు కామధేను సమానముగ నున్నాడు చూడ మఱి అటువంటి కర్మిష్ఠుడగు గృహస్థుడు దేవతలయొక్కయు పితృలయొక్కయు గా

అతిథి మొదలగువారియొక్కయు మనిజనులయొక్కయు ఇతర ప్రాణులయొక్కయు పాలనము చేయుచున్నాడు కనుక ఆ యజ్ఞాన గృహస్థుడు మీకు దక్షిణ ని కామధేనువుగా నున్నాడు

హే దేవరాజేంద్ర లోకమందొక కుటుంబియగు గృహస్థునకు అనేక పశువులు లవు ఆ పశువులలో ఒకానొకప్పుడు ఒక పశువును దొంగలు తీసుకొని పోయిన పక్షమందా గృహస్థునకు చాల దుఃఖమగుచున్న అట్లే దేవతలకు మీయొక్క పశువైన అజ్ఞాన గృహస్థుని యజ్ఞానము బ్రహ్మవిద్యచే యెప్పుడు నాశమగుచున్నదో అప్పుడు మీకు చాల దుఃఖమగుచున్నది హే దేవరాజేంద్ర ఎట్లు ఆ కుటుంబియగు గృహస్థుడు రాత్రి దినములు సావధానుడై చోరుల తొలగజేసి తన పశువుల రక్షణము జేయుచున్నాడో అట్లే బ్రహ్మవిద్యాప్రాప్తికొఱకు పురుషుడెప్పుడు బ్రహ్మచర్యాది సాధనముల చేయుచున్నాడో అప్పటినుండియే వాని యాసాధనములను భంగము చేయుటకు దేవతలు మీరు వానికనేక ప్రకారములగు ఉపద్రవముల చేయుచున్నారు సాధకుని బుద్ధిని విపరీతముగ చేయుట – ఇదే దేవతలయొక్క ఉపద్రవము

అందువలన బ్రహ్మవిద్యాభిలాషగల ముముక్షువు మొదటనే శ్రద్ధాపూర్వకముగ దేవతల యారాధనము చేయవలయును ఎప్పుడా యారాధనముచే దేవతలు ప్రసన్నులగుదురో అప్పుడే దేవతలు అధికారి జనులకు సద్బుద్ధిని గలుగజేసి బ్రహ్మవిద్యాసంబంధ సకల ప్రతిబంధకములనుండి రక్షణము చేయుచున్నారు ఈ వార్త అన్యశాస్త్రమందును చెప్పబడియున్నది —

న దేవా దండమాదాయ రక్షంతి పశుపాలవత్
యం హి రక్షితుమిచ్ఛంతి బుద్ధ్యా సంయోజయంతి తమ్ ॥

భావార్థము — పశుపాలకుడు చేతితో దండము తీసికొని సింహాదులనుండి పశువుల రక్షణము యెట్లు చేయుచున్నాడో ఆ విధముగ దేవతలు చేతితో దండము తీసికొని భక్తజనుల రక్షణము చేయరు మఱియు నిన వాని సద్బుద్ధి ప్రాప్తి చేయుచున్నారు. కనుక ముముక్షువు మొదటనే దేవతారాధనము చేయవలయును చేయనిపక్షమున బ్రహ్మవిద్యాప్రాప్తియందు అనేక ప్రకారవిఘ్నములను దేవతలు చేయుదురు. హే దేవరాజేంద్రా లోకమందు పశుహరణము చేయువారైన చోరులు ఆ కుటుంబి గృహస్థునకు అప్రియముగా గనబడెదరు అట్లే అజ్ఞాని జీవులను పశువులను బ్రహ్మవిద్యద్వారా హరణము చేయువారైన విద్వాంసులు మీకు ప్రియముగా గనబడరు సర్వదేవతల యాత్మయే జ్ఞానులు కాన వారియందు దేవతలకు ద్వేషము సంభవింపకున్నను చిత్తశుద్ధిచే రహితులైన ఏ కర్మాధికారి జీవులుగలరో వారిని ఏ విద్వాంసులు కర్మభ్రష్టులుగా చేయుచున్నారో వారియందు దేవతలకు ద్వేషము సంభవించుచున్నది ఈ వార్త శ్రుతియందును భగవంతుడు చెప్పెను —

"న బుద్ధి భేద జనయేదజ్ఞానా కర్మస నాం"

భావార్థము — చిత్తశుద్ధి హేతువై కర్మాధికారి జీవులను విద్వాంసుడు కర్మము నుండి నివృత్తము చేయగూడదు మరియు శుభకర్మమందు ప్రవృత్తము చేయవలయును ఈ భగవద్వచనమును ఏ విద్వాంసుడు ఉల్లంఘనము చేయుచున్నాడో వానియెడనే దేవతలు ద్వేషము చేయుచున్నారు హే దేవరాజేంద్ర బ్రహ్మవిద్యోత్పత్తి పూర్వము మీరు విఘ్నము చేసినను బ్రహ్మవిద్యాప్రాప్త్యనంతరము తద్విద్యాసంబంధ సర్వాత్మభావరూప ఫలమునకు ప్రతిబంధము చేయుటయందు మీరు సమర్థులు గారు. ఈ రీతిగా విద్వాంసుడు బ్రహ్మజ్ఞాని మీ ఆత్మగా నుండుట వలనను అద్వితీయ బ్రహ్మరూపముగా నుండుట వలనను మీ దేవతలకన్నను విద్వాంసుడే శ్రేష్ఠుడు

పూర్వము చెప్పిన ప్రకారముగ ఇటువంటి విద్వాంసుని యెదుటకు పోయి పుత్రాది అనాత్మ పదార్థములను ప్రియరూపముగ వర్ణనము చేయగూడదు హే దేవరాజేంద్ర పుత్రాది సకలానాత్మ పదార్థముల కంటె అత్యంత ప్రియుండై ఆనందరూపాత్మగలడు ఆ ఆనందరూపాత్మ అజ్ఞానియొక్కకూడ ఆత్మయైయున్నాడు అట్టి ఆ యాత్మ సెలవు గ చెప్పుచుండు ఆ యాత్మ ఆ యజ్ఞాని పురుషుని జన్మమరణాది సంసారమునుండి రక్షణము చేయుడు దృష్టాంతము — స్వయముగ వేదాధ్యయనము చేసినను గురుముఖమున వేదాధ్యయనము చేయనట్టి వేదభగవంతుడా బ్రాహ్మణుని పవిత్రము చేయడు అట్లే ఆనందరూపాత్మయు గురుశాస్త్రోపదేశముచే తన్నెఱుంగనట్టి జీవుని సంసారమునుండి రక్షణము చేయడు హే దేవరాజేంద్ర గురుశాస్త్రముల ద్వారా యజ్ఞాదికర్మ మెఱిగినను దనుష్ఠానము లేనిచో ది పురుషునకు స్వర్గాది ఫలప్రాప్తి గలుగజేయదు అట్లే వివేకాది సాధనముల గురుశాస్త్రములద్వారా నెఱిగినను అనుష్ఠానము లేనిచో నవి పురుషునకు జ్ఞానరూప ఫలప్రాప్తి గలుగజేయవు మఱియును హే దేవరాజేంద్ర ఆనందరూపాత్మ సెలవు క అశ్వమేధాది యజ్ఞములను చేయువాడై పురుషునకు ఆ యజ్ఞములు కించిత్కాలము వఱకు స్వర్గమందు సుఖప్రాప్తి చేయించి పుణ్యక్షయమైనపుడు పరమ దుఃఖప్రాప్తి చేయుచున్నవి కాబట్టి నిత్యానందప్రాప్తికోఱకు పురుషుడు అన్యసకలోపాయములను పరిత్యజించి ఆత్మజ్ఞానముకొఱకు ప్రయత్నము చేయవలసినది

హే దేవరాజేంద్ర ఏ పురుషుడాత్మజ్ఞానసంపాదనమందు సమర్థుడు కాడో అట్టివాడు ఉపాసనయు నిష్కామకర్మమును చేయవలసినది వాటి ప్రభావముచే చిత్తశుద్ధి ద్వారా ఈ లోకమందును బ్రహ్మలోకమందును వానికి బ్రహ్మజ్ఞానము ప్రాప్తమగును బ్రహ్మజ్ఞానప్రాప్తియే ఉపాసనకు ముఖ్యఫలము మఱియు హిరణ్యగర్భునితో సమానమైన ఐశ్వర్యము అవాంతర ఫలము ఏ పురుషుడు ఆనందరూపాత్మ సాక్షాత్కారము కోఱకు నున్నాడో అతడే సంపూర్ణ అనాత్మ పదార్థములను మనః ప్రాయముగ త్యాగము

చేయుచుంటిరి. ఓ దేవరాజేంద్ర! ఆనందరూపాత్మ వలెఁగాక ఏ పురుషుడు ఇతరమైన అనాత్మ పదార్థమును తెలియుచున్నాడో వానిని మహాత్ములు అనాత్ముడనుచున్నారు. అనాత్ముడైన బాలాకి బ్రాహ్మణుడు అజాతశత్రురాజుతో జరిగిన సంగతి నీవు వినియున్నావు కదా.

ఓ దేవరాజేంద్ర! ఈ స్థూలశరీరమందభిమానము గల జీవునకు నేత్రాదీంద్రియములచే స్థూలపదార్థ ప్రతీతి కలుగుచున్నది. దీనిని శాస్త్రమందు జాగదవస్థయని ఆ జాగదవస్థ జ్ఞాత జ్ఞానము జ్ఞేయము మఱియు ధ్యాత ధ్యానము ధ్యేయము — ఇత్యాది త్రిపుటి రూపమైయున్నది. అది సాక్షి చైతన్యముచే భాస్యము కనుక దృశ్యరూపము మఱియు ఏదేది దృశ్యమో అదియది అనాత్మయే యైయున్నది ఎట్లనగా — ఘటాది పదార్థములు దృశ్యములు కానవి అనాత్మయే. అట్లే త్రిపుటిరూప జాగ్రత్ప్రపంచమున్ను దృశ్యమగుటవలన అనాత్మయే స్వప్నావస్థయందలి గజాది పదార్థములు యోగ్యదేశకాలమందు పుట్టమి లేనవియు అనాత్మయే సుషుప్త్యవస్థయందు అజ్ఞానముచే విశిష్టుడైన జీవుడున్ను శుద్ధాత్మకంటె భిన్నమగుటచే అనాత్ముడే. ఇంద్రుడు — ఓ భగవన్ జాగ్రత్స్వప్న సుషుప్తులయందలి సకల పదార్థములు అనాత్మరూపముగా నుండినపుడు వానికన్న భిన్నమైనట్టి ఆత్మయొక్క స్వరూపమేది దధ్యంగుడు — ఓ దేవరాజేంద్ర ఏ ప్రకాశము తన ప్రకాశమందు అథవా ఇతర పదార్థ ప్రకాశమందు అన్యమైన ఏ యొక పదార్థమును అపేక్ష చేయదో అది శాస్త్రమందు స్వప్రకాశమనబడియె. అటువంటి స్వప్రకాశరూపుడే ఆత్మ. ఆత్మ భిన్నమగు సమ్పూర్ణమున్ను పరప్రకాశమే యైయున్నది. ఇంద్రుడు — ఓ భగవన్ ఈ స్వప్రకాశాత్మ లక్షణము సూర్యాది జ్యోతిర్మ త్ప్రకాశమందు అతివ్యాప్తియగును ఏలాగనగా — సూర్యాది ప్రకాశము తమ ప్రకాశమందును ఘటాది ప్రకాశమందును అన్య ప్రకాశాపేక్ష చేయదుగదా. దధ్యంగుడు — ఓ దేవరాజేంద్ర సూర్యాది జ్యోతిర్మత్ప్రకాశములు ఇతర ప్రకాశమును అపేక్ష చేయుచుండినను వానియందు స్వప్రకాశాత్మ లక్షణమునకు అతివ్యాప్తి గానేరదు (ఈ విషయము ప్రథమాధ్యాయమందు దీని విస్తరము గలదు ఆ దువల) ఓ దేవరాజేంద్ర ఏ స్వప్రకాశాత్మను సుషుప్తియందు హృదయదేశమున స్వప్నమందు కంఠదేశమున జాగ్రత్తునందు నేత్రమున నివాసము శాస్త్రముచే కథనము చేయబడినదో ఆ స్వప్రకాశాత్మను యే ఆత్మయొక్క నివాసము విశేషరూపముచే నేను నీకుపదేశము చేసెదను.

పూర్వము తృతీయాధ్యాయమందు దేవరాజేంద్రుని భయముచే కాశి ఋషి "సత్యస్య సత్యం" — అనునట్టి బ్రహ్మముయొక్క రహస్యనామముయొక్క అర్థ హిత ఉపదేశము శిష్యులకు చేయుడాయెనని వచింపబడెను ఇపుడు తదర్థము స్పష్టముగ రూపింపబడుచున్నది ఓ దేవరాజేంద్ర సుషుప్తి పొందిన జీవుయొక్క జ్ఞానేంద్రియ

కర్మేంద్రియ అంతఃకరణములు అజ్ఞానమందు లయమై సుషుప్త్యవస్థ నివృత్తమై పిదప మరల నుత్పన్నమగుచున్నవి ఏదే ఉత్పత్తినాశములుగల పదార్థమో అది యది ఘట న్యాయముగ అసత్యమగును సుషుప్తియందు ప్రాణమునకు లయము గానందున ప్రాణము సత్యమని తోచినను ఆ దహరోపాస్యము వాస్తవముగ సత్యమగుటలేదు అనాత్మయైన ప్రాణముకన్నను ఉత్కృష్టము ప్రాణమాత్మకన్న అపకృష్టము ఈ యభిప్రాయముచే నే శ్రుతియందు బ్రహ్మము సత్యస్య సత్య మనబడియె అచ్చట ప్రథమ సత్య శబ్దముచే ప్రాణసహిత సంపూర్ణ భూతభౌతిక ప్రపంచమును గ్రహింపవలెను ఆ ప్రపంచరూప కార్యమునకు ఆ దహరోపాస్యము విరోపాదనమగుటవలన సత్యముకన్న సత్యముగా నున్నాడు

ఇందుండు — హే భగవన్ ప్రాణసహిత ప్రపంచము అసత్యమగుటవలన సత్యమగుట సంభవింపదుగదా దధ్యంగుడు — హే దేవరాజేంద్ర అద్వితీయ బ్రహ్మమును సాక్షాత్కరించుటకొఱకు ఆ బ్రహ్మమునకు రెండు రూపములు శ్రుతిచే చెప్పబడియె వానిలో — ప్రత్యక్ష ప్రమాణమునకు యోగ్యమగుటవలన బ్రహ్మము సద్రూపము బడును పరిచ్ఛేదరహితమగుటవలన స్థితిమంతయనబడును అవయవరచనాయుక్తమగుటవలన మూర్తమనబడును నాశవంతమగుటవలన మర్త్యమనబడును ఈ ప్రకారముగ సత్ స్థితిమంత మూర్త మర్త్యములను నాలుగు విశేషణములచే యుక్తమగు దిబ్రహ్మమునకు ప్రథమరూపము అచ్చట సద్రూపమునకు సారము సూర్యమండలము అది జీవులకు ప్రత్యక్షజ్ఞానమునకు విషయమగు తత్ప్రభావముగల పరమేశ్వరుని విగ్రహము అందువలన సూర్యమండలము రూపాదులకు ప్రకాశకమైయున్నది

ఇపుడు నాల్గు విశేషణములచే యుక్తమైనట్టి బ్రహ్మముయొక్క ద్వితీయరూపము చెప్పబడుచున్నది — అది పరోక్షమగుటవలన కేవలశాస్త్రప్రమాణముచే నెఱుంగదగినదగుటవలన శ్రుతిచే త్యత్త బడినది మఱియు సర్వత వ్యాపకమగుటవలన వ్యాపకమనియు గతిమంతమనియు అవయవరహితమగుటవలన అమూర్తమనియు నాశరహితమగుటవలన అమృతమనియు నబడియె ఈ ప్రకారముగ త్యత్ గతిమంత అమూర్త అమృతములను నీ నాల్గు విశేషణములచే యుక్తమగు బ్రహ్మమునకు ద్వితీయరూపము చెప్పబడినది అట సూర్యమండలస్థిత హిరణ్యగర్భుడు త్యత్ శబ్దమునకు సారరూపార్థమైయున్నాడు ఎందుకనగా హిరణ్యగర్భుని శరీరారంభమునకు సూక్ష్మభూతముల యుత్పత్తియగును ఇట్లు చెప్పుటచే సత్ త్యత్ రూపమగు బ్రహ్మముయొక్క అధిదైవరూప ద్వితీయస్వరూపమునకు నిరూపణమై ఇపుడు అధ్యాత్మరూపములగు రెండు స్వరూపములకు నిరూపణము గావింపబడుచున్నది — హే దేవరాజేంద్ర అధ్యాత్మరూపమైన ఈ సంఘాతమందు స్థితిగల బ్రహ్మమునకు రెండు రూపములు గలవు

అందు చక్షువు సర్వపదార్థమునకు సారము దక్షిణనేత్రస్థపురుషుడు త్వక్ పదార్థమునకు సారము ఇ రమూలైన పంచభూతములు అపారరూపము గలవై యున్నవి

ఇపుడు సచ్ఛబ్దార్థము త్యత్ శబ్దార్థము చూపబడుచున్నవి — పృథ్వీ జల తేజములను నీ మూడు భూతములు ప్రత్యక్షజ్ఞానమునకు విషయమగుటవలన సత్తనబడినవి మఱియు వాయువు ఆకాశము పరోక్షజ్ఞానమునకు విషయమగుటవలన త్యత్తనబడినవి ఇపుడు స్థూలసూక్ష్మ సమిష్టివ్యష్టుల అభేదనిరూపణము గావింపబడుచున్నది — హే దేవరాజేంద్ర సూర్యమండలము దక్షిణనేత్రము పృథ్వీ జలము తేజము — ఇవి పరస్పర మభిన్నములు అట్లే సూర్యమండలస్థితపురుషుడు దక్షిణనేత్రస్థిత పురుషుడు మూర్తపురుషుడు పరస్పరాభిన్నులు ఇంద్రుడు — హే భగవన్ స్థూలమును పృథ్వీ జల తేజరూపముగాను సూక్ష్మమును వాయురాకాశరూపముగాను అంగీకరించినపుడు స్థూల సూక్ష్మముల రెంటికిని శరీరరూపత్వము సంభవించదు గాన అపుడు శ్రుతియందు సర్వశరీరములను పంచభూతరూపములని చెప్పుటకు విరోధమగును గదా? బ్రహ్మగురుడు — హే దేవరాజేంద్ర పంచీకరణ ప్రక్రియ రీతిగా పృథ్వీ జల తేజములను నీ మూడు భూతములందు వాయ్వాకాశములైన రెండు భూతములు విద్యమానముగ నుండుటవలన స్థూలమునకు శరీరరూపత సంభవించును మఱియు వాయ్వాకాశములను నీ రెండు భూతములందు స్థూలభూతములు విద్యమానముగ నుండుటవలన సూక్ష్మశరీర రూపతయు సంభవించును

హే దేవరాజేంద్ర పూర్వ పూర్వ వాసనచేత జన్యమైన సూక్ష్మశరీరమునకు నానారూపములు యగుచున్నవి ఆ సమస్త రూపములను చెప్పుటకు శ్రుతియును సమర్థము కాదు శ్రుతిచే కొన్ని చెప్పబడియున్నవి వానిలో కొన్నిటిని చెప్పెద వినుము — రజోగుణయుక్తుడై స్త్రీ ఆది పదార్థములను ఎపుడు చూచునో అపుడు పురుషుడు హరిద్రవస్త్రమువలె పీతవర్ణుడగును సత్త్వగుణ ప్రభావముచే శ్రద్ధాదిగుణసహితుడై శ్రవణము చేయునో అపుడు కొంచెము శ్వేతవర్ణుడగును ఏకాంతదేశమందు స్థితమైనను రజోగుణ ప్రభావముచే ఎపుడు విషయచింతనము చేయునో అపుడు రక్తవర్ణుడగును మఱియును ఎపుడు పురుషుడు శుద్ధసత్త్వగుణ యుక్తుడగునో అపుడు హిరణ్యగర్భునివలె విద్యుత్సమాన ప్రకాశము గలవాడగును హిరణ్యగర్భునివలె సర్వపదార్థ విషయకజ్ఞానము గలవాడగును హే దేవరాజేంద్ర సకామపురుషునకును ఉపాసనాప్రభావముచే హిరణ్యగర్భ న్యాయముగ సర్వజ్ఞత ప్రాప్తమగును కాని ఆ సర్వజ్ఞత మా కర్మముచే జన్యమగుట వలన అనిత్యమగును కనుక ముముక్షుజనులు ఆ సర్వజ్ఞతయొక్కయు అభిలాష చేయ గూడదు అభిప్రాయము — పదార్థ కామన ఆత్మరూపానందమునకు ప్రతిబంధకము ఇపుడు మూర్తామూర్త ద్వివిధరూపముల నిషేధమునకై వానియందు అవిద్యాకార్య

లక్షణము చూపుచున్నాను - హే దేవరాజేంద్ర! ఎట్లు తంతుకార్యమైన ఘటమంతయు తంతువు అనుగతమైయున్నదో అట్లే అవిద్యాకార్యమగు స్థూలసూక్ష్మప్రపంచమందును అవిద్య అనుగతమైయున్నది. మఱియు ఎట్లు ఘటాదిపదార్థములున్ను తత్కారణమైన తత్త్వాదులున్ను దృశ్యమై అనాత్మయైయున్నవో అట్లే స్థూలసూక్ష్మప్రపంచమున్ను తత్కారణమైన యవిద్యయు దృశ్యమై అనాత్మయైయున్నవి. ఇంద్రుడు — హే భగవన్! స్థూలసూక్ష్మప్రపంచమున్ను అవిద్యయు దృశ్యమగుటవలన ఆత్మగాకపోనిండు తదభావరూపమై ఏ నిషేధమున్నదో అది ఆత్మ యెందులకు కాగూడదు. దధ్యంగుడు — హే దేవరాజేంద్ర! ఎట్లు ప్రపంచరూపకార్యమున్ను తత్కారణమైన అవిద్యయు ఆత్మకావో అట్లు వానియొక్క నిషేధమున్ను ఆత్మకాదు. ఏలాగు అనగా — ఏ వస్తు ప్రతియోగియగునో ఆ వస్తువే తదభావమునకును యగును. ఎట్లు శుక్తియందు రజతము కల్పితమో తదభావమున్ను కల్పితమో అట్లే అనాత్మప్రపంచమున్ను కల్పితము తదభావమున్ను కల్పితము. హే దేవరాజేంద్ర! ఈ ప్రకారముగ సర్వానాత్మప్రపంచమును నిషేధముజేసి ఆనందరూపాత్మయొక్క ఉపదేశము నేను నీకు చేయుచున్నాను. దీనికంటె నధికమగు ఉపదేశము ఏ బ్రహ్మవేత్తయగు గురువున్ను తన శిష్యునకు చేయడు. బ్రహ్మవేత్తలగు సమస్త గురువులు ప్రపంచనిషేధద్వారముననే ఆత్మోపదేశము చేయుదురు.

ఇంద్రుడు — హే భగవన్! ప్రపంచనిషేధముచేగాక — నీవే ఆనందరూపబ్రహ్మమని విధిముఖముచే ఆత్మోపదేశము గురువు ఎందుకు చేయడు. దధ్యంగుడు — హే దేవరాజేంద్ర! ఈ యాత్మ మనోవాక్కులకవిషయమగుటవలన విధిముఖముచే తదుపదేశము చేయుటకు ఎవ్వడును సమర్థుడుకాడు. అభిప్రాయము — విధిముఖ నిషేధముఖ భేదముచే బ్రహ్మోపదేశము ద్వివిధము. అది - ఆ తత్త్వమసియగు ఆత్మ సత్యరూపమైయున్నాడు నిత్యరూపమైయున్నాడు జ్ఞానరూపమైయున్నాడు ఆనందరూపమైయున్నాడు పరిపూర్ణరూపమైయున్నాడు — ఈ ప్రకారముగు ఉపదేశము విధిముఖోపదేశమనబడును. మఱియు — ఈ యానందరూపాత్మ కార్యరూపముకాదు కారణరూపముకాదు స్థూలరూపముకాదు సూక్ష్మరూపముకాదు — ఈ ప్రకారముగు ఉపదేశము నిషేధముఖోపదేశమనబడును. ఇపుడు నిషేధముఖోపదేశమునకు ఉత్కృష్టత చెప్పుటకొఱకు విధిముఖోపదేశమందు అపకృష్టత చూపెదను.

హే దేవరాజేంద్ర! నీవు బ్రహ్మరూపము నేను బ్రహ్మరూపము - ఈ ప్రకారముగ విధిముఖముచే నేను నీకు పూర్వము బోధ చేసితి. ఆ విధిముఖబోధ శబ్దవృత్తిజన్యమైయున్నది కనుక మనోవాక్కులకవిషయమైన ఆత్మయందు ఆ విధిముఖబోధ సంభవింపదు. అథవా — "తత్త్వమసి" ఈ ప్రకారముగ విధిముఖముచే ప్రవృత్తమైన ఏ

శోధగలదో దానియందు తత్పదార్థమునకును త్వంపదార్థమునకును పరస్పరాభేదము ప్రతీతమగుచున్నది అది సంభవింపదు ఏలాగుననగా — తత్పదమునకర్థము మాయావిశిష్టుడైన ఈశ్వరుడు వాయందు సర్వజ్ఞతయు పరోక్షతయు గలదు మఱియు త్వంపదమునకర్థము అవిద్యావిశిష్టజీవుడు వాయందల్పజ్ఞతయు అపరోక్షతయు గలవు ఈప్రకారముగ విరోధిధర్మములుగల తత్త్వంపదార్థములకు పరస్పరాభేదము సంభవింపదు ఇట్టిసంశయనివృత్తికొఱకును అభేదసిద్ధికొఱకును తత్ త్వం ఈ రెండు పదములందును భాగత్యాగలక్షణము కల్పింపవలసినది అప్పుడు తత్పదవాచ్యుడైన ఈశ్వరునియందు రెండు భాగములు అంగీకరించి వానిలో నొకదానినే చైతన్యభాగము గ్రహణముచేసి మాయాసహిత సర్వజ్ఞత్వాది ధర్మములుగల నొకభాగమును పరిత్యాగము చేయవలసినది అట్లే త్వంపదవాచ్యుడైన జీవునియందు రెండుభాగములంగీకరించి వానిలో ఒక చైతన్యభాగమునే గ్రహణముచేసి అవిద్యాసహిత అల్పజ్ఞత్వాధర్మములుగల ఒక భాగము పరిత్యాగము చేయవలసినది ఆ రెండు చైతన్యభాగములకు పరస్పరాభేదము సంభవించినది ఈ ప్రకారముగ లక్షణావృత్తియంగీకరించి చేయబడు విధిముఖోపదేశము శ్రమకారకము

అథవ — విధిముఖముచే చేయు ఆత్మోపదేశమందు, అనుమాన ప్రమాణాపేక్షారూప గౌరవదోషము ప్రాప్తమగును ఏలాగుననగా — సచ్చిదానందస్వరూపుడైన ఏ త్వంపదార్థము లదో దానికెట్లు అధికారి పురుషు స్వరూపమందు భేదము లేదో అట్లే సర్వజీవుల యాత్మయందును భేదము లేదు తత్పదార్థమందును దాని భేదము లేదు ఈ ప్రకారార్థమును సిద్ధిపఱచుటకై అనుమానప్రమాణము నపేక్ష చేయుట సంభవించును ఆ యనుమానముయొక్క ప్రకారము — త్వంపదార్థరూపుడైన జీవుడు పరమాత్మకంటె వేఱుకాడు సచ్చిదానందరూపుడగుటవలన అధికారి ఆత్మ న్యాయము ఈ ప్రకారమగు అనుమానప్రమాణాపేక్ష విధిముఖోపదేశమందు గలదు కనుక విధిముఖోపదేశము అపకృష్టము అథవా — విధిముఖోపదేశమందు తత్పదార్థముయొక్కయు త్వంపదార్థముయొక్కయు శోధములేక రెంటికి పరస్పరాభేదము సిద్ధిపడదు పదార్థద్వయశోధనము అవశ్యముగా చేయవలసినదే మఱియు నది దేహాది జడపదార్థముల వ్యావృత్తి యుక్తిరూపానుమానములేక సిద్ధిపడదు కావున దేహాది జడపదార్థముల వ్యావృత్తికొఱకు అనేక ప్రకారానుమానముల యొక్క అపేక్ష చేయుట ప్రాప్తమగును అథవా — విధిముఖోపదేశముకొఱకు ఏయే అనుమానముయొక్క అపేక్షయగునో ఆయా అనుమానము స్వతంత్రమై ఏ యొక అర్థమును సిద్ధిపఱచేయదు. మఱేమనిన అన్యప్రమాణాపేక్షచే సిద్ధిపఱచేయును

ఎందుకనగా అనుమానశబ్దమందు "అను" "మాన" అను రెండు పదములు గలవు అను యనగా వెనుక మానమనగా ప్రమాణము అక్షులన [illegible]

ప్రమాణాపేక్ష చేసినచో అనుమాన ప్రమాణము సిద్ధించును. దీనిచే యేమి సిద్ధించుననగా జీవుడు సచ్చిదానందరూపుడగుటవలన బ్రహ్మముకన్న యభిన్నుడు. అధికారి ఆత్మయొక్క న్యాయము. ఈ ప్రకారముగ జీవబ్రహ్మాభేద సాధకమైన ఏ యనుమానము గలదో దానిని మఱియును దేహాదులు ఘటాదుల న్యాయమున అనాత్మయగుటవలనను జడమగుటవలనను దృశ్యమగుటవలనను పరిచ్ఛిన్నమగుటవలనను ఇటువంటి దేహాదులందు అనాత్మతాసాధకములగు యనుమానములకును మొదట ఏదోయొక మూలరూపమగు ప్రమాణము చెప్పవలసియుండును. ఎట్లు ధూమరూప హేతువువలన అగ్నియొక్క జ్ఞానమగుచోట మొదటనే మహానసాదులందు ప్రత్యక్షప్రమాణముచే ధూమరూప హేతువందు అగ్నివ్యాప్తిజ్ఞానముగాచో ధూమరూప హేతువుచే పర్వతమందు అగ్నియొక్క జ్ఞానము కాదో అట్లే ఇచ్చటను జడత్వాది హేతువులచే దేహాదులకు అనాత్మతానుమానమందు (జడత్వరూప సాధ్యమునకు వ్యాప్తిజ్ఞానముకొఱకును జడత్వాది హేతుజ్ఞానముకొఱకును అన్యమైన ఏదోయొక ప్రమాణముయొక్క అపేక్ష గలదు. అచ్చట ప్రత్యక్షప్రమాణమైనచో అనుమానమునకు మూలము కాదు. ఎందుకనగా — దృష్టాంతరూప ఘటాదులందు ఘటజ్ఞానమగుటవలన జడత్వాది హేతువేమో సిద్ధించునుగాని అనాత్మతారూప సాధ్యమునకు ఘటాదులందు ప్రత్యక్షము కాలేదు. అథవా — జడత్వరూప హేతువుచే దేహాదులందు అనాత్మతా సాధకమైన అనుమానమందు దృష్టాంతరూప ఘటాదులకు అనాత్మతయు ప్రత్యక్షప్రమాణముచే జ్ఞాతమైనను ఆ యనాత్మ ఘటాదులందే యుండును ఘటాదులకన్న భిన్నములైన దేహాదులందుండదు. ఎట్లు ఘటమును విషయముచేసెడి ఏ ఘటజ్ఞానముగలదో ఆ జ్ఞానము ఘటమందున్న స్తంభతా ధర్మమును విషయము చేయదు. అట్లైనను ఆ స్తంభతా ధర్మము స్తంభమునుండి నివృత్తము గాక స్తంభమందెట్లుండునో అట్లే ఘటాది దృష్టాంతమందు అనాత్మతాధర్మము గాకపోయినను ఆ యనాత్మతాధర్మము దేహాదులందుండును. ఈ విపర్యయము చేయుటయందు బాధకమైన ఏయొక తర్కము లేదుకదా.

ఇంద్రుడు — హే భగవాన్ ఆత్మ చైతన్యమైన పక్షమందు మఱియు దేహాత్మయైన పక్షమందు ఆ దేహమందు జడత కానవలసియుండె దేహమందో జడత ప్రత్యక్షముగ ప్రతీతమగుచున్నది కనుక దేహమాత్మ కాదు. ఈ ప్రకారముగల తర్కము దేహాత్మతకు బాధకమగునుగదా. దధ్యంగుడు — హే దేవరాజేంద్ర నాస్తికులైన చార్వాకులు ఆత్మతాధర్మము దేహమునకు స్వభావమే యనుచున్నారు. వారి యెదుట ఈ నీ తర్కము సంభవింపదు. ఏలాగనగా — ఎట్లు ఘటాదులందుగల జడత్వ దృశ్యత్వ ధర్మములు ఘటాదుల స్వభావమును నివృత్తము చేయవో అట్లే దేహాదులందుగల జడత్వ దృశ్యత్వ ధర్మములున్ను దేహముయొక్క ఆత్మతాస్వభావమును నివృత్తము చేయవు.

అథవా — నైయాయికమతమందు సత్తయనుజాతి ద్రవ్య గుణ కర్మములను మూడు పదార్థములందు గలదు. ఐనను ఆ సత్తయనుజాతి ద్రవ్యాదుల స్వభావమును అన్యథా చేయదు. అట్లే జడత్వ దృశ్యత్వాది ధర్మములు ఆత్మయందును అనాత్మయందును గలవు. అవి ఆత్మయొక్కయు అనాత్మయొక్కయు స్వభావమును అన్యథా చేయవు. ఇటువంటి కథనము చేయువారైన దేహాత్మవాదులగు చార్వాకులకు బాధకమైన ఏయొక తర్కమును లేదు. అభిప్రాయము — ఎచ్చట ధూమరూప హేతువుచే అగ్నియొక్క అనుమాన మగునో అచ్చట ధూమరూప హేతువు కార్యమైయున్నది. మఱియు అగ్ని ధూమమునకు కారణమైయున్నది. అగ్నిలేక ధూమస్థితిని అంగీకరించు పక్షమందు ధూమాగ్నుల పరస్పర కార్యకారణభావము గలుగదు. ఈ ప్రకారమగు తర్కము ఇచ్చట బాధకమైయున్న మఱియు నీ ప్రసంగమందు అనాత్మరూప సాధ్యములేక జడత్వ దృశ్యత్వాది ధర్మము లను అంగీకరించినపక్షమందు దీనియందేయొక బాధక తర్కమున్ను లేదు. ఏలాగు ననగా — జడత్వ దృశ్యత్వాది ధర్మములకు ఎప్పుడనాత్మతాధర్మము కారణమగునో అప్పుడా యనాత్మతా ధర్మరూప సాధ్యము లేక జడత్వ దృశ్యత్వాది ధర్మరూప హేతువుండదు. వానికైననో కార్యకారణ భావము లేదు. కనుక ఆత్మయందు జడత్వ దృశ్యత్వాది ధర్మముల యంగీకారము చేయుటయందు ఏయొక బాధక తర్కము దేహాత్మ వాది పొందకలేదు.

ఇంద్రుడు — హే భగవన్! ఆత్మయొక్క అనుభవము సర్వత్ర చైతన్యరూపము చేతనే గలదు. కనుక జడదేహమునే ఆత్మయనిన పక్షమందు ఆ యనుభవమునకు విరోధ మగునుగదా? దధ్యఙ్ఙుడు — హే దేవరాజేంద్ర! ఆత్మయొక్క చైతన్యరూపముచే అనుభవ మేదియగునో ఆ యనుభవమందు కరణమేమియగును? శ్రోత్రాది బాహ్యేంద్రియ ములు కరణమా? మనస్సు కరణమా? ప్రథమపక్షము సంభవించదు. ఏలాగు ననగా — బాహ్యమైన అనాత్మపదార్థములను విషయము చేయుటవలన నేత్రాదులు బాహ్యే ంద్రియము లనబడినవి. వానిచే ఆత్మ చైతన్యరూపముచే గ్రహింపబడదు. ద్వితీయపక్ష మున్ను సంభవింపదు. ఏలాగుననగా — మనస్సు ఆత్మను చైతన్యరూపముచే గ్రహ ణము చేసినపుడు ఆత్మయందు జడత్వాది ధర్మములకు విరోధమగును. ఆ మనస్సే ఆత్మను చైతన్యరూపముచే గ్రహణము చేయదు. మఱియని 'అహమస్మి' ఈ ప్రకారముగ ఆత్మ యొక్క సత్తామాత్రమునే మనస్సు గ్రహణము చేయును. ఈలాగైనను ఆత్మయందు జడత్వాది ధర్మములకు నివారణము గాలేరదు.

ఇంద్రుడు — హే భగవన్! అహమస్మి యీ ప్రకారజ్ఞానము ఆత్మయొక్క చైతన్యరూపతను విషయము చేయకుండినను అహం జానామి యీ ప్రకారజ్ఞానము చైతన్యరూపతను విషయము చేయుచున్నదిగదా? దధ్యఙ్ఙుడు — హే దేవరాజేంద

తా కూలరోగముచే ముఖము కు రక్తతయైట్లు మ రోగముచే ఆత్మయందు త్పత్తి దై చైతన్యమును అహం జానామి యను జ్ఞా ము విషయము చేయుచున్నది గాని శుద్ధాత్మ స్వరూపభూ చై న్యము విషయము చేయదు యీలాగైన ఆత్మసంబంధ జడత్వ ధర్మము కు విరోధియై యేచైతన్య గలదో దానినే ప్రత్యక్ష ప్రమాణము విషయము చేయదు

అథవా — ఎప్పుడాత్మ బంధ చై న్యము దే ప్రత్యక్ష ప్రమాణము కు ప్రవ త్తి గాకపోవునో అపుడు నిత్యాపరోక్షమై ఆత్మ బ ధ వా పకతాది ధర్మములందు ప్రత్యక్షప్రమాణము కు ప్రవృత్తి యెట్లగును కానేకాదు ఇట్లనుటచే ేమి సిద్ధించుచున్న ద గా — విధిముఖోపదేశము కు హేయము చేయుటకొఱకు ప్రవృత్తమై ఏ పూర్వోక్తానుమా ముగ దో ఆ యనుమా ము కు మూలకా ణ ప్రత్యక్ష ప్రమాణము దు సంభవి పదు మూలకారణత లే దై ఆ యనుమా ము ఆత్మ బ ధ ర్ణయము ద ప్రవృత్తము కాదు నక పూర్వో త దోష ప్రవృత్తికొఱకు శుతి ప్రమాణముచే ఆ యనుమానమునకు మూలకా ణముగ వ సి ఆ శుతి — త్య జ్ఞా మ త బ్రహ్మ ఆ ందో బ్రహ్మ భావార్థము బ్రహ్మము స త్యరూపము బ్రహ్మము జ్ఞా రూపము బ్రహ్మము ఆ రూపము బ్రహ్మము ఆ దరూపము ఈ శ్రుతిరూప మూలప్రమాణము కారము చేసి పక్షమ దు పూర్వోక్తానుమా ము విధిముఖోపదేశమ దు సహాయమ్ము చేయును అథవా ఏ శ్రుతి ప్రమాణమూరియొక్క సహాయముచే అనుమా ము సహాయము చేయునో ఆ శుతి వా క్యమే నిషేధముఖోపదేశమునకు ప్రధానత చెప్పుచున్నది ఏలాగుననగా తా పదములయొక్క శక్తివృత్తిచే శుద్ధబ్రహ్మమ దు ప్రవృత్తి - విద్వానునిచేతను అం క పబడలేదు మఱిము న భాగత్యాగ లక్షణచేతనే అంగీకరింపబడెను అచ్చట త శబ్దము అ్ యమును జ్ఞా బ్దము అజ్ఞానమును వ్యావృత్తిచేసి బ్రహ్మమును బోధ చేయుచున్నవి అన శబ్దమును ఆ ద బ్దమును అలాగే అంకమును దుఃఖమును వ్యా త్తిచేసి బ్రహ్మమును బోధ చేయుచున్నవి ఈ ప్రకారముగానే సమస్త శ్రుతి వాక్యములు షేధ ముఖోపదేశము చే పాధా న్యత బోధ చేయుచు న్నవి

ఇ దుడు — హే శ శుతి వాక్యములు ఎ దు ల నిషేధ ముఖముచే బ్రహ్మమును బోధ చేయుచు న్నవి దధ్యంగుడు — హే దేవర ద్ర ఈ యద్వితీయ బ్రహ్మము భేదర యహితమై స్వమహిమయ దు స్థితమైయున్నది ఇటువ టి రుణ బ్రహ్మమును శుతి వాక్యము ఏనో యొక గుణవిశిష్టరూపముచే బోధ చేసి పుడు శుతి య దు ఆ ప్రమాణ దోషము ప్రాప్తమగును ఎట్ల గా ఎత్వధర్మ వాత రజ్జువును సర్పరూపముచే బోధి చు వాక్యమును లోకమ దెట్లు అప్రమాణమనుచున్నారో ఆ టే

సకల ధర్మరహిత నిర్గుణ బ్రహ్మమును ఏదో రాయక వి ష్టరూపముచే బోధింమ విధి వాక్య మున్ను అప్రమాణమగును కనుక సత్యాది సమస్త విధివాక్యములును నిర్గుణ బ్రహ్మమును నిషేధముఖముగ బోధి చుచున్నవి

ఇ దుడు — హే భగవన్ సకల భేదరహితాద్వితీయబ్రహ్మము లోకమం ద ప్రసిద్ధము ఆ యప్రసిద్ధ బ్రహ్మమును శాస్త్ర మెట్లు బోధ చేయును దన్య గుడు - హే దేవరాజే ద్ర లోక ప్రసిద్ధార్థమునే శాస్త్రము బోధ చేయుచు న్నదను నియమము లేదు అప్రసిద్ధార్థమునున్ను బోధ చేయును ఎట్లు యాగాప ర్వార్థము లోకమందు ప్రసిద్ధము గాకు డి ను యాగాప తత్పతి" అను వేద వ ముచే స సాక్షాత్ర వి ష్ట కాష వి శేషము స్త భము యాగాపశబ్దార్థముచే ప్రతీతమగుచు న్నదో అట్లే లోకమందు అద్వి తీయ నిర్గుణ బ్రహ్మము అ ప్రసిద్ధముగాన డినను స్య జ్ఞానమ ంత బ్రహ్మ" ఇత్యాది శ్రుతి వచనముల దలి విశ్వాసముచే బుద్ధిమ తులకు ఆ నిర్గుణ బ్రహ్మము ఎఱుగుటకు యోగ్యమైయు న్నది హే దేవరాజే ద ఈ యాన దరూపాత్మయొక్క బోధ కొఱకు శాస్త్రమునకు విధిముఖ నిషేధముఖమను ద్వివిధ ప్ర త్తిగలదు ఈ ద్వివిధ ప్రవృత్తియు అధికా ఒనుల బుద్ధ్యనుసార మగుచున్నది హే దే రాజే ద ఒక ధ కుడగు పురుషుడు గోశాలకుపోయి నా ఆవు ఎద్ది యని గోపాలుని యడి నప్పుడు ఆ గోపాలుడు వాని ఆవుయొక్క ఠ ను శృ గముల బట్టి ఇదిగో నీ ఆవు" యని వా చూపును ఈ ప్రకారమగు శృ గ గాహక న్యాయము విధిశాస్త్రము బడి ది. ఎట్లనగా నీ హ స్తమందు ఆమలకఫలము గలదు అనునది లౌ క ిధివా క్యము అ ప్రకార విధివాక్యము ఆన ద రూపాత్మను బోధన చేయుచు ఎ దు నగా — ఈ యాత్మ మనోవాక్కుల కవిషయుడు కనుక సత్య జ్ఞా మన తం బ్రహ్మ ఇత్యాది విధివాక్యములున్ను అసత్యాదులకు వ్యావృత్తి కలుగజేయు ద్వా ము చే శుద్ధాత్మయ దు ప్రవృత్తమగుచున్నవి. మఱియును హే దేవరాజే ద్ర భా తపురుషునిచే ఎఱుంగబడి నైన పదార్థములయొక్క నిషేధము జేసి వ శేషమగు వా స్తవమైన లక్ష్యపదార్థమును బోధన చేయు ట్టిది నిషేధశాస్త్ర మనబడినది దృష్టా ము - అశ్వరథాది నానాప్రకార సేనాసహితముగా యొక్క రాజు పోవుచు డగా రాజు నెఱుంగక మూఢబాలకు డొకడు తన పితను ఈ సమాజమ దు రాజెవడ ని యడుగుచున్నాడు అపుడాపిత ఆ బాలకునకు మొదటనే ఇతడు రాజని చెప్పక అశ్వరథ సేనాదు దు ఒక్కొక్క పదార్థమునుజూపి ఇతడు రాజుకాడు ఇతడు రాజుకాడని చెప్పుచు రాగా ఈ ప్రకా ముగ సకల సేనయొక్క నిషేధము కాగా కడపట వ శేషమైన రాజును బాలకు డెఱుగుచున్నాడు ఇట్లే నిషేధశాస్త్ర మున్ను సకల నామరూపాత్మ ప్రప చమును నిషేధము చేయుచు న్నది ఆ నిషేధాన రము ఈ యధికా పురుషుడు స ల ప్రప చమునకన్న విలక్షణరూపమైన ఆత్మను తానేయని నిశ్చయి చుచున్నాడు నుక ఓ దేవరాజే ద్ర యీ నిషేధముఖోపదేశమే ఆత్మ

బోధనమందు ప్రవేశము యీ నిషేధముఖోపదేశముచేగాక నిర్గుణ పరమాత్మను ఎవడు బోధన చేయగల్గును ఎవడును బోధచేయ సమర్థుడుకాడు

హే దేవరాజేంద్ర మహావాక్యముకు లక్ష్యరూపమైన అద్వితీయాత్మ మనోవాక్కులకవిషయము మఱియును ప్రవృత్తి నిమిత్తములగు ఏ జాతి గుణ క్రియాదులు గవో ఆ క్రియాదులచే ఆత్మ హీనుడగుట వలన లౌకికవిధివాక్య న్యాయముగా సర్వ విధివాక్యములు ఆ యాత్మను సాక్షాత్ప్రతిపాదనము చేయుటకు శక్యములు కావు ఇటువంటి అద్వైతాత్మను ఏ పురుషుడును మనసుచే విషయము చేయడు ఇట్టి అద్వితీయాత్మను బోధన చేయుటకొఱకు ఎపుడు వేదశాస్త్రము స్థూల సూక్ష్మరూప సకల ప్రపంచమును నిషేధము చేయునో అపుడే ఆ యానందరూపాత్మయగు దేవుడు తానే అధికారి పురుష హృదయమందు ప్రకాశమానమగును దృష్టాంతము — దీపము మందిరమందు పా అది నేత్రముల నా చు ఆ ధకారమును మాత్రము నివృత్తి చేయుచున్నది ఇదే ఆ దీపమునకు ప్రయోజనము అంధకార నివృత్తియైన తరువాత నేత్రములుగల పురుషుడే స్వతంత్రముగా ఘటపటాది పదార్థములను చూచుచున్నాడు అట్లే ఈ భావాభావరూపము కార్యకారణరూపము పూర్ణజగత్తు ఆత్మకాదని ఎపుడు నిషేధ శాస్త్రము కథనము చేయుచున్నదో అపుడధికారి పురుషుడు తత్కాలము తానే ఆత్మసాక్షాత్కారము పొందుచున్నాడు ఈలాగునే అద్వితీయాత్మ బోధనకొఱకు ఈ నిషేధముఖోపదేశమే ఉత్కృష్టము ఎట్లు విధిముఖోపదేశమందు తత్త్వం పదార్థ శోధనముకు అనుమానాది ప్రమాణాపేక్షగదో అట్లు నిషేధముఖోపదేశమందు అనుమానాది ప్రమాణాపేక్ష లేదు

ఇంద్రుడు హే భగవన్ "నేతి నేతి" యను శ్రుతివాక్యముచే మూర్తామూర్త ప్రపంచము నిషేధము చేయబడినది ప్రపంచముకన్న భిన్నమైన పదార్థమును శ్రుతి నిషేధము చేయలేదు అందుచే ఆ పదార్థములతో ఆత్మకు తాదాత్మ్య సంబంధముగుట వలన అధికారి పురుషులకు శుద్ధాత్మరూపముచే ఆత్మయొక్క భావము గాదు దేవత యడుగగా దధ గురుడు — హే దేవరాజేంద్ర కారణాజ్ఞాన సహితముగ ఏ మూర్తామూర్త ప్రపంచముకు నేను చెప్పుచున్నానో ఆ తరువాత ప్రపంచముగలదు దానికధికముగ ఎక్కడను ప్రపంచములేదు ఆ కారణమూర్తామూర్త ప్రపంచమును నిషేధము చేయువాడై విద్వాంసునకు ఆత్మసాక్షాత్కారమగుచున్నది హే దేవరాజేంద్ర "నేతి నేతి" యను శ్రుతియందు ప్రథమ నకారముచే కార్యకారణరూప సకల ప్రపంచమును ఆత్మయందు నిషేధము చేయబడినది ద్వితీయ నకారముచే ఆ ప్రపంచముయొక్క అభావముకు నిషేధము చేయబడి ఎపుడు భావాభావరూప ప్రపంచము అధిష్ఠాన రూపాత్మనుండి నివృత్తమగుచున్నదో అపుడీయానందరూప స్వప్రకాశాత్మయే శేష

మూగా నిలుచుచున్నాడు. దృష్టాంతము — అగ్నియొక్క విశేషభావమునకు కారణమగు నే కాష్ఠముగలదో అది అగ్నిచే నష్టమైన తరువాత కాష్ఠరహితమై యగ్ని ప్రకృతి విశేషరూపమును పరిత్యాగముజేసి తన సామాన్యరూపమందు స్థితమగుచున్నది. అట్లే ఆత్మయొక్క విశేషరూపమునకు కారణమగు ఏ భావాభావరూప ప్రపంచముగలదో తన్నివృత్తి కాగానే ఈ యానందరూపాత్మయు ఉపాధికృత విశేషరూపములను పరిత్యాగముజేసి సామాన్యమై తన సచ్చిదానంద స్వరూపమందు స్థితమగుచున్నాడు. హే దేవరాజేంద్ర! ఇతడు నేను, ఇతడు నీవు, ఇది దృశ్యప్రపంచము, ఇతడు అన్యజీవుడు — ఈ మొదలగు సంపూర్ణ భేదములు మూర్తామూర్త రూపోపాధిచే చేయబడియున్నవి. వాస్తవముగ ఆత్మయందు భేదములు లేవు. ఎట్లు భేదరహితాకాశమందు ధూమవిద్యున్మేఘములు నానాప్రకార భేదములను పుట్టించుచున్నవో అట్లే భేదరహితాద్వితీయాత్మయందు ఈ స్థూలసూక్ష్మశరీరములు నానాభేదములను పుట్టించుచున్నవి. హే దేవరాజేంద్ర! ఆకాశమందు భేదకారణములైన మేఘాదుల కుపాదానకారణము ఆకాశమే యైయున్నదో అట్లే పరమాత్మయందు భేదకారణములైన స్థూలసూక్ష్మ ప్రపంచముల కుపాదానమాత్మయే యైయున్నాడు.

ఇంద్రుడు — హే భగవన్! అసంగాత్మయందు జగత్కారణత సంభవించదు గదా? దధ్యంగుడు — హే దేవరాజేంద్ర! అసంగాత్మయందు జగత్కారణత లేమిని అంగీకరింపము. మఱేమనిన మాయావిశిష్ట పరమాత్మయందే జగత్కారణత అంగీకరించెదము. కావున స్థూలసూక్ష్మ సకల ప్రపంచము పరమేశ్వరుని మాయచే రచితమైయున్నది గాన సమస్తప్రపంచము మిథ్య. ఇంద్రుడు — హే భగవన్! సంపూర్ణ ప్రపంచము మాయచే రచితమైనను మాయ మాయచే రచితముకాదు. కనుక మాయ సత్యమేయగును. మాయ ఇంకొక మాయచే రచింపబడినది ఆ మాయ మఱియొక మాయచే రచింపబడినది — ఇటువంటి వాక్యప్రవాహము నడచినపుడు అనవస్థాది దోషములగును. అథవా — మాయను వేదాంతశాస్త్రమందు అనాదిగా యంగీకరించుటవలన మాయయందు కార్యత సంభవింపదుగదా? దధ్యంగుడు — హే దేవరాజేంద్ర! ఇదివఱకు నేను కేవల కార్యప్రపంచమునకు లక్షణము చెప్పితిని. ఇపుడు మాయాలక్షణము చెప్పెదను — కారణమైన మాయకు మిథ్యాత ఈ సిద్ధాంతమందు లేదు. ఇంకొక సిద్ధాంతమందు ప్రపంచన్యాయముగ మాయయు మిథ్యయని సిద్ధించుచున్నది. చూడుము — ఎట్లు స్థూలసూక్ష్మ ప్రపంచము అధ్యస్తమో అట్లు మాయయు అధిష్ఠానచైతన్యమందు అధ్యస్తమైయున్నది. కాబట్టి రెండును మిథ్యయే. ఎట్లు లోకమందు ఐంద్రజాలిక పురుషునిచే చేయబడిన మాయయు మాయచే చేయబడిన పదార్థములును అన్నియు మిథ్యయే యనుచున్నారో అట్లే మాయయు మాయచే చేయబడిన సకల ప్రపంచమును మిథ్యయే యైయున్నవి. మఱియును హే దేవరాజేంద్ర! ఎట్లు లోకమందు మాయావియగు ఇంద్రజాలకునిచే రచితములైన

స్థూలసూక్ష్మపదార్థములు జనులకు ప్రతీతమగుచున్నవో అట్లే మాయావిష్ట ఇంద్రునిచే రచితములైన ఈ ఇంద్రజాలరూప సకల ప్రపంచమున్ను సకల జీవులకు ప్రతీతమగుచు

ఇంద్రుడు — హే భగవన్ త్రైలోక్యమందు నేను ఒక్కడనే ఇంద్రుడను నాకన్నభిన్నుడై ఇంకొక ఇంద్రుడులేడుగదా దధ్యఙ్ఙుడు — హే దేవరాజేంద్ర ఏ పరమాత్మదేవుడు సర్వాత్మరూపముచే ఆత్మ నెఱుగుచున్నాడో ఆ పరమాత్మదేవుడే ఇచ్చట ఇంద్రశబ్దముచే కథనము చేయబడియె నీకు సర్వాత్మరూపముచే ఆత్మజ్ఞానము లేదు, కాన నీవు ఇంద్రుడవుకాదు అథవా పరమైశ్వర్యయుతుడు ఇంద్రుడనబడియె ఈ ప్రకారమగు ఇంద్రశబ్దము అర్థ మును సర్వాత్మజ్ఞానముచే యుక్తుడై సర్వజ్ఞ పరమాత్మయందే ఘటించుచున్నది. ఎందుకనగా — ఏ యైశ్వర్యమునకన్న అధికము గాని సమానము గాని యగు మఱియొక ఐశ్వర్యము లేదో అదే పరమైశ్వర మనబడును అటువంటి పరమైశ్వర్యము నీకు లేదు మఱియు నీకన్న సహస్రగుణాధికైశ్వర్యము హిరణ్యగర్భభగవంతునకు గలదు కనుక సర్వాత్మజ్ఞానముచే యుక్తుడగు పరమాత్మదేవుడే ఇంద్రుడైయున్నాడు ఆ ఇంద్రుడే సకల జగత్తునకు కారణమగును హే దేవరాజేంద్ర స్థూలసూక్ష్మశరీరములతో నీకు తాదాత్మ్యాధ్యాసముగలదు కాబట్టి ఆ పరమాత్మదేవుడైన ఇంద్రునిచే నీవు పుట్టింపబడినవాడవుకావున ఇంద్రత్వము నీకు లభింపదు ఇంద్రుడు హే భగవన్ నేనే ఇంద్రుడను కానిపక్షమందు సమస్త జనులు నన్ను ఇంద్రుడని యెందుల కనుచున్నారు దధ్యఙ్ఙుడు — హే దేవరాజేంద్ర అస్మదాది పురుషుల యైశ్వర్యాపేక్షచే నీ యైశ్వర్యమధికముగనుండుట వలన జనులు నిన్ను ఇంద్రుడనుచున్నారు వాస్తవముగనో బ్రహ్మసాక్షాత్కారము గలవాడై ఈశ్వరుడే ఇంద్రుడు హే దేవరాజేంద్ర అజ్ఞాతదేహాభిమానకాలమందు నీ యైశ్వర్యమున్ను శ్వానమునకుండు ఐశ్వర్యమున్ను సమానమేనని నేనెఱుంగుదును ఏలాగున నగా — నానాప్రకార ఐశ్వర్యమందును దేవతాశరీరమందును త్రైలోకమందును స్వర్గస్త్రీలయందును రమణీయబుద్ధిచే నీకు ఆసక్తి గలదు శ్వానమునకును తన ఐశ్వర్యమందు రమణీయబుద్ధిచే ఆసక్తి గలదుగదా

ఇంద్రుడు — హే భగవన్ ఏ పదార్థము నందురమణీయముగునో దానియందు రమణీయబుద్ధియు నుండును అసక్తియు నుండును అనుదర పదార్థమందు రమణీయబుద్ధియుండదు ఆసక్తియు నుండదు అనుదర పదార్థములు నా సమీపమునను గలవు నుక శ్వానమునకు సమీపమునను భావింపదగిన దరపదార్థములేదు గనుక అసక్తి లభింపదు దధ్యఙ్ఙుడు — హే దేవరాజేంద్ర నా సమీపమున సుందర పదార్థములు గలవనిన్ని శ్వాన సమీపమున లేవని నీకు కేవలము అభిమానము గలిగినది ఎలాగునగా — నిరపేక్ష ఐశ్వర్యాది పదార్థము నీ సమీపమునను లేదు శ్వాన సమీపమునను లేదు మఱియు నీకు అస్మదాది జీవులకంటెను మహదైశ్వర్యము గలదు అటాది క్షుద్రజంతువులకంటె శ్వాన

మోచకుడను మహాదైశ్వర్యముగలదు మఱియును యెట్లు అస్మదాది జీవులకంటె నీ శరీరము కోమలమో అట్లు సూకరాదుల శరీరముకంటె శ్వానశరీరమున్ను కోమలమైయున్నది మఱియును ఎట్లు నీ శరీరమందు ఇంద్రాణి మొదలగు అప్సరసలకు ప్రీతిగలదో అట్లు శ్వాన శరీరమందు శ్వానిని ప్రీతిగలదు మఱియును ఎట్లు దేవతలగు మీకు అమృతము ప్రియమో అట్లే వమనము చేసిన అన్నము శ్వానమునకు ప్రియము మీకుపకారము చేయువారైన జీవునియెడ మీరు ప్రీతిగల్గియున్నట్లే శ్వానమున్ను తన స్వామియెడ ప్రీతిగల్గియున్నది. మఱియును అపకారపురుషులయెడ దేవతలగు మీరెట్లు క్రోధము చేయుచున్నారో అట్లే తన కపకారము చేయు జీవులయెడ శ్వానమున్ను క్రోధము చేయుచున్నది హే ఇంద్ర నేను త్రైలోక్యము ద్రుడను త్రిలోకములకు ఉపకారమును చేయుచున్నాను ఈ శ్వానము త్రిలోకముల కుపకారము చేయదను ఈ ప్రకారమగు అభిమానమును నీవు చేయకుము ఎందుకనగా — పృథ్వీ జలాగ్ని వాయ్వాకాశ దిక్సూర్య చంద్ర విద్యుత్ మేఘు, ధర్మ సత్యవాక్య మనుష్యాదిజాతి ప్రాణాదిరూపమగు హిరణ్యగర్భుని శరీరము విరాట్టునియొక్క శరీరము చిదాభాసమును ఇవన్నియు స్థూలరూపముచే సూక్ష్మ రూపముచేతను సకల ప్రాణులకు ఉపకారము చేయుచున్నవి అట్లే శ్వానాది ప్రాణుల యొక్క స్థూలసూక్ష్మశరీరములును అదృష్టద్వారమా పృథివ్యాది సకల పదార్థముల యెడ ఉపకారము చేయుచున్నవి.

అభిప్రాయము — ఏయే ప్రాణి ఏదేది సుఖదుఃఖములకు కారణమో అదియది ఆయా ప్రాణియొక్క పుణ్యపాపములచే పుట్టుచున్నది ఇది శాస్త్రనియమము అందు శ్వానాది సర్వ ప్రాణులు పుణ్యపాపరూప అదృష్టద్వారమున పృథివ్యాదులకు కారణమై యున్నవి అదే శ్వానాదులయొక్క పృథివ్యాదులయెడ ఉపకారమగును ఆ పృథి వ్యాదులు శ్వానాదులకు సుఖదుఃఖము నిచ్చుచున్నవి అదే పృథివ్యాదులయొక్క శ్వానాదులయెడ ఉపకారమగును హే దేవరాజేంద్ర ఈ రీతిగా ఉపకార ధర్మము నీ యందును శ్వానమందును సమానముగా నేయున్నది పరస్పర ఉపకారము చేయు పదార్థములయొక్క కారణము ఒకటే యైయుండును ఎట్లు అన్నదమ్ములిరువురు పరస్పర ఉపకారము చేసికొనువారుగాన వారి ఒకే మాత పితృ కారణమగునో అట్లే సంపూర్ణ ప్రపంచమున్ను పరస్పర ఉపకారము చేకొనుచున్నది కాన ఆ సకల ప్రపంచమునకు ఒక ఈశ్వరుడే కారణమైయున్నాడు ఆ ఈశ్వరుడే తాదాత్మ్యసంబంధముచే స్థితుడై సర్వత్ర ఉపకారము చేయుచున్నాడు హే దేవరాజేంద్ర యథార్థముగా జూచిన పృథివ్యాది పదార్థములందును మనుష్యాది ప్రాణులందును ఎవడును ఎవనియెడను కించి న్మాత్రమును ఉపకారము చేయుటలేదు మఱియును నేతి నేతి యను శ్రుతిచే నీకు ప్రథమమున చెప్పబడిన సాక్షిభూతుడై స్వప్రకాశుడైన పరమాత్మయే పృథివ్యాది పదార్థములకును స్థావరజంగమ ప్రాణులకును సర్వోపకారములను చేయుచున్నాడు

హే దేవరాజేంద్ర! ఆ పరమాత్మదేవుడే పృథ్వియందు స్థితుడై సర్వప్రాణులకు భోగసాధనములైన శరీరములను పుట్టించుచున్నాడు. ఈ రీతిగా సర్వప్రాణులయెడ పృథివి ఉపకారము చేయుచున్నది. మఱియు పుణ్యపాపరూప అదృష్టముద్వారా పృథ్విని వృద్ధి చేయుటవలన సర్వప్రాణులును పృథ్వియెడ ఉపకారము చేయుచున్నారు. ఈ రీతిగానే జలాదులందును పరస్పరోపకారము తెలియఁగలయును. సురేశ్వరాచార్యులిట్లనే వచించిరి.

“సర్వం సర్వస్య కార్యం స్యాత్ సర్వం సర్వస్య భోజకం
ఇత్యేషామధువిద్యాత్ర వైషమ్యక్లేశహారిణీ”

భావార్థము — సర్వపదార్థముల సర్వపదార్థముల కార్యములు, సర్వపదార్థములు సర్వపదార్థములకు భోక్తలు. ఇటువంటి మధువిద్య విషమతారూపక్లేశమును నివృత్తిచేయుదనదిగానున్నది. హే దేవరాజేంద్ర! ఆ పరమాత్మదేవుడు స్వప్రకాశతేజముచే విరాజమానుడై జన్మమరణరహితుడై పరమామృతరూపుడైయున్నాడు. ఆ పరమాత్మదేవుడే సమస్తప్రాణులయొక్క హృదయమందు స్థితుడై బుద్ధ్యాది సర్వవృత్తులను ప్రకాశపజేయుచు వాస్తవముగ సంగరహితుడైయున్నాడు. హే దేవరాజేంద్ర! ఆ పరమాత్మదేవుడే స్థావరజంగమరూప సకలశరీరములందు అస్తి భాతి ప్రియరూపములచే స్థితుడైయున్నాడు. ఆ పరమాత్మదేవుడే యొక్కయు త్వామయొక్కయు ఆత్మగానున్నాడు. హే దేవరాజేంద్ర! ఎట్లు ఘటశరావాదులందు విద్యమానమైన భేదము అసంగమై ఆకాశమును స్పర్శము చేయదో అట్లే శరీరోపాధులందు విద్యమానమైన భేదము అసంగమైన ఆత్మను స్పర్శము చేయదు. హే దేవరాజేంద్ర! సకలప్రాణిహృదయదేశస్థితమైన జన్మమరణరహితమైన సర్వభేదరహితమైన సర్వాత్మరూపమైన ఏ బ్రహ్మమును నేను నీకు కథనము చేయుచున్నానో ఆ బ్రహ్మము స్వాత్మయొక్క జ్ఞానముచే సర్వాత్మభావము పొందుచున్నది. ఈ వార్త పూర్వము బ్రాహ్మణ విచారమందు నీకు చెప్పబడియున్నది. ఆ పరమాత్మదేవుడే సమస్తజీవులను మీ దేవతలను తన వశవర్తులుగా జేసికొని పాలనము చేయుచున్నాడు. కాబట్టి ఇంద్రుడగు నేనే సర్వజీవుల పాలనము చేయుచున్నాననెడు నీ అభిమానము వ్యర్థముగానున్నది. హే దేవరాజేంద్ర! ఎట్లు సూర్యభగవంతుడు బ్రహ్మాండమందు స్థితుడై సర్వజనులను ప్రకాశపజేయుచున్నాడో అట్లే ఈ పరమాత్మదేవుడున్ను సర్వభూతముల అంతరమందు స్థితుడై ప్రకాశపజేయుచున్నాడు. కనుక ఈ పరమాత్మదేవుడే రాజుగానున్నాడు. నేను త్రైలోక్యరాజను నీ యభిమానము వ్యర్థము. మఱియును హే దేవరాజేంద్ర! ఒకడే పరమాత్మదేవుడు పృథివ్యాది అధిదైవభావమును శరీరాది అధ్యాత్మభావమును పొంది సర్వత్ర ఉపకారము చేయుచున్నాడు. దేవతలగు మీరు పృథివ్యాది యే పదార్థములయెడను ఉపకారము చేయరు. కనుక మేమే ఉపకారము చేయువారమను మీ యభిమానము వ్యర్థము.

ఇంద్రుడు — హే భగవన్ పరమాత్మదేవుడే ఉపకారము చేయువాడైనను ఆ పరమాత్మదేవుడు ఉత్కృష్ట దేవతాది శరీరములందు స్థితుడై సర్వత్ర ఉపకారము చేయుచుగాని శ్వానాది నీచశరీరములందు స్థితుడై ఉపకారము చేయడుగదా దధ్యంగుడు — హే దేవరాజేంద్ర ఈ నీ యభిమానము వ్యర్థము ఎందుకనగా — ఏ పరమాత్మదేవుడు మీ దేవతల శరీరమందు స్థితుడై ఉపకారము చేయుచున్నాడో ఆ పరమాత్మదేవుడే శ్వానాదుల హృదయమందు స్థితుడై సర్వత్ర ఉపకారము చేయుచున్నాడు ఎక్కువేల సత్వగుణయుక్తులైన ఋషులమగు మేము రజోగుణయుక్తులైన దేవతలగు మీరు తమోగుణయుక్తములైన శ్వానాదులు ఈ సమస్తమందు ఆ పరమాత్మదేవుడు సమానవ్యాపకుడుగా నున్నాడు ఇంద్రుడు — హే భగవన్ శ్వానాదులను లోకులందరును నిందచేయుచున్నారు దేవతలయొక్క నిందచేయరు అందువలన దేవతాశరీరము ఉత్కృష్టము దధ్యంగుడు — హే దేవరాజేంద్ర ఈ నీ యభిమానమున్ను వ్యర్థమే ఎందుకనగా — దేవతలగు మీరు మనుష్యులగు మేము శ్వానముయొక్క నిందచేయుచున్నామో అట్లే విషయాసక్తులుగాజూచి బ్రహ్మవేత్తలగు విరక్తపురుషులున్ను మనల నిందచేయుచున్నారు మఱియును హే దేవరాజేంద్ర దేవతలగు మీకున్ను మనుష్యులగు మాకున్ను ఎట్లు స్వశరీరమందు ఉత్కృష్టతాబుద్ధిగలదో అట్లే శ్వానాదులకును స్వశరీరమందు ఉత్కృష్టతాబుద్ధి గలదు కావున హే దేవరాజేంద్ర ఏ యాత్మయొక్క తాదాత్మ్యసంబంధముచే నికృష్టశరీరమందును ఉత్కృష్టత ప్రతీతమగునో ఆ యానందరూపాత్మయే అధికారి పురుషులకు ఎఱుగుటకుచితము హే దేవరాజేంద్ర ఆ యానందరూపాత్మయొక్క జ్ఞానమందు "అహం" "మమ" అభిమానములు ప్రతిబంధకములగుటవలన శరీరమందు అహంఅభిమానమును అప్సరాసహిత స్వర్గాదులందు మమాభిమానమును పరిత్యాగముజేసి నీవు ఆత్మయొక్క నిశ్చయము చేయుము హే దేవరాజేంద్ర ఏ శరీరమందు జనులచే అహంఅభిమానము చేయబడినదో ఆ శరీరము శ్వాననివలె దుర్గంధయుక్తమైయున్నది మఱియు క్షణక్షణమందు పరిణామియైయున్నది ఇటువంటి శరీరమందు బుద్ధిమంతునకు అహంతాభిమానముచితముకాదు మఱియును హే దేవరాజేంద్ర ఎవనికి శరీరమందహంబుద్ధియుండునో ఆతనికి స్త్రీ పుత్ర ధనాదులందు మమత్వబుద్ధియుండును ఆతనికి ఆనందరూపాత్మయొక్క ప్రాప్తియు సంసారదుఃఖనివృత్తియు గానేరదు అందువలన హే దేవరాజేంద్ర శరీరమందహంతాభిమానమును స్వర్గాదులందు మమతాభిమానమును పరిత్యాగముజేసి నీవు ఆనందరూపాత్మయొక్క నిశ్చయము చేయుము

ఋషి — ఓ శ్వానములారా ఈ ప్రకారముగ మీ గురువగు దధ్యంగ మునీశ్వరుడు నానాప్రకారయుక్తులచే ఇంద్రునకు బ్రహ్మవిద్యోపదేశము చేసెను ఆ మునీశ్వరుడు ఇంద్రుడు అధికారియయ్యెను కూడ స్వప్రతిజ్ఞాసిద్ధికొఱకు సంపూర్ణ బ్రహ్మవిద్యయొక్క

ఉపదేశము చేసెను హే ఆశ్వసులారా ఈ ప్రకారముగ అత్యాదరాయుక్తమైనట్టి ఆ మునీశ్వరుని వాణి శ్రవణము చేసియు ఆ యభాగ్యుడై ఇంద్రుడు ఆనందమును పొందలేదు మరేమి విషయాసక్తిచే అంధుడై ఆ యింద్రుడు పైగా క్రోధమును పొందెను దయాళుడైన యొక పురుషుడు సర్పమును క్షుధాతురముగజూచి దుగ్ధము పోయగా ఆ దురాత్మమైన సర్పము క్రోధయుక్తమై ఆ దయాళు పురుషుని ప్రాణము తీయుటకు సిద్ధమైనట్లుగా ధనమదముచే నంధుడైన ఇంద్రుడు ఆ మునీశ్వరుని అమృతమయవాణిని శ్రవణము చేసియు క్రోధావిష్టుడాయెను

ఓ ఆశ్వసులారా ఆ దురాత్ముడగు ఇంద్రుడు తన మనస్సులో నిట్లు విచారము చేయుచున్నాడు — మా శత్రువులగు ఏ యసురులు గలరో వారు నాచే పరిత్యాగము చేయించుటకొఱకు ఈ బ్రాహ్మణుని మా యెదుటకు పంపించిరి అందువలననే ఈ బ్రాహ్మణుడు స్వర్గపరిత్యాగము చేయునట్టి వైరాగ్యోపదేశము చేయుచున్నాడు అథవా వాస్తవవిచారము చేసిన పక్షమందు ఈ బ్రాహ్మణుడు శ్రేష్ఠుడుగాడు ఏలాగుననగా — శ్రేష్ఠబ్రాహ్మణులు మిథ్యాభాషణము చేయరు యీ దురాత్ముడు సర్వథా మిథ్యాభాషణము చేయుచున్నాడు త్రైలోక్యాధిపతియైన ఇంద్రుడగు నన్ను శ్వానముతో సమానముగా చేయుచున్నాడు ఈ బ్రాహ్మణునితో సమానమగు మిథ్యావాది ఎవడును లేడు చూడుము బ్రహ్మహత్య చేసినవాడైన పురుషుడు జన్మాంతరమందు శ్వానశరీరము పొందుచున్నాడు ఇవ్విధమున శ్వానశరీరము బ్రహ్మహత్యయొక్క ఫలమైయున్నది. ఆ శ్వానము మాంసభక్షణము చేయుచున్నది ఆ శ్వానమును స్పర్శించి జనులు స్నానము చేయుచున్నారు ఇంద్రుడైన నేను నూఱు అశ్వమేధయజ్ఞములుజేసి ఈ ఇంద్రపదవిని పొందితిని కనుక ఇంద్రశరీరము శతాశ్వమేధఫలమైయున్నది మఱియు ఇంద్రుడనగు నేను సర్వదా అమృతపానము చేయుచున్నాను బహుకాలము నుండి ఉపాసనచేసిన జనులకు నాదర్శనము గలుగుచున్నది ఇటువంటి ఇంద్రుడనగు నన్ను ఈ దురాత్ముడు సర్వథా శ్వానసమానముగానే చేయుచున్నాడు అందుచే ఈ బ్రాహ్మణుడు అత్యంత మిథ్యావాదిగానున్నాడు మఱియును దురాత్మ యజ్ఞములచేతను దుర్లభమైనట్టి ఏ దేవాంగనా శరీరముగలదో దానిని శ్వానస్త్రీ సమానముగ కథనము చేయుచున్నాడు వజ్రపాణియైన ఇంద్రుడనగు నేనొకడనే పూర్ణజగత్తును వశము చేయుటయందు సమర్థుడను ఇటువంటి ఇంద్రుడనైన నాతోటి శ్వానమునకు సమానత ఈ బ్రాహ్మణుడెట్లు చెప్పుచున్నాడు ఇతడు బ్రాహ్మణుడు కాడు ఎవడైన అసురుడైయుండును స్వర్గమునకై కొఱకై తన వ్యయమగు బ్రాహ్మణరూపముధరించి మా దేవతల బుద్ధిని భ్రష్టము చేయుటకొఱకై వచ్చియున్నాడు అథవా — ఒకవేళ ఇతడు బ్రాహ్మణుడైనను మా దేవతల పక్షపాతి కాడు మఱేమని దైత్యగురువగు శుక్రాచార్యుడే ఇతడగును. అథవా ఆ మహాత్ములను శుక్రాచార్యునియొక్క మహాబుద్ధిమంతులయి యిద్దఱు కుమారులలో

పోకడగును ఈ దురాత్మునియొక్క బ్రాహ్మణత్వ విచారము చేయుట అక్కఱలేదు ఈ యధముని ఇప్పుడే హననము చేసెదను అథవా ఈ స్థానమునుండి దూరముగా జేసెదను

ఓ అశ్వినులారా మదాంధుడైన ఇంద్రుడిట్లు విచారముచేసి ఈ నిశ్చయము చేయుచున్నాడు — ఈ యధమ బ్రాహ్మణుని ఇప్పుడే హననము చేసెను లేక దూరముగా జేసినను రెండు ప్రకారములచేతను మాకు లోకమందు అపకీర్తి యగును కనుక అన్యోపాయముచే వీనిని హననము చేసెదను అశ్వినీకుమారులను మా యిరువురను బుద్ధిమంతులగు దేవతలను ఈ యధముడే మాకు విరోధులుగ జేయుచున్నాడు కనుక ఇతడు దండింప యోగ్యుడే అందువలన నీ బ్రాహ్మణునకు యికముందు యెవనికిని బ్రహ్మవిద్యోపదేశము చేయవద్దని ఆజ్ఞ చేసెదను ఆ యాజ్ఞోల్లంఘనము చేసినప్పుడు వీని మస్తకచ్ఛేదనము చేసెదను ఈ ప్రకారముగ విచారముచేసి అతడు మీ గురువుతో నిట్లనియె. ఓ బ్రాహ్మణ నీవు నాకు ఏ బ్రహ్మవిద్యయొక్క యుపదేశము చేయుచున్నావో ఆ బ్రహ్మవిద్యను నేటినుండి ఎవనికైన యుపదేశము చేసినపక్షమందు తత్కాలమే నా వజ్రముచే నేను నీ మస్తకమును ఛేదనము చేసెదను ఓ అశ్వినులారా ఈ ప్రకారముగ నెప్పుడు మదాంధుడగు ఇంద్రునిచే మీ గురువు ఆజ్ఞ చేయబడెనో అప్పుడా మునీశ్వరుడు ఇంద్రునియెడ కొంచమైనను క్రోధము చేయక పైగా ప్రసన్నుడై ఆ యింద్రుని ఆజ్ఞచేతనే తన ఇష్టసిద్ధి నెఱుగుచున్నాడు

మునీశ్వరుని విచారము — ఈ దేవరాజేంద్రుని ఆజ్ఞను నేను పాలనము చేసినప్పుడు నాకు ద్వివిధ దోషనివృత్తిరూప ఇష్టార్థప్రాప్తియగును అందు మొదటిది — బ్రహ్మవిద్యోపదేశమందు నిష్ఠురత రెండవది అనధికారియెడ బ్రహ్మవిద్యోపదేశము ఈ రెండు దోషముల నివృత్తియగును అందువలన దేవేంద్రుని యాజ్ఞ అవశ్యముగా పాలనము చేయ తలచినది అథవా — విద్యోపదేశానంతరము గురువునకు శిష్యుడు గురుదక్షిణ ఇచ్చుట సంప్రదాయరీతి అట్లు ఈ దేవరాజేంద్రుడను శిష్యునిచే యాజ్ఞారూపదక్షిణ నాకివ్వబడినది ఈ యాజ్ఞారూపమగు దక్షిణ నాకు పరమానుకూలమై యున్నది. ఏలాగుననగా ఆ యాజ్ఞ అనంతరము దుర్బుద్ధులైన అనధికారులగు పురుషులకు నే నెప్పటికిని బ్రహ్మవిద్యోపదేశము చేయను అనధికారి కొసంగిన బ్రహ్మవిద్య నిష్ఫలమగుచున్నది. ఎట్లనగా — రూపయౌవన సంపన్నయగు తన కన్యను షండున కిచ్చినప్పుడు నిష్ఫలమగుచున్నదిగదా? ఏ విద్వాంసుడు స్నేహముచేతగాని ద్రవ్యలోభముచేతగాని విషయాసక్తుడైన అనధికారికి బ్రహ్మవిద్యోపదేశము చేయుచున్నాడో అతడు తనయొక్కయు బ్రహ్మవిద్యయొక్కయు శ్రోతయొక్కయు నాశము చేయుచున్నవాడగును అభిప్రాయము — అనధికారి కొసంగబడిన బ్రహ్మవిద్య నిష్ఫలమగుచున్నది అనధికారియగు శ్రోత ఉభయలోకభ్రష్టుడగుచున్నాడు వక్తకు దైవప్రాప్తి యగుచున్నది. ఈ వార్త మహాభారతమందును చెప్పబడినది —

"యశ్చాధర్మేణ యద్బ్రూయాత్ యశ్చాధర్మేణ పృచ్ఛతి
తయోరన్యతర ప్రైతి విద్వేషం వాధిగచ్ఛతి "

భావార్థము — ఏ పురుషుడధర్మముచే బ్రహ్మవిద్యాకథనము చేయుచున్నాడో యిద్దఱియు దొకడు వెడలిపోవుచున్నాడు అథవా ద్వేషమును పొందుచున్నాడు రీతిగా అనధికారియెడ బ్రహ్మవిద్యోపదేశము న కాదు

అథవా — అతిథియొక్క సన్మానము చేయుటయందు తత్పరులమైన తపస్వులము మాకు పాపోత్పత్తి ఇంకొక నిమిత్తమేదియు లేదు అనధికారి చేయు బ్రహ్మవిద్యోపదేశమే ఇంతకు పాపోత్పత్తి నిమిత్తమైయుండెను ఇపుడు ఇందు యాజ్ఞరూప కృపవలన నా పాప మెప్పటికిని పుట్టదు అథవా — ఎవనివలన అనేకవిధములగు బుద్ధులు పుట్టుచున్నవో మఱియు ఎవ బహిర్ముఖచిత్తముగలదో అటువంటి మనుష్యునిచేగాని దేవచేగాని అసురునిచేగాని మాకుంచిన్మాత్రమును ప్రయోజనసిద్ధిగానేరదు పైగా చిత్తము బహిర్ముఖమగును భేదబుద్ధి జీవులకు సదా కారణమై యున్నది నాయందు భేదబుద్ధి కారణమింకొకటి లేదు మహేమనుష్యునిచేత చేయు బ్రహ్మవిద్యోపదేశ కార్యమే నాకు భేదబుద్ధి కారణమైయున్నది ఆ భేదబుద్ధి జన్యసంస్కారము అజ్ఞాని జీవువలె నాకును ఒకానొకపుడు జన్మాదిప్రాప్తి చేయునేమో అథవా — "నేను గురువు ఇందు శిష్యుడు అను" భేదబుద్ధియును అవిద్య లేక గానేరదు అందువలన ఉపదేశకాలమందు అభేదబుద్ధి అవిద్యాలేశమును బోధ చేయుచున్నది కాబట్టి విద్యోపదేశకాలమందు అజ్ఞానియగు పామరపురుషుని సమానముగా నేనగుదునేమో అథవా — ఇతడు నేను ఇది నాది ఇది నాదికాదు ఇటువంటి భేదదర్శనము ఎంతకును నివృత్తముకాదో అంతకును దేహరూపకారాగృహమునుండి జీవునకు ముక్తికాదు ఈ రీతిగా భేదదర్శనమే జీవునకు బంధకారణము నాయొక్క భేదదర్శనము ఇంద్రుని కృపచే నివృత్తము చేయబడినది కావున దైవోథర్వణ నామకుడగు నా గురువుకన్నను ఈ ఇంద్రుడు నాకు పరమగురువుగానున్నాడు అభిప్రాయము ఆత్మసాక్షాత్కారానంతరము జీవన్ముక్తిసుఖముకొఱకు మనోనాశ వాసనాక్షయముల నావశ్యకముగ కర్తవ్యమైయున్నవి తదుపాయము నా గురువుచే నాకుపదేశింపబడియున్నది కనుక ఆ దైవోథర్వణ మునీశ్వరుడు నాకు గురువుగానున్నాడు ఈ దేవరాజేంద్రుచేతనో సాక్షాత్తుగానో నాకు మనోనాశ వాసనాక్షయములు చేయబడినవి ఈలాగున ఇంద్రుడు నాకు పరమగురువుగానున్నాడు ఓ అవ్యాసులారా ఈ ప్రకారముగ విచారముచేసి ఆ దధ్యఙ్ఙ గమహర్షి ఇంద్రుని క్షమించుచున్నాడు

ఆక్షేపము — గురుద్రోహము చేయువాడైన ఇంద్రునకు ఆ మునీశ్వరుడు శాపమెందుకు ఇవ్వలేదు సమాధానము — మునీశ్వరుడిట్లు విచారము చేసెను — వ్యాఘ్రసర్పాది ఏ తామస జీవులుగలవో అవి అపరాధి జీవులపై క్రోధము చేయుచున్నవి ఈ

హా ర్త లోకప్రసిద్ధము విద్వత్పురుషుడును అపకా జీవు పై క్రోధము చేసి న్రుడు ఆ శ్వాన సర్పాదుల దును వి ద్వత్పురుషు య దును యొక్క విశేషత యేమి ఆ విద్వత్పురుషు డున్న శ్వాన సర్పతుల్యుడే యగును అపకా జీవు యెడ విద్వాంసుడు క్రోధము చేయక పైగా ఉపకారము చేయువాడే విద్వాంసుడగును అథవా — అపకా జీవునియెడ విద్వాంసుడు క్రోధము చేయు బల్కు వాది ట్లడుగవలయును — కూటస్థాత్మ క ప కారము నెతి విద్వాంసుడు క్రోధము చేయుచున్నాడా అథవా శ రాది జడపదార్థ ముల కపకారము నెతి క్రోధము చేయుచున్నాడా ప్రథమపక్షము సంభవింపదు ఏలాగు గా — కూటస్థాత్మ అవికా అ గుడు వా య దపకారరూప వికారము ఘటి పదు ద్వితీయ పక్షమును స భవింపదు ఏలాగు గా — విద్వాంసునిచే శరీరాది జడపదార్థములకన్న ఆత్మ భిన్నమని యెఱుంగబడియు న్నది కనుక శ రాదుల కపకార మైనను విద్వాంసు కు హానిగాదు ఎట్ల గా — ఒక రాతిచే మఱియొక రాతిని తాడ నము చేసినను చైతన్యుడగు పురుషు కు దు ఃఖప్రాప్తి కాదుగదా ఆక్షేపము — రీరము రాతివలె జడమైయున్నను అది యా త్మకు సుఖసాధనమైయున్నది. కాబట్టి శ రమున పకారమైనపుడు జ్ఞాని క్రోధము భవి చును ఎట్లనగా నే కుని కపకారము చేసి నపుడు రాజు కు క్రోధము వచ్చుచు న్నదిగదా సమాధా ము — ఒక పురుషుడు స్వ య మైన ఒక హ స్తముచే ని కొక హ స్తమును పాదమును మ స్తకమును తాడ ము చేసి న ఆ తాడనముచే నా పురుషు కు క్రోధమురాదు ఎందు నగా — శరీరమందు వర్త మానములైన హ స్త పాదాద్యవయవముల కన్నిటి ఆత్మ ఒకడేయైయున్నాడు అట్లే ఒక శరీరముచే ర డ శ రమును తాడనము చేసినకూడ జ్ఞాని క్రోధమురాదు ఎందుక గా శాస్త్రప్రమాణముచేతను యు క్తిచేతను సా నుభవముచేతను సకల శరీరములందు ఒకడే ఆత్మయని నిశ్చయము చేయబడియు న్న కాన వా స్వశరీరము లె అన్య సర్వశరీరము లును సుఖసాధనములైయున్నవి కనుక ఆ విద్వాంసుడు యెవ యెడను క్రోధము చేయడు

అథవా — ఏ పురుషుడు అపకా పై క్రోధము చేయునో అతడు ఆత్మవేత్త కాడు మ ఱేమని ఆత్మను నాశము చేయువాడు నా స్తికుడుంయగును అభిప్రాయము - అస గాత్మకో అపకారముకాదు శ రాది జడపదార్థములకు అపకా మగును ఆ శరీర మ దే పురుషునకు ఆత్మబుద్ధిగలదో వా క్రోధము కలుగును చార్వాకాది నా స్తికులకు శరీరమం దాత్మబుద్ధిగలదు ఇవ్విధము క్రోధముగల పురుషునియందును మఱియు నా స్తి కునియందును చిన్మా త్రమును భేదము లేదు మఱియును క్రోధోత్పత్తి కన తరము ఈ పురుషుడు శ ముచేతను మ న్సుచేతను వాక్కుచేతను జీవులకు హి స అ శ్యముగా చేయును ఇట్లు చెప్పుటచే నేమి సిద్ధి చుచు న్నదనగా — అద్వితీయాత్మయొక్క జ్ఞానముగల పురుషుడు ఎ ప్రాణియెడను క్రోధము చేయువా డాత్మవేత్తకాడు అథవా పుణ్యముచే సుఖప్రాప్తి పాపముచే దు ఃఖప్రాప్తియగు ని యెఱిగి నవాడైన విద్వాంసుడు ఆత

షయమందు స్వయముగా నెఱుంగవాడుగా నుండి పాపభయముచే ఎవనిపైనను క్రోధము చేయడు అట్లే సర్వాత్మదర్శియై ఆత్మవేత్త ఎవనిమీదనైన క్రోధమెట్లు చేయును చేయనే చేయడు అథవా — ఏ పురుషుడు శాస్త్రమును చదివి కూడ క్రోధయుతుడో ఆ పురుషుడు విద్వాంసుడెట్లగును విద్యగలవాడు విద్వాంసుడనబడును సర్వప్రాణులకు ఆత్మబుద్ధిచే హితము చేయుటయే విద్యయొక్క ఫలము ఆ ఫలము క్రోధియందు సంభవించదు గార్దభమెట్లు మృత్తికభారమును మోయుచున్నదో అట్లే క్రోధి నిష్ఫలముగానే శాస్త్రభారమును మోయుచున్నాడు

అథవా — ఏ పురుషుడు లేశమాత్రమైన శాస్త్రపఠనము చేయుచున్నాడో అథవా వినుచున్నాడో అతడు సకలప్రాణులయందు ఆత్మ పరిపూర్ణమని యెఱిగి శరీర మనోవాక్కులచే ఎవనికిని ద్రోహము చేయడు అట్టివాడే సకల శాస్త్రాభిప్రాయము పూర్తిగా నెఱుంగుచున్నాడు ఈ వార్త మహాభారతమందు చెప్పబడియున్నది

ఆత్మానం చేద్విజానీయాత్ సర్వభూత గుహాశయం
శ్లోకే యది వార్ధే క్షీణ తస్య ప్రయోజనమ్ ॥

భావార్థము — ఏ పురుషుడు ఒక శ్లోకముచేత అథవా అర్ధశ్లోకముచేత సర్వభూతములందలి వ్యాపకాత్మ నెఱుంగుచున్నాడో వానికి ప్రయోజనసిద్ధియైనట్లే భగవంతుడు గీతయందిట్లు చెప్పెను

"ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః ॥"

భావార్థము — హే అర్జున ఎట్లు తనకు సుఖదుఃఖములు ప్రియాప్రియములైయున్నవో అట్లే ఏ పురుషుడు సర్వప్రాణులందలి సుఖదుఃఖములను ప్రియాప్రియములుగా నెఱుంగుచున్నాడో ఆ పురుషుడే పరమయోగిగా నున్నాడు అథవా — ఏ పురుషుడు శరీరముచేతను మనస్సుచేతను వాణిచేతను ప్రాణులకు ద్రోహము చేయుచున్నాడో ఆ పురుషుడు ఈ లోకమందును పరలోకమందును ఆత్మరూపానందమును పొందడు అందువలన జీవుల ద్రోహమే సకలానర్థములకు కారణమైయున్నది

ఓ శిష్యులారా ఈ ప్రకారముగ విచారముచేసి ఆ మునీశ్వరుడగు మా గురువు ఇంద్రునకు శాపమివ్వక పైగా ఇట్లు పలుకుచున్నాడు — హే దేవరాజేంద్ర నీవు నా కేయాజ్ఞ గావించుచున్నావో ఆ యాజ్ఞను నేను పాలనము చేసెదను ఆజ్ఞాపాలనము చేయనిపక్షమందు నీవు నా మస్తకభేదము చేయుము హే దేవరాజేంద్ర బ్రహ్మవిద్యోపదేశము చేయవద్దను ఆజ్ఞ నాకు దుఃఖకారణము గాక పైగా నాకు జీవన్ముక్తి సుఖకారణమైయున్న దని సర్వదేవతలయొక్క అధిపతియైన ఇంద్రుడవగు నీవు స్వర్గమునుంచి వచ్చి నా యజ్ఞమునకు వచ్చితివి నీ ప్రసన్నతకొఱకు నేను యథార్థ

మివ్వవలెను? అని విచారించుచున్నాను హే దేవరాజేంద్ర ధనముచేతగాని శరము చేతగాని అథవా ఇతరమైన యేయొక్క ఉపాయముచేతగాని నీకు నేనవశ్యము వసన్నత సిద్ధి వశేసెదను ఇందు నీవు చింతాక్రమును సంశయము చేయవలదు ఓ శిష్యులారా ఈ ప్రకారమగు వచనము ఎపుడు దధ్యంగమహర్షి ఇంద్రునిగూర్చి బల్కెనో అపుడా దుష్టుడైన ఇంద్రుడు కొంచెము సాత్త్వికభావమును పొందెను మఱియును ఆ మునీశ్వరుని కోమల స్వభావముజూచి భయమును పొందెను దుష్టుడైన ఆ ఇంద్రుడు మృదురీతిగ నిట్లనెను — హే బ్రాహ్మణ స్వవర్ణాశ్రమధర్మములు చేయువారైన యే సాధారణ బ్రాహ్మణులుగలరో వారికి నేనెప్పటికిని ద్రోహము చేయను నీవో సర్వుల కును యుపకారము చేయువాడవు శ్రేష్ఠబ్రాహ్మణుడవు అట్టి నీకు నేనెట్లు ద్రోహము చేసెదను? ఓ బ్రాహ్మణ నేను పూర్వము యే విశ్వరూపాది బ్రాహ్మణులను అనేక సన్న్యాసులను హననము చేసితినో అదియును నా యొక్క దుష్టస్వభావము నైతేయే చేసితిని అపరాధము లేకనే నెవ్వనిని హననము చేయను ఆజ్ఞోల్లంఘనము చేయని వక్షమందు నీ శిరచ్ఛేదనము చేయను ఆజ్ఞోల్లంఘనము చేసిచో విశ్వరూపాదులవలె నీ శిరచ్ఛేదము చేసెదను మఱియును హే బ్రాహ్మణ పూర్వము నిన్ను నేను బహ్మోపదేశము చేయవలదని యడిగితిని ఆ నా యిచ్ఛను నీవు పూర్ణము చేయుచున్నావు ఇంకేది యూ కార్యమున్న ఇపుడు చేయతగినదిలేదు హే బ్రాహ్మణ నీకు శుభమగుగాక నేనిపుడు నా స్వర్గలోకమునకు పోవుచున్నాను ఓ యశిష్యులారా యీ ప్రకారముగ వచించి ఆ దురాత్ముడైన ఇంద్రుడు స్వర్గలోకమునకు జనెను మీ గురువగు దధ్యంగమహర్షి గంభీరమగు సముద్రునివలె స్వాశ్రమమందు వాసము చేయుచున్నాడు

ఆక్షేపము — హే భగవన్ బ్రహ్మవిద్యోపదేశముచే నా యిచ్ఛను నీవు పూర్ణముగా జేయుచున్నావను ఇంద్రుని వచనము సంభవింపదు. ఎందుకనగా ఇంద్రునకు బ్రహ్మవిద్యయొక్క ప్రాప్తియైన పక్షమందు ఆ మునీశ్వరునియెడ క్రోధము చేయకయుండువాడే సమాధానము — ఓ శిష్యులారా దధ్యంగమహర్షి ఇంద్రునకు సంపూర్ణ బ్రహ్మవిద్యయొక్కయు నానా ప్రకార కర్మములయొక్కయు నానాప్రకార జగత్తుయొక్కయు నానాప్రకార ఉపాసనయొక్కయు ఉపదేశము చేసెను వినను ఆ యింద్రుడు రాగాది ప్రతిబంధముచే ఒక్క బ్రహ్మవిద్యయొక్క దానిని తప్పతక్కిన సమస్త విద్యలను గ్రహణము చేసెను కనుక ఇంద్రుని చే స్వేచ్ఛాపూర్ణత చెప్పబడినది ఓ శిష్యులారా ఆయింద్రుడేగిన తరువాత మీ గురువు బ్రహ్మవిద్యావిషయకమగు మౌనమును పొంది స్థితుడైయుండెను బహుకాలమైన తరువాత మీ ద్దరు వైరాగ్యాది సాధనసంపన్నులై బ్రహ్మవిద్యకొఱకు ఆ మహర్షి సమీపమునకుపోయి దీర్ఘప్రణామము జేసి ఇట్లు ప్రార్థన చేసితిరి — హే గురో మేము పూర్వము బ్రహ్మవిద్య విషయమందు ప్రార్థన చేసితిమి అపుడు మీరు వైరాగ్యాది సాధనములను పొందిన తరువాత మీకు విద్యనిచ్చెదనని మాకాజ్ఞ

యుండ గిరి. ఆ తరువాత నేను బ్రహ్మవిద్యోపదేశము చేయుదునని ఆ ర్యాద మొనర్చితిరి. తదనుసారముగ మేమిపుడు వైరాగ్యాది సాధనములను సంపాదించి మీ చరణకమలములసన్నిధి కేతెంచితిమి. హే గురో! ఇపుడు మాకు బ్రహ్మవిద్యోపదేశము చేయుండు.

ఈ ప్రకారముగ మీ ప్రార్థన విని ఆ దధ్యఙ్గమహాత్ముడు పరమచింతాగ్రస్తుడాయెను — ఇపుడు నేను వీరికి బ్రహ్మవిద్యోపదేశము చేయుదునా ఇంద్రుడు నా మస్తకమును ఛేదనము చేయును. ఉపదేశము చేయక యుందునా నా వచనము మిథ్యయగును. ఈ ప్రకారముగ ఆ మహాత్ముడు పరమచింతను పొందెను. ఓ అశ్వినులారా! తరువాత ఆ మహాత్ముడు యిట్లు నిశ్చయము చేయుచున్నాడు — ఈ యశ్వినీకుమారుల కుపదేశము చేయుటలో నాకు మృత్యువు తటస్థించినకూడ శ్రేష్ఠమే. కాని నా వచనము మాత్రము మిథ్య కాకూడదు. నేను నా వచనము మిథ్యచేసినయెడల అనంత కోటికల్పముల వఱకు నాకు నరకప్రాప్తియగును. ఏదుకనగా — ఏ పురుషుడు పాపమును తత్ఫలమును ఎఱుగక పాపకర్మము చేయుచున్నాడో వానికి అల్పదుఃఖప్రాప్తియగును. నేనో మిథ్యావచనరూప పాపకర్మమును తత్ఫలమైన నరకపాపమును ఎఱిగి యున్నాను. అందువలన నాకధిక దుఃఖప్రాప్తియగును. అథవా ఏ పురుషుడు దేహాభిమానముచే యుక్తుడై మిథ్యావచనోచ్చారణము చేయునో ఆ పురుషుడు జీవించియుండినను మృతుడనియే యెఱుంగవలయును. ఎందుకనగా — జీవించియున్నపుడు ఆ మిథ్యావాది పురుషుని సర్వప్రాణులు నిందచేయుదురు. మృత్యువు పొందిన తరువాత వానికి నరకప్రాప్తియగును. ఈ రీతిగా రెండులోకములందును మిథ్యావాదికి దుఃఖప్రాప్తి సిద్ధము. ఇట్లు చెప్పుటచే ఏమి సిద్ధించినదనగా "స్వర్గకామో యజేత" ఇత్యాది విధివాక్యములు "నానృతం వదేత్" ఇత్యాది నిషేధవాక్యములు ఈ ద్వివిధవాక్యములందును సకామపురుషునకధికారముగలదు. నిష్కాముడైన విద్వాంసునకో ఆ విధివాక్యమందధికారము లేకుండినను నిషేధవాక్యమందధికారము గలదు. కనుక నా దధ్యఙ్గమహాత్ముడు "నానృతం వదేత్" అను నీ నిషేధవాక్యమును ఉల్లంఘనము చేయడాయెను.

దధ్యఙ్గుడు — ఓ అశ్వినులారా! బాల్యకాలమునుండి నేనెపుడును మిథ్యావచనము చేయలేదు. ఇపుడు వృద్ధావస్థయందు ఎందుకు చేయుదును? చేయను. ఇకను మిథ్యావచనము చేయకుండుటకు మఱియొక నిమిత్తమును వినుడు — ఓ అశ్వినులారా! దేవతలకును మనుష్యులకును అసురులకును ఇతర సర్వప్రాణులకును నేను ఉపకారము చేయువాడను. ఇది నా స్వభావము. దానిని మీరిద్దఱు ఎఱిగినవారే. ఇపుడు నేను ప్రియాప్రియ పదార్థభోగముచే క్రమముగా పూర్వ పుణ్యపాపములను సమాప్తి చేయుచున్నాను. అజ్ఞాని జీవునకు ఎట్లు ప్రియాప్రియ పదార్థములు హర్షవిషాదములు గలుగజేయుచున్నవో అట్లు నాకు హర్షవిషాదముల గలుగజేయవు. ఎందుకనగా రెండిటియందును నేను సమానముగ నున్నాను. మఱియును ఓ అశ్వినులారా! ఎట్లు లోకమందు భేదదర్శియగు పురుషు

నకు శత్రుమిత్ర ఉదాసీనులుందురా? అట్లు నాకెవడును లేడు అపకారము చేయకయు స్వభావముగానే అపకారము చేయువాడు శత్రువు ప్రత్యుపకారముయొక్క అపేక్ష లేకయే ఉపకారము చేయువాడు మిత్రుడు ఉపేక్ష చేయువాడు ఉదాసీనుడు చిత్సంబంధముచే ఉపకారము చేయువాడు బంధువు అపకారమునకు అపకారము చేయువాడు ద్వేషి వివాదము చేయువారైన ఇద్దఱు పురుషులయొక్క హితచింతనము చేయువాడు మధ్యస్థుడు

మఱియును ఓ అశ్వినులారా ఈ బ్రాహ్మణ శరీరమందును సంపూర్ణ స్థావర జంగమ శరీరములయందును జ్ఞానశరీరమందును హిరణ్యగర్భశరీరమందును నేను సమాన రూపముగ స్థితుడనైయున్నాను నేను సర్వరూపుడను ఓ అశ్వినులారా పురుషుడను నేనే స్త్రీని నేనే నపుంసకుడను నేనే భూతభౌతిక ప్రపంచమును నేనే మనువు నేనే సూర్యుడను నేనే చంద్రుడను నేనే నేనేయగ్ని నేనే సంపూర్ణతారలును నేనే భూర్భువరాది సప్తలోకములును నేనే అతల వితలాది సప్తపాతాళములును ఓ అశ్వినులారా ఎట్లు స్వప్నద్రష్టయగు పురుషుకంటె స్వప్నప్రపంచము వేఱుకాదో అట్లే సంపూర్ణ స్థూలసూక్ష్మ ప్రపంచము నాకంటె వేఱుకాదు సంపూర్ణము నా స్వరూపమే నేను బ్రహ్మాండమందలి ఉత్కృష్ట నికృష్టములగు సమస్త జీవుల కాత్మను సర్వభేదరహిత బ్రహ్మమును నేను నాకు మాయయొక్క స్పర్శయున్నులేదు మాయ యొక్క అభావముగుటవలన తత్కార్యములైన కామక్రోధాది దోషములును నాయందు లేవు ఓ అశ్వినులారా నేనే పరమాత్మదేవుడను లీలామాత్రముచే జగదుత్పత్తియు పాలనమును సంహారమును చేయుచున్నాను ఎట్లనగా ఊర్ణనాభి అన్యసహాయము లేక స్వశరీరమాత్రముచేతనే తంతువులయొక్క ఉత్పత్తిస్థితి లయములను చేయుచున్నది ఐనను ఊర్ణనాభి దృష్టాంతమునకంటె నాయందు యింత విలక్షణత గలదు - ఊర్ణనాభి జంతువైనను సావయవమై సంబంధముగలదై తంతువునకు పరిణామ్యుపాదాన కారణమైయున్నది నేనో నిరవయవుడనై అసంగుడనై జగత్తునకు వివర్తోపాదాన కారణముగనున్నాను ఓ అశ్వినులారా స్వప్నమందు ప్రతీతములైన అశ్వరథాది పదార్థములు స్వప్నద్రష్టకన్న భిన్నములు కావు అట్లే సంపూర్ణ జగదుత్పత్తి స్థితిలయములు పరమాత్మయైన నాకన్న భిన్నములుకావు ఓ అశ్వినులారా ఇటువంటి బ్రహ్మనిష్ఠుడనగు నేను నా ఆశ్రమమందే స్థితుడనైయుండగా ఒక కాలమందు దేవరాజేంద్రుడు నా ఆశ్రమమునకు వచ్చెను నేనా ఇంద్రుని అతిథిగానెంచి యథాశక్తి పూజనము చేసితి పిదప నేనింద్రునితో యిట్లంటిని — హే దేవరాజేంద్ర నీ ప్రసన్నతకొఱకు నేనే ప్రియపదార్థమును నీకొసగుదును అపుడింద్రుడిట్లు పల్కెను — హే ఋషే నీవు నాకు ప్రియపదార్థమిచ్చుటను కోరిన పక్షమందు దుర్లభమైన బ్రహ్మవిద్య నాకివ్వుము ఇట్లింద్రుడు పలుకగనే వాని మధుకాండముయొక్క అర్థయుక్తమైన దుర్లభ బ్రహ్మవిద్యోప

దేశము చేసితి. ఆ బ్రహ్మవిద్య సంపూర్ణమైన తరువాత ఆ దేవరాజేంద్రుడు నాకు గురుదక్షిణ యిచ్చెను. ఆ గురుదక్షిణ యేమనగా — హే బ్రాహ్మణ ఈ దినమును మొదలు ఈ బ్రహ్మవిద్యను ఎవ్వనికిని చెప్పవద్దు. నీవు మోహితుడవై యెవనికైనను ఈ బ్రహ్మవిద్య చెప్పితివా నీ మస్తకమును నేను వజ్రముచే ఛేదనము చేసెదను. ఓ అశ్వినులారా ఈ ప్రకారమగు నాజ్ఞ ఎప్పుడింద్రుడు నాకు చేసెనో అప్పుడు నేనా యాజ్ఞ నంగీకరించితిని. అందువలననే మీకు బ్రహ్మవిద్యోపదేశము చేయుటయందు నాకు మహాచింత గలిగినది.

ఆక్షేపము — హే భగవన్ ఎప్పుడు నీవిందునకు బ్రహ్మవిద్యోపదేశము చేయకుందుటయను వచనమిచ్చితివో అప్పుడు మాకేలాగున ఉపదేశము చేయుదువు? సమాధానము — ఓ అశ్వినులారా నేను పూర్వము మీకు బ్రహ్మవిద్యోపదేశము చేసెదనని వచనమిచ్చియుంటిని. ఆ తరువాతనే యింద్రునకు ఉపదేశము చేయకుందుటను గూర్చిన వచనమిచ్చియుండినది. అందుకు "ఎవ్వనికిని నేను బ్రహ్మవిద్యోపదేశము చేయనని నియమపూర్వకముగ ఇంద్రునకు వచనమివ్వలేదు. మరియేమనిన నేనెవ్వనికైన బ్రహ్మవిద్యోపదేశము చేసిన పక్షమందు నా మస్తకఛేదనము చేయుమని" మాత్రము వచనమివ్వబడియున్నది. కనుక మీకు బ్రహ్మోపదేశము చేయుటయందు నాకేయొక ప్రతిబంధకమును లేదు. నా వచనము సత్యము చేయుటకొఱకు నేనవశ్యముగ మీకు బ్రహ్మవిద్యోపదేశము చేసెదను. ఆక్షేపము — హే భగవన్ ఇంద్రుని వజ్రముచే నగు మృత్యువు మాకొనర్చు యుపదేశమందు ప్రతిబంధకమగునుగదా? సమాధానము — ఓ అశ్వినులారా మరణభయము నాకు లేదు. ఏలనగా — సంసారమందే జీవుడు పుట్టుచున్నాడో వానికేదో యొక నిమిత్తముచే మృత్యువవశ్యముగా నైయేతీరును. ఇతర నిమిత్తములకన్న ఇంద్రుని వజ్రముచే నాకు మృత్యువైన పక్షమందు అది అత్యంత దుర్లభమేయగును. అభిప్రాయము — దధ్యంగఋషి తన ప్రతిజ్ఞాపాలనము కొఱకు ఇంద్రుని భయమును లెక్కింతలేద లోకమందు నాకు కీర్తి యగును. ఓ అశ్వినులారా సంపూర్ణ ధనము నష్టమైనను మేలే స్త్రీ పుత్రాదుల పరిత్యాగమైనను మేలే తనకు మృత్యువైనను మేలే కాని మిథ్యావచనము బుద్ధిమంతులకు ఉచితముగాదు. ఓ అశ్వినులారా ఇప్పుడు నాకు గలచింత నా మృత్యువును గూర్చి కాదు. మరేమన నేను నా మృత్యువును తుచ్ఛముగ నెంచి మీ యుపదేశమందు ప్రవృత్తుడనైనను నాకు మిథ్యావచన సంబంధమైన మహాచింత యున్నది. ఏలాగనగా — నేను మీకు బ్రహ్మోపదేశము ఆరంభము చేయుటతోడనే ఇంద్రుడు నా మస్తకమును ఛేదనము చేసినప్పుడు ఏ రీతిగా నేను మీకుపదేశము చేయుదును. అప్పుడు నా వచనము మిథ్యయగును కదా. ఓ అశ్వినులారా ఈ ప్రకారమగు చింత నాకు గలదు. మీ రిద్దఱు బుద్ధిమంతులు కాబట్టి ఏ యుపాయము నేను చేయవలెనో మీరు నాకు చెప్పుడు. ఋషి — ఓ అశ్వినులారా దధ్యంగఋషి ఈ ప్రకారముగ మీకు చెప్పుటతోడనే స్వార్థముకై లోభిష్ఠులైన మీ రిద్దఱు అశ్వినీకుమారులితో సిద్ధపడి

హే గురో దురాత్ముడైన ఇంద్రునివలన మీరు భయపడవద్దు ఎందుకనగా — అంగ
ములను సంధి చేయగల అమృతసంజీవనీవిద్య నేనెఱుంగుదును కనుక ఇంద్రప్రేరిత వజ్ర
మున్ను ఆ విద్యచే నిష్ఫలమగును హే గురో వజ్రమును నిష్ఫలము చేయుట నీ వ్రతము
లేనిపక్షమందు ఇంకొక యుపాయము చేసెదము అదేమనగా — ఈ సమ్ముఖముగ
గనబడు అశ్వముయొక్క మస్తకమును ఛేదనము చేసెదము ఆ తరువాత మీ మస్తక
మును ఛేదించి ఆ యశ్వమస్తకమును మీ కంఠముమీద స్థాపనముజేసి మీ మస్తకము
నశ్వకంఠముమీద స్థాపనము చేసెదము హే గురో ఈ యుపాయముచే నీ ఫలమగును
మొదటిది — మీయొక్కయు అశ్వముయొక్కయు మరణముకాదు రెండవది మాకు
గురుహత్యకాదు మూడవది మీ కపమృత్యువుకాదు వజ్రముచే గలుగు మృత్యువు అప
మృత్యువని శాస్త్రము నాలవది మీరు మాయెడ గావించిన ప్రతిజ్ఞ మిథ్యావచనముకాదు
ఇంత ఫల మీ యుపాయమందు గలదు ఓ శిష్యులారా స్వార్థలోభముచే యుక్తులైన
మీ ట్లు చెప్పగా సమర్థుడైన ఆ మునీశ్వరుడు మీ వచనము నంగీకరించెను తదనంతరము
దయారహితుడైన పురుషుడు పశువుయొక్క మస్తకము నెట్లు ఛేదనము చేయునో
అట్లు దయారహితులైన మీ ద్దఱు శస్త్రముచే మీ గురువుయొక్క మస్తకమును ఛేద
నము చేసితి అట్లే అశ్వముయొక్క మస్తమున్ను ఛేదనముజేసి గురుమస్తక మశ్వ
గ్రీవముమీదను అశ్వమస్తకము గురుకంఠముమీదను స్థాపనము చేసితి అపుడు హయ
సంజ్ఞను పొందిన మీ గురువగు యా దధ్యఙ్ఙమహర్షి మీకు మొదటనే చిత్తశుద్ధి సాధనము
లగు కర్మోపాసన లుపదేశించి యిట్లనెను — ఓ శిష్యులారా ఎంతవఱకు చిత్తశుద్ధి
గాలేదో అంతవఱకు కర్మోపాసనలు చేయవలసినది. చిత్తశుద్ధ్యనంతరము వాటి ప్రయో
జనము లేదు అపుడు తత్పరిత్యాగముజేసి కేవల వేదాంతవిచారమే సదా చేయవలసినది

తదుపరి మీ గురువు ఇంద్రునకుపదేశము చేయబడినదైన బ్రహ్మవిద్యయే మీ
కుపదేశము చేసెను మఱల మీ గురువు మీతో నిట్లనెను — ఓ శిష్యులారా ఇపుడు
మీ కుపదేశము చేయబడినదైన ఈ బ్రహ్మవిద్యను నేటినుండి మున్ముందు ఏ మునీ
శ్వరుడును నిశ్శంకుడై స్వశిష్యున కుపదేశము చేయడు ఎందుకనగా — హస్తమందు
వజ్రము గైకొని నన్ను చంపుటకొఱకు ఇంద్రు డాకాశమందు స్థితుడైయున్నాడు ఎపుడు
నేను మీకు సమగ్రవిద్యోపదేశము చేసెదనో అపుడా ఇంద్రుడు నా మస్తక మవశ్య
ముగా ఛేదనము చేయును అపుడు నా మస్తకచ్ఛేదనమును జూచి ఇంద్రునిచే భయము
పొందినవారైన మునీశ్వరులు తమ ప్రియశిష్యులకున్ను సంపూర్ణ బ్రహ్మవిద్యోపదేశము
చేయరు మాకేమనిన కాంక్షిత మొందలగు కొందఱు ఋషులైనను స్వశిష్యులకు అర్ధ
బ్రహ్మవిద్యను ఉపదేశము చేయుదురు కొందఱు ఋషీశ్వరులు తపస్సుచే పరమాత్మను
ప్రసన్నముగజేసి ఆ పరమాత్మానుగ్రహముచే యుక్తులై స్వశిష్యులకు బ్రహ్మవిద్యోప
దేశము చేసెదరు వారిన్ని ఇంద్రునిచే చిన్మాత్రభయమగును సూర్యసమాన తేజము

గలవాడైన మహాభాగవత శిష్యుడై ఒక్క యాజ్ఞవల్క్యముని దప్ప ఇతర మహర్షీశ్వరులందఱును ఇంద్ర భయమును పొందుదురు ఒక్క యాజ్ఞవల్క్యశ్రీము మాత్రము ఇంద్రు త్యముచేయ స్వశిష్యులకు బ్రహ్మవిద్యోపదేశము సంపూర్ణముగ చేయును ఓ ఆర్యులారా ఈ ప్రకారముగ చెప్పి ఆ దధ్యఙ్గమహర్షి మీకు సంపూర్ణ బ్రహ్మవిద్యను ఉపదేశము చేసెను అపుడు వెంటనే దురాత్ముడగు ఇంద్రుడు వజ్రముచే ఆ మహర్షి యొక్క ఛ్ఛేదము గావించెను మునీశ్వరు మస్తకము భూమిమీద పడి దిజూచి వెంటనే మీరా మస్తకము నెత్తి అశ్వ(ము మీద స్థాపనము జేసి అశ్వశీర్షము మీదనున్న మునీశ్వరు మస్తకమును దెచ్చి మఱల మునీశ్వరుని (మువిూద స్థాపనము చేసితి ఓ ఆర్యులారా దధ్యఙ్గమహర్షిచే నే బ్రహ్మవిద్య మీకుపదేశింపబడి దో మఱియు నే బ్రహ్మవిద్యాలోభముచే (గురుమస్తకచ్ఛేదనరూపమగు అనుచితకర్మము మీరు చేసితిరో ఆ బ్రహ్మవిద్యయే మఱల మీకు స్మృతి వచ్చుటకొఱకు సంక్షేపముగా నేను కథనము చేసెదను

ఓ ఆర్యులారా ఎట్లు లోకమందు ఒక మహారాజు స్వ వాసముకొఱకు ఒక మహానగరము నిర్మించి తరువాత అల్పాల్పగ్రామముల సృజించుచున్నాడో ఆ ప్రకారముగ జగత్కారణుడై పరమాత్మదేవుడు మొదట సమష్టి శరీరరూపమగు ఒక మహానగరమును సృజించి తదనంతరము వ్యష్టిశరీరరూప అనంతావధి అల్పాల్ప గ్రామములను సృజించుచున్నాడు వానిలో గోయశ్వాదులను నాలుగు పాదములు గలవి మనుష్యాదులను రెండు చరణములు గలవి సర్పాదులను పాదములేనివి మూడు పాదములు గలవి ఏకపాదము గలవియగు ఒక్కొక్కజాతి మొదలైనవానిని రచించుచున్నాడు మఱియు పక్షి స్వశరీర గూడు చేసి ఎట్లు తద్గృహమందు ప్రవేశము చేయుచున్నదో అట్లు ఈ వ్యాపకుడై పరమాత్మదేవుడున్ను పక్షిచే తాభిమానరూప అత్యంత సూక్ష్మశరీరమును ధారణముజేసి ఆ నగరమందు వాసము జేయుచున్నాడు అందువలన నీ పరమాత్మదేవుడు శాస్త్రమందు పురుషుడనబడెను అథవా — ఈ పరమాత్మదేవుడు అస్తిభాతి ప్రియరూపముచే సమస్తశరీరరూప పురములను పూర్ణముగా చేయుటవలన పురుషుడనబడెను మఱియును ఓ ఆర్యులారా తంతువులచే వ్యాప్తమైన పటము తంతువులందే స్థితమైయున్నట్లు సంపూర్ణ జగత్తు ఆత్మయందు స్థితమైయున్నది ఓ ఆర్యులారా నీ ఆనందరూపాత్మ పూర్వము సకల శరీరములందు ప్రవేశము చేయుచున్నాడో ఆ యానందరూపాత్మ మీ హృదయమందును నా హృదయమందును సకల ప్రాణులహృదయమందును విద్యమానమై విశేషరూపముగ ప్రతీతమగుచున్నాడు ఎట్లు అగ్నిచే తప్తమగు ఘటమందున్న జలము తప్తమనబడిదో తలఘటమందలి జలము తలమనబడిదో అట్లే ఈ యానందరూపాత్మయు స్థూలశరీరతాదాత్మ్యముచే స్థూలముగాను సూక్ష్మశరీరతాదాత్మ్యముచే సూక్ష్మముగాను మూఢశరీరతాదాత్మ్యముచే మూఢుడు

గాను బుద్ధిమచ్ఛరతాదాత్మ్యముచే బుద్ధిమంతుడుగాను — ఈలాగున అజ్ఞానముచే మోహితుడై అన శరీరోపాధిధర్మములను తనయందే యెఱుఁగుచున్నాడు ఎట్లనగా — విషయాసక్తుడైన కామియగు పురుషుడు కామినిని చింతాతురముగజూచి తాను చింతాతురుడగుచున్నాడు కామినిని దుఃఖిగాజూచి తాను దుఃఖియగుచున్నాడు కామినిని ప్రసన్నముగాజూచి తాను ప్రసన్నుడగుచున్నాడు

ఓ శిష్యులారా ఈ పరమాత్మదేవుడు సృష్ట్యారంభకాలమందు ఆకాశాదిభూతములను తత్కార్యములైన శరీరాదులను శబ్దాది ప్రపంచమును సృజించి ఆయా సకల పదార్థములతో తాదాత్మ్యసంబంధమునుబొంది వాటి భిన్నభిన్న నామములను నొసంగుచున్నాడు ఓ శిష్యులారా వాస్తవముగ భేదరహితుడైన అసంగుడైన పరమాత్మ నానాప్రకారభేదముల వేటిని పుట్టించుచున్నాడో అదియంతయు తన ఇంద్రత్వమును తెలిపించుటకొఱకేయగును అభిప్రాయము — ఈ పరమాత్మదేవుడు సంపూర్ణప్రపంచమును సృజించి ఆ సంపూర్ణ ప్రపంచమును ఆత్మరూపముగా చూచుచున్నాడు కనుక ఆ పరమాత్మదేవుడు ఇంద్రసంజ్ఞను పొందుచున్నాడు. ఆ ఇదంద్రసంజ్ఞ జగదుత్పత్తిగాక సంభవింపదు అందువలన వాస్తవముగ భేదరహితుడైనను ఆ పరమాత్మదేవుడు నానాప్రకారభేదములను పుట్టించుచున్నాడు ఓ శిష్యులారా లోకమందు మాయావియగు ఇంద్రజాలికుడు స్వమాయచే నానాప్రకారములగు హస్తివ్యాఘ్రాదిరూపములను ధరించుచున్నాడో అట్లే ఒకడైన పరమాత్మదేవుడు స్వమాయచే నానారూపములను ధరించుచున్నాడు ఐనను ఆ మాయాకృతవిశేషరూపములచే పరమాత్మయొక్క అస్తిభాతిప్రియరూపస్వభావము నివృత్తముగాలేదు ఓ శిష్యులారా లోకమందు బుద్ధిమంతుడగు సువర్ణకారుడును సువర్ణాదిపదార్థము స్వభావమును విడచి వాటియందన్యథాభావము చేయుటయందు సమర్థుడుకాడు మఱేమనిన సువర్ణాదులయందు కటకకుండలాది నానా ప్రకారవిశేషరూపములనుమాత్రము చేయుచున్నాడు పెక్కుశిల్పకారులు ఏకత్రులైనను తంతురూపమగు తమును సువర్ణరూపముచే చేయజాలరు అట్లే సహస్రకులాలు ఏకత్రులైనను కాష్ఠమును మృత్తికచే చేయజాలరు

ఆక్షేపము — హే భగవన్ ఉపాయముచే అన్యభావప్రాప్తిగానిపక్షమందు రసాయనశాస్త్రమందు వ్రాయబడిన తామ్రాదులను సువర్ణముచేయుప్రకారము వ్యర్థమగునుగదా? సమాధానము — రసాయనశాస్త్రప్రకారముగ తామ్రమును సువర్ణముచేసినను కూడ సత్యసువర్ణమునకుత్పత్తి గానేరదు ఉపాయముచే సువర్ణమునకుత్పత్తియైనపక్షమందు అసత్యమైన శృంగమునకును వంధ్యాపుత్రునకును ఉత్పత్తిగావలసియుండెను అట్లగుటలేదు మఱేమనిన ఔషధబలముచే తామ్రాది ధాతుసంబంధరక్తరూపముయొక్క తిరోధానమై దానియందు పీతవర్ణము జనించుచున్నది ఆక్షే

పము — హే భగవన్ వస్తువుయొక్క స్వభా ము అన్యథా గానిపక్షమ దు కులా ద డ చక్రాదులచే ఘటోత్పత్తియగుచు డ ఆకులాలాదులు వ్యర్థముగావలసియు డె
సమాధానము — ఓ శిష్యులారా కులాలాదులచే మృత్తిక అన థా భావమును పొంద లేదు మరేమనిన ఆ మృత్తిక ఘటశరావాది విశేషరూపములను పొ ది ది ఈ రీతిగ కులాలాదులు వ ర్థములుకావు ఆక్షేపము హే భగవన్ ఘట రావాది విశే రూపములు మృత్తికాస్వభా ములని యె దులకనగూడదు సమాధా ము - ఓ శిష్య లారా ఘటశరావాది విశేషరూపములు మృత్తికాస్వభావమైనపక్షమందు ఆ ఘట శరావాదుల నాశమైన రువాత మృత్తికాప్రతీతి గాకు డవలసియు డె మృత్తికాప్రతీ తిరోహ యగుచున్న అభిప్రాయము - ఏ వస్తువుయొక్క యే స్వభావముగలదో ఆ స్వభావముయొక్క ని వృత్తియగుటచే ఆ వస్తువుయొక్కయే నివృత్తియగుచున్న ఎట్లనగా - తేజస్స్వభావమైన ప్రకాశముయొక్క వృత్తియగుటచే తేజముయొక్కయు ని వృత్తియగుచు న్నది అథవా లోకమ దును విశేషరూపముయొ క్క నాశమగుట వస్తువుయొక్క నాశమగుటలేదు చూడుమరి మృత్తికా సువర్ణములయొక్క విద్య మా కాలమందు ఘటకుండలాది విశేషరూపము ప్రతీతిగాదు అందు లన నా విశే రూపములు మృత్తికాసువర్ణాదుల దు ఆగమాపాయి ధర్మములై యున్నవి

మఱియు ఏ పదార్థము అగమాపాయియగునో ఆ పదార్థము వస్తువుయొక్క స్వభావముకాదు చూడుము మాయావియగు ఐ దజాలికుడు స్వమాయాప్రభావము ఒకపుడు సీ హరూపమును మఱియొకపుడు హ స్తిరూపమును ధారణచేయుచున్నాడు ఆ సీ హరూపతయు హ స్తిరూపతయు ఆమాయావిపురుషునియ దు స ర్వదా యు డదు ఏదోయొకనిమిత్తమునుబట్టి ఒకపు డు డును ఇవ్విధమున ఆగమాపాయి యగుటవలన సి హతయు హ స్తితయు ఆ మాయావిపురుషుని స్వభావముకాదు ఆ విశేషరూపము వస్తున్యాయముగ సత్యరూపమైనపుడు వస్తుస్వభావన్యాయముగ ఆ విశేషరూపమున బాధగాకు డవలసియు డె బాధయే కనబడుచున్నది ఈలాగున విశేషరూపముల సత్యములు కావు మరేమనిన త్యమునకన్న విలక్షణములు మఱియును ఆ విశేషరూ పములు అసత్యములును కావు ఎందుకనగా- వ ధ్యాపుత్ర శశశృ గాది అసత్యపదా ములో నేత్రాదీ దియస బంధముచే ఎవని ని ప్రతీతముగావు ఈ విశేషరూపము లైననో సకలప్రాణులకు నేత్రాదిస బ ధముచే ప్రత్యక్షమగుచున్నవి ఈలాగున న సత్యమునకన్నను విలక్షణములు మఱియు ఏ పదార్థము సత్యాసత్యములకన్న విలక్ష ణమో ఆ పదార్థము శు జతన్యాయముగ మిథ్యయేయగును ఏ పదార్థము మిథ్య యగునో ఆ పదార్థము మాయాకార్యమేయగును ఈలాగున స పూర్ణ విశేషరూపము లకు మాయయే కారణమైయున్నది ఓ శిష్యులారా వా స్తవముగ అత్య తాసత్తె విశేషరూపముగలదో అది నేత్రాదులచే పత్యక్షముగాకు డవలసియు డును ఆ విశే

రూపముయొక్క ప్రత్యక్షజ్ఞానమే సకలజనులకగుచున్నది అది దేనియొక్క ప్రభావముచే ప్రత్యక్షమైనదో దానిని మాయయను పేరు అభిప్రాయము జగతియందు భుజింపని పురుషుని స్థూలతనుజూచి ఆ స్థూలరాతిభోజనముగాక సంభవింపమివలన రాతిభోజకల్పనయైనట్లు అత్యంతాసత్యమైన విశేషరూపముయొక్క ప్రతీతి మాయగాక సంభవింపమివలన ఆ విశేషరూపప్రతీతియే మాయయొక్క కల్పన చేయుచున్నది

ఆక్షేపము — హే భగవన్ అత్యంతాసత్యములైన వంధ్యాపుత్రశశశృంగాదులయొక్క జ్ఞానము ప్రత్యక్షప్రమాణముచే నెన్నడును గాదు. మఱియు అత్యంతాసత్యములైన, విశేషరూపముయొక్క జ్ఞానము సర్వులకగుచున్నది దానియందు కారణమేమి

సమాధానము — ఓ శిష్యులారా అసత్యములైన వంధ్యాపుత్రశశాదులకును ఘటాది విశేషరూపములకును వాస్తవముగ భేదము లేకుండినను దుర్ఘటయర్థమును సిద్ధిచేసినదైన మాయయే వానికి భేదకల్పన చేయుచున్నది మఱియు ఇట్లు విశేషరూపము శశశృంగము తద్భేదము — ఇవి మాయచే కల్పితములో అటే మాయయు మాయచేతనే కల్పింపబడియున్నది ఎందుకనగా ఎట్లు ఘటాది విశేషరూపము శశశృంగాదికము మఱియు తద్భేదము అసత్యమో అట్లు మాయయు అసత్యమే అసత్యవస్తువుయొక్క సిద్ధియో మాయలేక ఘటిల్లదు అభిప్రాయము — గుహస్థిత వ్యాఘ్రముయొక్క జ్ఞానము ప్రత్యక్షప్రమాణముచే నగు విధమున మాయయొక్క జ్ఞానము ప్రత్యక్షప్రమాణముచేగాదు ఎందువలనగా ఏ పదార్థముచే ఏ పదార్థమునకు నివృత్తియగుచున్నదో ఆ పదార్థముచే నా పదార్థమునకు సిద్ధికాదు ప్రకాశముచే అంధకారమునకు నివృత్తియగుచున్నది ఆ ప్రకాశముచే నెట్లు అంధకారమునకు సిద్ధికాదో అట్లే ప్రమాణజన్యజ్ఞానముచే మాయ నివృత్తమగుటవలన ప్రమాణముచే మాయయొక్క సిద్ధికాదు మఱిమ ముచే మాయచేతనే మాయయొక్క సిద్ధియగును ఓ శిష్యులారా అసత్యములైన వంధ్యాపుత్రశశశృంగాదులకును ఘటాది విశేషరూపములకును ఏ హేతువుల భేదమగుచున్నది ఈ ప్రకారమగు ప్రశ్నను వైదై అజ్ఞానిపురుషుని యడిగినపుడా యజ్ఞానిపురుషుడు నేనెఱుంగనని యుత్తరమిచ్చెను ఆ వచనములో నేనెఱుంగనను ఈలాటి ప్రతీతి అజ్ఞానిపురుషునకేదిగలదో ఆ ప్రతీతియే దుర్ఘటమాయకు సాధకముగానున్నది ఇపుడు మాయయొక్క దుర్ఘటత బోధ చేయుటకొఱకు మాయాశబ్దమునకు నాలుగు ప్రకారములగు అర్థములు నిరూపింపబడుచున్నవి — టీకా ముందు లేనిదానిని విద్యా నుటు మాయయనుచున్నారా అథవా కార్యకారణరూప జగద్భేదమునకు హేతువైనది మాయయని యనుచున్నారా అథవా ఆత్మస్వరూపజ్ఞానమును అచ్ఛాదనము చేయుదానిని మాయయనుచున్నారా అథవా యథార్థజ్ఞానముచే నివృత్తమైనదాని మాయయనుచున్నారా ఇపుడు మాయాశబ్దార్థము స్పష్టముగా చూపబడుచున్నది —

ఓ అశ్వనులారా ఈయానందరూపాత్మ వాస్తవముగ అసంగుడు స్వప్రకాశుడు భేదత్రయరహితుడు ఇటువంటి అసంగాద్వితీయుడైన ఆత్మయందు మాయాసంబంధము వాస్తవముగాదు మఱియు అసంగాద్వితీయాత్మయందు వాస్తవముగ జగత్కారణత్వము సంభవింపదు శ్రుతియందో ఆత్మకు జగత్కారణత్వము జగద్రూపత్వము చెప్పబడియున్నది. ఈ పక్షముగ విచారముజేసి వేదవేత్తలగు పురుషులచే అసంగాత్మయందు జగత్కారణతాదికమునకు మాయయొక్క కల్పన చేయబడినది మఱియును ఓ అశ్వనులారా ఎట్లు సూర్యోదయమగుటచే అంధకారనివృత్తియగుచున్నదో అట్లే జ్ఞానముచే అజ్ఞాననివృత్తియగుచున్నది. ఈయానందరూపాత్మయే సంపూర్ణజగత్తునకుత్పత్తి స్థితి లయకారణుడైయున్నాడు మఱియు నీసంపూర్ణజగత్తు అస్తిభాతిప్రియరూపమైయున్నది. ఆత్మ సచ్చిదానందరూపుడై బ్రహ్మరూపుడైయున్నాడు ఈప్రకారము గల అధిష్ఠానముయొక్క యథార్థజ్ఞానముచే అజ్ఞానమునకు నివృత్తియగుచున్నది మఱియును ఓ అశ్వినులారా జ్ఞాతయొక్క విశేషరూపమునైన సర్పదండాదులు రజ్జువుయొక్క యథార్థజ్ఞానముచే నివృత్తమగునట్లు అశేష ఆత్మయొక్క విశేషరూపమైన ఏ ప్రపంచము లదో మఱియు ప్రపంచకారణమైన ఏయజ్ఞానముగలదో అవి అధిష్ఠానాత్మయొక్క సాక్షాత్కారముచే నివృత్తమగుచున్నవి ఈహేతువువలన శాస్త్రజ్ఞులగు పురుషులు అజ్ఞానమునకు మాయయనుచున్నారు మఱియును ఓ అశ్వనులారా ఎట్లు దీపముచే అంధకారజ్ఞానముగాదో అట్లే మాయావివేకులు ఎచ్చటెచ్చట తమ దృష్టిని ఉంచుచున్నారో అచ్చటచ్చట మాయను గానరు అందువలన యథార్థజ్ఞానముచే నివృత్తమగునట్టిది మాయయనబడినది మఱియును ఓ అశ్వనులారా జగత్కారణమైన మాయ ఒకటిగానుండినను ఇది ఘటము ఇది పటము ఇత్యాది అనేకజ్ఞానములచే ఘటాదివిషయక అనేక అజ్ఞానములను నివృత్తము చేయుచున్నది కనుక ఒకటే మాయ అనేకరూపములను ధారణ చేయుచున్నది ఆయనేక రూపములను శాస్త్రమందు తూలాజ్ఞానము అవస్థాజ్ఞానమున్నయనబడినది. మూలాజ్ఞానమునకును తూలాజ్ఞానమునకును ఈ భేదము గలదు — ఏయజ్ఞానము బ్రహ్మభిన్నమై బ్రహ్మమునాచ్ఛాదించునో బ్రహ్మజ్ఞానముచే నివృత్తమగునో అది మూలాజ్ఞానమనబడును మఱియు ఏయజ్ఞానము ఘటాదివిషయావచ్ఛిన్న చైతన్యమునకాశ్రితమై ఆవిషయావచ్ఛిన్న చైతన్యమునే ఆచ్ఛాదించునో మఱియు ఆఘటావచ్ఛిన్న చైతన్యజ్ఞానముచేత నివృత్తమగునో అది తూలాజ్ఞానమనబడును అథవా అవస్థాజ్ఞానమనబడును ఈయవస్థాజ్ఞానమును గ్రహణముచేసియే "ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే" ఇత్యాది శ్రుతులందు మాయకు అనేకత్వము చెప్పబడియున్నది మఱియు "అజామేకాం" ఇత్యాది శ్రుతులందు మాయకు ఏకత్వము చెప్పబడియున్నది ఆమూలాజ్ఞానమును గ్రహణముచేసియే ఈపరమాత్మరూపుడైన ఇంద్రుడు మాయావియగు ఇంద్రజాలికునివలె నానారూపములను ధారణచేయుచున్నాడు

ఈ ప్రకారముగ వ్యాసభగవానాది తత్త్వవేత్తలచే మాయవలన పరమాత్మయందు నానారూపత చెప్పబడియున్నది. వినను ఆ మహాత్ములగు పురుషులకు ఆత్మయొక్క నానాత్వమందు తాత్పర్యము లేదు మాత్రమున ఆత్మైకత బోధన చేయుటకొఱకు ఆ మహాత్ములు శాస్త్రప్రమాణముచే సిద్ధములైన నానాప్రకార భేదములను అనువదించుచున్నారు లోకప్రసిద్ధార్థమును కథనము చేయునదైన వచనము అనువాదమనబడినది ఎట్లనగా "వహ్నిర్హిమస్య భేషజమ్" అగ్ని శీతమున కౌషధమను నీవచనము లోకప్రసిద్ధార్థమును అనువదించుచున్నది మఱల ఆ మహాత్ములు జగత్కారణమందు లౌకిక ప్రమాణములకు అప్రవృత్తిని జూచి సకల వ్యవహారసిద్ధికొఱకు ఒకే మాయను కారణరూపముచే కల్పన చేయుచున్నారు అభిప్రాయము సమస్త విద్వత్పురుషులు అద్వితీయాత్మయొక్క బోధకొఱకును మూఢజనుల బుద్ధివృద్ధికొఱకును ఆ అద్రూపాత్మయందు అనేక ప్రకారములుగ జగదారోపణము చేయుచున్నారు ఓ అవ్యసులారా ఈ యభిప్రాయముచేతనే దధ్యఙ్మహర్షిచే మీకు బోధయగుటకొఱకు ఆత్మభేదమునకు కారణమైన శరీరేంద్రియ విషయములయొక్క భేదకథనము చేయబడినది గాని ఆత్మభేదమందు ఆ మహర్షికి తాత్పర్యము లేదు మఱియు ఆత్మభేదారోపణముజేసి తన్నిషేధద్వారమున అద్వితీయాత్మ తెలియుటయందే ఆ మహర్షికి తాత్పర్యముగలదు

ఓ అవ్యసులారా స్వర్గస్థిత ఇంద్రుడు త్రైలోక్యముకొఱకు స్వమాయచే అనేక రూపముల ధారణ చేయుచున్నాడు ఆ యింద్రుని రథమున కనేక అశ్వములు కట్టబడియున్నవి అట్లే యీ సంసారమను రథస్థితుడై పరమాత్మరూపుడైన ఇందు రథమునకు అత్యంతప్రబలములైన ఇంద్రియరూపాశ్వములు విద్యమానమైయున్నవి ఆ యింద్రియరూపాశ్వములు ఒక్కొక్క శరీరమునకు పది పది గలవు ఆనపూర్ణ ఇంద్రియరూపాశ్వములు ఆత్మకు భేదము కల్పించునవైయున్నవి అభిప్రాయము — నేత్రాదీంద్రియములకెపుడు విషయములతో సంబంధమగునో అపుడంతఃకరణవృత్తి ఆ విషయాకారమగును కనుక నేత్రాదీంద్రియములు అంతఃకరణవృత్తులను భేదము చేయునవిగానున్నవి మఱియు వృత్తులభేదమైన తరువాత ఆ వృత్తులందు ప్రతిబింబుడైన ఆత్మయొక్కయు భేదమగుచున్నది ఈ రీతిగా ఇంద్రియరూపాశ్వములు ఆత్మభేదము చేయునవైయున్నవి ఇట్లు ఆత్మయందు భేదాధ్యారోపణమును జూపి ఇపుడపవాదమును జూపుచున్నాను

ఓ అవ్యసులారా ఏ యింద్రియములచే ఈ యాత్మభేదము బోధింపబడెనో ఆ యింద్రియసహిత సకల ప్రపంచమున యాత్మదేవుడు అధిష్ఠానరూపముగానున్నాడు ఆ దువలననే "నేతి నేతి" యను శ్రుతి కల్పితప్రపంచమును నిషేధముజేసి సర్వభేదములచే రహితుడైన అధిష్ఠానరూపాత్మను బోధన చేయుచున్నది ఇట్లు చెప్పుటచే త్వంపదార్థశోధనమైనది ఇపుడు తత్పదార్థశోధనము చెప్పెదను — ఓ అవ్యసులారా ఏ

వస్తువు ఎన్నివిధములుగను భేదమును పొందదో దాని విద్వాంసులు బ్రహ్మమని నిశ్చయము చేయుచున్నారు ఆ బ్రహ్మ మెట్లున్నదనిన — పూర్వపశ్చిమాది దిక్కులు భూత భవిష్యాది కాలములు మఱియు అంతర్బాహ్య వ్యాప్తముగనున్న యే పదార్థములు ఏవేవి గలవో వాటిచే హీనము గుట్టిదైయున్నది ఇది తత్పదార్థ నిరూపణము ఇప్పుడు త్వంపదార్థ భేదమును జెప్పుచున్నాను — ఓ ఆర్యులారా సమస్త దేహధారి జీవులకు ఒకడే అద్వితీయమగు ఆత్మ గలడు ఆ యద్వితీయాత్మ అహం బ్రహ్మాస్మి ఇత్యాది మహావాక్యములచే బ్రహ్మరూపముగ నెఱుంగదగినవాడు ఆ బ్రహ్మరూపాత్మ ద్రష్టృరూపముచే శ్రోతృరూపముచే సంపూర్ణ జగత్తు కనుభవము గలుగజేయుచున్నాడు ఆ జగదాత్మ సమస్త బుద్ధులకు సాక్షిగానున్నాడు మఱియు స్వప్రకాశానందస్వరూపుడుగానున్నాడు ఓ ఆర్యులారా ఈ ప్రకారముగ మీ గురువగు దధ్యంగమహర్షి సకల ముముక్షుజనుల శ్రేయముకొఱకు మీకాదరూపాత్మను బ్రహ్మరూపముచే నుపదేశము చేసెను

శ్రీగురువు — హే శిష్య ఈ ప్రకారముగ ఆ ఋషి అశ్వినీకుమారులకు పూర్వమైన గుహ్యవృత్తాంతము కథనము చేసెను ఆ ఋషియొక్క వచనము శ్రవణము జేసి, అశ్వినీకుమారులు అత్యంత ప్రసన్నులై వాని సర్వజ్ఞత నెఱిగి ఆ మహాత్ముడగు ఋషి ప్రణామము గావించిరి మఱియు ఏ కార్యముకొఱకు ఆ ఋషి వచ్చెనో ఆ కార్యమును అశ్వినీకుమారులు సిద్ధిపఱచిరి మఱియు హే శిష్య పూర్వము నీవు శాక్షితకీఋషియొక్క భయకారణము అడిగితివి ఆ భయకారణమును ఈ యితిహాసద్వారముగా నీకు విస్తారముగ కథనము చేసితిని దధ్యంగమహర్షి యొక్క మస్తకచ్ఛేదమును జూచి ఆ శాక్షి ఋషి ఇంద్రుని వలన భయమును పొంది శిష్యులకు సంపూర్ణ బ్రహ్మవిద్యోపదేశము చేయుటమానెను ఇదే వాని భయకారణము

హే శిష్య దధ్యంగాథర్వణ మహర్షియొక్కయు అశ్వినీకుమారులయొక్కయు ఇంద్రునియొక్కయు పరస్పర సంవాదరూపమగు నీ యితిహాసమును నేను నీకు కథనము చేసితిని ఈ యితిహాసమే పూర్వము వేదమంత్రములచే కథనము చేయబడియున్నది ఇక నిపుడు నీవేమి శ్రవణము చేయదలచితివో చెప్పుము ఇతి

ఇతి శ్రీమదాత్మపురాణే చతుర్థోధ్యాయః

అథ పంచమాధ్యాయారంభః

చతుర్థాధ్యాయమందు యజుర్వేద బృహదారణ్యకోపనిషత్సంబంధ మధుకాండార్థము నిరూపణచేసి ఇపుడు పంచమాధ్యాయమందును షష్ఠాధ్యాయమందును ఆ బృహదారణ్యకోపనిషత్సంబంధ యాజ్ఞవల్క్యకాండము నిరూపణము చేయుచున్నాను — పూర్వాధ్యాయమందలి దధ్యఙ్ఙమహర్షి యొక్క ఆఖ్యానము విని శిష్యుడు పరమాశ్చర్యమును బొంది మఱికొంత యడుగ నభిలాషగల్గి అత్యంత వినయముగ శ్రీ గురువును ప్రార్థించుచున్నాడు

శిష్య ఉవాచ — హే భగవన్ తృతీయాధ్యాయమందు అజాతశత్రు బాలాకి సంవాదములో యాజ్ఞవల్క్యమహాముని సూర్యభగవతునినుండి వేదవిద్య పొందెననియు ఇంద్రునకు భయపడక నిర్భయముగ ఆ విద్య స్వశిష్యునకు చెప్పెననియు చెప్పియుంటిరి ఆ విషయమై కొంచెమడుగుటకు గలదు ఆ యాజ్ఞవల్క్యముని ఏ శిష్యునకు ఆ విద్యను చెప్పెను? ఏ రీతిగా నా బ్రహ్మవిద్య నొసగెను ఆ బ్రహ్మవిద్య యెవ్విధమున నున్నది ఈ మూడు ప్రశ్నలకు నుత్తరము కోరుచున్నాను దయచేసి చెప్పవలయును ఈ ప్రకారముగ శిష్యుని వచనము విని అత్యాదరయుక్తుడై గురువు యిట్లు పలుక నారంభించెను

గురువు — హే శిష్య వేదమందు కథనము చేయబడిన విచిత్ర కథను చెప్పెదను వినుము — హే శిష్య యాజ్ఞవల్క్యముని మొదట వైశంపాయన మునివద్ద వేదాధ్యయనము చేసెను కాని కొంతకాలమున కేదోయొక నిమిత్తముచే ఆ వైశంపాయన ముని క్రోధము జెంది యాజ్ఞవల్క్యునినుండి సర్వ విద్యను తిరిగికొనెను ఆ తర్వాత యాజ్ఞవల్క్యముని తీక్ష్ణతపముచే సూర్యభగవానుని ప్రసన్నము గావించెను రక్త సూర్యమండల నివాసియై నామరూపాది సకల ప్రపంచ స్వరూపము గలవాడై రక్త తామ్ర సమానమగు [illegible]తము గలవాడై నఖశిఖాంతమగు సువర్ణశరీరము సువర్ణమయము గలవాడై భూర్భువాది సప్తలోకస్థితులైన అతల వితలాది సప్తపాతాళస్థితులైన సకల ప్రాణులకు వాంఛితార్థముల నిచ్చువాడైన ఏ సూర్యభగవంతుడు సమష్టి సూక్ష్మోపాధి గలిగియుండుటవలన హిరణ్యగర్భుడనియు సమష్టి కారణోపాధి గలిగియుండుటవలన ఈశ్వరుడనియు శ్రుతియందు కథనము చేయబడెనో ఏ సూర్యభగవంతునిచే శ్వాసోచ్ఛ్వాస న్యాయముగ యత్నము లేకయే సమస్త వేదములు పుట్టుచున్నవో ఏ సూర్యభగవంతుని మాహాత్మ్యము అన్యశాస్త్రములందును చెప్పబడియున్నదో

"అగ్నౌ ప్రాప్తాహుతిస్సమ్యగాదిత్యముపతిష్ఠతి
ఆదిత్యాజ్జాయతే వృష్టిర్వృష్టేరన్నం తత ప్రజా"

భావార్థము — అగ్నియందు ప్రాప్తమైన ఆహుతి సూక్ష్మరూపముచే ఆదిత్యు

నకు స ప్రాప్తమై ఆ యాదిత్యునివలన వృష్టి ఏర్పడినది అన్నము అన్నమువలన ప్రజ పుట్టుచున్నది

అటువంటి సూర్యభగవంతుని ప్రసన్నముజేసి యాజ్ఞవల్క్యముని వానివలన వేదాధ్యయనము చేసెను అనంతరము గృహస్థాశ్రమమును గైకొని ఆ మునీశ్వరుడు శిష్యులచే అధ్యయనము చేయించెను వేలువేలైన నాల్గు వేదముల యధ్యయనముచే శిష్యులయొక్కయు వేలువేలైన నాల్గు వర్గములయ్యెను సూర్యభగవానుడు పూర్వాది నాల్గు దిశలందు ప్రకాశమానుడైయున్నట్లు ఆ యాజ్ఞవల్క్యముని యును అప్పుడు చతుర్వర్గ శిష్య సమాజమందు విరాజమానుడైయుండెను అట్టి లోకమందు ఆ మునీశ్వరునియొక్క ప్రతిష్ఠ వ్యాపించెను మునీశ్వరుని ద్వారా కాభోలు

హే శిష్య — యాజ్ఞవల్క్యు యెడ ద్వేషముగలవారై జారులైన అశ్వలాది బ్రాహ్మణులకు యాజ్ఞవల్క్యుని స్వరూప వారాంగన సంప్రాప్తమయ్యెను లోకమందు వారాంగ కామిపురుషుల కెట్లు తాపము గలుగజేయుచున్నదో అట్టే స్వరూప వారాంగ ఆశ్వలాదులకు తాపము నొసంగెను మఱియు పుణ్యవంతులును బుద్ధిమంతులునైన జనకాదులు ఆ స్వరూప వారాంగను ఉపభోగము చేయుచుండి ఆశ్వలాదుల నివారణము చేసి నకూడ వారు వినరు ఎట్లు లోకమందు వారాంగయందాసక్తుడగు పురుషుని యనేక జనులు నివారణము చేసినను ఆ యాసక్తపురుషుడు వినడో అట్లే శ యాజ్ఞవల్క్య స్వరూప వారాంగ యందు ఆసక్తుడై జనక మహారాజు తన్నివారణము నెఱుగుచు ఏ బ్రాహ్మణుని వాక్యములను ఒప్పుకొనడు మఱియు నెట్లు లోకమందు ఒకానొకరాజు వారాంగ యెడ నాసక్తుడైనపుడు రాజు నామెనుండి పరావృత్తుని చేయుటకొఱకు మంత్రిజనులు అత్యంత రూపవతియగు మఱొక స్త్రీని తెచ్చుచున్నారో అట్లు ఆ స్వరూప వారాంగనవలన జనకరాజును పరావృత్తము చేయుటకొఱకు యాశ్వలాది బ్రాహ్మణులు అసూయ యను స్త్రీయందు నిందారూపిణియైన నూతన స్త్రీని జనింపజేయుచున్నారు

ఇప్పుడా యాశ్వలాదులయొక్క నిందావచనము చూపుచున్నాను — ఈ యాజ్ఞవల్క్యముని ఏ లౌకిక గురువుపవ్ద విద్యను పొందలేదు మఱియు నసాక్షాత్ సూర్యభగవంతునివలననే విద్యను పొందెను అట్లైన పక్షమందు ముఖముచేగాక యే అన్యవిధముగ శిష్యులకు విద్యాధ్యయనము ఎందుకు గావింపడు ఎట్లు బ్రాహ్మణులము మేమందఱము ముఖముచే విద్యాధ్యయనము నేర్చుచున్నామో అట్లు యాజ్ఞవల్క్యుడును ముఖముచేతనే విద్యాధ్యయనము చేయుచున్నాడు ఈలాగున చూచినప్పుడు నేను సూర్యభగవంతునివలన విద్యాధ్యయనము చేసితినని యాజ్ఞవల్క్యుని పలుకుట మిథ్య అథవా — సూర్యుని రథమందు స్థితుడై నేను విద్యాధ్యయనము చేసితిననుటయు మిథ్యయే ఎందు నగా — పూర్వము సూర్యరథమందు కూర్చుండి యాజ్ఞవల్క్యుని

విద్యాపఠనము చేసినపక్షమందు ఇపుడు ప్రజ్వలితాగ్నియందు స్థితుడై ఈ యాజ్ఞవల్క్యుడు వేదపఠన మె దుకు చేయడు అథవా — తేజఃపు జమైన సూర్యభగవ తుడు యాజ్ఞవల్క్యునకు వేదకథనము చే నపక్షమ దు ఇపుడీ మహా మాకు వేదకథ మెందుకు చేయడు అథవా — యాజ్ఞవల్క్యుని తపముచే ప్రసన్నుడైన సూర్యభగవంతుడు ద్వితీయ రము ధారణముజేసి వేదకథనము చేసెననుట ఘటిల్లదు ఎందుకనగా — సూర్యభగవ తునకుకూడ శ రమ క చి పక్షమందు ఎట్లు శరీరధారణ చేయువా రైన అస్మదాది ప్రాణు ల శ్యములో అట్లు సూర్యభగవ తుడును అ త్యుడగును మఱల అస్మదాదుల దును సూర్యభగవ తు య దును విలక్షణ ఏమి ఈరీతిగ విచారణముచేసి చూచినపుడు సూర్యభగ తునిచే యాజ్ఞ ల్క్యుడు విద్యను పొందెననుటకు ఏ రొక్క యు యు న వి పదు మఱియు నీ లోకమందు ఇ కొక గురువు యాజ్ఞవల్క్యునకు ప్రసిద్ధి కె క్క యు డలేదు దీ ఏమి సిద్ధించుచు న్నదనగా — యాజ్ఞవల్క్యుడు స్వేచ్ఛానుసారముగ వేదవాక్య సమానవాక్యములు ల్పి చి వాటి పఠనము చేసెను మఱియు ఈ వే ము నాకు సూర్యభగ తుడు చెప్పెననని లోకమ దు ప్రసిద్ధి జేసి అజ్ఞానులగు జీవులను మోహ పెట్టుచున్నాడు

అథవా — గురు స ప్రదాయానుసారముగ ఉదాత్తానుదాత్తాది స్వరవి ష్ట వర్ణ ములయొక్క ఆనుపూ ్వ ఏ గలదో దానిని బుద్ధిమంతులు వేదమనుచున్నారు ఇటువ టి వేదలక్షణములేని వాక్యములన్నియు టపురుషుని వాక్యతుల్యములై యున్నవి ఈ యాజ్ఞవల్క్యునక న్నో ఎక్క డను గురు స ప్రదాయము లోకమందు ప్ర ద్ధముగ లేదు అ దు ల యాజ్ఞ ల్క్యుని వచనములున్న నటపురుషుని వచన సమా ములుగ నున్నవి. అథవా — యాజ్ఞవల్క్యుడు వా స్తిక ప ముచే యుక్తుడై పద క్రమ పదాయముచే రహితుడై యజుర్వేదము టన్యాయముగ పఠనము చేయుచున్నాడు కాబట్టి యాజ్ఞవల్క్య కు యజుర్వేదము చిన్మాత్ర మును రాదు అథవా — పూర్వము వైశ పాయన ఋషిచే యాజ్ఞవ ్క్యుడు యజుర్వేదాధ్యయ ము చేసెను దాని వమనముచేసి పారవైచెను కావ దాని నిపుడెఱుగడు మఱల అన్య వేదముల నెట్లెఱు గును

హే వ్య ఇత్యాది అ శ్వ ప్ర కారములగు దావచనములచే ఆ యాశ్వలాది బ్రాహ్మణులు యాజ్ఞవల్క్యుని తిరూపిణియగు వారా గ ను నిరోధము చేయుట కొఱకు ప్రవృత్తులగుచున్నారు ఐనను ఆ వారా గ జ కరాజు హృదయమును డి కొలెను ప్రవృత్తులగుచున్నారు ఐనను ఆ వారా గ జ కరాజు హృదయమును డి ఖ్రేది విపృ త్తము గాలేదు హే వ్య ఈ ప్రకా ముగ ఆశ్వలాది బ్రాహ్మణులచే నొనర్ప బడు ని దను యాజ్ఞవల్క్యముని ప్రత్యక్షముగ నెతి ను అ్యజనులవలన విని ను చి నామాత్రమును క్షోభమును పొ దలేదు. మఱేమనిన — ఆత్మజ్ఞా ప్రభా ముచే ఆ ముని పైగా ప్రసన్నుడాయెను తన్ను ని ది చు జనుల కే ప్రత్యు త్తర మి ్వక యథా తి ష్య లకు వేదపఠనము గావి చుచు డెను.

ఇటువంటి యాజ్ఞవల్క్యుని యొక్క మంజుల మంజులగు సత్కీర్తిని విని ఆ మిథి లాధిపతియగు జనకరాజు వాని దర్శింప నెంచెను రాజాభిప్రాయము నెత్తి ఆశ్వలాది పురోహితులు అనేక ప్రకార వచనములచే రాజును నివారింపసాగిరి గాని రాజు వారికి కించిన్మాత్రము ప్రత్యుత్తరమివ్వ యాజ్ఞవల్క్య దర్శనము నెపమున నొక యజ్ఞ మును ప్రారంభింప దలంచి అందులకై తమ విద్వాంసులై బ్రాహ్మణ క్షత్రియ వైశ్య జను లను పిలిచి నేను యజ్ఞము చేయ సంకల్పించియున్నాను కాన సర్వదేశస్థులగు బ్రాహ్మణులను మీరు పిలిపించుడని ఆజ్ఞ యొసగెను హే సౌమ్య ఈ ప్రకారమైన రాజాజ్ఞవలన సర్వదేశస్థులగు విద్వాంసులైన గొప్ప గొప్ప బ్రాహ్మణులు తమ తమ శిష్యులతో సహా కూడుకొని రాజసదనమునకు వచ్చి పెక్కురు బ్రాహ్మణులు వచ్చుట వలన రాజగృహమందు వేదధ్వని బహుళముగ నడువసాగెను ఆ వచ్చిన వారి బ్రాహ్మణ సమాజమందు ప్రధా ప్రధాన బ్రాహ్మణుల పేర్లు చెప్పెదను — రాజ పురోహితుడైన ఆశ్వలుడను బ్రాహ్మణుడు జరత్కారుడను బ్రాహ్మణుని పుత్రుడగు ఆర్తభాగ బ్రాహ్మణుడు లహ్య బ్రాహ్మణ పుత్రుడగు భుజ్యుడను బ్రాహ్మణుడు చక్ర బ్రాహ్మణ పుత్రుడగు ఉషస్థుడను బ్రాహ్మణుడు కుషీతక బ్రాహ్మణపుత్రుడగు కహోళడను బ్రాహ్మణుడు అరుణ బ్రాహ్మణపుత్రుడగు ఉద్దాలక బ్రాహ్మణుడు శకల బ్రాహ్మణ పుత్రుడగు శాకల్య బ్రాహ్మణుడు ఈతని విదగ్ధుడనియు నందురు ఈ శిష్ట బ్రాహ్మణు లందఱును వచ్చి బ్రహ్మవేత్తయగు గార్గి స్త్రీయును వచ్చెను హే సౌమ్య ఈ ప్రకారముగ యాజ్ఞవల్క్యాగమనోపాయములు జేసి రాజు ఆశ్వలాదులైన పురోహిత బ్రాహ్మణుల గూర్చి రెండు చేతులు జోడించి యిట్లు ప్రార్థన చేసెను — ఓ బ్రాహ్మణులారా అశ్వమేధాది యజ్ఞము చేసి కేవల పూజనము చేయుటకును బహుదక్షిణచే సకల బ్రాహ్మణుల పూజనము చేయుటకును నేను కోరుచున్నాను అందులకు సకల బ్రాహ్మణులగు మీరు నాకాజ్ఞ నొసంగవలెను అంతరము నేను ధైర్యాది బద్ధములచే దానిని ప్రసిద్ధము చేసెదను ఈ ప్రకారముగు రాజ ప్రార్థన విని సకల బ్రాహ్మణులు యజ్ఞము చేయుటకై ఆజ్ఞ నొసగిరి

అంతమున రాజు మనస్సులో గల జిజ్ఞాస ఏమనగా — ఈ సకల బ్రాహ్మణులందు అధిక వేదవేత్తయగు బ్రాహ్మణు డెవరో నిర్ణయము గావలెను దానికై ఏ ఉపాయము చేయుటయని చింతాగ్రస్తుడై విచారము చేయుచుండెను — ఎవడధికుడని ఒకని నడిగిన — నేనే అధికుడననును అథవా ఎవడైన తన మిత్రుని పేరు చెప్పిన దాని వల్ల సరిగా నిర్ణయము గాదు ఈ బ్రాహ్మణులు పరస్పరము వివాదము చేసినపక్షమందు అధిక శాస్త్రజ్ఞుల యొక్క నిర్ణయము సహజముగా నగును మీరు పరస్ప వివాదము చేయుడని ఈ బ్రాహ్మణులు క్రోధావిష్టులై నాకు శాపమిత్తురు గనుక ట్ల చెప్పగూడదు మరేమన ఏ పదార్థముయొక్క లోభముచే సహజముగా వివా

ముఖనో అట్టి పదార్థ మొక ధనమే యైయున్నది. అదియే సకల వివాదములకు హేతువగును. ఇపుడేమి చేయుచున్నాగా — ఈ బ్రాహ్మణ సభా మధ్యమందు ఒక పెద్ద ధనపుంజము చవలెను అపుడు సహజముగనే పరస్పర వివాదము చెలరేగును. న్యాయాధికతలయొక్క నిర్ణయమును యగును ఈ ప్రకారముగ విచారముచేసి ఆ జనకరాజు ఒక్కొక్క శృంగమునకు ఇఱువది నిష్కముల ప్రకారము నలుబదితుల సువర్ణనిష్కముల సహితముగ వెయ్యి ఆవుల రప్పించి ఆ బ్రాహ్మణసభామధ్య మందుంచెను తొమ్మిది తులముల బంగారు ఒక నిష్కమనబడును తరువాత సమస్త బ్రాహ్మణుల గూర్చి జనక మహారాజు యిట్లు ప్రార్థన చేసెను — ఓ బ్రాహ్మణులారా మీరదత్రియందు శ్రేష్ఠుడైన బ్రహ్మవేత్తయగు బ్రాహ్మణు డెవడో ఆ డీ ఆవులన్నిటిని తన ఆశ్రమము కు తీసికొనిపోవలెను

హే వ్య ఈ ప్రకారమగు రాజ వచనము శ్రవణముచేసి ఆ సమస్త బ్రాహ్మణులు అధోముఖులై తూష్ణీభావమును పొంది స్వవిద్యాబలముచే సర్వబ్రాహ్మణులను జయించుటయందు ఏ యొక బ్రాహ్మణుడున్ను సమర్థుడు గాకపోయెను ఈ ప్రకారముగ సమస్త బ్రాహ్మణులను స్తబ్ధులుగా జూచి యాజ్ఞవల్క్యముని సామవేదపాఠియై స్వశిష్యునిగూర్చి యిట్లు పలుకుచున్నాడు — ఓ సౌమ్యుడా నీవు ఈ ఆవులన్నిటిని నా యింటికి క్రమముగా తోలుకొనిపొమ్ము మఱియు సకల బ్రాహ్మణులను గూర్చి ఉచ్చస్వరముగ నిట్లు పలుకుము సర్వులకన్న అధిక బ్రహ్మవేత్తయు యాజ్ఞవల్క్యముని సర్వ బ్రాహ్మణులయొక్క ఆవులను తీసికొనిపోవుచున్నాడు ॥ ఈ ప్రకారమగు శ్రీ గురుభాషణము విని ఆ సామవేదియగు సౌమ్యుడు అట్లే ఉచ్చస్వరము సకల బ్రాహ్మణులకుతెల్పి ఆ యావులన్నిటిని యాజ్ఞవల్క్య మునునకు తోలుకొని పోయెను అపుడు ఒకే కాలమందు ఆ సమస్త బ్రాహ్మణులు యాజ్ఞవల్క్యమునిపై పరమక్రోధాయమానులైరి. జనకరాజైనను పరమానందమును పొందెను ఇట్లొకేకాలము యాజ్ఞవల్క్యముని బ్రాహ్మణులకు దుఃఖకారణుడయ్యెను జన రాజు కు సుఖకారణుడయ్యెను ప్రీతియుతమగు చిత్తమున సుఖము జనించెను జనకుని యందువలె ద్వేషయుతమగు చిత్తమున దుఃఖము జనించెను బ్రాహ్మణుల యందువలె సుఖదుఃఖములు విషయధర్మములే యగుచో సర్వులకును ఆ విషయముచే సుఖముగాని దుఃఖముగాని కావలసియుండును ఒక సుఖప్రాప్తి ఒక

దుఃఖప్రాప్తి యను నీ విషమత్వము సంభవించదు కాని అట్టి విషమత్వము సర్వజీవులకును అనుభూతమగుచున్నది దీనిచే సుఖదుఃఖములు విషయధర్మములు కావని నిశ్చితమగుచున్నది బాహ్యవస్తువులేకనే ఈ పదార్థము రమణీయమైనది ఈ పదార్థము అరమణీయమైనదను నీ కల్పనచే మనస్సునందే సుఖదుఃఖములు జనించుచున్నవి దృష్టాంతము — నిర్జన ప్రదేశమును పొందిన వీతరాగుల కపట మనమున యానందమే కలుగుచున్నది

అహోప్చటనే రాగయుతునకు దుఃఖము కలుగుచున్నది కా సుఖదుఃఖములు మానస ధర్మములేగాని విషయ ధర్మములు కావు

గోవు నెటిని యాజ్ఞవల్క్యుడు గైకొనుట జూచి క్రోధముచే నచటి బ్రాహ్మణుల ఆసనములు ఇటు టు యగుచుండెను ముఖమందలి శ్మశ్రువులు కంపాయమానములగుచుండెను దంతపంక్తి ముఖములోని కొచ్చుచుండెను పైదంతపంక్తి అధరోష్ఠమును కఱచుచుండెను భూతావేశముగల పురుషుడు నానా ప్రకార రోదనాదుల చేయునట్లు క్రోధయుక్తులైన బ్రాహ్మణులెందఱో రుధిరపూరిత నేత్రములనుండి అశ్రుధారల కార్చుచుండిరి ఎందఱో బ్రాహ్మణులు ఉన్మత్తపురుషుని వలె నానా ప్రకారశబ్దములను చేయుచుండిరి ఈ ప్రకారముగ ఆ బ్రాహ్మణమండలమందు మహాఘోర శబ్దములయొక్క కల్లోలమగుచుండెను ఎట్లు పౌర్ణమినాడు సముద్రము క్షుభితమై తరంగముల కోలాహల శబ్దముతో నాదియించునో అట్లు ఆ సకల బ్రాహ్మణులు క్రోధముగలవారై ఉచ్చస్వరము కోలాహల భాషణము చేయుచుండిరి సకల విద్వద్బ్రాహ్మణులమగు మమ్మును ఈ యాజ్ఞవల్క్యుడొక్కడే ఉల్లంఘించి పోయినాడు కనుక మా కులమునకు ధిక్కారము మా అధ్యయనము చేయు విశాలకాలకు ధిక్కారము మా జీవనమునకు ధిక్కారము మాచే చేయబడిన గురుసేవకు ధిక్కారము మాచే చేయబడిన వేదాధ్యయనమునకు ధిక్కారము మాయొద్ద వేదాధ్యయనము చేయువారైన మా శిష్యులకును ధిక్కారము — హే శిష్య ఈ ప్రకారమగు సకల బ్రాహ్మణుల యవస్థనుజూచి అశ్వలుడను బ్రాహ్మణుడు అత్యంత క్రోధావిష్టుడై యాజ్ఞవల్క్యుని సమీపమునకు వచ్చి యిట్లనెను

ఓ గురుసంప్రదాయ హీనుడైన దురాచారుడగు యాజ్ఞవల్క్యుడా మా సకల బ్రాహ్మణుల మధ్యమందు నీవొక్కడవే అధిక విద్వాంసుడవా ఓ యాజ్ఞవల్క్యుడా నీయందు విద్యయున్నదో ఎక్కువ లేదుగాని లోభము గర్వము మాత్రము పూర్ణముగ నున్నవి సకల బ్రాహ్మణ్యమగు మేము హిరణ్యగర్భునితో సమానముగాను గర్వ లోభాది దోషహీనులుగా నున్నాము అట్లే శమదమాది సాధనయుక్తులుగాను నున్నాము చతుర్దశ విద్యల నెఱిగినవారుగా నున్నాము ఓ యాజ్ఞవల్క్యుడా లజ్జాహీనుడై పురుషుడెన్నడును పండితుడు కాడు లజ్జయుండిన పక్షమందు తాను నిజముగ పండితుడైనను పండితుడనుటకు సంకోచపడును లజ్జాహీనపురుషుడు తాను మూర్ఖుడుగానుండినను దరిద్రుడుగానుండినను నేను పండితుడననుటకును నేను రాజననుటకును సంకోచపడడ యభిప్రాయము మా సకల బ్రహ్మవేత్తలైన బ్రాహ్మణులందు లజ్జాహీనుడగు నీవొక్కడవే పండితుడవనుచున్నావు ఓ యాజ్ఞవల్క్యుడా అత్యంత బలిష్ఠుడైనవాడును మొదలగు ఏ ధర్మములు గలవో వాని పాదతాడనము ఎవడైన చేయునా యోగసామర్థ్యము లేక కాలకూట విషమెవడైన భక్షణము చేయునా ప్రజ్వలితాగ్నియందెవడైన ముష్టియందు పట్టునా అట్లే మావంటి సకల బ్రాహ్మణులను

ఎవనినైన క్రోధావిష్టుల చేయుదువా? నీ వొకడవే గర్వాలోకావ న మహాయుక్తుడవై సకల బ్రాహ్మణులను క్రోధావిష్టుల చేయుచున్నావు ఓ యాజ్ఞవల్క్యుడా ఈ సమస్త బ్రాహ్మణులందు ఒక్కొక్క బ్రాహ్మణుడు క్రోధావిష్టుడైనపుడు న పూర్ణ జగత్తును దహనము చేయును అట్టిచో క్రోధావిష్టులై సకల బ్రాహ్మణులు నీవంటి అధముని యెందులకు దహించరు? అవశ్యముగా దహించుదురు హే వ్య ఇత్యాది కఠోర వచన రూప బాణములచే ఆ యాశ్వల బ్రాహ్మణుడు యాజ్ఞవల్క్యుని కర్ణముల భేదము చేసెను అట్లైనను యాజ్ఞవల్క్యము చిన్మాత్రమైన క్షోభమును పొందలేదు ఆ యాశ్వలుని వచనముల విని నవ్వుచు యిట్లనెను

హే ఆశ్వల ఈ బ్రాహ్మణ సమాజమందు ఏయే బ్రాహ్మణుడు బ్రహ్మవేత్తయై యున్నాడో ఆయా బ్రాహ్మణునకు నేను సర్వదా వందనమాచరించుచున్నాను ఆశ్వలుడు _ ఓయీ యాజ్ఞవల్క్యుడా నీయందు బ్రాహ్మణ విషయకమగు యిట్టి శ్రద్ధ గలిగియున్న పక్షమందు బ్రాహ్మణుని యొక్క ఆవుల నీవెందుకు హరణము చేయుచున్నావు యాజ్ఞవల్క్యుడు — హే ఆశ్వల సువర్ణసహితములగు గోవులను జూచి వాటిని పొందవలెనని నాకు అభిలాష జనించినది అందుచే వాటిని నేను హరణము చేసితిని దానికై యీ బ్రాహ్మణులు యెందుకు క్రోధయుక్తులగుచున్నారు హే ఆశ్వల నేను ఈ బ్రాహ్మణుని ఆవులను తీసికొనిన పక్షమందు వీరు కోపగించవచ్చును కాని నేనో వీ ఆవులను తీసికొనలేదు జనకరాజు ఆవులయొక్క దాత నేను ఆవులయొక్క గృహీత _ దీనియందీ బ్రాహ్మణునకు క్రోధమెందుకు కే విచారణము చేయుము. మఱియును హే ఆశ్వల ఈ జనకరాజు చాల శ్రీమంతుడుగా నున్నాడు మీ సమస్త బ్రాహ్మణులకు ఆవులకై ధనము కావలసి పక్షమందు మీరందఱును దానిని రాజు దగ్గఱ నుండి తీసికొనుడు నేను వలదనను నాపై క్రోధమెందులకు

హే శిష్య యాజ్ఞవల్క్యముని ఆశ్వలునట్లు చెప్పినపుడు అగ్నిమీద ఘృతము పోసినట్లు మఱల అత్యంత క్షుభితుడై ఆ యాశ్వలుడు యాజ్ఞవల్క్యునితో వివాదము చేయుటకు సంసిద్ధుడై ఒకేసారి ఏమి ప్రశ్నల చేసెను ఆ దు నాల్గు ప్రశ్నలు అతి మోక్షములు నాల్గు ప్రశ్నలు న చదలు అందు — కర్మ పురుషునకు ఏ వాగాది అధ్యాత్మములు గలవో ఆ యధ్యాత్మములకు అగ్న్యాది అధిదైవలతో విచ్ఛేదము గలదు ఆ విచ్ఛేదరూప మృత్యువుయొక్క నివృత్తి సాధనమగు వాగాదీ క్రియములకు అగ్న్యాది దేవతలతో అభేదజ్ఞానమేదిగలదో అతిమోక్షమనబడియె ఆ యభేద జ్ఞానముచే వాగాదులకు అగ్న్యాది అధిదైవ ప్రాప్తిరూప ఫలమగును ఆ ఫలము అతి మోక్షమనబడియె తద్విషయక ప్రశ్నలున్ను అతిమోక్షము లనబడియె మఱియును నికృష్ట వస్తువందుంచిన్మాత్ర సమానధర్మము గైకొనియుండు యుత్కృష్టదృష్టిగలదో అది

సంపద బడిరి. ఎట్లనగా శ్రాద్ధాన్నమందు అమృతదృష్టి బ్రాహ్మణునియందు విష్ణుదృష్టి సంపాదనబడియె తద్విషయక ప్రశ్నలున్ను సంపదల బడిరి.

ఆశ్వలుడు — ఓ యాజ్ఞవల్క్యుడ ఋత్విగాది సాధనములచే సంపన్నమైనను అగ్నిహోత్రాది కర్మము పరిచ్ఛేదభావజన్య ప్రమాదరూప మృత్యువుచే వ్యాప్తమైయున్నది శాస్త్రోక్త కర్మానుష్ఠానముచే అశాస్త్రీయములైన ఇంద్రియాదుల ప్రవృత్తులు నివృత్తమగుచున్నను పరిచ్ఛిన్నభావము జ్ఞానములేక నివృత్తముగాదు ఏ జ్ఞానముచే యజమానుడు పరిచ్ఛిన్నభావమును పరిత్యాగముజేసి అపరిచ్ఛిన్నభావరూప స్థలమును పొందును మఱియు దినరాత్రిరూప కాలముచే సంపూర్ణ పదార్థములు పరిచ్ఛిన్నములైయున్నవి ఆ పరిచ్ఛిన్నభావ నివృత్తి ఏ జ్ఞానమువలన నగును మఱియును శుక్లపక్ష కృష్ణపక్ష కాలముచే సమస్త పదార్థములు పరిచ్ఛిన్నములైయున్నవి ఆ పరిచ్ఛిన్నభావమునకు నివృత్తి ఏ జ్ఞానమువలన నగును మఱియు ఈ స్థూలశరీరమును పరిత్యాగముజేసి నిరాలంబ యాకాశమందు యజమానుడు ఏ సాధనముచే గమనము చేయును?

యాజ్ఞవల్క్యుడు — హే ఆశ్వల "అధ్యాత్మరూప వాగాదులు అధిదైవరూపాగ్ని అధియజ్ఞరూప హోత ఈ మూడిటిని విషయము చేయునట్టిదైన అధిదైవాగ్నిరూప యజమానునకు వాక్కు నేనుగా నున్నాను" ఈ ప్రకారము గల హోత యొక్క దృష్టి యజమానుని ప్రథమ పరిచ్ఛేదజన్య మృత్యుతరణమునకు సాధనమైయున్నది (మఱియు "అధ్యాత్మరూప చక్షువు అధిదైవరూప సూర్యుడు అధియజ్ఞరూప అధ్వర్యుడు ఈ మూడిటి యభేదమును విషయము చేయునట్టిదైన అధిదైవ సూర్యరూప యజమానుని చక్షువు నేనుగా నున్నా"నను అధ్వర్యు దృష్టి యజమానుని ద్వితీయ పరిచ్ఛేదమును నివృత్తము చేయుచున్నది మఱియు అధ్యాత్మరూప ప్రాణము అధిదైవరూప వాయువు అధియజ్ఞరూప ఉద్గాత ఈ మూడిటి అభేదమును విషయము చేయునట్టిదైన అధిదైవ వాయురూప యజమానుని ప్రాణము నేనుగా నున్నానను ఉద్గాత యొక్క దృష్టి యజమానుని తృతీయ పరిచ్ఛేదమును నివృత్తము చేయుచున్నది (మఱియు "అధ్యాత్మరూప మనస్సు అధిదైవరూప చంద్రుడు అధియజ్ఞరూప బ్రహ్మ ఈ మూడిటి అభేద విషయము చేయునట్టిదైన అధిదైవ చంద్రరూప యజమానుని మనస్సు నేనుగా నున్నా"నను బ్రహ్మదృష్టి యొక్క ప్రభావముచే యజమానునకు ఆకాశమందు గమనమగుచున్నది ఇచ్చోట యందు దృష్టిశబ్దములచే జ్ఞానమనియును పరిచ్ఛేదశబ్దముచే భేదమనియు గ్రహింపవలెను మఱియును ఋగ్వేద సంహితి నెఱిగినవానిని హోతయనియు యజుర్వేద సంహితి నెఱిగినవాని అధ్వర్యుడనియు సామవేద సంహితి నెఱిగినవానిని ఉద్గాతయనియు ఈ మూడు వేదముల నెఱిగిన వానిని బ్రహ్మయనియు ఈ నల్గురు బ్రాహ్మణులను ఋత్విక్కులనియు యజ్ఞము చేయువానిని యజమానుడనియు నెఱుంగవలయును)

హే శిష్య ఈ ప్రకారముగ అతి సూక్ష్మరూపములైన నాలుగు ప్రశ్నలకు యాజ్ఞవల్క్యముని ప్రత్యుత్తరమిచ్చెను. తరువాత ఆ యాశ్వలుడు మరల సంపద్రూపములైన నాలుగు ప్రశ్నల చేయుచున్నాడు — ఆశ్వలుడు ఓ యాజ్ఞవల్క్యుడా హోత యొక్క సంపద్రూపజ్ఞానముచే నేమి ఫలము ప్రాప్తమగును 2 అధ్వర్యుని యొక్క సంపద్రూపజ్ఞానముచే యజమానున కేమి ఫలము ప్రాప్తించును? బ్రహ్మ యొక్క సంపద్రూపజ్ఞానముచే యజమానున కేమి ఫలము కలుగును 4) ఉద్గాత యొక్క సంపద్రూపజ్ఞానముచే నేమి ఫలము యజమానునకు ప్రాప్తమగును?

యాజ్ఞవల్క్యుడు — హే యాజ్ఞ "యాజ్యా పురోనువాక్యా శస్యా" అను నీ మూడు ఋక్కులందు త్రిత్వసంఖ్యగలదు ఆ త్రిత్వసంఖ్యారూప సమానధర్మములను గ్రహించి ఎపుడు హోత యాజ్యాది మూడు ఋక్కులను మూడు లోకముల రూపముగ చూచుచున్నాడో అపుడా హోతయొక్క సంపద్రూపజ్ఞానముచే యజమానునకు త్రైలోక్య జయ రూపఫలము ప్రాప్తమగుచున్నది ఇచ్చట "యజ అను నీ ప్రకారము గల రోజున తరము చేయబడి ఋక్కు — యాజ్యా యనబడినది మఱియును బ్రూహి" ఈ ప్రకారము పేరణా తరము పఠనము చేయబడిన ఋక్కు పురోనువాక్యా యనబడినది మఱియు ఒకే శ్వాసముచే పఠనము చేయబడి ఋక్కు శస్యా" యనబడినది మఱియును హే ఆశ్వల అధ్వర్యునిచే అగ్నియందు హవనము చేయబడినవైన ఆహుతులు ఉజ్జ్వలత్వ శబ్దత్వాధోగామిత్వరూపములచే మూడు విధములైనవి ఆ యాహుతులందు ఎట్లు ఉజ్జ్వలత్వాది ధర్మములు గలవో అట్లే దేవలోక పితృలోక మనుష్యలోకములను నీ మూడులోకములందును ఉజ్జ్వలత్వాది ధర్మములు లవు ఆ యుజ్జ్వలత్వాది సమానధర్మములను గ్రహించి ఎపుడా యధ్వర్యుడు ఆ యాహుతులను దేవలోకాదిరూపముచే చూచుచున్నాడో అపుడు ఆ యధ్వర్యుని యొక్క సంపద్రూప జ్ఞానముచే యజమానునకు త్రిలోక జయరూప ఫలప్రాప్తియగును) హే ఆశ్వల వృత్తిరూపముచే మనస్సు అనంతము విశ్వేదేవలును అనంతులు ఆ యనంతరూప సామాన్యధర్మముల నంగీకరించి ఎపుడు బ్రహ్మ మనస్సును విశ్వేదేవతారూపముచే చింతనము చేయుచున్నాడో అపుడు ఆ బ్రహ్మ యొక్క సంపద్రూపజ్ఞానముచే యజమానునకు అనంత ఫలప్రాప్తియగును మఱియును హే ఆశ్వల ఉద్గాతచే గానము చేయబడిన యాజ్యా పురోనువాక్యా శస్యా అను నీ మూడు ఋక్కులను ఎపుడు ఉద్గాత ప్రాణాపాన వ్యానరూపముచే చూచుచున్నాడో అపుడు ఆ యుద్గాత యొక్క సంపద్రూపజ్ఞానముచే యజమానునకు భూర్భువస్సువర్లోకములను మూటియొక్క జయరూప ఫలప్రాప్తి యగును

హే శిష్య ఈ ప్రకారముగ యాజ్ఞవల్క్యమునిచే యెనిమిది ప్రశ్నలకును ఉత్తరము చెప్పబడెను అపుడా యాశ్వలుడు యాజ్ఞవల్క్యుని జయించుటకు తనయందు

సామర్థ్యము లేదని యెంచి లజ్జను పొందినవాడై తానిక ప్రశ్నించుటను విరమించు యాజ్ఞవల్క్యునితో వివాదము చేయుటకై ఆర్తభాగుడను బ్రాహ్మణుని ముఖము చూచెను అంతట నా యార్తభాగుడు యాజ్ఞవల్క్యు నిట్లు ప్రశ్నచేయ సా ధి చెను —

ఆర్తభాగుడు ఓ యాజ్ఞవల్క్యుడా గ్రహము లెన్ని గలవు? అతిగ్రహము లెన్ని గలవు యాజ్ఞవల్క్యుడు — హే ఆర్తభాగ గ్రహములు యెనిమిది అతిగ్రహము లెనిమిది ఆర్తభాగుడు — ఆ యెనిమిది గ్రహములెవ్వి అతిగ్రహములెవ్వి? యాజ్ఞవల్క్యుడు — పంచజ్ఞానేంద్రియములు మనస్సు వాక్కు హస్తము ఈ యెనిమిది గ్రహములు మరియు పంచవిషయములు ఇచ్ఛ నామము క్రియ ఈ యెనిమిది అతిగ్రహములు హే ఆర్తభాగ ఎట్లు స ముద్రమందు బడిన పురుషుని మకరాది గ్రహములు భక్షణము చేయుచున్నవో ఆ మకరాది గ్రహములను తిమింగిలాది అతిగ్రహములు భక్షణము చేయుచున్నవో అట్లే యీ సంసారసముద్రమును పొందిన అజ్ఞాని జీవుల శ్రోత్రాదీంద్రియరూప గ్రహములు భక్షణము చేయుచున్నవి స్వాధీనము చేసికొనుచున్నవి మరియు ఆ శ్రోత్రాదిగ్రహములను శబ్దాదివిషయరూప అతిగ్రహములు భక్షణము చేయుచున్నవి ఎట్లు మార్జాలము మూషకమును వశము చేసికొనుచున్నదో అట్లే శ్రోత్రాదీంద్రియములు జీవులను స్వవశము చేసికొనుచున్నవి మరియు [illegible] వాడు చేపలను వశము చేసికొనునట్లు శబ్దాదివిషయముల శ్రోత్రాదులను స్వవశమొనర్చుకొనుచున్నవి హే ఆర్తభాగ ఎట్లు పిశాచాది గ్రహములచే యుక్తుడైన పురుషుడు స్వహితాహితములను యెఱుంగడో అట్లే శ్రోత్రాదుల కధీనుడైన జీవుడున్ను మోక్షరూపహితమును బంధరూప అహితమును జూడడు మనోసహితముగ ఏకాదశేంద్రియములు ఏకాదశ విషయములు శాస్త్రమందు చెప్పబడియె ఇచ్చటనో ప్రాధాన్యతచే గహన శ్రుతియందు అష్టాష్టములు చెప్పబడినవి

ఆర్తభాగుడు — ఓ యాజ్ఞవల్క్యుడా హిరణ్యగర్భుని మొదలుకొని యీ జడప్రపంచము లదో దాని ఈ గ్రహాతిగ్రహరూప మృత్యువు భక్షణము చేయుచున్నది అట్లే ఈలాగున సంపూర్ణ జగత్తు మృత్యువునకన్నమై యున్నది ఆ గ్రహాతిగ్రహరూపమృత్యువు ఏ దేవతయొక్క అన్నమో ఆ దేవత యొద్ది అభిప్రాయము మృత్యువును భక్షణము చేయునట్టి ఏదైనొక దేవత గలదా లేదా? గలదనిన అది నిత్యమా అనిత్యమా నిత్యమనిన ద్వైతాపత్తియగును అనిత్యమనిన ఆ భక్షణ చేయువానిని భక్షణము చేయునట్టి మూడవది ఆ మూడవ దానిని భక్షణము చేయు నాల్గవది ఈ ప్రకారముగ అనవస్థాదోషమున్ను అన్యోన్యాశ్రయ చక్రకాది దోషములున్ను ప్రాప్తమగును ఈ గ్రహాతిగ్రహరూప మృత్యువును భక్షణము చేయునదేదియును లేదని తో

హాప్తి కొఱకు నానావిధభ్ర ... ష్ఠ ములగుచున్నది యాజ్ఞవల్క్యుడు —
హే ఆర్తభాగ సకలపదార్థములను భక్షణముచేయు అగ్నిని జలమెట్లు భక్షణము
చేయుచున్నదో అట్లే సకలజగత్తును భక్షణముచేయు మృత్యువును ఆత్మసాక్షాత్కా
రము భక్షణముచేయుచున్నది అందువలన పాపప్రాప్తియొక్క స్వర్గము కాదు మం
చును ఎట్లు తకరేణువు నిర్మలీబీజము జలగతమృత్తికను నివృత్తముచేసి తానును
నివృత్తమగుచున్నదో అట్లే మహావాక్యజన్య అంతఃకరణవృత్తిజ్ఞానము కార్యసహితాజ్ఞా
నమును నివృత్తిచేసి తానును నివృత్తమగుచున్నది అజ్ఞాననివృత్తియందు ఇతర
సాధనాపేక్షలేదు కనుక ద్వైతాపత్తి అనవస్థాది దోషములు సంప్రాప్తి నవు

ఆర్తభాగుడు — ఓ యాజ్ఞవల్క్యుడా ఏ కాలమందు బ్రహ్మవేత్త స్థూలశరీర
పరిత్యాగము చేయుచున్నాడో ఆ కాలమందు వాని ప్రాణము అజ్ఞానివలె ప్రాణము
లె లోకాంతరమునకు పోవునా లేదా పోయినపక్షమందు అజ్ఞానివలె
బ్రహ్మవేత్తకు లోకాంతరమందు మఱియొక శరీరప్రాప్తియగును ప్రాణము లోకా
ంతరమునకు పోదనిన పూర్వశరీరమందు ప్రాణము ఉన్న కతముకు మృత్యువుకాదు,
గానివలన బ్రహ్మవేత్తశరీరమందు ఎప్పటికి మరణవ్యవహారముగాకుండవలయుండె
బ్రహ్మవేత్తశరీరమందో జనులకు మరణవ్యవహారమగుచున్నది యాజ్ఞవల్క్యుడు —
హే ఆర్తభాగ ప్రారబ్ధక్షయమైనపుడు బ్రహ్మవేత్తయొక్క ప్రాణములు శరీరము
విడిపోవు మఱియు మనిన శరీరమందే లయమగుచున్నవి అభిప్రాయము — అవిద్య
యును కర్మము ఈ రెండును ప్రాణముయొక్క లోకాంతరగమనమందు కారణములై
యున్నవి అవి ఆత్మజ్ఞానముచే నివృత్తమగును కనుక బ్రహ్మవేత్తయొక్క ప్రాణము
లోకాంతరమునకు పోదు దానివలన ఇతర శరీరప్రాప్తియుగాదు మఱియు స్థూల
శరీరముతోటి ప్రాణసంబంధనివృత్తి మరణమనబడినది ఆసంబంధనివృత్తియే ప్రాణ
నకు లయమైనను సంభవించుచున్నది కాబట్టి విద్వచ్ఛరీరమందు మరణవ్యవహార
మ్ము సంభవించుచున్నది ఆర్తభాగుడు — ఓ యాజ్ఞవల్క్యుడా బ్రహ్మవేత్త
యొక్క ప్రాణము బయటకు పోదు, శరీరమందే లయమగుచున్నదని యెట్లెఱుగ
లెను? యాజ్ఞవల్క్యుడు — హే ఆర్తభాగ జీవితమందు ఆత్యంతకృశమగు
శరీరము మరణానంతరము ఉబ్బి స్థూలమగుచున్నది ఆ స్థూలత్వమునకు హేతువు ధ
రమే ప్రాణమైయున్నది మరణానంతర శరీరస్థూలతారూపహేతువువలన శరీరమందే
ప్రాణలయమున కనుమానమగుచున్నది ఆర్తభాగుడు — ఓ యాజ్ఞవల్క్యుడా
బ్రహ్మవేత్తయొక్క ప్రాణము లోకాంతరమునకు పోదనుటయందు ప్రమాణమేమి
యాజ్ఞవల్క్యుడు — హే ఆర్తభాగ ఈ యర్థమందు సాక్షాత్ భగవతిశ్రుతి వచన
ము — అస్యైవ దష్టుమాః షోడశకలాః పురుషాయణాః పురుషం ప్రాప్యాస్తం
గచ్ఛన్తి — భావార్థము నదులు సముద్రమునందు లయమగునట్లు బ్రహ్మవేత్తయొక్క

ఏకాదశేంద్రియములు పంచప్రాణములను షోడశకళలు అధిష్ఠాన నిర్గమించునో ప్రతీతములైన అధిష్ఠానపురుషునియందే లయమును పొందుచున్నవి. ఆర్తభాగుడు — ఓ యాజ్ఞవల్క్యుడా విదేహముక్తుడైనప్పుడు ఆ బ్రహ్మవేత్తను ఏ వస్తువు పరిత్యాగము చేయదు అని అభిప్రాయము — జీవన్ముక్త్యవస్థయందు నామశేషద్వైతమునకు లయమగుచున్నదా అథవా నామశేషద్వైతమునకు లయమగుచున్నదా యాజ్ఞవల్క్యుడు — హే ఆర్తభాగ ఇంద్రియాదులు వాసనాదార్థములు ముక్తపురుషుని పరిత్యాగము చేయుచున్నవి గాని వామదేవాది నామములు ముక్తపురుషుని త్యాగము చేయవు ఈ కాలమందును వామదేవాది ముక్తపురుషుల నామములను జనులు గ్రహణము చేయుచున్నారు ఆ ముక్తపురుషుల నామములు అనంతములు విశ్వేదేవతలును అనంతులు కనుక ఏ పురుషుడు ఆ యనంత నామములందు అనంత విశ్వేదేవతలయొక్క ఆరాధన తపము చేయుచున్నాడో వాని అనంతఫలము ప్రాప్తియగును.

ఈ ప్రకారముగ జ్ఞాని విషయమును గూర్చి ప్రశ్నలకును ఉత్తరమిచ్చిన తరువాత అజ్ఞానివిషయమును గూర్చి తను ప్రశ్నను ఆర్తభాగుడు చేయుచున్నాడు — ఓ యాజ్ఞవల్క్యుడా మరణాసన్న ప్రాప్తికాలమందు జీవునియొక్క అధ్యాత్మరూపవాగింద్రియము అధిదైవరూపాగ్నియందును అధ్యాత్మరూపప్రాణము అధిదైవరూపవాయువునందును అధ్యాత్మరూపమనస్సు అధిదైవరూపచంద్రునియందును అధ్యాత్మరూపశరీరము అధిదైవరూపపృథ్వియందును లయమును పొందుచున్నవి. ఈ ప్రకారముగ సకలేంద్రియములై అధ్యాత్మములు తమ తమ అధిదైవరూపములందు లయమగుచున్నవి అగ్న్యాది అధిదైవములచే అనాశ్రితములై తమ తమ వ్యాపారము చేయకుండుటయే అధిదైవమందు లయమనబడును. ఈ ప్రకారముగ మరణకాలమందు సకలేంద్రియములకు లయమైనప్పుడు ఈ యజ్ఞానిజీవుడు దేని నాశ్రయించి పరలోకమందు సుఖదుఃఖోపభోగములు చేయుచున్నాడు.

హే శిష్య ఈ ప్రకారమగు ఆర్తభాగుని ప్రశ్నను విని ఆ యాజ్ఞవల్క్యముని ఆ ప్రశ్నార్థము గుహ్యమని యెఱిగి సభయందు తదుత్తరము చెప్పక ఆర్తభాగుని హస్తమును బట్టుకొని వానిని ఏకాంత ప్రదేశమునకు తీసికొనిపోయి ఉత్తరము చెప్ప నారంభించెను. శిష్యుడు — హే భగవన్ ఆర్తభాగుని యీ ప్రశ్న కర్మవిషయమై యున్నది. మహాత్ముడు యాజ్ఞవల్క్యుడు సభయందు స్థితుడై బ్రహ్మవిద్యోపదేశము చేయవలసియున్నాడు. దీనిచే బ్రహ్మవిద్యకన్నను కర్మవిద్య అతిగుహ్యమని సిద్ధించుచున్నదిగదా? శ్రీ గురుదేవు — హే శిష్య ఏకాంతప్రదేశమునకు పోవుటలో బ్రహ్మవిద్యకంటె కర్మవిద శ్రేష్ఠమను యభిప్రాయము లేదు మఱియుని మృత్యువును పొందిన అజ్ఞానిజీవులు స్వపుణ్యపాపరూప కర్మానుసారముగ పరలోకమందు సుఖదుఃఖోపభోగము చేయుచున్నారను సంగతి ఆ బాలవృద్ధులు యెఱుగుదురు